*Documented by: Sree Rama Chandra Murty Sistla (Sree Sistla)*

1)శ్రీగణపతిని - సౌరాష్ట్ర - ఆది తాళమ్
ప॥ శ్రీగణపతిని సేవింపరారే శ్రితమానవులారా ॥
అప॥ వాగాధిపాది సుపూజల జేకొని । బాగా నటింపుచును వెడలిన ॥
చ॥ పనస నారికేళాదిజంబూ ఫలముల నారగించి । ఘనతరంబుగను మహిపై పదములు ।
ఘల్లు ఘల్లు మననుంచి । అనయము హరిచరణ యుగములను ।
హృదయాంబుజమున నుంచి । వినయమునను త్యాగరాజ వినుతుని ।
వివిధగతుల ధిత్తళాంగు మని వెడలిన ॥
2) జగదానందకారక - నాట - ఆది తాళమ్
ప॥ జగదానందకారక జయ జానకీ ప్రాణనాయక ॥
అప॥ గగనాధిప సత్కులజరాజ రాజేశ్వర ।
సుగుణాకర సురసేవ్య భవ్యదాయక సదా సకల ॥
చ॥ అమర తారక నిచయ కుముదహిత పరిపూర్ణానఘ ।
సుర సురభూజ దధిపయోధివాస హరణ ।
సుందరతరవదన సుధామయ వచోబృంద గోవింద ।
సానంద మావర అజరాప్త శుభకరానేక ॥
చ॥ నిగమ నీరజామృత పోషకా నిమిషవైరి ।
వారిద సమీరణ ఖగతురంగ సత్కవి హృదయాలయ ।
అగణిత వానరాధిప నతాంఘ్రి యుగ ॥
చ॥ ఇంద్రనీలమణి సన్నిభాపఘన చంద్ర సూర్యనయనాప్రమేయ వా- ।
గీంద్ర జనక సకలేశ శుభ్ర నాగేంద్రశయన శమనవైరి సన్నుత ॥
చ॥ కరధృత శరజాలాసుర మదాపహరణావనీసుర సురావన ।
కవీన బిలజ మౌని కృతచరిత్ర సన్నుత శ్రీత్యాగరాజ సన్నుత ॥
చ॥ సృష్టిస్థిత్యంతకారక అమితకామిత ఫలద అసమాన గాత్ర ।
శచీపతి సుతాబ్ధి మదహర అనురాగ రాగరాజిత కథాసారహిత ॥
చ॥ పాదవిజిత మౌనిశాప సమపరిపాల వరమంత్ర గ్రహణలోల ।
పరమ శాంతచిత్త జనకజాధిప సరోజభవ వరదాఖిల ॥
చ॥ పురాణపురుష నృవరాత్మజాశ్రిత పరాధీన, ఖరవిరాధరావణ ।
విరావణ అనఘ పరాశర మనోహర అవికృత త్యాగరాజసన్నుత ॥
చ॥ సజ్జన మానసాబ్ధి సుధాకర । కుసుమ విమాన సురసారిపు కరాబ్జ ।
లాలిత చరణ అవగుణాసురగణ మదహరణ సనాతనాజనుత ॥
చ॥ ఓంకార పంజరకీర పురహర సరోజభవ కేశవాదిరూప ।
వాసవరిపు జనకాంతక కలాధర కలాధరాప్త ఘృణాకర ।
శరణాగత జనపాలన సుమనోరమణ నిర్వికార నిగమసారతర ॥
చ॥ అగణితగుణ కనకచేల సాలవిదళన అరుణాభ సమాన చరణ ।
అపార మహిమాద్భుత సుకవిజన హృత్సదన సురమునిగణ విహిత ।
కలశ నీరనిధిజారమణ పాపగజనృసింహ వరత్యాగరాజాదినుత ॥
3)దుడుకుగల నన్నేదొర - గౌళ - ఆది తాళమ్

******************************************************************************************************************

ప॥ దుడుకుగల నన్నే దొరకొడుకు బ్రోచురా ఎంతో ॥
అప॥ కడుదుర్విషయాకృష్టుడై ఘుడియ ఘుడియకు నిండారు ॥
చ॥ శ్రీవనితాహృత్కుముదాబ్జ అవాఙ్మానస గోచర ॥
చ॥ సకలభూతములయందు నీవైయుండగా మది లేక బోయిన ॥
చ॥ చిఱుతప్రాయములనాడే భజనామృత రసవిహీన కుతర్కుడైన ॥
చ॥ పరధనములకొరకు పరుల మదికరగ బలికి కడుపునింప తిరిగినట్టి ॥
చ॥ తనమదిని భువిని సౌఖ్యపుజీవనమె యనుచు సదా దినములు గడిపే ॥
చ॥ తెలియని నటవిటక్షుద్రులు వనితలు స్వవశమౌట కుపదిశించి సంతసిల్లి ।
స్వరలయంబు లెఱుంగకను శిలాత్ములై సుభక్తులకు సమానమను ॥
చ॥ దృష్టికి సారంబగు లలనా సదనార్భక సేనామిత ధనాదులను ।
దేవాదిదేవ నెరనమ్మితిగాకను, నీ పదాబ్జభజనంబు మఱచిన ॥
చ॥ చక్కని ముఖకమలంబును సదా నా మదిలో ।
స్మరణ లేక నే దుర్మదాంధ జనుల కోరి ।
పరితాపములచే దగిలి నొగిలి । దుర్విషయ దురాసలను రోయలేక ।
సతతమపరాధియై చపలచిత్తుడనైన ॥
చ॥ మానవతను దుర్లభమనుచు నెంచి పరమా-।
నంద మొందలేక మదమత్సర కామలోభ ।
మోహులకు దాసుడయి మోసబోతి గాక ।
మొదటి కులజుడగుచు భువిని ।
శూద్రుల పనులు సల్పుచునుంటినిగాక ।
నరాధములను చేర రసవిహీనమతుఅములను సాధింప తారుమారు ॥
చ॥ సతులకు కొన్నాళ్ళాస్తికై సుతులకు కొన్నాళ్ళు ।
ధనతతులకై తిరిగితినయ్య త్యాగరాజాప్త ఇటువంటి ॥

4) సాధించెనే ఓ మనసా - ఆరభి - ఆది తాళమ్

ప॥ సాధించెనే ఓ మనసా ॥
అప॥ బోధించిన సన్మార్గవచనముల ।
బొంకుచేసి తా పట్టిన పట్టు ॥
చ॥ సమయానికి తగుమాటలాడెనే ॥
చ॥ దేవకీ వసుదేవుల నేగించినటు ॥
చ॥ రంగేశుడు సద్గంగా జనకుడు ।
సంగీత సంప్రదాయకుడు ॥
చ॥ గోపీమనోరథ మొసంగలేకనే ।
గేలియు చేసేవాడు ॥
చ॥ వనితల సదా సొక్క జేయుచును ।
మ్రొక్కజేసే పరమాత్ముడదియుగాక ।
యశోద తనయుడంచు ముదంబునను ।
ముద్దుబెట్ట నవ్వుచుండు హరి ॥

******************************************************************************************************************

చ॥ పరమ భక్తవత్సలుడు సుగుణ।
పారావారుం డాజన్మమ-।
నఘుడీ కలిబాధల దీర్చువాడనుచునే।
హృదంబుజమున జూచుచుండగ॥

చ॥ హరేరామచంద్ర రఘుకులేశ మృదుభాష।
శేషశయన పరనారీ సోదరాజ విరాజ తురగ।
రాజరాజవినుత నిరామయాప ఘన సరసీరుహ దళాక్ష।
యనుచు వేడుకొన్నను తా బ్రోవకను॥

చ॥ శ్రీవేంకటేశ సుప్రకాశ సర్వోన్నత సజ్జనమానస।
నికేతన కనకాంబరధర లసన్మకర కుండల విరాజిత।
హరే! యనుచు నే పొగడగా త్యాగరాజగేయుడు।
మానవేంద్రుడయిన రామచంద్రుడు॥

చ॥ సమయానికి తగు మాటలాడెనే। సద్భక్తుల నడత లిట్లనెనే।
అమరికగా నాపూజకొనెనే అలుగవద్దనెనే।
విముఖులతో జేరబోకు మనెనే।
వెతగల్గిన తాళుకొమ్మనెనే।
దమశమాది సుఖదాయకుడగు।
శ్రీత్యాగరాజ నుతుడు చెంత రాకనే॥

5) కన కన రుచిరా కనకవసన - వరాళి - ఆది తాళమ్

ప॥ కన కన రుచిరా కనకవసన నిన్ను॥

అప॥ దినదినమును మనసున చనవున నిన్ను॥

చ॥ పాలుగారు మోమున శ్రీయపారమహిమ దనరు నిన్ను॥

చ॥ తళతళ మను ముఖకళ గలిగిన సీత కులుకుచు ఓరకన్నుల జూచే నిన్ను॥

చ॥ బాలార్కాభ సుచేల మణిమయ।
మాలాలంకృత కంధర సరసిజాక్ష వర-।
కపోల సురుచిర కిరీటధర సతతంబు మనసారగ॥

చ॥ సాపత్నీ మాతయౌ సురుచిచేకర్ణ।
శూలమైనమాట వీనుల।
చురుక్కనతాళక శ్రీహరిని।
ధ్యానించి సుఖింపగలేదా యటు॥

చ॥ మృగమదలలామ శుభనిటల।
వరజటాయు మోక్షఫలద।
పవమానసుతుడు నీదు మహిమ దెల్ప సీత।
తెలిసి వలచి సొక్కలేదా ఆరీతి నిన్ను॥

చ॥ సుఖాస్పద విముఖాంబుధర పవన విదేహమానస।
విహారాప్త సురభూజ మానిత గుణాంక చిదానంద।
ఖగ తురంగ ధృతరథాంగ పరమ దయాకర।

**************************************************************************************************

కరుణారస వరుణాలయ భయాపహరా శ్రీ రఘుపతే ||
చ|| కామించి ప్రేమమీర కరముల నీదు పాదకమలముల |
పట్టుకొనువాడు సాక్షి రామనామ రసికుడు కైలాస |
సదనుడు సాక్షి మరియు నారద పరాశర శుక శౌనక |
పురందర నగజాధరజ ముఖ్యులు సాక్షి గాద |
సుందరేశ సుఖకలశాంబుధి వాసాశ్రితులకే |
చ|| సతతము ప్రేమపూరితుడగు త్యాగరాజ |
నుత ముఖజిత కుముదహిత వరద నిన్ను ||

6) ఎందరో మహానుభావ్లు అందరికీ - శ్రీరాగం - ఆది తాళమ్

ప|| ఎందరో మహానుభావులు అందరికీ వందనములు ||ఎం||
అప|| చందురు వర్ణుని అందచందమును హృదయార- |
విందమున జూచి బ్రహ్మానంద మనుభవించువా ||రెం||
చ|| సామగానలోల మనసిజలావణ్య ధన్యమూర్ధన్యు ||లెం||
చ|| మానస వనచర వరసంచారము నిలిపి |
మూర్తి పాగుగ పొడగనేవా ||రెం||
చ|| సరగున బాదములకు స్వాంతమను |
సరోజమును సమర్పణము సేయువా ||రెం||
చ|| పతితపావనుడనే పరాత్పరుని గుఱించి |
పరమార్థమును నిజమార్గముతోను పాడుచును |
సల్లాపముతో స్వరలయాది రాగముల తెలియువా ||రెం||
చ|| హరిగుణ మణిమయ సరములు గళమున |
శోభిల్లు భక్తకోటు లిలలో తెలివితో చెలిమితో |
కరుణగల్గి జగమెల్లను సుధాదృష్టిచే బ్రోచువా ||రెం||
చ|| హొయలుమీఱ నడలుగల్గు సరసుని సదా |
కనుల జూచుచును పులకితశరీరులై ఆనంద- |
పయోధి నిమగ్నులయి ముదంబునను యశముగలవా ||రెం||
చ|| పరమ భాగవత మౌనివర శశివిభాకర సనకసనందన దిగీశ |
సురకింపురుష కనకకశిపుసుత నారదతుంబురు పవనసూను
అర్థచంద్రధర శుకసరోజభవ భూసురవరులు పరమపావనులు |
ఘనులుశాశ్వతులు కమలభవసుఖము సదానుభవులుగాక ||ఎం||
చ|| నీమేను నామవైభవమ్ములను నీ పరాక్రమ ధైర్యముల శాంత- |
మానసము నీవులను వచన సత్యమును రఘువర! నీయెడ సద్భక్తియు |
జనింపకను దుర్మతములను కల్గచేసినట్టి నీ మది |
నెఱింగి సంతతంబునను గుణభజానానంద కీర్తనము సేయువా ||రెం||
చ|| భాగవత రామాయణ గీతాది శ్రుతిశాస్త్ర పురాణ మర్మములన్ |
శివాది షణ్మతముల గూఢముల ముప్పది ముక్కోటి సురాంత- |
రంగముల భావముల నెఱిగి భావరాగ లయాది సౌఖ్యములచే |

**************************************************************************************************

*****************************************************************************************************************

చిరాయువుల్ గలిగి నిరవధిసుఖాత్ములై త్యాగరాజాప్తులైనవా ||రెం||
చ|| ప్రేమ ముప్పిరిగొనువేళ నామమును తలచేవారు |
రామభక్తుడైన త్యాగరా నుతునికి నిజదాసులైన వా- ||రెం||

7) అంబ నిన్ను నమ్మితినంటే - ఆరభి - ఆది తాళమ్

ప|| అంబ నిన్ను నమ్మితినంటే నీ కనుమానమేమమ్మ ||
అప|| శంబరవైరి జనకసోదరి శరణుజొచ్చి మనసార శ్రీజగ ||దంబ||
చ|| గీర్వాణ గణాధారి అంబశర్వాణి అఖండాకారి |
పర్వతరాజ మనోజ్ఞకుమారి నిర్వాహములేక మదిని కోరి ||
చ|| సురవైరి కదనశౌర్యే వరుణాలయ సమగాంభీర్యే |
స్వరజితకోకిల రవమాధుర్యే పరితాపము తాళకను సుచర్యే ||
చ|| శర్మదాయకి గౌరి దుష్కర్మ కలుషవన కుఠారి |
నిర్మల త్యాగరాజ హృచ్చారి ధర్మసంవర్ధని ఓంకారి ||

8) అమ్మ ధర్మసంవర్ధని ఆదుకోవమ్మ - అఠాణ - ఆది తాళమ్

ప|| అమ్మ ధర్మసంవర్ధని ఆదుకోవమ్మ మా ||యమ్మ||
అప|| ఈమహి నీసరి యెవరమ్మ శివునికొమ్మ మా ||యమ్మ||
చ|| ధాత్రీ ధరనాయక ప్రియపుత్రీ మదనకోటి మంజుళగాత్రి |
అరుణ నీరజదళనేత్రి నిరుపమ శుభగాత్రి |
పీఠనిలయే వరహస్త ధృతవలయే పరమపవిత్రి |
భక్తపాలన ధురంధరి వీరశక్తినే నమ్మినా ||నమ్మ||
చ|| అంబ కంబుకంఠి చారుకదంబగహన సంచారిణి |
బింబాధర తటిత్కోటి నిభాధరి దయావారి నిధీ |
శంబారారివైరి హృచ్ఛంకరి కౌమారి స్వరజిత |
తుంబురు నారద సంగీత మాధుర్యే దురితహారిణి మా ||యమ్మ||
చ|| ధన్యేత్ర్యంబకే మూర్ధన్యే పరమయోగి హృదయమాన్యే |
త్యాగరాజకులశరణ్యే పతితపావని కారుణ్యసాగరి |
సదా అపరోక్షము గారాదా సహ్యకన్యాతీర వాసిని |
పరాత్పరి కాత్యాయని రామసోదరి మా ||యమ్మ||

9) అమ్మ రావమ్మ తులసమ్మ - కల్యాణి - ఝంపె తాళమ్

ప|| అమ్మ రావమ్మ తులసమ్మ మము పాలింప | వమ్మ సతతము పదములే నమ్మినానమ్మ ||
చ|| నెమ్మదిని నీవిహపరమ్ము లొసగుదువనుచు | కమ్మవిల్తుని తండ్రి కలనైన బాయడట ||
చ|| నీ మృదుతనువును గని నీ పరిమళమును గని | నీమాహాత్మ్యమును గని నీరజాక్షి |
తామరస దళనేత్రుడు త్యాగరాజుని మిత్రుడు |ప్రేమతో శిరమునను బెట్టుకొన్నాడట ||

10)నగుమోము గలవాని - మధ్యమావతి - ఆది తాళమ్

ప|| నగుమోము గలవాని నా మనోహరుని | జగమేలు శూరుని జానకీవరుని ||
చ|| దేవాధిదేవుని దివ్యసుందరుని | శ్రీవాసుదేవుని సీతారాఘవుని ||
చ|| సుజ్ఞాన నిధిని సోమసూర్య లోచనుని | అజ్ఞాన తమమును అణచు భాస్కరుని ||
చ|| నిర్మలాకారుని నిఖిలాఘహరుని | ధర్మాది మోక్షంబు దయచేయు ఘనుని ||

*****************************************************************************************************************

చ|| బోధతో పలుమాఱు పూజించి నే నా-|రాధింతు శ్రీ త్యాగరాజ విన్నుని ||

11) జయమంగళం - ఘంటా ఝంపె తాళమ్

ప|| జయ మంగళం నిత్య శుభమంగళం ||

చ|| కరుణారసాక్షాయ కామరివినుతాయ |తరుణారుణాభ సుందరపదాయ |
నిరుపమ శరీరాయ నిఖిలాగమచరాయ |సురవినుతచరితాయ సువ్రతాయ ||

చ|| కుందసుమరదనాయ కుంభజసుగేయాయ |మందరాగధరాయ మాధవాయ |
కందర్పజనకాయ కామితసుఫలదాయ |బృందారకారాతి భీకరాయ ||

చ|| సర్వలోకహితాయ సాకేతసదనాయ |నిర్వికారాయ మానితగుణాయ |
సార్వభౌమాయ పోషితత్యాగరాజాయ |నిర్వాణఫలదాయ నిర్మలాయ ||

12) రామ రామ నీ వారము గామా ఆనందభైరవి - ఆది తాళమ్

ప|| రామ రామ నీవారము గామా రామ సీతా ||

అప|| రామ రామ సాధుజనప్రేమ రారా ||

చ|| మెఱుగు జేలము గట్టుక మెల్ల రారా రామ |కఱకు బంగారు సొమ్ములు కదల రారా ||

చ|| వరమైనట్టి భక్తాభీష్ట వరద రారా రామ |మఱుగు జేసికొనేదట్టి మహిమ రారా ||

చ|| మెండైన కోదండకాంతి మెఱయ రారా కనుల-|పండువగ యుండు ఉద్దండ రారా ||

చ|| చిఱునవ్వుగల మోముజూప రారా రామ |కరుణతో నన్నెల్లప్పుడు గావ రారా ||

చ|| కందర్పసుందరానందకంద రారా నీకు |వందనము జేసెద గోవింద రారా ||

చ|| ఆద్యంతరహిత వేదవేద్యా రారా భవ-|వైద్య నే నీవాడనైతి వేగ రారా ||

చ|| సుప్రసన్న సత్యరూప సుగుణ రారా రామ |అప్రమేయ త్యాగరాజునేల రారా ||

13) సీతా కల్యాణ వైభోగమే - శంకరాభరణం - ఖండలఘువు తాళమ్

ప|| సీతా కల్యాణ వైభోగమే |రామ కల్యాణ వైభోగమే ||

చ|| పవనజ స్తుతి పాత్ర పావన చరిత్ర |రవి సోమ వర నేత్ర రమణీయ గాత్ర ||

చ|| భక్తజన పరిపాల భరిత శరజాల |భుక్తి ముక్తిద లీల భూదేవ పాల ||

చ|| పామరాసుర భీమ పరిపూర్ణ కామ |శ్యామ జగదభిరామ సాకేత ధామ ||

చ|| సర్వ లోకాధార సమరైక వీర |గర్వ మానస దూర కనకాంగ ధీర ||

చ|| నిగమాగమ విహార నిరుపమ శరీర |నగధరాఘ విదార నత లోకాధార ||

చ|| పరమేశ నుత గీత భవజలధి పోత |తరణి కుల సంజాత త్యాగరాజ నుత ||

14) నా పాలి శ్రీరామ భూపాలక శంకరాభరణం/నవరోజు - ఆది తాళమ్

ప|| నా పాలి శ్రీరామ భూపాలక స్తోమ |కాపాడు సమయము నీ పాదములీర ||

చ|| భళిభళి భక్తుల పూజాఫలము నీవనుకొంటి |నళినలోచన నీకు నలుగు బెట్టేరా ||

చ|| కోటి మన్మథులైన సాటిగా నీ సొగసు |నాటి యున్నది మదిని మేటి శ్రీరామ ||

చ|| తొలి పూజా ఫలమేమొ కలిగె నీ పదసేవ |నలువకైనను నిన్ను దెలియగా తరమా ||

చ|| పతిత పావన నీవు పాలించకుంటేను |గతి మాకెవరు మమ్ముగ్రక్కున బ్రోవు ||

చ|| కోరి నీ పదసేవ సారెకు సేయను దలచి |మారమణ నాలోనే మరులు కొన్నాను ||

చ|| నిరుపేదకబ్బిన నిధిరీతి దొరికితివి |వర త్యాగరాజునికి వరద మ్రొక్కేర ||

15) పతికి హారతీరే సురటి - ఆది తాళమ్

ప|| పతికి హారతీరే సీతా ||

చ|| అతిమృదుతర సత్యభాషణునికి | అఖిలాండనాథునికి సీతా ||

చ|| బంగరురంగు భుజంగునిపైని చె- | లంగుచును మరకతాంగుడు మెఱుపు తె- |
అంగున మెఱియు తన యంగనతో బలు- | కంగ జూచి యుప్పొంగుచు సీతా ||

చ|| అక్కరతో నిరుప్రక్కల నిలచి త- | ళుక్కని మెఱయగ చక్కనిమోమున |
చుక్కలరాయని మక్కువతో సరి- | ముక్కెర కదలగ గ్రక్కున సీతా ||

చ|| రాజ విభాకర రాజధరామర | రాజశుకాజ విరాజులు చూడగ |
రాజమానమగు గాజులు ఘల్లన | రాజిత త్యాగరాజనుతునికి సీతా ||

16) పూలపాన్పుమీద - ఆహిరి - త్రిశ్రలఘు తాళమ్

ప|| పూలపాన్పుమీద బాగ పూర్ణ పవ్వళించు ||

అప|| నీలమేఘశ్యామహరే నిరుపమ రామయ్య మల్లె ||

చ|| మధుశర్కర నానుబాలు మఱి యారగించి | విధుముఖ కమ్మని విడెమువేసి నను గటాక్షించి ||

చ|| పరిమళగంధంబు మేన బాగుగాను బూసి | మెఱయగ సుమహారములను మెడనిండను వేసి ||

చ|| ఆగమోక్తమైనశయ్య నంగీకరించి | త్యాగరాజ కృతములెల్ల తథ్యమని సంతోషించి ||

17) శ్రీరామ జయ రామ యదుకులకాంభోజి - ఝంపె తాళమ్

ప|| శ్రీరామ జయ రామ శృంగార రామ యని | చింతించ రాదె ఓ మనసా ||

చ|| తళుకు జెక్కుల ముద్దు బెట్ట కౌసల్య మును | తపమేమి చేసెనో తెలియ ||

చ|| దశరథుడు శ్రీరామ రార యని బిలువ మును | తపమేమి చేసెనో తెలియ ||

చ|| తనివార పరిచర్య సేయ సౌమిత్రి మును | తపమేమి చేసెనో తెలియ ||

చ|| తన వెంట జన జూచి యుప్పొంగ కౌశికుడు | తపమేమి చేసెనో తెలియ ||

చ|| తాపమణగి రూపవతి యౌట కహల్య | తపమేమి చేసెనో తెలియ ||

చ|| ధర్మాత్మ చరణంబు సోక శివచాపమును | తపమేమి చేసెనో తెలియ ||

చ|| తన తనయ నొసగి కనులార గన జనకుండు | తపమేమి చేసెనో తెలియ ||

చ|| దహరంబు కరుగ కరమును బట్ట జానకి | తపమేమి చేసెనో తెలియ ||

చ|| త్యాగరాజాప్త యని బొగడ నారద మౌని | తపమేమి చేసెనో తెలియ ||

18)అప్ప రామ భక్తియెంతొ గొప్పరా - పంతువరాళి రూపక తాళమ్

ప|| అప్ప రామ భక్తియెంతొ గొప్పరా మా ||

అప|| త్రిప్పుటలను నిల్పి కంటి రెప్ప వలెను గాచు మా ||

చ|| లక్ష్మీ దేవి వలచునా లక్ష్మణుండు గొలుచునా | సూక్ష్మ బుద్ధి గల భరతుడు చూచి చూచి సొలసునా ||

చ|| శబరి ఎంగిలిచ్చునా చంద్రధరుడు మెచ్చునా | అబల స్వయంప్రభకు దైవమచల పదవి నిచ్చునా ||

చ|| కపి వారధి దాటునా కలికి రోట గట్టునా | అపరాధి త్యాగరాజు కానందము హెచ్చునా ||

19)అనురాగము లేని - సరస్వతి - రూపక తాళమ్

ప|| అనురాగము లేని మనసున సుజ్ఞానము రాదు ||

అప|| ఘనులైన అంతర్జ్ఞానుల కెఱుకే గాని ||

చ|| వగవగగా భుజియించు వారికి తృప్త్యౌ రీతి | సగుణ ధ్యానముపైన సౌఖ్యము త్యాగరాజనుత ||

20)అలకలల్లలాడగ - మధ్యమావతి - రూపక తాళమ్

ప|| అలకలల్లలాడగ గని ఆ రాణ్ముని యెటు పొంగెనొ ||

అప|| చెలువు మీఱగను మారీచుని మదమణచే వేళ ||

****************************************************************************************************

చ|| మునికనుసైగ దెలిసి శివ ధనువును విఱిచే సమయ-|మున త్యాగరాజ వినుతుని మోమున రంజిల్లు ||

21) ఇంత కన్న ఆనందమేమి - బిలహరి - రూపక తాళమ్

ప|| ఇంత కన్నానందమేమి ఓ రామ రామ ||

అప|| సంత జనుల కొల్ల సమ్మతి యుంటే కాని ||

చ|| ఆడుచు నాదమున బాడుచు యెదుట రా|వేడుచు మనసున గూడియుండేది చాలు ||

చ|| శ్రీహరి కీర్తనచే దేహాది యింద్రియ స-|మూహముల మఱచి సోహమైనదే చాలు ||

చ|| నీ జపముల వేళ నీ జగములు నీపై|రాజిల్లునయ్య త్యాగరాజనుత చరిత ||

22)ఇంత సౌఖ్యమని - కాపీ - ఆది తాళమ్

ప|| ఇంత సౌఖ్యమని నే జెప్ప జాల|ఎంతో యేమో యెవరికి దెలుసునో ||

అప|| దాంత సీతాకాంత కరుణా-|స్వాంత ప్రేమాదులకే దెలుసునుగాని ||

చ|| స్వర రాగ లయ సుధా రసమందు|వర రామనామమనే కండ చ-|
క్కెర మిశ్రము జేసి భుజించే శం-|కరునికి దెలుసును త్యాగరాజ వినుత ||

23)ఉండేది రాముడొకడు - హరికాంభోజి - రూపక తాళమ్

ప|| ఉండేది రాముడొకడు ఊరక చెడిపోకు మనసా ||

అప|| చండ మార్తాండ మధ్య మండలమునను చెలంగుచు ||

చ||| తామసాది గుణ రహితుడు ధర్మాత్ముడు సర్వసముడు|
క్షేమకరుడు త్యాగరాజ చిత్తహితుడు జగమునిండి ||

24)ఎవరని నిర్ణయించిరిరా - దేవామృతవర్షిణి - దెసాది తాళమ్

ప|| ఎవరని నిర్ణయించిరిరా|నిన్నెట్లారాధించిరిరా నరవరు |లె|

అప|| శివుడనో మాధవుడనో కమల|భవుడనో పరబ్రహ్మమనో |ఎ|

చ|| శివ మంత్రమునకు "మా" జీవము|మాధవ మంత్రమునకు "రా" జీవము|
ఈ వివరము తెలిసిన ఘనులకు మ్రొక్కెద|వితరణగుణ త్యాగరాజ వినుత ని |న్నె|

25)ఎవరి మాట విన్నావో - కాంభోజి - ఆది తాళమ్

ప|| ఎవరి మాట విన్నావో రావో యిందు లేవో భళి భళి ||

అప|| అవనిలో నార్షేయ పౌరుషేయమంది చోద్యమెఱుగలేనయ్య ||

చ|| భక్త పరాధీనుడనుచు పరమ భాగవతులచే వింటి|
వ్యక్తరూపుడై పలికిన ముచ్చట యుక్తమను కొంటి|
శక్తిగల మహా దేవుడు నీవని సంతోషమున నుంటి|
సత్త చిత్తుడగు త్యాగరాజనుత సత్యసంధుడనుకొంటి నిలలో ||

26)ఎంత ముద్దో ఎంత సొగసో - బిందుమాలిని - ఆది తాళమ్

ప|| ఎంత ముద్దో ఎంత సొగసో|ఎవరి వల్ల వర్ణింపదగునే ||

అప|| ఎంత వారలైనగాని కామ|చింతాక్రాంతులైనారు ||

చ|| అత్త మీద కనులాసకు దాసులు|సత్త భాగవత వేషులైరి ||
దుత్త పాల రుచి దెలియు సామ్యమే|ధురీణుడౌ త్యాగరాజ నుతుడు ||

27)ఎంతని నే వర్ణింతును - ముఖారి - రూపక తాళమ్

ప|| ఎంతని నే వర్ణింతును శబరీ భాగ్య |మెం|

అప|| దాంతులు వరకాంతలు జగమంత నిండి యుండగ |నెం|

చ|| కనులార సేవించి కమ్మని ఫలములనొసగి । తనువు పులకరింపగ పాదయుగములకు మ్రొక్కి ।
ఇనకుల పతి సముఖంబున పునరావృత్తి రహిత పద- । మును పొందిన త్యాగరాజ నుతురాలి పుణ్యమ్మును ॥

28)ఎంత నేర్చిన ఎంత జూచిన - ఉదయ రవి చంద్రిక - దేశాది తాళమ్

ప|| ఎంత నేర్చిన ఎంత జూచిన । ఎంత వారలైన కాంత దాసులే ॥
అప|| సంతతంబు శ్రీకాంత స్వాంత సి- । ద్ధాంతమైన మార్గ చింత లేని వా- ।రెం।
చ|| పరహింస పరభామాన్యధన । పరమానవాపవాద- ।
పరజీవనమ్ముల కనృతమే । భాషించేరయ్య త్యాగరాజనుత ॥

29)ఏ తావునరా నిలకడ - కల్యాణి - దేశాది తాళమ్

ప|| ఏ తావునరా నిలకడ నీకు ఎంచి చూడ నగపడవు ॥
అప|| సీతా గౌరీ వాగీశ్వరి యను । స్త్రీ రూపములందా గోవిందా ॥
చ|| భూకమలార్కానిల నభమందా లోక కోటులందా । శ్రీకరుడగు త్యాగరాజ కరార్చిత ।
శివ మాధవ బ్రహ్మాదుల యందా ॥

30)ఏల నీ దయ రాదు (బాల కనక మయ చేల) - అఠాణ - ఆది తాళమ్

ప|| ఏల నీ దయ రాదు పరాకు జేసేవేల సమయము గాదు ॥
అప|| బాల కనకమయ చేల సుజనపరి- । పాల శ్రీరమా లోల విధృత శర- ।
జాల శుభద కరుణాలవాల ఘన- । నీల నవ్య వనమాలికాభరణ
చ|| రారా దేవాదిదేవ రారా మహానుభావ । రారా రాజీవ నేత్రా రఘువరపుత్రా ।
సారతర సుధాపూర హృదయ పరి- । వార జలధి గంభీర దనుజ సం- ।
హార దశరథ కుమార బుధజన వి- । హార సకల శ్రుతిసార నాదుపై ॥
చ|| రాజాధిరాజ మునిపూజిత రవిచంద్ర । రాజలోచనశరణ్య అతిలావణ్య ।
రాజధరనుత విరాజ తురగ సుర- । రాజవందిత పదాబ్జ జనక దిన- ।
రాజకోటి సమతేజ దనుజగజ- । రాజ నిచయ మృగరాజ జలజముఖ ॥
చ|| యాగరక్షణ పరమ భాగవతార్చిత । యోగీంద్ర సుహృద్భావిత ఆద్యంతరహిత ।
నాగశయన వరనాగ వరద పు- । న్నాగ సుమధుర సదాఘమోచన స- ।
దాగతిజ ధృతపదాగమాంతచర । రాగ రహిత శ్రీత్యాగరాజ నుత ॥

31)ఓ రంగ శాయీ - కాంభోజి - ఆది తాళమ్

ప|| ఓ రంగశాయీ పిలిచితే । ఓ యనుచు రారాదా ॥
అప|| సారంగవరుడు జూచి కైలా- । సాధిపతి గాలేదా ॥
చ|| భూలోక వైకుంఠమిది యని । నీలోన నీవే యుప్పొంగి ।
శ్రీలోలుడై యుంటే మా- । చింత దీరే దెన్నడో ।
మేలోర్వలేని జనులలోనే । మిగుల నొగిలి దివ్యరూపమును ము- ।
త్యాల సరుల యురమును గనవచ్చితి । త్యాగరాజ హృద్భూషణ ॥

32)కనుగొంటిని - బిలహరి - దేశాది తాళమ్

ప|| కనుగొంటిని శ్రీరాముని నేడు
అప|| ఇనకులమందు ఇంపుగాను బుట్టి । ఇలలోన సీతా నాయకుని నేడు ॥
చ|| భరత లక్ష్మణ శత్రుఘ్నులు కొలువ । పవమాన సుతుడు పాదముల బట్ట ।
ధీరులైన సుగ్రీవ ప్రముఖులు । వినుతి సేయ త్యాగరాజనుతుని నేడు ॥

33)కనుగొను సౌఖ్యము - నాయకి - రూపక తాళమ్

ప|| కనుగొను సౌఖ్యము । కమలజుకైన గల్గునా ||

అప|| దనుజవైరి యగు రామునిి । దయ గల్గిన యతని వినా ||

చ|| తనువొకచో మనసొకచో । తగిన వేసమొకచో నిడి ।
జనులనేచు వారికి । జయమౌనే త్యాగరాజు ||

34)కలినరులకు - కుంతలవరాళి - దేశాది తాళమ్

ప|| కలినరులకు మహిమలు తెలిపేమి ఫలమనలేదా ||

అప|| ఇలను వెలయు వర వృషరాజులకటు । కుల రుచి తెలియు చందముగానీ ||

చ|| దార సుతులకై ధనములకై యూరు ।పేరులకై బహు పెద్దతనముకై ।
సారెకు భక్తవేషము గొనువారికి । తారక నామ శ్రీ త్యాగరాజార్చిత ||

35)కాలహరణమేలరా - శుద్ధ సావేరి - రూపక తాళమ్

ప|| కాలహరణమేలరా హరే సీతా రామ ||

అప|| కాలహరణ మేల సుగుణజాల కరుణాలవాల ||

చ|| చుట్టి చుట్టి పక్షులెల్ల చెట్టు వెదకు రీతి భువిని । పుట్టగానే నీ పదముల బట్టుకొన్న నన్ను బ్రోవ ||

చ|| పొడవున ఎంతాడుకొన్న భూమిని త్యాగంబు రీతి । కడు వేల్పుల మిన్న నీవు గాక యెవరు నన్ను బ్రోవ ||

చ|| దిన దినమును తిరిగి తిరిగి దిక్కు లేక శరణు జొచ్చి ।
తనువు ధనము నీదె యంటి త్యాగరాజ వినుత రామ ||

చ|| ఇష్టదైవమా మనోభీష్ట మీయలేక ఇంత । కష్టమా త్యాగరాజ కామితార్థఫల మొసంగ ||

36)కోరి వచ్చితినయ్య - బిలహరి - ఆది తాళమ్

ప|| కోరి వచ్చితినయ్య కోదండపాణి నిన్ను ||

చ|| జూచుటకెంతో నీవు సుందరమూర్తి వనుచు ||

చ|| చిత్తానికి నీ కృప విత్తమనుచు జాల ||

చ|| మెండు గుణములచే నిండు కుండ యనుచు ||

చ|| రాజాధిరాజ త్యాగరాజనుత చరిత ||

37)గంధము పుయ్యరుగా - పున్నాగవరాళి - ఆది తాళమ్

ప|| గంధము పుయ్యరుగా పన్నీరు । గంధము పుయ్యరుగా ||

అప|| అందమైన యదునందనుపై । కుందరదన లిరవొందగ పరిమళ ||

చ|| తిలకము దిద్దరుగా కస్తూరి తిలకము దిద్దరుగా । కలకలమను ముఖకళ గని సొక్కుచు ।
పలుకుల నమృతము లొలికెడు స్వామికి ||

చ|| చేలము గట్టరుగా బంగరు చేలము గట్టరుగా । మాలిమితో గోపాల బాలురతో ।
ఆల మేపిన విశాల నయనునకు ||

చ|| హారతులెత్తరుగా ముత్యాల హారతులెత్తరుగా । నారీమణులకు వారము యౌవన ।
వారక మొసగే వారిజాక్షునకు ||

చ|| పూజలు సేయరుగా మనసార పూజలు సేయరుగా । జాజులు మరి, విరజాజులు దవనము ।
రాజిత త్యాగరాజనుతునకు ||

38)చక్కని రాజ మార్గము - ఖరహరప్రియ - ఆది తాళమ్

ప|| చక్కని రాజ మార్గమే యుండగ । సందుల దూరనేలే ఓ మనసా ||

అప॥ చిక్కని పాలు మీగడ యుండగ। చీయను గంగా సాగరమేలే॥
చ॥ కంటికి సుందరతరమగు రూపమే ము-।క్కంటి నోట చెలగే నామమే త్యాగరా-।
జింటనే బాగ నెలకొన్న దైవమే యిటు-।వంటి శ్రీసాకేతరాముని భక్తియనే॥

39)చలమేలరా సాకేత రామ - మార్గ హిందోళమ్ - ఆది తాళమ్
ప॥ చలమేలరా సాకేత రామ॥
అప॥ వలచి భక్తిమార్గముతోను నిన్ను।వర్ణించుచున్న నాపై॥
చ॥ ఎందుబోదు నేనేమి చేయుదును।ఎచ్చోట నే మొర బెట్టుదును।
దండనలతో పొద్దుపోవలెనా।తాళగజాలరా త్యాగరాజ నుత॥

40)చూతాము రారే సుదతులార - ఆరభి - రూపక తాళమ్
ప॥ చూతాము రారే సుదతులార రంగపతిని॥
అప॥ సీతాపతి పూజ్యుడట శృంగార శేఖరుడట॥
చ॥ సరిగంచు శాలువట చౌకట్ల పోగులట।పరువంపు ప్రాయమట పరమాత్ముడట రంగని॥
చ॥ ముఖనిర్జిత చంద్రుడట ముద్దుమాటలాడునట।సుఖమొసంగి బ్రోచునట సుందరాంగుడట రంగని॥
చ॥ ఆగమసంచారుడట అఖిల జగత్పాలకుడట।త్యాగరాజ సన్నుతుడట తరుణులార రంగపతిని॥

41)జ్ఞానమొసగ రాదా - పూర్వీకల్యాణి - రూపక తాళమ్
ప॥ జ్ఞానమొసగ రాదా గరుడ గమన వాదా॥
అప॥ నీ నామముచే నా మది నిర్మలమైనది॥
చ॥ పరమాత్ముడు జీవాత్ముడు పదునాలుగు లోకములు।నర కిన్నర కింపురుష నారదాది మునులు।
పరిపూర్ణ నిష్కళంక నిరవధి సుఖదాయక।వర త్యాగరాజార్చిత వారము తాననే॥

42)తులసీ దళములచే - మాయామాళవగౌళ - రూపక తాళమ్
ప॥ తులసీ దళములచే సంతోషముగా బూజింతు॥
అప॥ పలుమారు చిరకాలము పరమాత్ముని పాదములను॥
చ॥ సరసీరుహ పున్నాగ చంపక పాటల కురవక।కరవీర మల్లికా సుగంధరాజ సుమముల।
ధరనివి యొక పర్యాయము ధర్మాత్ముని సాకేత-।పురవాసుని శ్రీరాముని వర త్యాగరాజ నుతుని॥

43)తెర తీయగ రాదా గౌళిపంతు - ఆది తాళమ్
ప॥ తెర తీయగ రాదా లోని।తిరుపతి వేంకట రమణ మత్సరమను॥
అప॥ పరమ పురుష ధర్మాది మోక్షముల।పారదోలుచున్నది నా లోని॥
చ॥ ఇరవొందగ భుజియించు సమయమున।ఈగ తగులురీతి యున్నది।
హరిధ్యానము సేయువేళ చిత్తము।అంత్యజువాడకు బోయినట్లున్నది॥
చ॥ మత్స్యము ఆకలిగొని గాలముచే।మగ్నమైన రీతి యున్నది।
అచ్చమైన దీప సన్నిధిని మరు-।గిడబడి చెఱచినట్లున్నది॥
చ॥ వాగుర యని తెలియక మృగ గణములు।వచ్చి తగులు రీతి యున్నది।
వేగమే నీ మతము ననుసరించిన।త్యాగరాజనుత మద మత్సరమను॥

44)తెలియ లేరు రామ భక్తి - ధేనుక - ఆది తాళమ్
ప॥ తెలియ లేరు రామ భక్తిమార్గమును॥
అప॥ ఇలనంతట తిరుగుచు గలవరించేరే గాని॥
చ॥ వేగలేచి నీటమునిగి భూతిపూసి।వేళ్ళనెంచి వెలికి శ్లాఘనీయులై।

*****************************************************************************************************

బాగ పైకమార్జన లోలురై-।రేగాని త్యాగరాజ వినుత ॥

45)తెలిసి రామ చింతనతో - పూర్ణచంద్రిక - ఆది తాళమ్

ప॥ తెలిసి రామ చింతనతో నామము।సేయవే ఓ మనసా ॥

అప॥ తలపులన్ని నిలిపి నిమిషమైన।తారక రూపుని నిజ తత్త్వములను ॥

చ॥ రామాయన చపలాక్షులపేరు।కామాదులగోరువారు వీరు।
రామాయన బ్రహ్మమునకు పేరు। ఆ మానవ జనార్తులు తీరు ॥

చ॥ అర్క మనుచు జిల్లెడ తరుపేరు।మర్కట బుద్ధులెట్లు తీరు।
అర్కుడనుచు భాస్కరునకు పేరు కు-।తర్కమనే అంధకారము తీరు ॥

చ॥ అజమనుచు మేషమునకు పేరు।నిజ కోరికలేలా గీడేరు।
అజుడని వాగీశ్వరునకు పేరు।విజయము కల్గును త్యాగరాజనుతుని ॥

46)తొలి నే జేసిన - శుద్ధ బంగాళ - ఆది తాళమ్

ప॥ తొలి నే జేసిన పూజా ఫలము।తెలిసెను నా పాలి దైవమా ॥

అప॥ పలు విధముల నే తలచి కరగగా।పలుకక నీవటు నేనిటు గాక ॥

చ॥ సరి వారలలో జౌక చేసి ఉ-।దర పోషకులను పొరుగున జేసి।
హరిదాస రహిత పురమున వేసి।దరి జూపకుండగ త్యాగరాజార్చిత ॥

47)రామా కోదండరామా - భైరవి - ఆది తాళమ్

ప॥ రామా కోదండ రామా।రామా కల్యాణ రామా ॥

చ॥ రామా సీతాపతి రామా నీవేగతి।రామా నీకుమ్రొక్కితి రామా నీచేజిక్కితి ॥

చ॥ రామా నీకెవరు జోడు రామా క్రీగంట జూడు।రామా నేను నీవాడ రామా నాతో మాటాడు ॥

చ॥ రామనామమే మేలు రామచింతనే చాలు।రామా నీవు నన్నేలు రామరాయడే చాలు ॥

చ॥ రామా నీకొకమాట రామా నాకొకమూట।రామా నీపాటేపాట రామా నీబాటేబాట ॥

చ॥ రామా నేనెందైనను రామా వేరెంచలేను।రామా యెన్నడైనను రామా బాయగలేను ॥

చ॥ రామా విరాజరాజ రామా ముఖజితరాజ।రామా భక్తసమాజ రక్షిత త్యాగరాజ ॥

48)నేమొఱబెట్టితే రూపవతి - త్రిపుట తాళమ్

ప॥ నేమొఱబెట్టితే మదిలోన నీ కాయాసము యేలరా ॥నే॥

అప॥ ఈ మానవాధములను కోరి, యెల్ల వారలవలె నుండలేను ॥నే॥

చ॥ తపమొక టొనర జేసినాననో।దానం బొకటడిగి నాననో
కపటాత్ముడై పలికి నాననో।కలిహర త్యాగరాజనుత ॥నే॥

49)సీతా లక్ష్మణ - అఠాణ - ఆది తాళమ్

ప॥ సీతా లక్ష్మణ సహితం మానస।చింతయ నిజ దాస హితం ॥

చ॥ సుర తరు కుసుమ విమానం ద్యుతి।సోమ భాస్కర సమానం ॥

చ॥ మంగళ దివ్యాకారం వర, నిగ-।మాగమ సంచారం ॥

చ॥ హనుమత్ కర ధృత చరణం హరిం।అగణిత లోకావరణం ॥

చ॥ పతిత పావన విరాజం పరి-।పాలిత త్యాగరాజం ॥

50)కరుణ జూడు - కల్యాణి - ఆది తాళమ్

ప॥ కరుణ జూడు నను కమలాపతి ॥

అప॥ చరణములే గతి - మరి మరి వేడితి।నిరతము నమ్మితి - సుమతీ కల్యాణ వేంకటపతి ॥

*****************************************************************************************************

చ|| ఆమిక చేతము - నేమము దప్పితి | నేమని బల్కుదు - సుమతీ కల్యాణ వేంకటపతి ||
చ|| పంతము తోడుత - పణతుల గూడితి శ్రీ- | కాంతుని పొందెటు - సుమతీ కల్యాణ వేంకటపతి ||
చ|| బాగుగ నన్నేలు - యోగి వినుత | త్యాగరాజ వరద - సుమతీ కల్యాణ వేంకటపతి ||

51)ఎటుల బ్రోతువో తెలియ - చక్రవాకం - త్రిపుట తాళమ్

ప|| ఎటుల బ్రోతువో తెలియ ఏకాంత రామయ్య ||
అప|| కటకట నా చరితము కర్ణ కఠోరమాయ ||
చ|| పట్టి గొడ్డురీతి భక్షించి తిరిగితి | పుట్టు లోభులనెల్ల పొట్టకై పొగడితి |
దుష్టులతో గూడి దుష్కృత్యములు సల్పి | రట్టు చేసిన త్యాగరాజుని దయతో ||

52)ధన సుత తరుణీ - కమలామనోహరి - ఆది తాళమ్

ప|| ధన సుత తరుణీ పరిజన సౌఖ్యము | దబ్బరారా రామా ||
అప|| అనయము బెత్తపు దెబ్బలబాగా | అరనిమిశము గాక ||
చ|| ఇచ్చిన ధనములు వచ్చేదాక | చిచ్చువేరె లేదు ||
చ|| ముచ్చు కొడుకు పంచీ యంటే తండ్రికి | మునిగిన దుఃఖమురా ||
చ|| కులసతి పరుల జూచునో యని | కోపము గలుగునురా ||
చ|| వచ్చిన బంధువులకు | దయలేక వార్తలాడితే వెతరా ||
చ|| రాజసన్నుతి సేయక త్యాగ- | రాజనుతుని దెలిసి బ్రతుకగ ||

53)హరి హరి యనుకోవే - పంతువరాళి - ఆది తాళమ్

ప|| హరి హరి యనుకోవె నీహృదయార్తులెల్ల తొలగజేయు త్రోవె ||
చ|| పంతము ఊదేరు ఈ జగ- | మంత శ్రీహరి యనుచును పలుమారు ||
చ|| భేదము తోచదురా సద్గురు- | పాదమందు బుద్ధి కుదుర జేసుకోరా ||
చ|| రాజమార్గమురా త్యాగ- | రాజు పూజించే బ్రతుకు త్రోవరా ||

54)ఉండి ఏమి ఉర్వి - యదుకులకాంభోజి - ఆది తాళమ్

ప|| ఉండి ఏమి ఉర్వి భారముగా ||
అప|| ఉండి ఏమి భారముగా కో- | దండపాణిని కనులనిండ చూడనివా (రుండి ఏమి) ||
చ|| మనసున నిత్య నూతనమైన సొగసును | మరి మరి గానలేక |
నెనరున త్యాగరాజుని పొగడక | కానరానిది కనుచు వినరానిది వినుచు ||

55)ముత్యాల చవికెలో - అమీర్కల్యాణి ఖండ చాపు తాళమ్

ప|| ముత్యాల చవికెలో | ముదము మీరగను |
సత్యవంతుడు సీతా- | సతితో చల్లగను ||
చ|| అద్దాలమంటపం- | బమరు రాఘవుని |
ముద్దుగారగ జూచి | మునులెల్ల పొగడగ ||
చ|| దేవసుదతలు పట్ట | దివ్యజ్యోతులను |
పావనుని గుణములను | పాడేరు మిగుల ||
చ|| సురలు సుమముల వాన | గురియింపజేసి |
సరసిజాక్షుని జూచి | సంతసిల్లగను ||
చ|| రాగ తాళ మృదంగ | రవళిచే బాగా |
త్యాగరాజవ్వేళ | దయతో పాడగను ||

56)దుర్మార్గ చరాధముల - రంజని - రూపక తాళమ్

ప॥ దుర్మార్గ చరాధములను । దొర నీవన జాలరా ॥

అప॥ ధర్మాత్మక ధన ధాన్యము । దైవము నీవై యుండగ ॥

చ॥ పలుకుబోటిని సభలోన । పతిత మానవుల కొసగే ।
ఖలుల నెచ్చోట పొగడను శ్రీ- । కర త్యాగరాజ వినుత ॥

57)దొరకునా ఇటువంటి సేవ - బిలహరి - ఆది తాళమ్

ప॥ దొరకునా ఇటువంటి సేవ ॥

అప॥ దొరకునా అల్ప తప మొనరించిన భూ- । సురవరులకైన సురలకైన ॥

చ॥ తుంబుర నారదులు సుగుణకీర్త- । నంబుల నాలాపము సేయగా ।
అంబరీషముఖ్యులు నామము సే- । యంగ జాజులపై చల్లగా ।
బింబాధరలగు సురవారాళి- । వేణులు నాట్యములాడగా ।
అంబుజభవ పాకారు లిడుగడల । నన్వయ బిరుదావళిని బొగడగా ।
అంబరవాస సతులు కరకంక- । ణంబులు ఘల్లని విసరగ మణిహా- ।
రంబులు గదలగ నూచే ఫణి త- । ల్పంబున నెలకొన్న హరిని గనుగొన ॥

చ॥ మరకతమణిసన్నిభ దేహంబున । మెఱుగు కనకచేలము శోభిల్ల ।
చరణయుగ నఖావళికాంతులు । చందురు పిల్లలను గేర
వరనూపురము వెలుగగ గరయుగమున । వజ్రపు భూషణములు మెఱయ ।
ఉరమున ముక్తాహారములు మఱియు । ఉచితమైన మకరకుండలంబులు ।
చిఱునవ్వులుగల వదనంబున ముం- । గురు లద్దంపు గపోలము ముద్దు ।
గురియు దివ్యఫాలంబున దిలకము । మెఱసే భువిలావణ్యనిధిని గన ॥

చ॥ తామస గుణ రహిత మునులకు బొగడ । దరము గాకనే భ్రమసి నిల్వగ ।
శ్రీమత్కనకపు తొట్లపైని । చెలువొందగ గొలువుండగ ।
కామిత ఫలదాయకియౌ సీత । కాంతుని గని యుప్పొంగగా ।
రామబ్రహ్మ తనయుడౌ త్యాగ- । రాజు తా బాడుచు నూచగ ।
రాముని జగదోద్ధారుని సురరిపు । భీముని త్రిగుణాతీతుని పూర్ణ ।
కాముని చిన్మయ రూపుని సద్గుణ । ధాముని కనులార మదిని గనుగొన ॥

58)నను పాలింప నడచి - మోహన - ఆది తాళమ్

ప॥ నను పాలింప నడచి వచ్చితివో నా ప్రాణనాథ ॥

అప॥ వనజ నయన మోమును జూచుటే జీ- । వనమని నెనరున మనసు మర్మము దెలిసి ॥

చ॥ సురపతి నీలమణినిభ తనువుతో । ఉరమున ముత్యపు సరుల చయముతో ।
కరమున శరకోదండ కాంతితో । ధరణి తనయతో త్యాగరాజార్చిత ॥

59)నను గన్న తల్లి - సింధుకన్నడ - ఆది తాళమ్

ప॥ నను కన్న తల్లి నా భాగ్యమా । నారాయణి ధర్మాంబికే ॥

అప॥ కనకాంగి రమాపతి సోదరీ । కరుణింపవే కాత్యాయని ॥

చ॥ కావు కావు మనినే మొరబెట్టగా । కరుగదేమి మది కమలలోచని ।
నీవు బ్రోవకున్న ఎవరు బ్రోతురు స- । దా వరంబొసగు త్యాగరాజనుతే ॥

60)పాహి పరమ దయాళో హరే - కాపీ - ఆది తాళమ్

ప|| పాహి పరమ దయాళో హరే మాం ||

చ|| సుందరానన ముకుంద రాఘవ పు-|రందరాదినుత మందరాగధర ||

చ|| పంకజాప్త హరిణాంక నయన సీ-|తాంక సుగుణ మకరాంక జనక మాం ||

చ|| మంజుభాషణ నిరంజనాప్త హృ-|త్పంజనాంతచర కంజలోచన ||

చ|| పూర్ణ రూప కలశార్ణవ స్థిత సు-|పర్ణ వాహన సువర్ణచేలధర ||

చ|| నాగశయన భవరోగ నాశక స-|దాగతిజహిత త్యాగరాజనుత ||

61)కంటకులను నమ్మనేరనురా - సావేరి - చాపు తాళమ్

ప|| కంటకులను నమ్మనేరనురా ము-|క్కంటి సన్నుత శ్రీరామ||

అప|| కుంటి వంటిదాసవెంట తిర్చేటి|వంటి దైవము నీవింటనుండగనే ||

చ|| ఆశలచేత ధనేశుల గాచిన|గాసి చాలను వృధాశలు జూపే ||

చ|| తెలియక ఇన్నాళ్ళు కలినరులను నమ్మి|యలసితిగాని యాకలి దీర్పలేని ||

చ|| తోషింపజేసే వేషము ధరియించి|భాషించినా కంఠశోషణేగాని ||

చ|| మనుజ సమూహములను కన్నతావున|కనులు మూసి తెరచినగానీ ||

చ|| దిన దినమును పౌరుల బిల్చి తత్త్వము|వినయము నుపదేశించిన కాసివ్వని ||

చ|| కొంచెపు నరులకు వంచనచేత నే-|గించి (నను) జగద్వంచకులయ్యే ||

చ|| శీలులైన గుణశాలు లుండగా మాయా-|జాల నరుల భాగ్యశాలు లనేటి ||

చ|| ఎనరాని కోరికే కొనసాగ లేకుంటె|మనసున నిను దూరుకొనిన దురాత్మ ||

చ|| సుముఖానకెల్లపైకములకు తాననే-|విముఖమైతే దైవములను దూరే ||

చ|| కరిధనతనయ నికరముల గోరుచు|ఫరవలేక నిన్ను మరచియుండేటి ||

చ|| విడనని రామునిపై ద్రుఢభక్తిదెలిసి ప-|సిడిగన్న మాత్రాన విడిచిపెట్టు ||

చ|| రాజ దశరథరాజ సుపుత్ర|రాజ మా త్యాగరాజనుత పవిత్ర ||

చ|| ఆగత జన పోషణాగమ సంచార|త్యాగరాజ హృదయాకర నిన్నువినా ||

చ|| నతజన పోషణ మితపరిభాషణ|శ్రిత త్యాగరాజ సన్నుత సర్వలోక ||

చ|| పరమ పావననామ కరుణా సింధో|వర త్యాగరాజ హృచ్చర దీనబంధో ||

62)లాలి యూగవయ్యా - కేదారగౌళ - ఆది తాళమ్

ప|| లాలి యూగవయ్యా నాపాలి దైవమా రామా ||

అప|| మాలిమి గల సీత తోను మంచముననను పవ్వళించి ||

చ|| శ్రీకోశల పురనివాస జీవ దేవ చిద్విలాస|పాకారి మణి ప్రకాశ పద్మనాభ దరహాస ||

చ|| సుర భామలు ప్రేమమీర సొగసుగాను పాడగా|సురతను సుమ వర్షములు సురలు కురియ జేయగ ||

చ|| పాలు వెన్న పరమానము బాగుగ నీవారగించి|బాలుడైన త్యాగరాజు భాషణముల నాలకించి ||

63)నగుమోము గనలేని - అభేరి - ఆది తాళమ్

ప|| నగుమోము గనలేని నా జాలి దెలిసి|నను బ్రోవగ రాదా శ్రీ రఘువర నీ ||

అప|| నగరాజ ధర నీదు పరివారులెల్ల|ఒగి బోధన జేసే వారలు గారే అటులుండదురె నీ ||

చ|| ఖగరాజు నీ యానతి విని వేగ చనలేడో|గగనానికి ఇలకు బహుదూరం బనినాడో ||

జగమేలే పరమాత్మ ఎవరితో మొరలిడుదు|వగ జూపకు తాళను నన్నేలుకోరా త్యాగరాజనుత నీ ||

64)నాద తను మనిశం - చిత్తరంజని - ఆది తాళమ్

ప|| నాద తనుమనిశం శంకరం|నమామి మే మనసా శిరసా ||

****************************************************************************************************

అప॥ మోదకర నిగమోత్తమ సామ। వేద సారం వారం వారం॥
చ॥ సద్యోజాతాది పంచ వక్త్రజ । సరిగమ పదనీ వరసప్తస్వర।
విద్యాలోలం విదళిత కాలం । విమల హృదయ త్యాగరాజపాలం॥

65)నిధి చాల సుఖమో - కల్యాణి - త్రిపుట తాళమ్

ప॥ నిధి చాల సుఖమో రాముని స-।న్నిధి సేవ సుఖమా నిజముగ బల్కు మనసా॥
అప॥ దధి నవనీత క్షీరములు రుచో। దాశరథీ ధ్యాన భజన సుధారసము రుచో॥
చ॥ శమదమమను గంగా స్నానము సుఖమా। కర్దమ దుర్విషయ కూపస్నానము సుఖమా।
మమత బంధనయుత నరస్తుతి సుఖమా। సుమతి త్యాగరాజ నుతుని కీర్తన సుఖమా॥

66)నిన్నాడ నేల నీరజాక్ష - కన్నడ - ఆది తాళమ్

ప॥ నిన్నాడ నేల నీరజాక్ష। కన్న వారిపైని కాక సేయనేల॥
చ॥ కర్మానికి తగినట్టు కార్యములు నడిచేని। ధర్మానికి తగినట్టు దైవము బ్రోచేని॥
చ॥ చిత్తానికి తగినట్టు సిద్ధియు కలిగేని। విత్తానికి తగినట్టు వేడుక నడిచేని॥
చ॥ సత్త్వ రూప నిన్ను సన్నుతి జేసి। తత్త్వము తెలిసిన త్యాగరాజునికి॥

67)నిను వినా నా మదెందు - నవరస కన్నడ - రూపక తాళమ్

ప॥ నిను వినా నా మదెందు నిలువదే శ్రీహరి హరి॥
అప॥ కనులకు నీ సొగసెంతో క్రమ్మి యున్నది గనుక॥
చ॥ నీదు కథలు వీనులందు నిండి యున్నది। నిండియున్నది రామ నిండియున్నది।
శ్రీద నీ నామము నోట జెలగియున్నది గనుక॥
చ॥ నేను ఎచట జూచినను నీవై యున్నది। నీవైయున్నది రామ నీవైయున్నది।
భాను వంశతిలక నీదు భక్తుడనుచు పేరు గనుక॥
చ॥ కపటమౌ మాటలెల్ల కమ్మనైనది। కమ్మనైనది రామ కమ్మనైనది।
తపము యోగ ఫలము నీవె త్యాగరాజ సన్నుత॥

68)నీ దయరాదా - వసంతభైరవి - రూపక తాళమ్

ప॥ నీ దయరాదా (రామ)॥
అప॥ కాదనె వారెవరూ కల్యాణ రామ॥
చ॥ నను బ్రోచే వాడని నాడే తెలియ। ఇన వంశతిలక ఇంత తామసమా॥
చ॥ అన్నిటి కధికారివని నే బొగడితి। మన్నించితే నీదు మహిమకు తక్కువా॥
చ॥ రామ రామ రామ త్యాగరాజ హృద్సదన। నా మది తల్లడిల్లగా న్యాయమా వేగమే॥

69)నీకే తెలియకపోతే - ఆనందభైరవి - రూపక తాళమ్

ప॥ నీకే తెలియకపోతే నేనేమి సేయుదురా॥
అప॥ లోకాధారుడవై నాలోని ప్రజ్వలించే జాలి॥
చ॥ ఎందెందు జూచిన ఎందెందు బలికిన। ఎందెందు సేవించిన ఎందెందు బూజించిన।
అందందు నీవని తోచేటందుకు నీ పాదారవిందమును। ధ్యానించిన దెందుకని త్యాగరాజ సన్నుత॥

70)నీ వాడనే గాన - సారంగ - ఝంపె తాళమ్

ప॥ నీ వాడనే గాన నిఖిల లోక నిధాన। నిమిష మోర్వగ గలనా॥
అప॥ దేవాధిదేవ భూదేవ వరపక్ష। రాజీవాక్ష సాధుజన జీవన సనాతన॥
చ॥ సత్యంబు నిత్యంబు సమరమున శౌర్యంబు। అత్యంత రూపంబు అమిత బలము।

నిత్యోత్సవంబు గల నీకు నిజ దాసుడని। తథ్యంబు బల్కు శ్రీత్యాగరాజార్చిత ॥

71)ప్రక్కల నిలబడి - ఖరహరప్రియ - త్రిపుట తాళమ్

ప॥ ప్రక్కల నిలబడి కొలిచే ముచ్చట బాగ దెల్పరాదా ॥

అప॥ చుక్కలరాయని గేరు మోము గల। సుదతి సీతమ్మ సౌమిత్రి రాముని కిరు ॥

చ॥ తనువుచే వందన మొనరించు చున్నారా। చనువున రామ కీర్తనసేయుచున్నారా।
మనసున దలచి మైమరచి యున్నారా। నెనరుంచి త్యాగరాజునితో హరి హరి మీరిరు ॥

72)పలుకవేమి నా దైవమా - పూర్ణచంద్రిక - ఆది తాళమ్

ప॥ పలుకవేమి నా దైవమా రామా। పరులు నవ్వేది న్యాయమా ॥

అప॥ అలుగ కారణమేమిరా రామ నీ-। వాడించినట్లు యాడిన నాతో ॥

చ॥ తల్లి తండ్రులు భక్తి నొసగి రక్షించిరి। తక్కిన వారలెంతో హింసించిరి।
తెలిసి యూరకుండేది యెన్నాళ్ళురా। దేవాధిదేవ త్యాగరాజునితో ॥

73)పట్టి విడువ రాదు - మంజరి - ఆది తాళమ్

ప॥ పట్టి విడువ రాదు నా చెయి పట్టి విడువ రాదు నాచెయి ॥

అప॥ పుట్టిన నాడే నిజ భక్తిని మెడగట్టి గుట్టు చెదరక బ్రోచి చెయి ॥

చ॥ నిత్యానిత్యములను బోధించి కృత్యాకృత్యములను తెలిపించి।
ప్రత్యేకుడు నీవని కనిపించి భృత్యుడైన త్యాగరాజు చెయి ॥

74)బంటు రీతి కొలువీయవయ్య - హంసనాదం- ఆది తాళమ్

ప॥ బంటు రీతి కొలువీయవయ్య రామ ॥

అప॥ తుంట వింటివాని మొదలైన। మదాదుల బట్టి నేలగూల జేయు నిజ ॥

చ॥ రోమాంచమనే ఘన కంచుకము। రామభక్తుడనే ముద్ర బిళ్ళయు।
రామనామమనే వరఖడ్గమివి। రాజిల్లునయ్య త్యాగరాజునికి ॥

75)బాగాయెనయ్య - చంద్రజ్యోతి - ఆది తాళమ్

ప॥ బాగాయెనయ్య నీ మాయలెంతో। బ్రహ్మకైన కొనియాడ తరమా ॥

అప॥ ఈ గారడము నొనరించుచును। నేగాదనుచు బల్కేదియును ॥

చ॥ అలనాడు కౌరవుల నణచమన। అలరి దోసమనే నరుని జూచి పాప।
ఫలము నీకు తనకు లేదని చక్కగ। పాలింప లేదా త్యాగరాజ నుత ॥

76)బ్రోవ భారమా - బహుదారి - రూపక తాళమ్

ప॥ బ్రోవ భారమా రఘురామా భువనమెల్ల నీవై నన్నొకని ॥

అప॥ శ్రీవాసుదేవ ఆండకోట్లు కుక్షిని ఉంచుకోలేదా నన్ను ॥

చ॥ కలశాంబుధిలో దయతో నమరులకి యది గాక గోపికలకై।
కొండనెత్త లేదా కరుణాకర త్యాగరాజుని ॥

77)భజన సేయ రాదా - అఠాణ - ఆది తాళమ్

ప॥ భజన సేయరాదా (రామ) ॥

అప॥ అజ రుద్రాదులకు సతతమాత్మ మంత్రమైన రామ ॥

చ॥ కటికు బంగారువల్వ కటినెంతో మెఱయగ। చిరునవ్వులు గల మొగమును చింతించి చింతించి ॥

చ॥ అరుణాభాధరమును సురుచిర దంతావళిని। మెఱయు కపోల యుగమును నిరతమును దలచి దలచి ॥

చ॥ బాగుగ మానస భవ సాగరము తరియించి। త్యాగరాజు మనవిని విని తారకమగు రామ నామ ॥

****************************************************************************************************

78)భజన సేయవే - కల్యాణి - రూపక తాళమ్
ప॥ భజన సేయవే మనసా పరమ భక్తితో శ్రీరాముని ॥
అప॥ అజరుద్రాదులకు భూసురాదుల కరుదైన రామ ॥
చ॥ నాద ప్రణవ సప్తస్వర వేద వర్ణ శాస్త్ర। పురాణాది చతుష్షష్టి కళల భేదము కలిగే।
మోదకర శరీరమెత్తి ముక్తి మార్గమును తెలియక। వాదతర్కమేల శ్రీమదాది త్యాగరాజ నుతుని ॥

79)మనసా ఎటులోర్తునే - మలయమారుతం - రూపక తాళమ్
ప॥ మనసా ఎటులోర్తునే నా మనవిని చేకొనవే ఓ ॥
అప॥ దినకర కుల భూషణుని దీనుడవై భజన జేసి। దినము గడుపుమనిన నీవు వినవదేల గుణవిహీన ॥
చ॥ కలిలో రాజస తామస గుణములు గలవారి చెలిమి। కలిసి మెలిసి తిఱుగుచు మఱి కాలము గడపకనే।
సులభముగా గడతేరను సూచనలను దెలియజేయు। ఇలను త్యాగరాజు మాట వినవదేల గుణవిహీన ॥

80)మనసులోని మర్మమును - హిందోళం - ఆది తాళమ్
ప॥ మనసులోని మర్మమును తెలుసుకో। మానరక్షక మరకతాంగ నా ॥
అప॥ ఇనకులాప్త నీవెగాని వేరెవరు లేరు ఆనంద హృదయ ॥
చ॥ మునుపు ప్రేమగల దొరవై సదా। చనువునేలినది గొప్పగాదయ్యా।
కనికరమ్ముతో నీ వేళ నా। కరము బట్టు త్యాగరాజ వినుత ॥

81)మనవాలకించ రాదటే - నళినకాంతి - ఆది తాళమ్
ప॥ మనవాలకించ రాదటే। మర్మమెల్ల దెల్పెదనే మనసా ॥
అప॥ ఘనుడైన రామచంద్రుని। కరుణాంతరంగము తెలిసిన నా ॥
చ॥ కర్మ కాండ మతాకృష్టులై భవ। గహనచారులై గాసి జెందగా।
కని మానవావతారుడై। కనిపించినాడే నడత త్యాగరాజు ॥

82)మఱి మఱి నిన్నే మొరలిడ - కాంభోజి -ఆది తాళమ్
ప॥ మఱి మఱి నిన్నే మొరలిడ నీ మనసున దయరాదు ॥
అప॥ కరి మొఱ విని సరగున చన నీకు। కారణమేమి సర్వాంతర్యామి ॥
చ॥ కరుణతో ధ్రువుని కెదుట నిల్చిన। కథ విన్నానయ్యా।
సురరిపు తనయునికై నరమృగమౌ। సూచనలేమయ్యా।
మఱచి యున్న వనచరుని బ్రోచిన। మహిమ దెలుపవయ్యా।
ధరను వెలయు త్యాగరాజ సన్నుత। తరము గాదిక నే విననయ్యా ॥

83)మరుగేలరా - జయంతశ్రీ - ఆది తాళమ్
ప॥ మరుగేలరా ఓ రాఘవా ॥
అప॥ మరుగేల చరాచర రూప। పరాత్పర సూర్య సుధాకర లోచనా ॥
చ॥ అన్ని నీవనుచు నంతరంగమున। తిన్నగా వెదకి తెలుసుకొంటి నయ్య।
నిన్నె గాని మదిని ఎన్న జాల నొరుల। నన్ను బ్రోవ వయ్య త్యాగరాజ నుత ॥

84)మా జానకి చెట్టబట్టగ - కాంభోజి - దేశాది తాళమ్
ప॥ మా జానకి చెట్టబట్టగ మహరాజు వైతివి ॥
అప॥ రాజ రాజ వర రాజీవాక్ష విను। రావణారి యన రాజిల్లు కీర్తియు ॥
చ॥ కాన కేగి యాజ్ఞ మీరక మాయాకార మునిచి శిఖిచెంతనే యుండి।
దానవుని వెంటనే చని యశోక తరుమూల నుండి।

వాని మాటలకు కోపగించి కంట వధియించకనే యుండి ।
శ్రీనాయక యశము నీకే కల్గజేయ లేద త్యాగరాజ పరిపాల ॥

85)మేరు సమాన ధీర - మాయామాళవగౌళ - ఆది తాళమ్

ప॥ మేరు సమాన ధీర వరద రఘు- । వీర జూతాము రారా మహా ।

అప॥ సార సార వయ్యారపు నడలను । నీరదకాంతిని నీ ఠీవిని మహా ॥

చ॥ అలకల ముద్దును తిలకపు తీరును । తళుకు చెక్కులతో తనరు నెమ్మోమును ।
గళమున శోభిల్లు కనక భూషణములను । దళిత దుర్మానవ త్యాగరాజార్చిత ॥

86)మోక్షము గలదా - సారమతి - ఆది తాళమ్

ప॥ మోక్షము గలదా భువిలో జీవన్ముక్తులు గాని వారలకు ॥

అప॥ సాక్షాత్కార నీ సద్భక్తి సంగీత జ్ఞాన విహీనులకు ॥

చ॥ ప్రాణానల సంయోగము వలన ప్రణవ నాదము సప్తస్వరములై పరగ ।
వీణానాద లోలుడౌ శివ మనోన్విత మెరుగరు త్యాగరాజ వినుత

87)యోచనా కమల లోచన - దర్బారు - ఆది తాళమ్

ప॥ యోచనా కమల లోచన నను బ్రోవ ॥

అప॥ సూచన తెలియక నొరుల । యాచన జేతుననుచు నీకు ।
తోచెనా ద్యుతి విజితాయుత । విరోచన నన్ను బ్రోవనింక ॥

చ॥ కేచన నిజ భక్త నిచయ పాప । విమోచన గల బిరుదెల్ల గొని ।
నన్నేచనా కృతవిపినచర । వరాభిషేచనా త్యాగరాజ పూజిత ॥

88)రఘువీర రణధీర - హుసేని - రూపక తాళమ్

ప॥ రఘువీర రణధీర రారా రాజకుమార ॥

అప॥ భృగు సూను మద విదార బృందారకాధార ॥

చ॥ రావణ ఘటకర్ణ బలారాతి రిపునగ నగారీ । స్థావర జంగమ రూప త్యాగరాజ హృచ్చారీ ॥

89)రమించు వారెవరురా - సుపోషణి - రూపక తాళమ్

ప॥ రమించు వారెవరురా రఘూత్తమా నిను వినా ॥

అప॥ శమాది షడ్గుణ గణ సకల భువన జనులలో ॥

చ॥ రమ్ యనే సుమర్మము రామ యనే శర్మము- । లసదమర వరుల కబ్బెనో త్యాగరాజ సన్నుత ॥

90)రాగసుధా రస పానము - ఆందోళిక - ఆది తాళమ్

ప॥ రాగ సుధారస పానము చేసి రంజిల్లవే ఓ మనసా ॥

అప॥ యాగ యోగ త్యాగ భోగ ఫలమొసంగే ॥

చ॥ సదా శివమయమగు నాదోంకార స్వర । విదులు జీవన్ముక్తులని త్యాగరాజు తెలియు ॥

91)రామభక్తి సామ్రాజ్య - శుద్ధ బంగాళ - ఆది తాళమ్

ప॥ రామ భక్తి సామ్రాజ్య - మేమానవుల కబ్బెనో మనసా ॥

అప॥ ఆ మానవుల సందర్శన - మత్యంత బ్రహ్మానందమే మనసా ॥

చ॥ ఈ లాగని వివరింపలేను - చాలా స్వానుభవ వేద్యమే ।
లీలాస్పష్ట జగత్త్రయమనే - కోలాహల త్యాగరాజ నుతుమౌ ॥

92)రామా నీ యెడ ప్రేమ రహితులకు - ఖరహరప్రియ - దేశాది తాళమ్

ప॥ రామా నీ యెడ ప్రేమ రహితులకు నీ- । నామ రుచి తెలియునా ఓ సీతా ॥

అప|| కామినీవేషధారికి సాధ్వీనడత-|లేమైన తెలుసునా ఆ రీతి సీతా ||
చ|| తన సౌఖ్యము తానెరుగక | ఒరులకు తగు బోధన సుఖమా |
ఘనమగు పులి గోరూపమైతే | త్యాగరాజనుత శిశువు పాలు కల్గునా ||

93)రామా నిను నమ్మిన - మోహన - ఆది తాళమ్

ప|| రామా నిన్ను నమ్మిన వారము కామా సకల లోకాభి ||
అప|| పామరజన దూర వర గుణఘృణాపాంగ | శుభాంగ ముని హృదయాబ్జ భృంగ ||
చ|| వాలాయముగాను రాను జాగేల | సుగుణ దశరథ నృపాల, |
హృదయానందకర శ్రీలోల, పాల వెలయుమిక, | ఫాలలోచన హృదయాల, యాప్తజన పాల, |
కనకమయ చేల, ఇక పరాకేల | ఇపుడు మమ్మేల నీదు మనసేల రాదు ||
చ|| నీవే గతి యంటిని గాని నే వేరేమి యెరుగను | ముందర రావే నీ పద పంకజ భక్తి|
నీవే భావజారి నుత దేవ | నీదు పదసేవా ఫలము మము గావునే |
పతిత పావన త్రిదశ భావనీయ | ముని జీవనానిశము బ్రోవ వేల శ్రీరామ ||
చ|| ధారాధర నిభ దేహ జనాధారా | దురితౌఘ జలద సమీరా త్యాగరాజ హృదయాగార |
సార హీన సంసారమందు వేసారి నిన్ను మనసార | నమ్ముకొన నేరలేని నేనూరక |
ఇక విచారమందుటకు మేర గాదు శ్రీరామ ||

94)వందనము రఘునందన - శహన - ఆది తాళమ్

ప|| వందనము రఘు నందనా సేతు-| బంధనా భక్త చందనా రామ ||
చ|| శ్రీదమా నాతో వాదమా నే-| భేదమా ఇది మోదమా రామ ||
చ|| శ్రీరమా హృచ్చారమా బ్రోవ-| భారమా రాయబారమా రామ ||
చ|| వింటిని నమ్ముకొంటిని శరణంటిని రమ్మంటిని రామ ||
చ|| ఓడను భక్తి వీడను ఒరుల వేడను నీ వాడను రామ ||
చ|| కమ్మని విడె మిమ్మని వరము కొమ్మని పలుక రమ్మని రామ ||
చ|| న్యాయమా నీకాదాయమా ఇంత హేయమా ముని గేయమా రామ ||
చ|| చూడుమీ కాపాడుమీ మమ్ము పోడమిగా కూడుమీ రామ ||
చ|| క్షేమము దివ్య ధామము నిత్య నేమము రామ నామము రామ ||
చ|| వేగరా కరుణా సాగరా శ్రీ త్యాగరాజ హృదాకార రామ ||

95)వాసుదేవ యని వెడలిన - కల్యాణి - ఆది తాళమ్

ప|| వాసుదేవ యని వెడలిన యా దౌవారికుని గనరే ||
అప|| వాసవాది సుర పూజితుడై | వారిజనయనుని మదిని దలచుచును ||
చ|| నీరు కావి దోవతులను గట్టి | నిటలమునను శ్రీచూర్ణము బెట్టి |
సారి వెడలి ఈ సభలో జుట్టి | సారెకు బంగరు కోలను బట్టి ||
చ|| మాటి మాటికిని మీసము దువ్వి | మన్మథరూపుడు తానని క్రొవ్వి |
దాటి దాటి పడుచును తా నివ్విధంబున బలకుచు పక పక నవ్వి ||
చ|| బాగు మీర నటనము చేయుచును | పతితపావనుని తావేడుచును |
రాగ తాళ గతులను పాడుచును | త్యాగరాజ సన్నుతుని పొగడుచును ||

96)విదులకు మ్రొక్కెద - మాయామాళవగౌళ - ఆది తాళమ్

ప|| విదులకు మ్రొక్కెద సంగీత కోవిదులకు మ్రొక్కెద ||

అప॥ ముదమున శంకరకృత సామ నిగమ। విదులకు నాదాత్మక సప్త స్వర॥
చ॥ కమలా గౌరీ వాగీశ్వరి విధి। గరుడధ్వజ శివ నారదులు।
అమరేశ భరత కాశ్యప చండీశాంజనేయ గుహ గజముఖులు।
సుమృకండుజ కుంభజ తుంబురు వర సోమేశ్వర శార్ఙ్గదేవ నందీ।
ప్రముఖులకు త్యాగరాజ వంద్యులకు బ్రహ్మానంద సుధాంబుధి మర్మ॥

97)వేణుగానలోలుని గన - కేదారగౌళ - రూపక తాళమ్

ప॥ వేణుగాన లోలుని గన వేయి కన్నులు గావలెనే॥
అప॥ అలివేణులెల్ల దృష్టి చుట్టి వేయుచు మ్రొక్కుచు రాగ॥
చ॥ వికసిత పంకజ వదనలు వివిధ గతుల నాడగ॥
చ॥ నొకరి కొకరు కరమున నిడి యోరకనుల జూడగ॥
చ॥ శుక రవములు గల తరుణులు సొగసు గాను బాడగ॥
చ॥ సకల సురులు త్యాగరాజ సఖుని వేడగ వచ్చే॥

98)శివ శివ శివ యన రాదా - పంతువరాళి- ఆది తాళమ్

ప॥ శివ శివ శివ యన రాదా ఓరీ॥
అప॥ భవ భయ బాధల నణాచుకోరాదా॥
చ॥ కామాదుల తెగ గోసి ।పర భామల పరుల ధనముల రోసి।
పామరత్వము నెడబాసి అతి।నేమముతో బిల్వార్చన చేసి॥
చ॥ సజ్జన గణముల గాంచి ఓరీ। ముజ్జగదీశ్వరులని మదినెంచి।
లజ్జాదుల దొలగించి తన। హృజ్జలజమునను పూజించి॥
చ॥ ఆగమముల నుతియించి బహు। బాగు లేని భాషలు చాలించి।
భాగవతులను పోషించి ఓరీ। త్యాగరాజ సన్నుతుడని ఎంచి॥

99)శాంతము లేక సౌఖ్యము లేదు - సామ - ఆది తాళమ్

ప॥ శాంతము లేక సౌఖ్యము లేదు సారసదళ నయనా॥
అప॥ దాంతునికైన వేదాంతునికైన॥
చ॥ దారసుతలు ధన ధాన్యములుండిన। సారెకు జప తప సంపద కలిగి॥
చ॥ యాగాది కర్మములన్నియు జేసిన। బాగుగ సకల హృద్భావము దెలిసిన॥
చ॥ ఆగమ శాస్త్రములన్నియు జదివిన। భాగవతులనుచు బాగుగ పేరైన॥
చ॥ రాజాధిరాజ శ్రీరాఘవ త్యాగరాజ। వినుత సాధు రక్షక తనకుప॥

100) శ్రీరామ పాదమా - అమృతవాహిని - ఆది తాళమ్

ప॥ శ్రీరామ పాదమా నీ కృప జాలునే చిత్తానికి రావే॥
అప॥ వారిజభవ సనక సనందన। వాసవ నారదాదులెల్ల పూజించే॥
చ॥ దారిని శిలయై తాపము తాళక। వారము కన్నీరును రాల్చగ।
శూర! అహల్యను జూచి బ్రోచితా రీతి। ధన్యు సేయవే త్యాగరాజ గేయమా॥

101) శోభిల్లు సప్త స్వర - జగన్మోహిని - రూపక తాళమ్

ప॥ శోభిల్లు సప్తస్వర సుందరుల భజింపవె మనసా॥
అప॥ నాభి హృత్కంఠ రసనా నాసాదుల యందు॥
చ॥ ధర ఋక్సామాదులలో వర గాయత్రీ హృదయమున।

సుర భూసుర మానసమున శుభ త్యాగరాజునియెడ ॥

102) సంగీత జ్ఞానము - ధన్యాసి - ఆది తాళమ్

ప॥ సంగీత జ్ఞానము భక్తి వినా సన్మార్గము గలదె మనసా ॥

అప॥ భృంగి నటేశ సమీరజ ఘటజ మతంగ నారదాదు లుపాసించే ॥

చ॥ న్యాయాన్యాయము తెలుసును, జగములు । మాయామయమని తెలుసును ।
దుర్గుణ కాయజాది షడ్రిపుల జయించే । కార్యము తెలుసును త్యాగరాజునికి ॥

103) సరసీరుహానన - ముఖారి - దేశాది తాళమ్

ప॥ సరసీరుహాననా రామయ్య సమయము బ్రోవ చిద్ఘన ॥

అప॥ పరభామల నర్చించి అన్నమిడి । పగలు రేయి సరసమాడు వారి నొల్ల ॥

చ॥ బ్రాహ్మణీకము బాయ నీచుల । బ్రతుకాయ నది గాక ఈ కలిలో ।
బ్రాహ్మ్యమైన మాటల నేర్చుకొని । పరగేరయ్యా త్యాగరాజ నుత ॥

104) స్వరరాగ సుధారస - శంకరాభరణం - ఆది తాళమ్

ప॥ స్వరరాగసుధా రసయుత భక్తి । స్వర్గాపవర్గమురా ఓ మనసా ॥

అప॥ పరమానందమనే కమలముపై । బక భేకములు చెలగేమి మనసా ॥

చ॥ మూలాధారజ నాదమెరుగుటే । ముదమగు మోక్షమురా ।
కోలాహల సప్తస్వర గృహముల । గురుతే మోక్షమురా ఓ మనసా ॥

చ॥ మద్దెల తాళ గతులు తెలియకనె । మర్దించుట సుఖమా ।
శుద్ధ మనసు లేక భజన సేయుట । సూకర వృత్తిరా మనసా ॥

చ॥ బహుజన్మములకుపైని జ్ఞానియై । బరగుట మోక్షమురా ।
సహజ భక్తితో రాగజ్ఞాన । సహితుడు ముక్తుడురా ఓ మనసా ॥

చ॥ రజత గిరీశుడు నగజకు తెల్పిన స్వరార్ణవ మర్మములు ।
విజయము గల త్యాగరాజుడెఱుగే, విశ్వసించి దెలుసుకో మనసా ॥

105) సరి యెవ్వరే శ్రీ జానకీఇ - శ్రీరంజని - ఆది తాళమ్

ప॥ సరి యెవ్వరే శ్రీ జానకి నీ ॥

అప॥ పరమాత్మునిపై గడిదేరి సదా । సిరులిచ్చుటకు చేరి గొలిచిన నీ ॥

చ॥ వనమందు భయంకరమైన । తావున నిల్తునని మనసు దెలిసి ।
కనకాంగి యందందున రాజ సుఖంబును । కల్గ జేసితివె త్యాగరాజ నుతే ॥

106) సామజ వర గమన - హిందోళ - ఆది తాళమ్

ప॥ సామజ వర గమన సాధు హృత్ ।
సారసాబ్జపాల కాలాతీత విఖ్యాత ॥

అప॥ సామ నిగమజ సుధామయ గానవిచక్షణ ।
గుణశీల దయాలవాల మాం పాలయ ॥

చ॥ వేద శిరో మాతృజ సప్తస్వర । నాదాచల దీప స్వీకృత ।
యాదవ కుల మురళీ వాదన । వినోద మోహనకర త్యాగరాజ వందనీయ ॥

107) సీతమ్మ మా యమ్మ - లలిత - రూపక తాళమ్

ప॥ సీతమ్మ మా యమ్మ శ్రీరాముడు మా(కు) తండ్రి ॥

అప॥ వాతాత్మజ సౌమిత్రి వైనతేయ రిపు మర్దన ।

ధాత భరతాదులు సోదరులు మాకు ఓ మనసా ||
చ|| పరమేశ వసిష్ఠ పరాశర నారద శౌనక శుక | సురపతి గౌతమ లంబోదర గుహ సనకాదులు |
ధర నిజ భాగవతాగ్రేసరు లెవరో వారెల్లను | వర త్యాగరాజునికి పరమ బాంధవులు మనసా ||

108) సీతాపతే నా మనసున - ఖమాచ్ - ఆది తాళమ్

ప|| సీతాపతే నా మనసున సిద్ధాంతమని యున్నానురా ||
అప|| వాతాత్మజాదుల చెంతనే వర్ణించిన నీ పలుకులెల్ల ||
చ|| ప్రేమ జూచి నాపైపెద్ద మనసు జేసి | నీ మహిమలెల్ల నిండార జూపి |
ఈ మహిని భయమేటి కన్న మాట | రామచంద్ర త్యాగరాజనుత ||

109) సుఖి యెవ్వరో - కానడ - ఆది తాళమ్

ప|| సుఖి యెవరో రామ నామ ||
అప|| సుఖి యెవరో సుముఖి యెవరో | అఖిల సారమగు తారక నామ ||
చ|| సత్యము తప్పక సకల లోకులకు | భృత్యుడై దైవ భేదము లేక |
నిత్యమైన సుస్వర గానముతో | నిరంతరము త్యాగరాజ నుత రామ ||

110) సుగుణములే చెప్పుకొంటి - చక్రవాకం - రూపక తాళమ్

ప|| సుగుణములే చెప్పుకొంటి సుందర రఘురామ ||
అప|| వగలెఱుంగలేక ఇటు వత్తు వనుచు దురాశచే ||
చ|| స్నానాది సుకర్మంబులు దానాధ్యానంబు లెఱుగ | శ్రీనాయక క్షమియింపుము శ్రీత్యాగరాజ వినుత ||

111) సుజన జీవన - ఖమాచ్ - రూపక తాళమ్

ప|| సుజన జీవన రామ సుగుణ భూషణ రామ ||
అప|| భుజగ భూషణార్చిత బుధజనావన |
అజ వందిత శ్రిత చందన దశతురంగ మామవ ||
చ|| చారునేత్ర శ్రీకళత్ర శ్రీరమ్య గాత్ర | తారక నామ సుచరిత్ర దశరథ పుత్ర |
తారకాధిపానన ధర్మపాలన | తారయ రఘువర నిర్మల త్యాగరాజ సన్నుత ||

112) సొగసుగా మృదంగ తాళము - శ్రీరంజని - రూపక తాళమ్

ప|| సొగసుగా మృదంగ తాళము జత గూర్చి నిను | జొక్క జేయు ధీరుడెవ్వడో ||
అప|| నిగమ శిరోర్థము గల్గిన | నిజ వాక్కులతో స్వర శుద్ధముతో ||
చ|| యతి విశ్రమ సద్భక్తి | విరతి ద్రాక్షారస నవరస |
యుత కృతిచే భజియించే | యుక్తిత్యాగరాజుని తరమా శ్రీరామ ||

113) సొగసు జూడ తరమా - కన్నడగౌళ - రూపక తాళమ్

ప|| సొగసు జూడ తరమా నీ ||
అప|| నిగనిగమనుచు కపోల | యుగముచే మెఱయు మోము ||
చ|| అమరార్చిత పదయుగమో అభయప్రదకర యుగమో |
కమనీయ తనునిందిత | కామ కామరిపునుత నీ ||
చ|| వరబింబ సమాధరమో | వకుళ సుమంబుల యురమో |
కరధృత శర కోదండ | మరకతాంగ వరమైన ||
చ|| చిఱునవ్వో ముంగురులో | మఱి కన్నుల తేటో |
వర త్యాగరాజార్చిత | వందనీయ ఇటువంటి ||

**************************************************************************************************

114) క్షీరసాగర శయనా - దేవగాంధారి - ఆది తాళమ్

ప|| క్షీర సాగర శయనా నన్ను - చింతల బెట్ట వలెనా రామ ||

అప|| వారణ రాజును బ్రోవను వేగమే - వచ్చినది విన్నానురా రామ ||

చ|| నారీమణికి జీరలిచ్చినది - నాడే నే విన్నానురా రామ |
ధీరుడౌ రామదాసుని బంధము - దీర్చినది విన్నానురా రామ |
నీరజాక్షికై నీరధి దాటిన - నీ కీర్తిని విన్నానురా రామ |
తారకనామ త్యాగరాజార్చిత - దయతో నేలుకోరా రామ ||

115) నీ నామ రూపములకు - సౌరాష్ట్ర - ఆది తాళమ్

ప|| నీ నామ రూపములకు - నిత్య జయ మంగళం ||

అప|| పవమాన సుతుడు బట్టు - పాదారవిందములకు ||

చ|| పంకజాక్షి నెలకొన్న - అంకయుగమునకు ||

చ|| నలినారి గేరు చిరు- నవ్వు గల మోమునకు ||

చ|| నవముక్తహారములు - నటియించే యురమునకు ||

చ|| ప్రహ్లాద నారదాది - భక్తులు పొగడుచుండే ||

చ|| రాజీవనయన త్యాగరాజ వినుతమైన ||

116) నారదగురుస్వామీ - దర్బారు - ఆది తాళమ్

ప|| నరదగురుస్వామీ ఇకనైన | నన్నాదరింపవేమి, ఈ కరవేమీ ||

అప|| సారెకు సంగీత యోగనైగమ | పారంగతుడైన పరమపావన ||

చ|| ఇతిహాస పురాణాగమచరితము- | లెవని వల్ల గలిగే- |
వతని దానమియ్యబుద్ధి సత్యభామ కెటుల కలిగె | ద్యుతి జితశరదభ్ర నిను వినా ముని- |
యతులకెవరు సలిగె | క్షితిని త్యాగరజ వినుత చింతదీర్చి ప్రహ్లాదు బ్రోచిన ||

117) నారదగానలోల - అఠాణ - రూపక తాళమ్

ప|| నారదగానలోల నతజన పరిపాల ||

చ|| నీరదసమనీల నిరుపమ గుణశీల ||

చ|| నీవు లేక ఏ తనువులు నిరతముగా నడుచును | నీవు లేక ఏ తరువులు నిక్కముగా మొలచును |
నీవు లేక ఏ వానలు నిత్యముగా కురియును | నీవు లేక త్యాగరాజు నీ గుణముల నెటు బాడును ||

118) నారాయణ హరి - యమునాకల్యాణి - ఆది తాళమ్

ప|| నారాయణ హరి నారాయణ హరి | నారాయణ హరి నారాయణ హరి ||

చ|| నశ్వరమైన ధనాశ్వములను నేవిశ్వసించ భూతేశ్వర హరి హరి ||

చ|| కోటీశులగని సాటిలేని పల్కుబోటి నొసగి ముమ్మాటికి వేడను ||

చ|| ఆశాపిశాచావేశము కలుగు ధనేశుల గాచే దేశము నేలుదు ||

చ|| నాలో నేనిచేలో జిక్కితి నీలోభము విడవేలో తెలియను ||

చ|| భూలోకములో మేలోర్వరు విధివ్రాలో నీకౌచాలో తెలియను ||

చ|| దూరే పనులకు దూరేరు కడ తేరే పనులకు తేరే మనసును ||

చ|| తొలి తాజేసిన ఫలమే కలదని | ఇల నెంచని మర్త్యుల చెలిమెందుకు ||

చ|| దూషణహర పరదూషణ జనగణ భీషణ సుగుణ విభీషణ సన్నుత ||

చ|| నోరెప్పుడు నీ పేరే బల్కనీ వేరే ఎవరున్నారే రాఘవ ||

చ|| మిత్రకులేశ చరిత్ర రసిక జన మిత్రము కోరుదు వృత్రారి వినుత ||
చ|| వీన విమాన కవీన హృదాలయ దీనజనావన దానవ హర శ్రీ||
చ|| నా జూపులు మీ నాజూకు తనము నేజూడనీ త్యాగరాజుల్ల మలరు ||

119) శ్రీరఘువరాప్రమేయ - కాంభోజి - ఆది తాళమ్
ప|| శ్రీరఘువరాప్రమేయ మామవ ||
అప|| శ్రీరఘుకుల జలనిధి సోమ శ్రీరామ పాలయ ||
చ|| సారస హిత కులాబ్జ భృంగ సంగీతలోల ||
చ|| విరోచన కులేశ్వర స్వర లయాది |
మూర్ఛనోల్లసిత నారద వినుత ||
చ|| శ్రీభాస్కరకులాద్రి దీప శ్రీభాగవత వినుత చరణ |
సీతానాథ త్యాగరాజనుతా- | నిలసుతాప్త సుగుణాభరణ ||

120) ఏలరా శ్రీకృష్ణ నాతోచలము- కాంభోజి - ఆది తాళమ్ ... నౌ ముద్ర
ప|| ఏలరా శ్రీకృష్ణ నాతోచలము శ్రీకృష్ణ నీ ||కేలరా||
అప|| ఏలరా యీబాధ తాళ | జాలరా దయజూడ నీ ||కేలరా||
చ|| శ్రీరమాలోల నను బ్రోవ | భారమా నిను నమ్మిన నాపై |
నేరమా ఇటు మమ్మేంచితే | దూరమా నీకు గంభీరమా ||

121) మహిత ప్రవృద్ధ శ్రీమతి - కాంభోజి - చాపు తాళమ్
ప|| మహిత ప్రవృద్ధ శ్రీమతి గుహగణపతి జననీ ||
అప|| పాహివదన జిత సుధాకరే శ్రీకరే | పాహి సుగుణ రత్నాకరే ||
చ|| దేహి చరణ భక్తిమఖిల దేహిని సదా ఫల- | దే! హిమగిరి తనయే వైదేహీప సహోదరి ||
చ|| వాహినీశ సన్నుతే నవాహి భూష వల్లభే భ- | వాహి నీలకంఠి సింహవాహినీ జనని ||
చ|| పార్థసన్నుత ప్రియే పదార్థ దూరేకామి- | తార్థఫలదే శ్రితపస్త్రీర్థపుర నివాసినీ ||
చ|| రాజశేఖరాత్మ భూవిరాజ రాజ సన్నుతే స- | రోజ దళనిభాక్షీ త్యాగరాజ భాగ్యదాయకీ ||

122) మార్గమును తెలుపవే మర్మమును - కాంభోజి ఝంపె తాళమ్
ప|| మార్గమును తెలుపవే మర్మమును తెలిసికొను ||
అప|| కోరికలు యీడేర్చు గురువు నీవనుకొంటి ||
చ|| కలి కపట జనులగూడి కల్మష కథలు విని | ఇలను దుర్మతి నైతి లలితముఖ వెతదీర్చు |
ఫలితముగ స్తుతి చేయ ప్రణతార్తిహర నీవు | యేలి త్యాగరాజును ధృఢముగను జేయు స ||న్మార్గ||

123) శర శర సమరైక శూర శరధి కుంతలవరాళి - ఆది తాళమ్
ప|| శర శర సమరైక శూర శరధి మద విదార ||
అప|| సురరిపు మూల బలమును తూల- | గిరుల కనలసమమౌ శ్రీరామ ||
చ|| తొలిజేసిన పాపవన కుతారమా | కలనైన నేయగలేని |
బలు విలును విరచి వెలసిన శ్రీరఘు | కులవర బ్రోవుము త్యాగరాజనుత ||

124) కలినరులకు మహిమలు తెలిపేమి - కుంతలవరాళి - ఆది తాళమ్
ప|| కలినరులకు మహిమలు తెలిపేమి ఫలమనలేదా ||
అప|| ఇలవెలయు వృషరాజుల కటు- | కుల రుచి తెలియు చందముగా నీ ||
చ|| దార సుతులకై ధనములకై యూరు | పేరులకై బహుపెద్ద తనముకై |

సారెకు భక్తవర వేసము కొనువారికి। తారకనామ శ్రీత్యాగరాజార్చిత॥

125) చెంతనే సదా యుంచుకోవయ్యా - కుంతలవరాళి - ఆది తాళమ్

ప॥ చెంతనే సదా యుంచుకోవయ్యా॥

అప॥ మంతుకెక్కు శ్రీమంతుడైన హను-। మంతురీతి శ్రీకాంత నీ॥

చ॥ తలచిన పనులను నే తెలిసి। తలతో నడచి సంతసిల్లుదురా।
పలుమారు బల్క పనిలేదు రామ। భరతుని వలె త్యాగరాజనుత॥

126) ఈ వసుధ నీవంటి దైవము - శహన - ఆది తాళమ్

ప॥ ఈ వసుధ నీవంటి దైవము నెందు గానరా॥

అప॥ భావుకము గల్గి వర్ధిల్లు కోవూరి సుందరేశ గిరీశ॥

చ॥ ఆసచే యరనిముషము నీపుర-। వాసమొనర చేయువారి మది।
వేసట లెల్లను దొలగించి ధన-। రాసుల నాయువును,।
భూసుర భక్తియు తేజము నొసగి। భువనమందు కీర్తిగల్గ జేసే।
దాసవరద త్యాగరాజ హృదయ ని-। వాస చిద్విలాస సుందరేశ॥

127) గిరిపై నెలకొన్న రాముని - శహన - ఆది తాళమ్

ప॥ గిరిపై నెలకొన్న రాముని గుఱి తప్పక గంటి భద్ర॥

అప॥ పరివారులు విరి సురటులచే నిల। బడి వివరుచు కొసరుచు సేవింపగ॥

చ॥ పులకాంకితుడై యానందాశ్రు-। వుల నింపుచు మాటలాడ వలెనని।
కలువరించ గని పది పూటలపై। గాచెదనను త్యాగరాజ వినుతుని॥

128) నిజముగ నీమహిమలు తెల్పలేరు - శహన - ఆది తాళమ్

ప॥ నిజముగ నీమహిమలు తెల్పలేరు॥

అప॥ భజన సేయుమని పలికిరే గాని। అజగజ సింహ సృగాలాంతరమనే॥

చ॥ బుద్ధియను తల్లిని విషయ విటులకే। ప్రొద్దు నొసగిపైకము లార్జించే।
సిద్ధులు సుజనుల సభకు రానేరని।పెద్దలు శ్రీత్యాగరాజ వినుత రామ॥

129) ఊరకే కల్గునా రాముని భక్తి - శహన - త్రిపుట తాళమ్

ప॥ ఊరకే కల్గునా రాముని భక్తి॥

అప॥ సారెకు సంసారమున జొచ్చి। సారమని యెంచు వారి మనసున॥

చ॥ ఆలుసుతులు చుట్టాలు వరస ద-। నాలు కాయఫలాలు కనకధ-।
నాలుగల విభవాలకని అస్థి-। రాలనే భగ్యశాలులకు గాక॥

చ॥ మంచివారిని పొడగాంచి సంతతము సే-। వించి యా మనవాలకించి యాదరి సా-।
ధించి సర్వము హరియంచు తెలిసి భా-। వించి మదిని పూజించువారికి గాక॥

చ॥ రాజసగుణ యుక్తపూజల నొనరించ-। క, అజ సన్నుత త్యాగరాజుని జిహ్వాపై।
రాజిల్లు వరమంత్ర రాజమునను స-। దా జపించే మహారాజులకు గాక॥

130) రామ రామ రామ లాలి శ్రీరామ శహన చాపు తాళమ్

ప॥ రామ రామ రామ లాలి శ్రీరామ। రామ రామ లావణ్యలాలి॥

చ॥ దొరకరాని నిధి రారా దొరకు। దొరవు నీవు తొట్లలో రారా॥

చ॥ వరమైనట్టి నాపట్టి రారా వర-। సురలకు అరుదైన సుందరరామ॥

చ॥ తొలి జేసిన నోముఫలమారామ। ఇలను వెలయు యినకులధనమా॥

చ॥ కలకలమని రావుచెంత ఆ-। కలి కొంటివో లేక కరుణాస్వాంత ॥
చ॥ మదగజగమన నాస్వామి ఓ-।సదయుడ నీలోని జాలి దెల్పుమీ ॥
చ॥ సరిబాలు లాడరమ్మనిరి ఆడి-।వరదనీవు రావద్దు పొమ్మనిరి ॥
చ॥ ఎవరునిన్ను ఏమనిరి రాఘవ।నీయెడ తప్పుకని రావద్దనిరి ॥
చ॥ కనులుమూసి యాడినారు కర-।మున కణగని నేత్రమని కసరెదరు ॥
చ॥ కలువరేకులను బోలు కనులు।కలగనేల నన్నుగన్న దయాళో ॥
చ॥ నుదుటను శ్రమజలమేల ఆ-।కథయేమి దెలుపవే కరుణాలవాల ॥
చ॥ చింతచే దాగుడు వేతే మేని-।కాంతిచే దగిలిన కర్మమనేరే ॥
చ॥ ముత్యాలసరుల చిక్కేమీ।ఓ సత్యసంధ పాదసరుల నొక్కేమీ ॥
చ॥ ముదమున నేపట్టువేళ నా-।పదమున వ్రాలెదరు పలుమాఱావేళ ॥
చ॥ నిన్నేమని బిల్చుకొనిరి రామ।మన్ననతో నేమని యెంచుకొనిరి ॥
చ॥ బాగసాక్షి రమ్మనిరి వర-। త్యాగరాజనుత దైవమా యనిరి ॥

131) ఏమానతిచ్చితివో యేమెంచినావో - శహన - రూపక తాళమ్
ప॥ ఏమానతిచ్చితివో యేమెంచినావో ॥
అప॥ నామాటలు వినవో రామ నా తలవ్రాలేమో ॥
చ॥ యశమాయువు సద్భక్తియు ఏకాంత చిత్తము।సుశరీర మొసంగే భాసుర త్యాగరాజనుత ॥

132) తులసీ బిల్వమల్లికాది జలజ సుమ - కేదారగౌళ - ఆది తాళమ్
ప॥ తులసీ బిల్వమల్లికాది జలజ సుమ పూజల గైకొనవే ॥
అప॥ జలజాసన సనకాది కరార్చిత।జలదాభ సునాభ విభాకర।
హృజ్జలేశ హరిణాంక సుగంధ ॥
చ॥ ఉరమున ముఖమున శిరమున భుజమున।కరమున నేత్రమున చరణ యుగమ్మున।
కరుణతో నెనరుతో పరమానందముతో।నిరతంబు శ్రీ త్యాగరాజు నిరుపాధికుడై యర్చించు ॥

133) ధర్మాత్మ నన్నిపుడు దయజూడవే - కేదారగౌళ - ఝంపె తాళమ్
ప॥ ధర్మాత్మ నన్నిపుడు దయజూడవే యన।మర్మమున బలుకునది మంచిదో శ్రీరామ ॥
చ॥ పతిత పావనుడని బాగ పేరై నీకు।మతిలేక యుండునది మంచిదో శ్రీరామ ॥
చ॥ గతిలేని నను నీవు గావవే యంటి స-॥మ్మతి లేక యుండునది మంచిదో శ్రీరామ ॥
చ॥ నినుజూడ పదివేల కనులు కావలె నంటి।మనుపకే యుండునది మంచిదో శ్రీరామ ॥
చ॥ ఏమినేరను పాదమే మిగుల గతియంటి।నామీద నెపమెంచ మంచిదో శ్రీరామ ॥
చ॥ నీదుమాయల చేత నిష్ఠూరమేల మ-॥మ్మాదుకోకను యుండ మంచిదోశ్రీరామ ॥
చ॥ నాటి వచనము లెల్ల నయము చేయవె యంటి।మాటాడకుండునది మంచిదో శ్రీరామ ॥
చ॥ రాజనుత శ్రీత్యాగరాజ రక్షక శ్రిత స-।మాజ నను మఱచునది మంచిదో శ్రీరామ ॥

134) రఘునందన రఘునందన రఘునందన రామ - కేదారగౌళ - రూపక తాళమ్
ప॥ రఘునందన రఘునందన రఘునందన రామ ॥
చ॥ పాడుదు నిను వేడుదు కొనియాడుదు శ్రీరామ ॥
చ॥ కోరితి నిను జేరితి నను దూఱకుమీ రామ ॥
చ॥ ఏమోయని నీమనసున ఏమఱకే రామ ॥
చ॥ గతిలేదని పతినీవని మతినే శరణంటి ॥

చ॥ జాలము నేకేలనునే దాళను శ్రీలోల ॥
చ॥ గట్టిగ నిను బట్టిన తనకిట్టి వెతలేల ॥
చ॥ నీకే దయ నీకే దమ నీకెవరే సాటి ॥
చ॥ నిను దెలిసిన ఘనులను నే దిన దినమును దలతు ॥
చ॥ ముల్లోకము లల్లాడిన ఇల్లే గతిగాని ॥
చ॥ ఇలనంతట గల వానకు జలధే గతిగాని ॥
చ॥ గుణములలో నణిగుంటే గుణియే గతి గాని ॥
చ॥ ఎన్ని వితములున్నాను నిన్నే చేరవలె ॥
చ॥ శ్రితమానవ హితకర-పాలిత త్యాగరాజ ॥

135) వారిజ నయన నీవాడను నేను - కేదారగౌళ - ఆది తాళమ్

ప॥ వారిజ నయన నీవాడను నేను। వారము నను బ్రోవు ॥
చ॥ స్వల్ప ఫలదులగు వేల్పులు ఏచిన। అల్పుడనుచు నన్నందరు బల్కిన ॥
చ॥ సరివారలు ఈ ధరలో నవ్విన। పరి పరి వితముల బాధలు పెట్టిన ॥
చ॥ కష్టమురాని ఇష్టమురాని। దుష్టుడనుచు నను దూరినగాని ॥
చ॥ పాపులు నాపై మోపిన నేరము। శ్రీపతి నీపద చింతనే గాని ॥
చ॥ బాగుగ నీవే భాగ్యము గాని। రాగరహిత త్యాగరాజవినుత హరే ॥

136) మా రామచంద్రునికి జయ మఙ్గళం - కేదారగౌళ - ఝంపె తాళమ్

ప॥ మా రామచంద్రునికి జయ మంగళం। ఘోర భవ వారిధి తారకునికి జయ మంగళం ॥
చ॥ మారునిగన్న రాజకుమారునికి మంగళం। మారులేని హరికి ముమ్మారు జయ మంగళం ॥
చ॥ బాహులే యాప్తునికి సుబాహువైరికి మంగళం। బాహుజాశూరు డాజానుబాహునికి మంగళం ॥
చ॥ బృందావన స్థితమౌని బృందావనునికి మంగళం।
బృందాలోలునికి పాలిత బృందారకునికి మంగళం ॥
చ॥ రాజవేషునికి రాజ రాజార్చితునికి మంగళం। రాజ ధరుడగు త్యాగరాజనుతునికి మంగళం ॥

137) లాలి లాలయ్య లాలి - కేదారగౌళ - ఝంపె తాళమ్

ప॥ లాలి లాలయ్య లాలి ॥
అప॥ లాలి గుణశాలి వనమాలి సుహృదయన। లాలి మృదుతరహంస తూలికాశయన ॥
చ॥ ఇనవంశమందు జనియించిన ఘనాభ। కనకమయ చేల దినకర కోటి శోభ।
వనజనయనాక్రూర వరదాబ్జనాభ। సనకాదినుత సకల సద్భక్తసులభ ॥
చ॥ కరకలిత శరచాప ఖర శిరోహరణ। అరుణాబ్జనిభ చరణ, అసుర మదహరణ।
పురవైరి వినుత సంపూర్ణ శశివదన। కరుణారసాక్ష గతకామ ముని శరణ ॥
చ॥ పుడమి వరదనాదు పూజగైకొనుమా। కడునమ్ము వారింట కలుగు శ్రీకరమా।
కడకంటి చూపు నీకది చాల ఘనమా। ఎడబాయజాల నన్నేలు కుల ధనమా ॥
చ॥ కోటిసూర్య ప్రభలగేరు మంటపము। చాటుగా నలంకరించినది నెలకొనుము।
సాటి దొరకని సాధుజన వంద్య విడెము। మాటి మాటికి నొసగి మఱువక కొలుతుము ॥
చ॥ అందు మధ్యంబునను అపరంజి తోను। సుందరంబైన మంచము వేసినాను।
అందుపై జాజులను అమరపరిచినాను। అందమౌ నీపాద యుగము బట్టేను ॥
చ॥ అసమాన శూర ముక్తావళులు మెరయ। అసంఆన గిరి మధ్య కుసుమములు గురియ।

బిసరుహ భవాది సుర బృంద కోట్లరయ | అసలైన బిరుదులిడి యూచెదరు సదయ ||
చ|| భాగవత సేవలో బడలి యున్నావు | రాగవిరహిత నన్ను మఱవగ బొయ్యేవు |
బాగైన జనకజా భాగ్యమా నీవు | త్యాగరాజుని నిండు దయచేసి బ్రోవు ||

138) ఓ జగన్నాథాయని నే పిలచితే - కేదారగౌళ - ఆది తాళమ్

ప|| ఓ జగన్నాథాయని నే పిలచితే | వోయని రా రాదా ||
చ|| రాజీవనయన రాకేందు వదన | రాజిల్లు సీతారమణీ హృత్సదన ||
చ|| ఇది వేళగాదు యికతాళబోదు | మదిని నీవేగాని మఱి గతిలేదు ||
చ|| ఇర వొందరాక ఇంక పరాకా | దొరనీవే యనితోపిక గాక ||
చ|| లాలించు రాజా రవికోటి తేజా | లీలావతార పాలిత త్యాగరాజ ||

139) రాముని మఱవకవే ఓమనసా - కేదారగౌళ - ఆది తాళమ్

ప|| రాముని మఱవకవే ఓమనసా ||
చ|| రాముని యాగము గాచిన పాప వి- | రాముని సద్గుణ ధాముని సీతా ||
చ|| ధీరుని దైత్యవిదారుని లోకా- | ధారుని వంశోద్ధారుని సీతా ||
చ|| ధ్యేయుని మునిజన గేయుని ఘన నిభ- | కాయుని దేవరాయుని సీతా ||
చ|| వాసవ హృదయ నివాసుని బహు రవి- | భాసుని శుభకర వేసుని సీతా ||
చ|| గీతప్రియుని విధాత నుతుని కం- | జాత బంధుకుల జాతుని సీతా ||
చ|| ఈజగతిని అవ్యాజమున ఆప్త స- | మాజమును బ్రోచు జగత్పతిని సీతా ||
చ|| దానవ హరు నీశాన వినుతుని స- | దా నరోత్తముల మానరక్షకుని ||
చ|| శోభనదుని, గిరిజా బాహుని దురి- | తేభ హరుని బహుప్రభావుని సదా ||
చ|| శీలిని సద్గుణశాలిని ఘనుని క- | పాలినుతుని వనమాలిని సీతా ||
చ|| శ్రీగురుచరణములే గతియనిన స- | దాగతిజ హితుని త్యాగరాజనుతుని ||

140) కరుణాజలధీ దాశరథీ - కేదారగౌళ - చాపు తాళమ్

ప|| కరుణాజలధీ దాశరథీ | కలాణ సుగుణ నిధీ ||
అప|| తరుణారుణనిభ చరణాసుర మద- | హరణాశ్రిత జన శరణాద్భుతగుణ ||
చ|| మనవిని వినక యోచన చేసితే నే | వినవయ్య శ్రీరామ ఓపరమ పా- |
వన తారకరామ సుగుణధామ | జనక తనయావన చతుర్ముఖ |
జనకజ వచన సుపరి పా- | లనము జేసిన వనజలోచన |
సనకనుత మాధనము నీవే ||
చ|| సురముని వరనుత సరసముతో నన్ను | కరుణించితే నీదు తండ్రి సొమ్ము |
వెఱవక పోనేరదు ఎందుకు వాదు | హరిగణాధిప పరిచారాగమ- |
చర పరాత్పర తరముగాదిక | చరణభక్తి వితరణముగ నీ- |
తరుణమిది శ్రీకర ధరాధిప ||
చ|| ధనమదమున నుండు జనులను నేను యా- | చన సేయగలేనురా త్యాగరాజ- |
వినుత ఘృణాసాగర సమీర- | తనయ సేవిత ధనదనుత స- |
జ్జన మనోహర ఘన రవ స్వర | మనసు చాలా వినదురా నా- |
తనువు నీదని వినుతి జేసెద ||

141) దర్శనము సేయనాతరమా - కేదారగౌళ - ఝంపె తాళమ్

ప॥ దర్శనము సేయనాతరమా। పరామర్శించి నీవు నను మన్నింపవలెను శివ॥
చ॥ గోపురంబులను గడుగొప్పకంబముల భూ-। స్థాపితంబగు శిలలు తరుణులాటలను।
దీపలవరుసలను దివ్యవాహనములను। పాపహర సేవించి బహిర్ముఖుండైతి శివ॥
చ॥ తరలి పదియాఱు ప్రదక్షిణము లొల్లగా। పరనింద్యవచనముల బాగు గాడుచును।
ఒరుల భామల జూచుపొంగితిని గాని। వర శివాక్షర యుగజపము సేయనైతి శివ॥
చ॥ హాటక సమంబైన అద్భుతాకృతిని నే-। నాట జేసికొని హృన్నాశికమునను।
మాటిమాటికి జూచి మైమరచియుండేది। ఆటలా త్యాగరాజార్చిత సుపాద శివ॥

142) సిగ్గుమాలి నావలె ధర నెవ్వరు - కేదారగౌళ - చాపు తాళమ్

ప॥ సిగ్గుమాఅలి నావలె ధర నెవ్వరు తిరుగ జాలరయ్యా॥
అప॥ ముగ్గురితో మేలైన రామ మాముఖాబ్జ దినరమణ నిను నమ్మి॥
చ॥ ముందర దయతో బలికినదింక ముందు రాకపోయె।
వందనాలతో దినములు గడిపేదారి తెలిసిపోయె।
అందరి చేతను నాబ్రతుకు యిపుడు నిందల కెడమాయె।
మందర ధర నాజీవుడు జీవన మిందుసేయనాయె అని తెలిసి॥
చ॥ ఎల్లవారివలె భవసాగరమును ఈద మనసురాదు।
ఉల్లమునను గని నీవే నేనై యుండ దెలియలేదు।
ఒల్లని పనులకు పొయ్యేటి వ్యసన మోర్వదరముగాదు।
తల్లడిల్లుచున్నది నామనసు తాళదింకమీదు అని తెలిసి॥
చ॥ నిన్నాడను నామనసెపుడైన నిజముగ రాలేదు।
వెన్నవంటి నీ చిత్తానికి నావెతలు తెలియలేదు।
పన్నగశయన నీదయకు నే బాత్రుడు గాలేదు।
కన్నతండ్రి త్యాగరాజునికింక కరుణ జూడలేదని తెలిసి॥

143) వేరెవ్వరే గతి వేమారులకు - సురటి - ఆది తాళమ్

ప॥ వేరెవ్వరే గతి వేమారులకు సీతాపతి॥
అప॥ ఈ రేడులోకముల కాధారుడవగు నిను వినా॥
చ॥ బృందారకాది మునిబృంద శుకసనక స-।
నందన శ్రీనారదారవిందోద్భవ పు-।
రందరులకు శ్రీత్యాగరాజునికి నిను వినా॥

144) మామవ సతతం రఘునాథ - జగన్మోహిని ఆది తాళమ్

ప॥ మామవ సతతం రఘునాథ॥
చ॥ శ్రీమదినాన్వయ సాగర చంద్ర-। శ్రిత జన శుభఫలద సుగుణసాంద్ర॥
చ॥ భక్తిరహిత శాస్త్రవిరతి దూర। పంకజదళనయన నృపకుమార।
శక్తితనయ హృదయాలయ రఘువీర శాంతనిర్వికార। యుక్తవచన కనకాచల ధీర।
ఉరగశయన మునిజన పరివార। త్యక్త కామ మోహ మద వికార।
త్యాగరాజ రిపు జలద సమీర॥

145) మానములేదా తనవాడని యభి - అమీర్కల్యాణి దేశాది తాళమ్

ప॥ మానములేదా తనవాడని యభి-॥

చ॥ కానమురా నీవలె నిర్మోహిని । గానరుచి తెలియు కుశలవ జనక ॥

చ॥ నీసముఖాన రవితనయుడు నిన్ను । బాసలు బల్కగ రోసముతో సిం- ।
హాసనాధిపతి జేసిన నీకు । దాసుడైన త్యాగరాజ కరార్చిత ॥

146) మాటాడవేమి నాతో మాధుర్య పూర్ణాధర - నీలాంబరి ఆది తాళమ్

ప॥ మాటాడవేమి నాతో మాధుర్య పూర్ణాధర ॥

అప॥ సాటి దొరకని రామ- స్వామి మది రంజిల్ల ॥

చ॥ ఎదురెదురె చూచి యెందు గానక నా- । హృదయానికెంతో హితవులేక ।
సదయుడ నేనుండగ సముఖము దొరకితే నీ- । రదవర్ణ శ్రీత్యాగరాజార్చిత ముద్దుగ ॥

147) మాటిమాటికి తెల్పవలెనా ముని - మోహన త్రిపుట తాళమ్

ప॥ మాటిమాటికి తెల్పవలెనా ముని- । మానసార్చిత చరణ రామయ్య నీతో ॥

చ॥ నూటికొక్కటే మాటచాలదా । నాటి మొదలుకొని సాటిలేని నీతో ॥

చ॥ పంకజ వదనా సరస వినోదా । సంకటములను వేగమె దీర్చరా ॥

చ॥ శంకరప్రియ సర్వాంతర్యామివి గాదా । ఇంకనామది నీకు తెలియగ లేదా ॥

చ॥ కరుణాసాగర పరిపూర్ణ నీకు । సరివేల్పులు లేరనుచు నీవరకు ॥

చ॥ మొఱబెట్టిన నాపై ఏల పరాకు । వరులు జూతురు భాండమున కొక్క మెతుకు ॥

చ॥ శృంగార శేఖర సురవైరి రాజ । భంగ సుజన హృత్కుముదభరాజ ।
మంగళకరరూప జితరతిరాజ । గంగాజనక పాలిత త్యాగరాజ ॥

148) మాకేలరా విచారము రవిచంద్రిక దేశాది తాళమ్

ప॥ మాకేలరా విచారము । మముగన్న శ్రీరామచంద్ర ॥

అప॥ సాకేత రాజకుమార । సద్భక్త మందార శ్రీకర ॥

చ॥ జతగూర్చి నాటక సూత్రమును । జగమెల్ల మెచ్చగ కరముననిడి ।
గతి తప్పకాడించేవు సుమ్మీ । నత త్యాగరాజ గిరీశ వినుత ॥

149) మనసు స్వాధీనమైన యా ఘనునికి శంకరాభరణం రూపక తాళమ్

ప॥ మనసు స్వాధీనమైన యా ఘనునికి । మరి మంత్రతంత్రము లేల ॥

చ॥ తనువు తాను గాదని యెంచువానికి । తపసు చేయనేల దశరథ బాల ॥

చ॥ అన్ని నీవనుచు యెంచినవానికి । యాశ్రమ భేదములేల ।
కన్నుగట్టు మాయలని యెంచువానికి । కాంతల భ్రమలేల దశరథ బాల ॥

చ॥ ఆజన్మము దుర్విషయ రహితునికి గ- । తాగత మిక యేల ।
రాజరాజేశ నిరంజన నిరుపమ । రాజసదన త్యాగరాజ వినుత ॥

150) మహిమ దక్కించుకోవయ్య ఋషభప్రియ దేశాది తాళమ్

ప॥ మహిమ దక్కించుకోవయ్య ॥

అప॥ మహిని సత్యస్వరూపుడను । మహిరాజ రాజేశ్వర నీ ॥

చ॥ విహితమార్గ భక్తులుగా మహాత్ములు । వెలయగ వినలేదా స్వకీయమగు ॥

చ॥ పనికిరాని పనులుచేసి శరణను । వారి వెతలు దీర్చి బ్రోచితివే ।
తనివిదీర నమ్మినాడనుచు శ్రీ- । త్యాగరాజనుత తప్పులాడకు ॥

151) మరియాద గాదురా శంకరాభరణం ఆది తాళమ్

ప॥ మరియాద గాదురా ॥

చ॥ కరుణాకర వారిని వీరిని। సరి జేసి చూచుచుండేది ॥
చ॥ రాగము తాళము రక్తిభక్తిజ్ఞాన। యోగము మరి యనురాగము లేని ॥
చ॥ భాగవతు లుదరశయనులే గాని। త్యాగరాజార్చిత తారక దురిత ॥

152) మరియాదగాదయా భైరవి దేశాది - తాళమ్
ప॥ మరియాదగాదయా। మనుపవ దేమయా ॥
చ॥ సరివారిలో నన్ను చౌక-చేయుటెల్ల శ్రీ-। హరిహరి నీవంటి-కరుణానిధికి ॥
చ॥ తనవారలన్యులనే తారతమ్యము మును। ఘనుడైన దాశరథికే-గలదని కీర్తిగాదా।
నిను బాయనేరని-నను బ్రోవకుండేది। ధనద సఖుడగు త్యాగరాజపూజిత ॥

153) మఱచేవాడనా రామ నిన్ను కేదారం ఆది - తాళమ్
ప॥ మఱచేవాడనా రామ నిన్ను మదనజనక ॥
అప॥ మరకతాంగ నీయొక్క-మది నెంచవలదు ॥
చ॥ కాని మానవులు కరుణలేక నాపై। లేని నేరము-లెంచిన గాని।
శ్రీనిజముగ దా-చెంత జేరినగాని। రాని నీ దయ త్యాగరాజనుత ॥

154) మరకతమణివర్ణ రామ నన్ను వరాళి ఆది తాళమ్
ప॥ మరకతమణివర్ణ రామ నన్ను। మరవక నాయన్న ॥
చ॥ పరమపురుష బిన్నబ్రోవుము దే-। వర శరణనుకొన్న ॥
చ॥ వరభక్త సుపర్ణ వాహన-కరుణారసపూర్ణ। ధరణి తనయకున్న ప్రేమరసము-। త్యాగరాజుకీవన్న ॥

155) మనవిని వినుమా మఱవ సమయమా -జయనారాయణి దేశాది - తాళమ్
ప॥ మనవిని వినుమా మఱవ సమయమా ॥
చ॥ కనుగొనగోరి దుష్కల్పన మానితి। కనికరమున నిను బాడుచున్న నా ॥
చ॥ పరులకు హితమగు భావనగాని। చెరుచు మార్గముల జింతింప లేను।
పరమదయాకర భక్తమనోహర। ధరాధిప కరార్చిత త్యాగరాజుని ॥

156) మనసునిల్ప శక్తిలేక పోతే ఆభోగి ఆది తాళమ్
ప॥ మనసునిల్ప శక్తిలేక పోతే। మధురఘంట విరుల పూజలేటికి ॥
చ॥ ఘన దుర్మదుడై తామునిగితే। కావేరి మందాకిని ఎటు బ్రోచును ॥
చ॥ సోమిదమ్మ సొగసుగాండ్ర కోరితే। సోమయాజి స్వర్గార్హుడౌనో।
కామక్రోధుడు తపంబొనర్చితే। కాచి రక్షించునే త్యాగరాజ నుత ॥

157) మనసా శ్రీరామచంద్రుని మరవకే ఈశ మనోహరి ఆది తాళమ్
ప॥ మనసా శ్రీరామచంద్రుని మరవకే-ఏమరకే ఓ ॥
చ॥ మును పుట్టును పుట్టిన మునికృతమున। మూడున్నారధ్యాయముల జూచుకో ॥
చ॥ సృష్టి పుష్టి నష్టి చేయు పనులు ని-। కృష్టమనుచును త్రిమూర్తుల కొసగి।
తుష్టుడై బరగె సద్భక్తమనో-। భీష్టములిచ్చే త్యాగరాజనుతుని ॥

158) మనసా శ్రీరాముని దయలేక మాయమైన మారరంజని ఆది తాళమ్
ప॥ మనసా శ్రీరాముని దయలేక మాయమైన విత మేమే ॥
అప॥ ఘనదురితముల కొండిగట్టినా-కార్యములను చెరచితినో ॥
చ॥ పరదారల పరధనములకాస-పడిచెడి తిరిగితినో లేక।
పరజీవాత్ముల హింసించితినో। వర త్యాగ రాజనుతుని మరచితినో ॥

****************************************************************************************************

159) మనసా మన సామర్థ్యమేమి ఓ - వర్ధని రూపక తాళమ్
ప॥ మనసా మన సామర్థ్యమేమి ఓ ॥
అప॥ విను సాకేతరాజు విశ్వమనే రథమునెక్కి । తనసారథ్యముచే తానే నడిపించెనే ॥
చ॥ అలనాడు వసిష్ఠాదులు పట్టముగట్టే పలు-। కులవిని వేగమె భూషణములు నొసగిన కైకను ।
పలుమారు జగములు కల్లలనిన రవిజుని మాయ । వలవేసి త్యాగరాజవరదుడు తాజనగ లేదా ॥

160) మనసులోన యోచన పుట్టలేదా - కోలాహలం దేశాది తాళమ్
ప॥ మనసులోన యోచన పుట్టలేదా । మహరాజ రాజేశ్వరా ॥
చ॥ పదివేసములలో రామవేసమే । బహు బాగనుచు గోరు నన్ను బ్రోవ ॥
చ॥ ఇట్టివేళ నీకెట్లు తోచునని ఇల్లాలితో ముచ్చటలాడెదు ।
రట్టు నీమనసు కెట్టుతోచెనోరక్షించుటకు త్యాగరాజనుత ॥

161) నీ చిత్తము నిర్మలము నిశ్చలమని ధన్యాసి చాపు - తాళమ్
ప॥ నీ చిత్తము నిర్మలము నిశ్చలమని । నిన్నే నమ్మినాను ॥
చ॥ నాచిత్తము వంచన చంచలమని । నన్ను విడనాడకుమీ శ్రీరామ ॥
చ॥ గురువు చిల్లగింజ గురువే భ్రమరము । గురుడే భాస్కరుడు ।
గురుడే భద్రుడగు గురువు నీవనుకొంటి । ధరను దాసునిబ్రోవు త్యాగరాజనుత ॥

162) నీ చిత్తము నా భాగ్యమయ్యా విజయవసంతం దేశాది తాళమ్
ప॥ నీ చిత్తము నా భాగ్యమయ్యా । నిరుపాధిక నీవాడనయ్యా ॥
చ॥ యోచించి కార్యము లేదనుచు । ఒకపారి శరణనుకొంటినయ్యా ॥
చ॥ పరదైవముల జూచినంతనే । భావమందు నీపై బరగేనిరా ।
ధరలోన నా సరివారలలో । దయజూడవయ్య త్యాగరాజనుత ॥

163) నీ దయచే రామ నిత్యానందు డైతి యదుకులకాంభోజి దేశాది తాళమ్
ప॥ నీ దయచే రామ నిత్యానందు డైతి ॥
అప॥ నాద బ్రహ్మానంద రసాకృతి గల ॥
చ॥ వర మృదుభాష సుస్వరమయ భూష । వర త్యాగరాజ వాక్చేలావృత ॥

164) నీ భజనగాన రసికులనే - నాయకి ఆది - తాళమ్
ప॥ నీ భజనగాన రసికులనే-। నెందు గానరా రామ ॥
అప॥ శ్రీభవ సరోజాసనాది శ-। చీ మనోరమణ వంద్య ॥
చ॥ సగుణ నిర్గుణపు నిజ దబ్బరలను । షణ్మతముల మర్మమష్ట సిద్ధుల ।
వగలు చూప సంతసిల్లి గంటిని । వరానన త్యాగరాజవినుత ॥

165) నీ దయ రావలెగాక నే నెంత తోడి ఆది - తాళమ్
ప॥ నీ దయ రావలెగాక నే నెంతవాడను రామ ॥
చ॥ వేదశాస్త్ర పురాణములన్ని నీ-। వే గతియనుచు మొరబెట్టు గనుక-।
నీ సరి సనిదాని సనిదపమగా నిదమగరి సనిదా । నిసరి నిసాని గరిగ గామ గదామ నీదసరీ సని ।
సాసా నిదని దనీదప దాదాపమపమ పామగా మపద ॥
చ॥ సార సార కాంతాన చరమద వి-। దార సుందరాకార సుగుణ సుకు-।
మార మారమణ నీరజాప్తకుల । పారావార సుధారస పూర ॥
చ॥ శ్రీహరే వరవిదేహ జాధిప వి-। వాహ దళిత రిపుదేహ శేషసమ ।

బాహ సజ్జన సమూహ వైరిమద। దాహ మౌని హృద్గేహ నాదుపై॥
చ॥ ఆదిదేవ దేవాదిమృగ్య సన-। కాది వినుత కామాది షడ్గుణ హ-।
రాది మధ్య రహితాది త్యాగ రా-। జాది వందిత వివాది మదహరణ॥

166) నీ పద పంకజములను నే నెఱ బేగడ ఆది తాళమ్
ప॥ నీ పద పంకజములను నే నెఱనమ్మినాను॥
చ॥ భుపాలుర గర్వంబు లణచు కొఱ-। కా పరమేశ్వరు చాపము ద్రుంచిన॥
చ॥ కోపముతో ముని తాపసి ఇచ్చిన। శాపమున అహల్య అనుదినము।
చాపరాయి తను తాప మోర్వలే-। నాపెను గని పరితాపము దీర్చిన॥
చ॥ వనరుహ తులిత నయన సంక్రందన। తనయుని బాధ సహింపని విరో-।
చన సుతు మతి గలిగిన భయ మెగయగ। ఘనతను దుందుభి పెనుతల దన్నిన॥
చ॥ జ్యావరనుత జ్యాజావర బిడౌ-। జావరజాశ్రిత త్యాగరాజ। జ్యావరాజ రుద్రావనీ సుర-।
భావనీయ మునిజీవన అనిశము॥

167) నీ భక్తి భాగ్యసుధానిధి జయమనోహరి రూపక తాళమ్
ప॥ నీ భక్తి భాగ్యసుధానిధి- నీ దేదే జన్మము॥
అప॥ భూ భారముగాని సుర-భూసురులై జన్మించిన॥
చ॥ వేదోక్తంబౌ కర్మము-వెతగలుగు గతాగతమౌ। నాదాత్మక త్యాగరాజ-నాథాప్రమేయ సదా॥

168) నీ ముద్దు మోము జూపవే కమలామనోహరి ఆది తాళమ్
ప॥ నీ ముద్దు మోము జూపవే। నా మీద నెనరుంచి నళినదళ నయన॥
చ॥ ఉరమున నిన్నుంచుకొనే గాని। ఉరగశయన నాదుల్లము రంజిల్ల॥
చ॥ పులకరించ నిను బూజసేతుగాని। కలనైన మరువ చుక్కల రాయనిబోలు॥
చ॥ మరులు కొన్నాను మదన జనక। ధర సుతారమణ త్యాగరాజునికి॥

169) నీవేరా కులధనము సంతతము బేగడ చాపు తాళమ్
ప॥ నీవేరా కులధనము సంతతము నీవేరా జీవము॥
చ॥ ఈవఱకును తెలియకున్న నేరము। దేవర క్షమచేసి దయతో నేలుకోరా॥
చ॥ మాధవ సీతావర అనుజ సహిత। పరమాద్భుత చరిత పరమార్థ భూతచరిత।
గాధియాగ సంరక్షక సతత। గతిజాప్త నతజనావృత ధివినుత॥
చ॥ సుజన నిచయ పాపహిమ చండసూర్య। సుస్వరజిత ఘనరవ మాధుర్య।
అజముఖారి సమర నిరుపమశౌర్య। ఆనంద కంద సుందర సురవర్య॥
చ॥ రాఘవ సర్వోన్నత సుప్రకాశ। రమణీయకరపాటిత లంకేశ।
త్యాగరాజవర హృదయ నివేశ। తరణి శశాంకలోచన జానకీశ॥

170) నీవేగాని నన్నెవరు గాతురురా నీరజదళ నయన బిలహరి చాపు తాళమ్
ప॥ నీవేగాని నన్నెవరు గాతురురా నీరజదళ నయన॥
అప॥ కావలసిన కోరికలిచ్చి నన్ను గరుణించి బ్రోచే తల్లి దండ్రివి॥
చ॥ ముని మావంశమున గలుగు పెద్దలు తప-। ములను జేసి యార్జించిన ధనము।
వినవయ్యా బహు జన్మములను నిండారు। విరుల వేల్పులను పూజించిన ఫలము॥
చ॥ శరణాగతజన పాపజ్వలనమును। శమన జేయు బలపూరిత ఘనము।
సురమునిజన యోగి గణముల హృదయము। సుగృహమౌ సచ్చిదానంద ఘనము।

చ|| సాగరశయన నదులలో మేలైన। స్వర్ణదీ స్నానానికి గల్గు ఫలము।
త్యాగరాజు వరమని బ్రహ్మాదులకు స-। త్యము జేసి పల్కిన తారకము ॥

171) నీ దయ గల్గుటే భాగ్యమని నిజమున నేల నోచదో రీతిగౌళ ఆది - తాళమ్

ప|| నీ దయ గల్గుటే భాగ్యమని నిజమున నేల నోచదో ॥
అప|| నాదరూప నీరద సన్నిభ దిననాథాన్వయ భూషణ మృదుభాషణ ॥
చ|| అవివేకులై దారతనయుల-ననుదినమును గలసి।
భవసాగరమును ఈదలేక భయమున జెయ్యలసి।
యవనీశుల గాచి సుఖములేక నాయాసము సొలసి।
వివిధములగు నీమాయ లోపల దగిలిన తనకీ యవధులను తెలసి ॥
చ|| వేగిలేచి తానతి లోభిజనుల వెంబడిగా దిరిగి।
రోగియై తాగోరిన కోర్కెలు రోయక మేనుకరగి।
భోగభాగ్యములకొర కన్యసురుల భూసురుల కోరితిరిగి।
యే గతియులేక యీ సుఖములిట్లని తన మదిని తానెరిగి ॥
చ|| నాగనాయకశయనేందు దిననాథనయన సీతాంక।
యోగివందిత పదారవిందయుగ శరణా కళంక।
రాగలోభ మదాదుల గొట్టి రక్షించే బిరుదాంక।
త్యాగరాజ పూజితరఘునాయక తారకమని తెలియు నిశ్శంక ॥

172) నీవంటి దైవము నేగాన నీరజాక్ష శ్రీరామయ్య భైరవి ఆది తాళమ్

ప|| నీవంటి దైవము నేగాన నీరజాక్ష శ్రీరామయ్య ॥
అప|| భావించి జూచుపట్ల పట్టాభిరామ ॥
చ|| ఆడిన నిన్నాడవలెగా పాడిన నిన్ను బాడవలెగా।
కూడిన నిన్ను గూడవలెగా జాడ తెలిసిన త్యాగరాజునికి ॥

173) నెనరుంచ రా నాపైని చాల సింహవాహిని దేశాది - తాళమ్

ప|| నెనరుంచ రా నాపైని చాల నీదాసుడనుగాదా శ్రీరామ ॥
అప|| సనకాది యోగిబృంద వంద్యపాద సాకేతవాస సద్భక్తపోష ॥
చ|| తల్లిదండ్రి గురుదైవము నీవని। తఱచుగాను నిను నమ్మియున్న నే-।
దల్లడిల్లుచుండ దరిజూపవేమి। త్యాగరాజ పరిపాల సుగుణశీల ॥

174) నెనరుంచినాను అన్నిటికి నిదానుడని నేను నీదుపై మాళవి ఆది తాళమ్

ప|| నెనరుంచినాను అన్నిటికి నిదానుడని నేను నీదుపై ॥
అప|| ఘనాఘ జీమూతాశుగ జలధిగంభీర నీపాదములపై ॥
చ|| కలిలో మాటలు నేర్చుకొని కాంతలను తనయులను బ్రోచుటకు।
శిలాత్ముడై పలుక నేరనుర శ్రీ త్యాగరాజాప్త నీయెడ ॥

175) నీవు బ్రోవవలె నమ్మ నను సావేరి ఆది తాళమ్

ప|| నీవు బ్రోవవలె నమ్మ నను నిఖిలలోక జననీ ॥
అప|| దేవి శ్రీ ధర్మ సంవర్ధిని। దివ్య దర్శన మొసగి సంతతము ॥
చ|| నీవలె కరుణాసాగర యీ జగాన। నే వెతకి కనుగొనగా నెక్కడ గాన।
పావనమగు శ్రీమత్పంచ నదీశ్వరుని రాణి నా-। భావములో దొరుకుకొంటివివిక మరచెదనా।

**********************************************************************************************************

ఈ వరకును జేసిన నేరములను। నీవెంచక నలుగురిలో దనకిక।
కావలసిన కోరిక లొసంగి। కావుము పతితపావని ధర్మసంవర్ధిని॥
చ॥ రాజశిఖామణి సరియైన శుభాకారి అంబ। రాజరాజేశ్వరి త్రిజగదాధారి స-।
రోజ నయని నీ మహిమలను దెలియలేరే త్యాగ-। రాజాది పరమభాగవత హృదయాగారే।
యీ జగతిని గౌరి పరాత్పరి అ-। వ్యాజమునను పరిపాలన జేయు।
ఓ జగదీశ్వరి నెఱనమ్మితి నిను ధర్మసంవర్ధిని॥

176) నీవే నన్నెడ జేసితే నే సౌరాష్ట్ర చాపు తాళమ్
ప॥ నీవే నన్నెడ జేసితే నే నెవరితో దెలుపుదునయ్య॥
అప॥ భావాభావ మహానుభావ శ్రీరామచంద్ర। భావజనక నాభావము దెలిసియు॥
చ॥ కోరిన కోరిక లీడేరు ననుచు నిన్ను। ఆరాధించిన నన్ను ఆరడి బెట్టుట।
మేరగాదు నాదు నేరమేమి న-। న్నేలుకోర యీ లోకమున నింక॥
చ॥ భక్తిలో శ్రీరామభక్తి మేలని శివ-। శక్తి సంతతము విరక్తితో నుతిజేయ।
శక్తి జూచి నిజభక్తులు పొగడగ। వ్యక్తిని జూచి నాసక్తి కలిగెను॥
చ॥ పతితపావన సమ్మతమున సుజన సం-। గతి సేయుటకు సమరహిత రామనామము।
సతతము సేయ నీ వ్రతము గోరితిగాని। నత జనక కులాబ్జహిత త్యాగరాజునిపై॥

177) నే నెందు వెదకుదురా హరి బేహాగ్/హరి కాంభోజి ఆది తాళమ్
ప॥ నే నెందు వెదకుదురా హరి॥
అప॥ ఆ నాల్గుమోములవాని మొఱ-। నాలకించిరాని నిన్ను॥
చ॥ కలుషాత్ముడై దుష్కర్మయుతుడై। పలుమారు దుర్భాషియై।
ఇలలో భక్తాగ్రేస-। రుల వేషియై త్యాగరాజ పూజిత॥

178) నే పొగడకుంటే నీకేమి దేశితోడి ఝంపె తాళమ్
ప॥ నే పొగడకుంటే నీకేమి కొదవో। నీ మనసు తెలిసె గదరా ఓరామ॥
చ॥ ప్రాపుగల శుక సనక ప్రహ్లాద నారద। పరమేశ రుద్రాది భక్తు లర్చింపగ॥
చ॥ భుజయింప బెట్ట సతి బుధులు సామాజికులు। భజియింప సోదరులు పవనసూను-।
డజ బిడౌజాది సురలాప్తులైనారు నీ-। రజ నయన శ్రీత్యాగరాజనుత బాలుడగు॥

179) నేరమా రామ రామ నీకిది సౌరాష్ట్ర దేశాది తాళమ్
ప॥ నేరమా రామ రామ నీకిది -। నీరజాక్ష నా జీవాధార॥
అప॥ మారకోటి సౌందర్యమును కని। మదిలోన సుంతమరచి యుంటే॥
చ॥ కోరి కోరి నీదు కొలువు సేయువేళ। సారమైన పదసారసముల బొం-।
గార జూచి యురమున నుంచు దామో। కనుల నొత్తుదామో యని।
కూరిమిని బ్రహ్మానంద మొందుచును। కొంత మైమరచి యుంటిని కాని।
తారకాధి పానన పావన సీ-। తానాయక శ్రీ త్యాగరాజునిపై॥

180) నోరేమి శ్రీరామ నిన్నాడ వరాళి ఆది తాళమ్
ప॥ నోరేమి శ్రీరామ నిన్నాడ॥
అప॥ సారె సారెకును పాపకర్మములు। సల్పుచునుండు నావంటివానికి॥
చ॥ పాపులారుగురు వశ్యులు గాక। పండ్లిగిలించుచు తరుణులకై సీ-।
తాపతి నిజభక్తితెలియని। త్యాగరాజునుకు ఒరులకైన॥

**********************************************************************************************************

181) పదవి నీ సద్భక్తియు కల్గుటే సాళగభైరవి - ఆది - తాళమ్
ప॥ పదవి నీ సద్భక్తియు కల్గుటే ॥
చ॥ చదివి వేదశాస్త్రోపనిషత్తుల। సత్త తెలియలేనిది పదవా ॥
చ॥ ధనదాన సుతాగార సంపదలు। ధరణీశుల చెలిమొక పదవా।
రాగలోభయుత యజ్ఞాదులచే। భోగము లబ్బుట యది పదవా ॥
చ॥ జపతపాది యణిమాది సిద్ధులచే। జగముల నేచుట యది పదవా ॥
చ॥ త్యాగరాజనుతుడౌ శ్రీరాముని। తత్త్వము తెలియని దొక పదవా ॥

182) పరమాత్ముడు వెలిగే ముచ్చట వాగధీశ్వరి ఆది తాళమ్
ప॥ పరమాత్ముడు వెలిగే ముచ్చట బాగ తెలుసుకోరే ॥
చ॥ హరియట హరుడట సురలట నరులట। అఖిలాండకోటులట యందరిలో ॥
చ॥ గగనానిల తేజోజల భూమయమగు। మృగ ఖగ నగ తరు కోటులలో।
సగుణములలో విగుణములలో। సతతము సాధు త్యాగరాజార్చితు డిలలో ॥

183) పరాకు నీకేలరా రామ కిరణావళి ఆది తాళమ్
ప॥ పరాకు నీకేలరా రామ ॥
అప॥ చరాచరమ్ముల వసియించే యో। సారసాక్ష నా పనులంటే యీ ॥
చ॥ పురాన శబరి యొసంగిన యటు నే। భుజించుకొన్న శేషమా రామ।
ధరా తలమున గుహునివలె పత్ర। తల్ప మొనర్చితినా శ్రీ త్యాగరాజుపై ॥

184) పరాశక్తి మనుపరాద నాపై సావేరి ఆది - తాళమ్
ప॥ పరాశక్తి మనుపరాద నాపై పరాకేలనమ్మా ॥
అప॥ పురాణి ధర్మసంవర్ధని శ్రీ పురాధీశ్వరీ రాజ రాజేశ్వరి ॥
చ॥ వరాహిధర దేవరాజ జలజభ। వరాక్షసారులు వరాలు కోరు।
వరానన నగవరాత్మజ ముని। వరార్చిత నను బ్రోవరాద ఓ ॥
చ॥ విశాలనయనే కుశాలుగా నీ-। దు సేవజేసి త్రిదశాధిపాదు-। లు శాశ్వతులై పరవశాల నతి సే-।
య శాంతమున జూచు శాంభవీ ఓ ॥
చ॥ నిరపరాధుల నిరాకరించే। దురాత్ముకుల నింద రాక సేయ-। గ రాదు వర త్యాగరాజనుత శుభ-।
ద రామసోదరి ధరాధర సుతే ॥

185) పరిహాసమా మాట పదుగురిలో వనస్పతి రూపక తాళమ్
ప॥ పరిహాసమా మాట పదుగురిలో పొగడినది ॥
అప॥ వెఱపునను మానంబున వెసంబులచే గోరె। శరణాగత రక్షక నిను సంతతమును శరణంటే ॥
చ॥ ఒకమునికై ద్రౌపది ద్వారకనిలయా శరణనగ। ఒకమాటకు విభీషణుడు ఓర్వలేక శరణనగ।
సకలేశ్వర ప్రహ్లాదు జాలిచే శరణనగ హి-। తకరుడై బ్రోచిన త్యాగరాజుని మాట ॥

186) పరితాపము గనియాడిన పలుకుల మరచితివో మనోహరి- రూపక తాళమ్
ప॥ పరితాపము గనియాడిన పలుకుల మరచితివో। ఆ పలుకుల మరచితివో ॥
అప॥ సరిలేని సీతతో సరయూ మధ్యంబుననా ॥
చ॥ వరమగు బంగారువాడను మెఱయుచు బదిపూటలపై। కరుణించెద ననుచు క్రీగనుల త్యాగరాజుని ॥

187) పరిపూర్ణ కామభావమున మఱచినాను పూర్వి కల్యాణి-రూపక తాళమ్
ప॥ పరిపూర్ణ కామభావమున మఱచినాను ॥

*******************************************************************************

అప॥ పరమ కారుణికోత్తమ! భవ జీవ నజ భవార్చిత ॥

చ॥ సాకేతాధిప నీముఖసరసీరుహమును జూపి । సాకేమది లేదేటి సవరణరా రామ ।
ఈకలి ననుసరించి హీనజాతి మర్త్యుల చీ- । కాకు బడగ దరమె శ్రీకర త్యాగరాజవినుత ॥

188) పలుకు కండచక్కెరను గేరునే నవరస కన్నడ దేశాది తాళమ్

ప॥ పలుకు కండచక్కెరను గేరునే పణతులార చూడరే ॥

అప॥ కొలువు కూటమును గొలుచువారిని । పిలిచి దాశరథి ప్రేమ మీఱ బలికే ॥

చ॥ సురల కామినీమణుల గాన మా- । దరణ నాలకించుమను శృంగా- ।
ర రసయుక్త వార రమణులాడ జూచి । సరస త్యాగరాజ వరునితో బొగడే ॥

189) పరిపాలయమాం కోదండపాణే దర్బారు చాపు తాళమ్

ప॥ పరిపాలయమాం కోదండపాణే । పావనాశ్రిత చింతామణి ॥

చ॥ సరసిజ భవనుత చరణ సరోజ । సాకేతసదన దశరథ తనూజ ॥

చ॥ శేషాధిప వరభూషణ వాగ్వి- । శేష కృతనామ ఘోషజనిత సం- ।
తోష రవిజ సంభాషణ నతజన । పోషణ శుభకరవేష నిర్దోష ॥

చ॥ సత్యసంధవర భృత్యపాలకా- । దిత్య కులోత్తమ సత్యజనావన ।
అత్యంతసుందర నృత్యజన ప్రియ । స్తుత్యచారిత్ర నిత్యోత్సవరూప ॥

చ॥ సాగరమద దమన నాగారి నుతచర- । ణ గణపతి హృదయాగార పాలన ।
జాగరూక శరణాగత వత్సల । త్యాగరాజనుత నాగారి తురగ ॥

190) పరలోక భయములేక - మందారి/నామనారాయణి - దేశాది - తాళమ్

ప॥ పరలోక భయములేక భవ । పాశ బద్ధులయ్యేరు ॥

చ॥ కరివాజి శృంగార రామ శిబి । కాదు లెల్ల మనకె కల్గెనని ॥

చ॥ కొన్న కాంతలను కోణ బిడ్డలను । వన్నె చీరలను వాన గుడిసెలను ।
తిన్నగా గనే దేవలోకమని । తన్నుకోళ్ళలో త్యాగరాజనుత ॥

191) పరలోక సాధనమే మనసా పూర్వి కల్యాణి దేశాది తాళమ్

ప॥ పరలోక సాధనమే మనసా ॥

అప॥ స్మరలోభ మోహాది పాపులను । స్మరియించక శ్రీరామభజన ॥

చ॥ జననాది రోగభయాదులచే । జగమందు గల్గు దురాసలచే ।
తనయాది బాంధవుల భ్రమచే । తగలనీయ త్యాగరాజనుతుని భజన ॥

192) ప్రాణనాథ బిరాన బ్రోవవే శూలిని దేశాది తాళమ్

ప॥ ప్రాణనాథ బిరాన బ్రోవవే ॥

అప॥ వేణుగానముచే పదియారు । వేల గోపికల పాలించి యేలే ॥

చ॥ వెన్న మీగడల వేడ్క మీరగను । కన్న పిన్న వాండ్ల కడుపునించి ।
తిన్నగా వెలయు దివ్యరూపమా । చిన్ని కృష్ణ దయచేసి త్యాగరాజ ॥

193) ప్రారబ్ధ మిట్లుండగా ఒరుల - స్వరావళి ఝంపె తాళమ్

ప॥ ప్రారబ్ధ మిట్లుండగా ఒరుల నన పనిలేదు నీవుండగ ॥

చ॥ బాలగుణశీల జనపాల వరద కృపాల । బాల కాలాతీత శూలధర వినుత నా- ॥

చ॥ ఉపకారి నేనైతె అపకారులయ్యేరు । కృపజూచితే మిగుల నెపము లెంచేరయ్య ।
చపల చిత్తులు భక్తవేషులైనను జూచి । శత్రులయ్యేరు శ్రీత్యాగరాజాప్త నా- ॥

*******************************************************************************

194) ఫణిపతిశాయీ మాంపాహి ఝుంకారధ్వని ఆది తాళమ్
ప॥ ఫణిపతిశాయీ మాంపాహి పాలితాబ్ధిపాయీ ॥
అప॥ మణి మయ మకుట విరాజమానో । మన్మథకోటి సమానః ॥
చ॥ గజవరగమన కమనీయాననః । సుజన గుణావన స్సుందర రదనః ।
గజముఖ వినుతః కరుణాకరః నీ- । రజనయనః త్యాగరాజ హృత్సదనః ॥

195) పొద్దు పొయ్యేని శ్రీరాముని తోడి ఆది తాళమ్
ప॥ పొద్దు పొయ్యేని శ్రీరాముని । పూని భజించవే మనసా ॥
అప॥ నిద్దురచేత గొన్నాళ్ళు విషయ । బుద్ధులచేత గొన్నాళ్ళు ఓ! మనసా ॥
చ॥ పొద్దునలేచి త్రితాపములను నరుల । పొగడి పొగడి కొన్నాళ్ళు పట్టి ।
ఎద్దురీతి కన్నతావున భుజియించి । ఏమితెలియక కొన్నాళ్ళు ।
ముద్దుగతోచే భవసాగరమున । మునిగి తేలుచు కొన్నాళ్ళు ।
పద్దుమాలిన పామరజనులతో వెఱ్ఱి । పలుకులాడుచు కొన్నాళ్ళు ఓ! మనసా ॥
చ॥ ముదమున ధన తనయాగారముల జూచి । ముదముచేత గొన్నాళ్ళు అందు ।
చెదరిన యంత శోకార్ణవగతుడై । జాలి చెందుటయు కొన్నాళ్ళు ।
ఎదటి పచ్చజూచి తాళలేక తా- । నిలను తిరుగుట కొన్నాళ్ళు ।
ముది మదితప్పిన వృద్ధతనమున । ముందు వెనుక తెలియక కొన్నాళ్ళు ॥
చ॥ యాగాది కర్మములను సేయవలెనని । యలసటచేత కొన్నాళ్ళు అందు ।
రాగ లోభములతో అపరాధములు చేసి । రాజసమున కొన్నాళ్ళు ।
బాగుగ నామకీర్తనములు సేయుటే । భాగ్యమనక కొన్నాళ్ళు ।
త్యాగరాజనుతుడైన శ్రీరాముని । తత్త్వము తెలియక ॥

196) బాలే బాలేందు భూషణి రీతిగౌళ ఆది తాళమ్
ప॥ బాలే బాలేందు భూషణి భవరోగశమని ॥
అప॥ ఫాలలోచని శ్రీధర్మ సంవర్ధని సకలలోక జనని ॥
చ॥ శీలే నను రక్షింపను జాగేలే పరమపావని సుగుణ- ।
జాలే నతజన పరిపాలన లోలే కనకమయ సుచేలే ।
కాలవైరికి ప్రియమైన యిల్లాలవై ఇందు వెలసినందుకు ।
శ్రీలలితే నీ తనయు డని నను కుశాలుగా పిలువవలె నమ్మా ॥
చ॥ సారే సకల నిగమవన సంచారే చపలాకోటి నిభ శ- ।
రీరే దేవతాంగనా పరివారే పామర జన దూరే ।
కీరవాణివై శ్రీపంచనదపుర విహారివై వెలసినందు కిక ।
నేరకోటులనెల్ల సహించి గారవించవలె నమ్మా ॥
చ॥ రామే ప్రణతార్తి హరాభి- రామే దేవకామినీ ల- ।
లామే త్యాగరాజ భజన సకామే దుర్జనగణ భీమే ।
నా మనసు నీ చరణముల సదా నేమమున బూజసేయనీ శ్రీ- ।
రామ సోదరివై వెలసిన శ్రీశ్యామలే ధర్మ సంవర్ధని ॥

197) బుద్ధిరాదు బుద్ధిరాదు - శంకరాభరణము చాపు తాళమ్
ప॥ బుద్ధిరాదు బుద్ధిరాదు । పెద్దల సుద్దులు వినకయె ॥

అప|| బుద్ధిరాదు బుద్ధిరాదు-। భూరివిద్యల నేర్చిన ॥
చ|| ధాన్య ధనములచేత ధర్మమెంతయు జేసిన య-। నన్యచిత్త భక్తుల వాగమృత పానముసేయక ॥
చ|| మానక భాగవత రామాయణములు చదివిన। మానుషావతార చరిత మర్మజ్ఞుల జతగూడక ॥
చ|| యోగము లభ్యసించిన భోగము లెంతో కల్గిన। త్యాగరాజ నుతుడౌ రామదాసుల చెలిమి సేయక ॥

198) బృందావనలోల గోవిందార విందానన తోడి రూఅప్కం తాళమ్
ప|| బృందావనలోల గోవిందారవిందానన ॥
అప|| సుందరాంగ ధృత రథాంగ సుజనారి తిమిరపతంగ ॥
చ|| మామవ శ్రీరమణీమణి మదనాశ్రితమిత్ర। రామదాస దాసత్యాగ రాజనుత చరిత్ర ॥

199) భక్తిబిచ్చమీయవే భావుకమగు సాత్త్విక - శంకరాభరణం రూపకం తాళమ్
ప|| భక్తిబిచ్చమీయవే భావుకమగు సాత్త్విక ॥
అప|| ముక్తికఖిలశక్తికి త్రిమూర్తుల కతి మేల్మి రామ ॥
చ|| ప్రాణము లేనివానికి బంగారు పాగజుట్టి। ఆనీ వజ్ర భూషణ మురయందు బెట్టురీతి।
జాణలకు పురాణాగమ శాస్త్రవేద జపప్రసంగ। త్రాణగల్గియేమి భక్త త్యాగరాజనుత రామ ॥

200) భజన పరులకేదండ పాణిభయము మనసా సురటి రూపక తాళమ్
ప|| భజన పరులకేదండ పాణిభయము మనసా ॥
అప|| అజ రుద్ర సురేశుల కాయాస్థాన మొసగురామ ॥
చ|| అండకోట్లు నిండిన కోదండపాణి ముఖమును హృత్-। పుండరీకమున జూచి పూజసల్పుచు।
నిండుప్రేమతో కరంగు నిష్కాములకు వరవే-। దండపాలు దాసుడైన త్యాగరాజసేయు రామ ॥

201) భజరే భజమానస రామం కన్నడ చాపు తాళమ్
ప|| భజరే భజమానస రామం ॥
అప|| అజముఖ శుక వినుతం శుభచరితం ॥
చ|| నిర్మితలోకం నిర్జితశోకం। పాలిత మునిజన-మధునా నృపపాకం ॥
చ|| శంకరమిత్రం శ్యామలగాత్రం। కింకర జనగణ తాపత్రయ తమోమిత్రం ॥
చ|| భూసమశాంతం భూజాకాంతం వారమఖిలదం। త్యాగరాజ హృద్భాంతం ॥

202) భవనుత నాహృదయమున రమింపుము మోహన ఆది తాళమ్
ప|| భవనుత నాహృదయమున రమింపుము బడలిక దీర ॥
అప|| భవతారక నాతో బహుపల్కిన బడలికదీర కమలసం- ॥
చ|| పవనసుతప్రియ తనకై తిరిగిన బడలిక దీర। భవనము చేరి వెరపించిన బడలిక దీర కమలసం- ॥
చ|| పరమగు వేద్యములను సేయని బడలిక దీర। పరవలేక సరిపోయి నట్టాడిన బడలిక దీర కమలసం- ॥
చ|| ప్రబలజేసి నను బ్రోచే వనుకొన్న బడలిక దీర। ప్రభు నీవు త్యాగరాజునికి బడలిక దీర కమలసం- ॥

203) భక్తుని చారిత్రము వినవే బేగడ ఆది తాళమ్
ప|| భక్తుని చారిత్రము వినవే సీతారామ ॥
అప|| (ఆ)సక్తిలేక తాగోరుచు జీవన్ముక్తుడై ఆనందమునొందు ॥
చ|| జపతపములు తాజేసితి ననరాదు అదిగాక మరి। కపటాత్ముడు మనమై బల్కరాదు।
ఉపమ తనకు లేక యుండవలెనని। ఊర యూర తిరుగగరాదు।
చపలచిత్తుడై ఆలు సుతులపై। సారెకు భ్రమ కారాదనే హరి ॥
చ|| భవవిభవము నిజమని యెంచగరాదు అదిగాక మరి। శివ మాధవ భేదము జేయగరాదు।

భువనమందు తానే యోగ్యుడనని । బొంకి పొట్టపోసకగరాదు ।
పవనాత్మజ ధృతమౌ సీతాపతి । పాదములను యేమరరాదను హరి ॥
చ॥ రాజస తామస గుణములు గారాదు అదిగాకను అ- । వ్యాజమునను రాలేదనగా రాదు ।
రాజయోగమార్గము నీ చిత్తము । రాజూచుట విడువగరాదు రాజశిఖామణియైన ।
త్యాగరాజ సఖుని మరువరాదనే హరి ॥

204) భజనసేయు మార్గమును జూపవే నారాయణి దేశాది తాళమ్
ప॥ భజనసేయు మార్గమును జూపవే । పరమ భాగవత భాగధేయ స- ॥ద్భ॥
అప॥ అజుడు రుద్రుడాఖండల పవనజ । విజయాదులు గుమిగూడి నీదు చరణ ।భ॥
చ॥ సకల వేదశాస్త్ర పురాణాది దీప । సకల మంత్రతంత్రరూప సీతాప ।
సకల దేవ రిపు సమర ప్రతాప । సాధు త్యాగరాజనుత శ్రీరామ ॥భ॥

205) భువిని దాసుడనే పేరాసచే శ్రీరంజని దేశాది తాళమ్
ప॥ భువిని దాసుడనే పేరాసచే । బొంకులాడితినా బుధమనోహర ॥
చ॥ అవివేక మానవుల కోరి కోరి । అడ్డత్రోవ ద్రొక్కితినా బ్రోవవే ॥
చ॥ చాలసౌఖ్యమో కష్టమో నేనుజాలి చెందితినా సరివారిలో ।
పాలముంచిన నీటముంచిన పదములేగతి త్యాగరాజనుత ॥

206) భవసన్నుత నాదఘుమెంత వరాళి ఆది తాళమ్
ప॥ భవసన్నుత నాదఘుమెంత ఘనీభవమో ॥
చ॥ భవనీరధి తారక సుగుణ నా క- । భయమియ్యను తోచనందు కబ్జ ॥
చ॥ పాపహరణ శ్రీరఘువర మధురా- । లాప దీన జన ధన పావన నీ- ।
దాపు గలుగగోరి దొరకని పరి- । తాపము గనిమనసు కరగనందుకు ॥
చ॥ కరుణాకర నీ చరణము శిలను । వర నారిగ జేసినది గాకను ।
శర మసురుని గాచెనే నీకు నా- । దురితములును పోగొట్టి బ్రోచుటకు ॥
చ॥ ఇవ్విధమున నుండుదును జూచి । యౌవన గర్వము మించిన నరులు ।
నవ్వగాను రోసమేల రాదో । యెవ్వరితోడను విన్నవింతును కాదని ॥
చ॥ ఈ జన్మమునను మోసబోకను । నీజపములకు విఘాతమైన భవ- ।
వ్యాజము లెల్లను రోసిన త్యాగ- । రాజినుపైని దయ రానందుకు ॥

207) మదిలోన యోచాన పుట్టలేదా కోలాహలం దేశాది తాళమ్
ప॥ మదిలోన యోచాన పుట్టలేదా । మహారాజ రాజేశ్వరా ॥
చ॥ పదివేసములలో రామవేసమే । బహు బాగనుచు గోరు నన్ను బ్రోవ ॥
చ॥ ఇట్టివేళ నీకెట్లు తోచునని ఇల్లాలితో ముచ్చటాడెదు ।
రట్టు నీమనసు కెట్టుతోచెనోరక్షించుటకు త్యాగరాజనుత ॥

208) మనసు విషయ నట విటుల నాటకురంజి ఆది తాళమ్
ప॥ మనసు విషయ నట విటుల కొసగితే । మా రాముని కృప కల్గునో మనసా ॥
చ॥ తన తలుపు తీసిపెట్టి ఒకరింటికి । తా గుక్కలతోలు రీతిగాదో ॥
చ॥ తవిటికి రంకాడబోతె కూటి- । తపిల కోతి కొంపోయినటుగాదో ।
చెవిటికి ఉపదేశించినటుగాదో । శ్రీత్యాగరాజనుతుని దలంచక ॥

209) మారు బల్కకున్నా వేమిరా శ్రీరంజని ఆది తాళమ్

*******************************************************************************

ప॥ మారు బల్కకున్నా వేమిరా-।మా మనోరమణ॥

అప॥ జారచోర భజనచేసితినా సాకేత సదన॥

చ॥ దూరభారమందు నా హృదయారవిందమందు నెలకొను।దారి నెరిగి సంతసిల్లినట్టి త్యాగరాజనుత॥

210) ముద్దు మోము ఏలాగు సూర్యకాంతం ఆది తాళమ్

ప॥ ముద్దు మోము ఏలాగు చెలంగెనో।మును లెట్లకని మోహించిరో॥

చ॥ కద్దనుచు చిరకాలము హృదయము।కరగి కరగి నిల్చువారి కెదుట రాముని॥

చ॥ మనసు నిర్మలమగు భూసుర కృతమో।మంచి పూజాఫలమొ తొలుతటి తపమొ।
ఘననిభ దేహుని జనన స్వభావమొ।ధనపతి సఖుడైన త్యాగరాజార్చితుని॥

211) మాపాలిట వెలసి ఇక-మము బ్రోవగ అసావేరి ఆది తాళమ్

ప॥ మాపాలిట వెలసి ఇక-మము బ్రోవగరాదా శ్రీరామచంద్ర॥

అప॥ నీ పాదముల భక్తి నిండారగ నిచ్చి।కాపాడు శక్తి నీ కరమున నుండగ॥

చ॥ పాపసంహార నా పరితాపములను దునుమ।నేపాటిరా కరుణాపయోనిధి శ్రీపతీ విధృత-।
చాపబాణ యీ పాపమతి నరు లాపదలను నే-।నేపని జూతును ఆపద్బాంధవ కాపాడ నీకీ పరాకేల॥

చ॥ దీనరక్షక భక్తాధిప సాకేత నగరీశ నా మది పద-।
రిన సుజన మానాభిమాన పాలన సమాన రహిత రో-।
సాన నీదు దాసానుదాసుడను దానవాంతక ము-।
దాన నారద సుగానలోల దరిగాన సంతతము॥

చ॥ నాగాధిప వినుత నాగారి రథ నినువినాగతి నెరుగ।
నాగరాజ హృత్సాగరాబ్జ భవసాగరాంతకా సు-।
రాఘహార కనకాగధీర సురనాగ గమన శర-।ణగతాప్త శ్రీ త్యాగరాజనుత॥

212) ముచ్చట బ్రహ్మాదులకు దొరకునా మధ్యమావతి ఆది తాళమ్

ప॥ ముచ్చట బ్రహ్మాదులకు దొరకునా।ముదితలార చూతాము రారే॥

అప॥ పచ్చని దేహిని పరమ పావనిని।పార్వతిని తలచుచును హరుడేగెడు॥

చ॥ చల్లరె వేల్పుల రీతి విరుల కర-।పల్లవములను తళుక్కనుచు బిరుదు-।
లెల్ల మెరయ నిజభక్తులు పొగడగ।ఉల్లము రంజిల్ల।
తెల్లని మేనున నిండు సొమ్ములతో।మల్లెహారములు మఱి శోభిల్లగ।
చల్లనివేళ సకల నవరత్నపు।పల్లకిలో వేంచేసి వచ్చు॥

చ॥ హితమైన సకలనైవేద్యంబులు స-।మ్మతముగ అడుగడుగు కారగింపుచు।
మితము లేని యుపచారములతో।సతి సంతోషమున సతతము జ-।
పతపముల నొనరించు।నతజనుల కభీష్టము లవ్వారిగ।
వెతకి యొసగుదు ననుచు బంచనదీ-।పతి వెడలి సొగసు మీరగ వచ్చు॥

చ॥ భాగవతులు హరినామకీర్తనము।బాగుగ సుస్వరములతో వింత।
రాగములను యాలాపనముచేయు పై-।భోగములను చూచి।
నాగభూషణుడు కరుణానిధియై।వేగను సకల సుజన రక్షణమున।
జాగరూకుడై కోర్కెల నొసగు।త్యాగరాజు తాననునుచును వచ్చు॥

213) మురిపెము కలిగె గదా ముఖారి ఆది తాళమ్

ప॥ మురిపెము కలిగె గదా రామ స-।న్మునినుత కరి వరద శ్రీరామ।

*******************************************************************************

అప| పరమపురుష జగదీశ వరమృదు-|భాష సుగుణమణికోశ నీకు ||
చ|| ఈడులేని మలయమారుతము చే-|కూడిన కావేరీ తటమందు|
మేడల మిద్దెలతో శృంగారము|మించు సదనములతో|
వేడుచు భూసురు లగ్నిహోత్రులై|వేదఘోషములచే నుతియింప|
జూడ శివుడు కోరు యోగ్యమైన|సుందరమగు పురము దొరికెనను చు||
చ|| సకల సుగంధరాజ సుమములు|సలలితమగు కోకిలనాదమ్ములు|
శుకముఖ సనకాదుల నుతమైన|సురతరువులు కలిగి|
నికటమందు వాణికొలువ సురపతి|నీలమణి నిభశరీర నేడు|
ప్రకటమైన నవరత్న ఖచిత హా-|టక మంటపవాసము గలిగె ననుచు||
చ|| ఈ మహిలో సొగసైన చోళ-|సీమయందు వరమైన పంచనద పుర-|
ధాముని చెంతను వసించుటకై నీమదినెంచగ|కామ జనక త్యాగరాజ సన్నుత|
నామ పవన తనయ విధృతచరణ|క్షేమముగ వర్ధిల్లునట్టి పురమున|
ధామ సౌమిత్రి ప్రక్క గొలిచెదరని||

214) మునుపే తెలియకపోయెనా బంగాళ ఆది తాళమ్

ప|| మునుపే తెలియకపోయెనా|మునినుత దయ లేదాయెనా||
అప|| అనువిసమంత లేదనుచు|నన్నలయించి వేడుక జూచుటకు||
చ|| ఆనాటి మంచి నడతను చూచి|నీ వత్యంత కృపసేయలేదా|
ఈనాడు నామది ఇట్లౌనని|నీకినకులతిలక శ్రీత్యాగరాజనుత||

215) మున్ను రావణ బాధనోర్వక తోడి జంపె తాళమ్

ప|| మున్ను రావణ బాధనోర్వక విభీషణుడు|మొఱబెట్టగా రామచంద్ర||
అప|| మన్నింతుననుచు కులబిరుదులను బొగడిన|మాట మరచితివో శ్రీరామచంద్ర||
చ|| మును వజ్రబాధల నోర్వజాలకను|ఇనజుండు నిను రామచంద్ర|
కొనియాడ పరితాపమును జూచి వాని మది|కొరవ దీర్చిన రామచంద్ర||
చ|| మును హేమకశిపు బాధ సహింపగలేక|మురహరీ యన రామచంద్ర|
చనువుతో ప్రహ్లాదు సంతాపము దీర్చి|సౌఖ్యమొసగిన రామచంద్ర||
చ|| మున్ను నీ మహిమ నే విన్నదేగాని స-|న్మునివంద్య శ్రీరామచంద్ర|
పన్నగాధిప శయన పాలించి నా వెతలు|పరిహరించవే రామచంద్ర||
చ|| రాజరాజ విరాజవాహ రవికుల జలధి|రాజ రాఘవ రామచంద్ర|
రాజీవనేత్ర జలజభవస్తుత త్యాగ-|రాజ వందిత రామచంద్ర||

216) ముమ్మూర్తుల గుమిగూడి పొగడే అఠాణ ఆది తాళమ్

ప|| ముమ్మూర్తుల గుమిగూడి పొగడే ముచ్చట వినుకొని||
అప|| సమ్మతిగా రాజకొడు కనగ విని|సంశయము దీరక శ్రీరాముని||
చ|| రోసముతో రఘురాముని గుణముల-|రూఢిగ తమ గుణముల నటువ్రాసి|
త్రాసునిడ సరినిల్వలేదని|త్యాగ రాజనుతుడెవడో అనుచును||

217) ముందు వెనక ఇరు ప్రక్కల దర్బారు ఆది తాళమ్

ప|| ముందు వెనక ఇరు ప్రక్కల తోడై|మురహర వేగ రారా రారా||
చ|| ఎందుగాన నీయందమువలె రఘు-|నందన వేగమే రారా రారా|

******************************************************************************************************

అండ గొలుచు సౌమితి సహితుడై। అమిత పరాక్రమ రారా రామ నా-॥
చ॥ ఓ జగద్రక్షక ఓ రాజకుమారా। ఓంకార సదన రారా రారా॥
చ॥ భాగవత ప్రియ బాగ బ్రోవవయ్య। త్యాగరాజనుత రారా రామ॥

218) మేను జూచి మోసపోకుమీ సరసాంగి - దేశాది తాళమ్
ప॥ మేను జూచి మోసపోకుమీ మనసా। లోని జాడ లీలాగు గాదా॥
అప॥ హీనమైన మల మూత్ర రక్తముల। కిరవంచు మాయామయమైన చాన॥
చ॥ కనులనేటి యంపకోల చేత గుచ్చి। చనులనెడి గిరుల శిరము నుంచి।
పనుల జేతురట త్యాగరాజనుతుని। బాగనీవు భజన జేసికొమ్మి స్త్రీల॥

219) యజ్ఞాదులు సుఖమనువారికి జయమనోహరి ఆది తాళమ్
ప॥ యజ్ఞాదులు సుఖమనువారికి సము-। లజ్ఞానులు కలరా ఓ మనసా॥
అప॥ సుజ్ఞాన దరిద్ర పరంపరు ల-। సుర చిత్తులై జీవాత్మ హింసగల॥
చ॥ బహు జన్మంబుల వాసనయుతులై। అహి విషసమ విషయాకృష్టులై।
బహిరాననులై త్యాగరాజు। భజియించే శ్రీరాముని దెలియక॥

220) రఘునందన రాజమోహన శుద్ధసావేరి దేశాది తాళమ్
ప॥ రఘునందన రాజమోహన। రమియింపవె నా మనసున॥
అప॥ నగజానిలజ నారదాది హృ-। న్నాళీక నివాసుడైనగాని శ్రీ॥
చ॥ చిత్తమందు నిన్నుంచి ప్రేమతో జింతించు సద్భక్తుల।
నుత్తమోత్తమములంచు నామది నెంచి పూజించలేదా॥
చ॥ తత్తరంబు దీర్ప కారణంబు నీవే। తాళజాలనిక త్యాగరాజనుత॥

221) మేలు మేలు రామనామ సుఖ సౌరాష్ట్ర ఆది తాళమ్
ప॥ మేలు మేలు రామనామ సుఖమీ ధరలో మనసా। ఫాలలోచన వాల్మీకాది బాలా నిలజాదులు సాక్షిగ॥
చ॥ నిండు దాహముగొన్న మనుజులకు। నీరు ద్రాగిన సుఖంబుకంటే।
చండ దారిద్ర్య మనుజులకు ధన-। ఖాండమబ్బిన సుఖంబు కంటే॥
చ॥ తాపము సైరించని జనుల కమృత। వాపి యబ్బిన సుఖంబు కంటే దరి-।
దాపులేక భయమందు వేళల। ధైర్యము గల్గు సుఖంబు కంటే॥
చ॥ ఆకలి వేళల పంచ భక్ష్య పర-। మాన్న మబ్బిన సుఖంబు కంటే।
శ్రీకరుడౌ శ్రీరాముని మనసున। చింతించు సుఖంబు కంటే॥
చ॥ సారహీనమౌ క్రోధ సమయమున। శాంతము కల్గిన సుఖంబు కంటే।
నేరని మూఢులకు సకల విద్యా। సారము దెలియు సుఖంబు కంటే॥
చ॥ రామునిపై నిజభక్తి కలిగి గాన-। రసము తెలిసిన సుఖంబు కంటే।
పామర చెలిమి సేయనివారి। భావములోని సుఖంబు కంటే॥
చ॥ చేయదగు వేదాంత విచారణ। చేయగ గల్గు సుఖంబు కంటే।
బాయక నిర్గుణ భావముగల పర-। బ్రహ్మాను భవ సుఖంబు కంటే॥
చ॥ రాజస తామస గుణములులేని। పూజల గల్గు సుఖంబు కంటే।
రాజశిఖామణియైన త్యాగ-। రాజుకొసంగు సుఖంబుకంటే॥

222) మోసపోకు వినవే సత్సహ గౌళిపంతు ఆది తాళమ్
ప॥ మోసపోకు వినవే సత్సహవాసము విడువకవే॥

******************************************************************************************************

అప॥ దాసజనార్తి హరుని శ్రీరాముని। వాసవ హృదయ నివాసుని దెలియక॥
చ॥ అల్పాశ్రయమున గల్గు వెసనములు। కల్పాంతరమైన బోదు శేష-।
తల్పశయనుని నెరనమ్మితే సం-। కల్ప మెల్ల నీడేరును మనసా॥
చ॥ ధన తరుణుల కాసించుటెల్ల। వెనుక తనువు కలసటె గాని।
మనసుచేత సేవ్యుని దలచితే సు-। మనసత్వము నొసగునే మనసా॥
చ॥ గౌరవహీన ధనికుల గాచుటయు। నేరములకు నెడమౌను గాని।
గారవించు త్యాగరాజ హృదయా-। గారుని లోకాధారుని దలచక॥

223) మోహన రామ ముఖజితసోమ మోహన ఆది తాళమ్
ప॥ మోహన రామ ముఖజితసోమ ముద్దుగ బల్కుమా॥
అప॥ మోహన రామ మొదటి దైవమా। మోహము నీపై మొనసియున్నదిరా॥
చ॥ ధర మనుజావతార మహిమ విని। సురకింపురుష కిన్నర విద్యాధర।
సురపతి విధి విభాకర చంద్రాదులు కరుగుచు ప్రేమతో। నర మృగ పక్షి వానర తనువులచే।
గిరిని వెలయు సీతావర చిరకాలము। గురి తప్పక మైమరచి సేవించిరి।
వర త్యాగరాజ వరదాఖిల జగ॥

224) రఘునాయక నీపాదయుగ హంసధ్వని దేశాది తాళమ్
ప॥ రఘునాయక నీపాదయుగ। రాజీవములనే విడజాల శ్రీ॥
అప॥ అఘుజాలముల బాఱదోలి న-। ననాదరించ నీవేగతి గాదా శ్రీ॥
చ॥ భవసాగరము దాటలేక నే-। బలుగాసిబడి నీ మఱుగు జేరితిని।
అవనిజాధి పాశ్రిత రక్షక-। ఆనందకర శ్రీత్యాగరాజనుత॥

225) రఘువర నన్ను మరువ తగునా పంతువరాళి ఆది తాళమ్
ప॥ రఘువర నన్ను మరువ తగునా॥
అప॥ నగధర భక్తజనాఘ నివారణ॥
చ॥ తల్లిదండ్రు లన్నదమ్ములు ఉన్న। పొలతికి ఒకడు పురుషుడౌనా॥
చ॥ పరదైవములు బాగుసొమ్ములు। సురనుత మంగళసూత్రమౌనా॥
చ॥ చేసిన పుణ్యచయము బ్రహ్మణ్య। ఆసనొసగితి అనుపమ లావణ్య॥
చ॥ మనసున నీకై మరులుకొన్నాను స-। జ్జనహిత త్యాగరాజ వినుత రామ॥

226) యుక్తముగాదు నను రక్షింపకయుండేది - శ్రీ - ఆది - తాళమ్
ప॥ యుక్తముగాదు నను రక్షింపకయుండేది రామ॥
అప॥ భక్తవత్సల పతితపావన త్రి-। శక్తియు కలుగిన దేవుడు నీవె॥
చ॥ తొలి దుష్కృతముల నణచే నీ బిరు-। దిలను దడుసుకొనెనో।
పలికి బొంకడను నీ కీర్తియు నే-బాగులేదు అనెనో। తెలిసి తెలియని నీ దాసుల బ్రోవ-।
దేవ దయరాన నెనోమును। వెలసిన భక్తులకే నీ శక్తియు-। నెలపై పోయెనో తెల్పుము॥
చ॥ వద్దయుండు జనకాత్మజ బల్కవద్దనెనో లేక। నిద్దురజితు డతికోపముతోడను నీకేమి వించెనో।
ముద్దుగ భరతు డానందభాష్పముల గనులనించెనో। పద్దున పవనసుతుడు వద్దని నీ-।
పదము పట్టుకొనెనో తెల్పుము॥
చ॥ చల్లని నీభక్తి లేదని విధి కల్లలాడుకొనెనో నా-। వల్లగాదని పలుకు చెలి మిక్కిలి వార్తలాడుకొనెనో।
ఉల్లముననను శ్రీత్యాగరాజు ని-న్నుంచుకొన మరచెనో।

********************************************************************************

చెల్లెలైన ధర్మసంవర్ధని చేరబోకు మనెనో దెల్పుము ||

227) రఘుపతేరామ రాక్షస భీమ - శహన - రూపకం - తాళమ్

ప|| రఘుపతేరామ రాక్షస భీమ ||

అప|| భృగుసుత మదహరణ ముని-బృందవందిత చరణ ||

చ|| సరసీరుహ నయన సజ్జన హృదయనికేతన | ధరణీధర ధీర సీతామనోహర |
నిరవధి సుఖదాప్రమేయ నిరుపమ నారదసుగేయ | కరధృతిశరజాల నీలఘనవర్ణా మరపాల ||

చ|| తరుణారుణ శుభచరణ తరణివంశ విభూషణ | వరుణాలయ మద దమన వారణా వన |
కరుణాకర గిరీశచాపఖండన నిర్జితతాప | పరిపూర్ణావతార పరభామినీ దూర |
హరిహయ పంకజ భవనుత పురవైరి పరాశర హిత | నరవర వేష తారక నామధేయ ||

228) రమారమణ రారా ఓ శంకరాభరణం ఆది తాళమ్

ప|| రమారమణ రారా ఓ ||

అప|| సమానమెఅవరు వినుమా న మనవిని | తమాము పొగడ దరమాఽహిపతికిని ||

చ|| బుధాద్యవన దశరథార్భక మనో- | రథం బొసగు సమరధార్త్వాస్తద్గుణ ||

చ|| కలార్థభూష సకలార్థ శశిధర | కలాధరనుత వికలార్తి సంహర ||

చ|| రణాధిశూర శరణాగతాత్మ చ- | రణంబు భవతాపంబు చేసును ||

చ|| ముఖాబ్జమును శత ముఖారి జూపు స- | ముఖాన గొలుతు, దుర్ముఖాసుర హరణ |

చ|| బిరాన బ్రోవగరాద శ్రీమద- | గరాజధర త్యాగరాజ సన్నుత ||

229) రాకాశశివదన ఇంక టక్కా ఆది తాళమ్

ప|| రాకాశశివదన ఇంక పరాకా ||

అప|| నీకా గుణము కారాదవనీ కాంతకరుణా స్వాంత ||

చ|| నమ్మియున్న నిజదాసులకు నమ్మికలొసగి మరతురా |
తమ్మికనులనొక పారినను దయజూడరాదా మరియాదా ||

చ|| పారి పారి నిన్ననుదినము కోరికోరిన వారిని యీా- | దారి బ్రోచితివా మాయా-ధార రారా ఏలుకోరా ||

చ|| నీవే తెలిసికొందు వనుచును భావించుచును నేను నీ పద - |సేవ జేసితి మహాను-భావ త్యాగరాజునిపై ||

230) రాగరత్నమాలికచే రంజిల్లు రీతిగౌళ రూపక తాళమ్

ప|| రాగరత్నమాలికచే రంజిల్లునట హరిశత ||

అప|| బాగసేవించి సకల భాగ్యమందు దాముఁరారె ||

చ|| నైగమ షట్ఛాస్త్రపురా-ణాగమార్థ సహితమట | యోగివరులు ఆనందము-నొందే సన్మార్గమట |
భాగవతోత్తములుకూడి-పాడే కీర్తనములట | త్యాగరాజకడతేర-తారకమని చేసిన శత ||

231) రాజు వెడలె చూతాము దేశికతోడి రూపక తాళమ్

ప|| రాజు వెడలె చూతాము రారె కస్తూరి రంగ ||

అప|| తేజినెక్కి సామంత రాజు లూడిగము సేయ | తేజరిల్లు నవరత్నపు దివ్యభూషణములిడి రంగ ||

చ|| కావేరీ తీరమునను పావనమగు రంగపురిని | శ్రీవెలయు చిత్రవీధి లోవేడ్కగరాగ |
సేవనుగని సురలు విరులచేప్రేమను పూజించగ | భావించి త్యాగరాజు పాడగ వైభోగరంగ ||

232) రానిది రాదు సురాసురలకైన - మణిరంగు ఆది తాళమ్

ప|| రానిది రాదు సురాసురలకైన | పోనిది పోదు భూసురులకైన ||

చ|| దేవేంద్రునికి సుదేహము పూర్వ | దేవుళ్ళ కమృత సంభావమే గాని |

ఆ వనచర బాధలా మునులకేగాని। పావన త్యాగరాజ భాగ్యమా శ్రీరామ ॥

233) రామ బాణత్రాణ శౌర్య సావేరి ఆది తాళమ్

ప॥ రామ బాణత్రాణ శౌర్య-।మేమని పొగడుదునురా ఓ మనసా ॥

అప॥ భామకాసపడు రావణు మూల। బలముల నేల గూలజేయు ॥

చ॥ తమ్ముడు బడలినవేళ సురరిపు -।తెమ్మని చక్కెర బంచీయగ గని।
లెమ్మనుచును ఇంద్రారి బల్క సమయమ్మని లేవగా। సమ్మతితో నిలబడి కోదండపు-।
జ్యాఘోషము లశనుల జేసి తా -।నెమ్మదిగల తోడును జూచెనురా।
నిజమైన త్యాగరాజనుతుడగు ॥

234) రామాభిరామ మనస్సు రంజిల్ల - ధన్యాసి దేశాది - తాళమ్

ప॥ రామాభిరామ మనస్సు రంజిల్ల బల్కరాదా ॥

అప॥ ఈ మహిని వెలసిన దేమిసదానాతో ॥

చ॥ బంగారుమేటి పాన్పుపై భామామణి జానకి। శృంగారించుకొని చెలువొంద నిన్ను గని।
పొంగుచు మల్లెవిరుల బూజించువేళ శ్రీహరి। సంగీతము బాడుచును సామి త్యాగరాజునితో ॥

235) రామ నీ సమానమెవరు - ఖరహరప్రియ - రూపక - తాళమ్

ప॥ రామ నీ సమానమెవరు రఘువంశోద్ధారక ॥

అప॥ భామా మరువంపు మొలక భక్త్యను పంజరపు చిలుక ॥

చ॥ పలుకు పలుకులకు తేనె లొలుకు మాటలాడు సోద-।
రులుగల హరి త్యాగరాజ కులవిభూష మృదుసుభాష ॥

236) రామం భజేహం సదా - సావేరి - ఆది - తాళమ్

ప॥ రామం భజేహం సదా రాక్షసకుల భీమం ॥

అప॥ శ్యామం సకల సుజన హృదయ జలధి। సోమం జనకసుతాభి రామం ॥

చ॥ సుందరముఖ మరవిందనయన మఘ-। బృంద పర్వత పురందర మనఘ స-।
నందన నుత మానందజలధి మహి-। బృంద సుభూషణ వందిత చరితం ॥

చ॥ ధీరం సురపరివారం భువనా-। ధారం సుగుణాకారం సమలం-।
కారం దుర్జనదూరం శ్రీరఘు-। వీరం మేహృదివారం వారం ॥

చ॥ రాజం నతసురరాజం స్తుత గజ-। రాజం శృతి వినుతాజం నుత రతి-।
రాజం తురగ విరాజం సుజన స-। మాజం త్యాగరాజ రాజం ॥

237) రామ కథా సుధారస - మధ్యమావతి - దేశాది - తాళమ్

ప॥ రామ కథా సుధారస పానమొక రాజ్యము చేసునే ॥

అప॥ భామామణి జానకి సౌమిత్రి-। భరతాదులతో భూమివెలయు శ్రీ- ॥

చ॥ ధర్మాద్యఖిల ఫలదమె మనసా। ధైర్యానంద సౌఖ్యనికేతనమే।
కర్మబంధ జ్వలనాబ్ధి నావమే। కలిహరమే త్యాగరాజనుతుడగు ॥

238) రామ రఘుకుల జలనిధి - కాపి - చాపు - తాళమ్

ప॥ రామ రఘుకుల జలనిధిసోమ లోకాభి- ॥

అప॥ తామర చూలికైనను నీమహిమలు తెలియవశమా ॥

చ॥ శరణాగత జనరక్షక సురపాల ముఖజితసుధా-। కర నిన్ను విభీషణుడు శరణనగానే।
సురముని జనవైరి సహోదరు డనుచును ఎంచక నీ-।

బిరుదును బొగడుచు లంకా-పురపతిగా జేసిన శ్రీ-॥
చ॥ సురపూజితపద నీదు వరరూపము గనజాలక। గిరిజారిపుమర్దన శంకర సౌమిత్రి।
ధరజానిల తనయ విభాకరసుత దశ వదనానుజ। భరతులు పొగడగ దొమ్మిది గురికి దివ్యదృష్టిచ్చిన॥
చ॥ జలజారుణ చరణాసుర జలదాశుగ శ్రీరఘుకుల। తిలకాద్భుతగుణ శుభములు గల త్యాగరాజ।
కులపావన కలియుగ మనుజులకును నీతారకము ని-। టలనేత్రుని చేతను వీనుల బల్కనుగా జేసిన॥

239) రామలోభ మేలనను రక్షించుపట్ల - దర్బారు ఆది తాళమ్
ప॥ రామలోభ మేలనను రక్షించుపట్ల నీకింత శ్రీ-॥
అప॥ సోమార్కలోచన సుగుణ సుత్రామాదులెల్ల నవ్వరా॥
చ॥ శరణనుకొన్న కాకాసురుని రావణుని సో-। దరుని బ్రోవలేదా సరగున కరినిగాచిన శ్రీ-॥
చ॥ గతిలేనివేళ ద్రౌపది వేగమె కృష్ణాయన। అతిప్రేమతో వేంచేసిన మతి నేడెందుపోయెనో॥
చ॥ డేగకై మేనొసంగు రాఘవాన్వయమున। బాగ జన్మించి శ్రీకర త్యాగరాజంటే॥

240) రామా నిన్నే నమ్మినాను నిజముగ హుసేని ఆది తాళమ్
ప॥ రామా నిన్నే నమ్మినాను నిజముగ సీతా-॥
అప॥ కామ జనక కమనీయ వదన నను-। కావవే కరుణాంబుధే॥
చ॥ సార సామాది వేదసార-। సంతత బుధవిహార రాజిత ముక్తా-।
హార కనక కేయుర ధరసుగుణ-। పారావార సురారాధిత పద॥
చ॥ ధీర సుజన హృత్పంజర- కీర నీపద భక్తి మా-। కీర మదన సుందరాకార దనుజ సంహార దుష్టజన-।
దూర రఘుకులోద్ధారోదార॥
చ॥ రాజ రాజవందిత భూజానాయక సుర స-। మాజ శ్రీకర త్యాగరాజ మానస సరోజ।
కుసుమ దినరాజ పంక్తిరథరాజ తనయ శ్రీ-॥

241) రామ నన్ను బ్రోవ రా హరికాంభోజి రూపక తాళమ్
ప॥ రామ నన్ను బ్రోవ రా వేమొకో లోకాభి-॥
అప॥ చీమలో బ్రహ్మలో శివకేశవాదులలో।ప్రేమ మీర మెలగుచుండే బిరుదు వహించిన సీతా॥
చ॥ మెప్పులకై కన్నతావు నప్పుబడక విర్రవీగి। తప్పుపనులు లేకయుంటే త్యాగరాజవినుత సీతా॥

242) రామచంద్ర నీదయ సురటి దేశాది తాళమ్
ప॥ రామచంద్ర నీదయ-రామ ఏల రాదయ॥
అప॥ కామకోటి సుందర-కరధృత మందర।ప్రేమమీర ముందర-బిల్వరాక యుందుర॥
చ॥ కాననంబు తాపమో-కైకమీద కోపమా।నేను చేయు పాపమో-నీకు శక్తిలోపమో॥
చ॥ ఆడదన్న రోసమో-అలనా డుపాసమో।మేడలేని వాసమో-మేముసేయు దోసమో॥
చ॥ కల్లలైన నేయ మా-కంటె నీకు హేయమా। తల్లడిల్ల న్యాయమా-త్యాగరాజ గేయమా॥

243) రామ దైవమా రాగ సురటి రూపక తాళమ్
ప॥ రామ దైవమా రాగ-రాగ బోధమా॥
అప॥ మోము జూపుమా-జగన్మోహనకరమా॥
చ॥ దొంగజాడలేల ఇల్లు-బంగరాయెనా। రంగడా విభీషణునికి-పంగనామ మిడినరీతి॥
చ॥ వెన్నతా భుజించి గోప-కన్య ముఖమున। తిన్నగా నలందినట్టు-దీనరక్షక సీతా॥
చ॥ నేర్పు జూపుమా యంగ-లార్పు బాపుమా। ఓర్పుగల్గు త్యాగరాజు-ఒకసారి శరణంటే॥

244) రామా నీవేగాని నన్ను నారాయణి ఆది తాళమ్

***************************************************************************************************

ప|| రామా నీవేగాని నన్ను-రక్షించేవారెవరే ||
అప|| సోమ సూర్యలోచన-సుందరవదన శ్రీ||
చ|| తాత వచన పరిపాల పురు=హూతాద్యమర పారి-|జాత సౌమిత్రితో సీతారమణితో వెలసిన ||
చ|| ధారాధరాభ శరీర భావజ సుకు-|మార సాకేతపుర విహార నన్నేలుకోర ||
చ|| నాగశయన ముని-యాగపాలన భక్త|భాగధేయ పావన-త్యాగరాజ వినుత ||
245) రామ నిను వినా నను శంకరాభరణం రూపక - తాళమ్
ప|| రామ నిను వినా నను-రక్షింప నొరులగాన ||
చ|| తల్లిదండ్రి యన్నదమ్ములు-దైవము నీవని|యుల్లముననను యన్నిట నిను-వల్లగ బాగుగ జూచెద ||
చ|| పావన నీ భక్తి సదా-పాలించును మోక్షమొసగు-|మా వర నీసన్నిధిని ప్రమాణముచేసి బల్కెద ||
చ|| సత్త్వగుణంబునను యుపాసన యొనరించిరి పెద్దలు|
తత్త్వము దెలిసెను ఇక భవ-తరుణోపాయము నీవని ||
చ|| లోకులు నిజదాసులగని-లోపడుదు రసూయలతో|శ్రీకర నిను దూషించిన-చెడిపోలేరుగాని ||
చ|| కోరిన కోరిక లొసగే-శ్రీరమణా ని నన్నిశము|చేరితి శరణనుకొంటిని శ్రీత్యాగరాజ వినుత ||
246) రామా నీపై తనకు కేదార ఆది తాళమ్
ప|| రామా నీపై తనకుప్రేమబోదు సీతా-||
అప|| తామరస నయన నీదేమో మాయగాని ||
చ|| మనసు నీ పదములు నే జేర-కనులు నీ రూపమునే కోర|విను నీపేరులకే నోరూర తనపై నీ కరుణేర ||
చ|| జననీ జనకాప్తులన్యులు ధనకనకగురు వేల్పులు|
దినము నీవేయని మాటలు అనఘ ఇవి నా భూషణములు ||
చ|| భోగానుభవములందు బాగుగా బుద్ధి నీయందు|త్యాగరాజుని హృదయమందు వాగీశానందమందు ||
247) రామ నీవాదుకొందువో కొనవో కల్యాణి ఆది తాళమ్
ప|| రామ నీవాదుకొందువో కొనవో|తొలి మా నోము ఫలమెటులనో ||
అప|| నా మనసున నీయందు ప్రేమ మీరగను|నమ్మినామనుచు చాల తిరిగేముగాని నిజమనుచు ||
చ|| భవసాగరమున కలుగు బాధ లంటకయుండుట-|కవివేక మానవుల చెలిమి అబ్బకుండుటకు|
అవనియందు కలుగు వేదాగమ మర్మము దెలిసి|నవనీరదనిభ నమ్మినది చాలుననుచు ||
చ|| పద్దు తప్పకను ఉండే భక్తులకు సత్యసుఖము|కద్దనుచు బలికిన పెద్దలనమ్మి|
ముద్దుగారు నీ రూపమును, మోదమున ధ్యానించుచునే|ప్రొద్దు పొగడినాముగాని, పూర్ణ శశివదన శ్రీ- ||
చ|| నీ జపమే దిక్కు గాని నీరజలోచన మాకు|వాజికర ధనములు వరము గాదురా|
జాజి సుమధుర భూజా మనోహర శ్రీత్యాగ-|రాజనుత బహురవి తేజ నా తప్పులెంచక ||
248) రార సీతారమణీ మనోహర హిందోళ వసంత రూపక తాళమ్
ప|| రార సీతారమణీ మనోహర ||
చ|| నీరజనయన యొక ముద్దీర ధీరముగల|సాధ మగస-మగరిగసా-నిసగగమస-సాధమగమ
పధనీధమ-పధసనినిధ-ససానిధమ-మాగసగమ ||
చ|| బంగారు వల్వలు నేబాగుగ గట్టెద మరి|శృంగారించి సేవజేసి కౌగిట జేర్చెద ||
చ|| సారెకు నుదుటను కస్తూరి తిలకము బెట్టెద|సారమైన ముక్తాహారములనిక దిద్దెద ||
చ|| యోగము నీపై యనురాగముగాని వే-|రేగతి యెవరు? శ్రీ త్యాగరాజవినుత ||
249) రామ కోదండరామ పాహి ఖరహరప్రియ చాపు తాళమ్

***************************************************************************************************

ప॥ రామ కోదండరామ పాహి-రామ పట్టాభిరామ ॥
అప॥ ఇమ్మహిని బొమ్మలాట జూచి । కమ్మగాను ఒకమాట లేదా ॥
చ॥ ఆసించి నామేను కరగగని నీ- । వాశున రాకుండెడి దెరుగ ॥
చ॥ మరులుకొంటిని ఇందాకయే పా- । మరులు శపించిరో లేక ॥
చ॥ చేయిబట్టి నలుగురిలోన యురము- । జేర్చి బాతృడనుగాన ॥
చ॥ జగమునొల్ల ననుకొంటి భు- । జగశయన నమ్ముకొంటి ॥
చ। ఎదుట నిలచి బ్రోవు రాజముఖ- । సదయపాలిత త్యాగరాజ ॥

250) రామా నిను నమ్మినవారము- మోహన ఆది తాళమ్

ప॥ రామా నిను నమ్మినవారము-గామా సకల లోకాభి- ॥
అప॥ పామర జనదూర వరగుణ ఘృణా- । పాంగ శుభాంగ మునిహృదబ్జ భృంగ ॥
చ॥ వాలాయముగాను రాను జా-గేల సుగుణ దశరథ నృ- ।
పాల హృదయానందకర శ్రీ-లోల పాల వెలయు మిక ।
ఫాలలోచన హృదయాల-యాప్తజనపాల కనకమయ- । చేల ఇక పరాకేల యిపుడు మ- ।
మ్మేల నీదుమనసేలరాదు ॥
చ॥ నీవేగతి యంటినిగాని-నే వేరేమి యెరగను ముందర । రావే నీపద పంకజ భక్తి-నీవే, భావజారినుత ।
దేవ నీదు పదసేవా ఫలము మముగావునే పతిత । పావన త్రిదశనాథనీయ ముని- ।
జీవనానిశము బ్రోవవేల శ్రీరామ॥
చ॥ ధారాధర నిభదేహ జనా-ధారా దురితౌఘ జలద స- ।
మీరా త్యాగరాజ హృదయా-గార సారహీన సం- ।
సారమందు వేసారి నిన్ను మన-సార నమ్ముకొన నేరలేని నే ।
నూరక యిక విచారమందుటకు-మేరగాదు శ్రీరామ ॥

251)రామ రామ రామ నాపై కల్యాణి చాపు తాళమ్

ప॥ రామ రామ రామ నాపై నీదయ । రాకయుండ వచ్చునా ఓ రామ ॥
చ॥ తనయుని ఏ జాతియైన బ్రోవని । తల్లియు భువిని గలదా ఓ రామ ॥
చ॥ తనకు దాను వంచన చేసుకొను । ధనవంతుడు కలడా ఓ రామ ॥
చ॥ ఇలను నిశ్చయముగ నీవులేని తా- । వెందైనను కలదా ఓ రామ ॥
చ॥ సుతుని మాటకు తల్లిదండ్రులు య- । సూయ పడుట కలదా ఓ రామ ॥
చ॥ బ్రహ్మవిష్ణుడైనట్టి యా ఘనునికి । ప్రబల వంచన గలదా ఓ రామ ॥
చ॥ తొల్లిజేయు కర్మమనుభవించకను । తోయువారు కలరా ఓ రామ ॥
చ॥ కనక తరుణులాస లేని సంసారులు । కలనైనను గలరా ఓ రామ ॥
చ॥ నిర్వికార శ్రీ త్యాగరాజునికి । నిన్ను వినాగలరా ఓ రామ ॥

252)రూకలు పదివేలున్న చేరెడు దేశితోడి ఆది తాళమ్

ప॥ రూకలు పదివేలున్న చేరెడు । నూకలుగతిగాని ఓ మనసా ॥
చ॥ కోకలు వెయ్యున్నకట్టు- । కొనుటకొకటేగాని ఓ మనసా ॥
చ॥ ఊరేలిన తాపండుట మూడు మూర తావుగాని । నూరు భక్షణము లబ్బిన నోటికంతగాని ।
ఏరు నిండి పారిన పాత్రకుతగు నీరు వచ్చుగాని ।
సారతరుని హరిని త్యాగరాజ సన్నుతుని మరవకే మనసా ॥

*******************************************************************************************

253)లలితే శ్రీప్రవృద్ధే శ్రీమతి భైరవి ఆది తాళమ్

ప॥ లలితే శ్రీప్రవృద్ధే శ్రీమతి - లావణ్యనిధిమతి శ్రీమతి ॥
అప॥ తెలివిని వర్ధిల్లు శ్రీ - తపస్తీర్థనగర నిలయే ॥
చ॥ తెలియని బాలుడగాదా అంబ తెలివి నీ సొమ్ముగాదా ।
చలముసేయ మరియాదా చల్లని మాటలు బల్కరాదా ॥
చ॥ బ్రోచువారిలను లేక జూచిచూడక పరాకా । యీమనుజుల వేడగ లేక నే దాసుడ నీవే గాక ॥
చ॥ కన్నతల్లి శుభవదనే మీ యన్నదయకు పాత్రుడనే ।
తిన్నగ శరణు జొచ్చితినే త్యాగరాజ మానస సదనే ॥

254)లక్షణములు కల రామునికి శుద్ధసావేరి ఆది తాళమ్

ప॥ లక్షణములు కల రామునికి ప్ర- । దక్షిణ మొనరింతాము రారే ॥
అప॥ కుక్షిని బ్రహ్మాండము లున్నవట వి- । చక్షణుడట దీక్షాగురుడట శుభ- ॥
చ॥ లక్షణ లక్ష్యము గలశృతులకు ప్రత్యక్షంబౌనట ।
గురు శిక్షితుడై సభను మెప్పించు భక్తరక్షకుం డౌనట ।
అక్షరస్థులైన భజన పరులకే అంతరంగడౌనట ।
సాక్షియై వెలయు త్యాగరాజపక్షుండౌనట ముప్పదిరెండు ॥

255)రామ సీతారామ రామ శంకరాభరణం ఆది తాళమ్

ప॥ రామ సీతారామ రామ - రామ సీతారామ రామ । రామ సీతారామ రామ - రామ సీతారామ రామ ॥
చ॥ తప్పు లెన్నబోతే మాకు-గొప్పతనము రాదు, మా- । యప్ప దయచేసి కండ్ల గప్పుకొని పాలింపవే ॥
చ॥ దాపులేక నేను నీదు ప్రాపు కోరుకొంటిగాని । రేపు మాపనుచు దోవ జూపగ రావయ్య బ్రోవ ॥
చ॥ నీలవర్ణ పాపములు కాలయమైతిని నాదు । జాలి దీర్చి భయమునీ కేలయని యాదుకోవే ॥
చ॥ వాలాయముగ కృపాల వాల రక్షించు కనక- । చేల యిందరిలో నాదు చెయిలాగియ్య సమయము ॥
చ॥ ఇతరులందు మనసుబోదు - వెతలు నీకు తెలియరాదు ।
గతియు మువ్మాటికి లేదు క్షితి నెవ్వరిని వేడబోదు ॥
చ॥ రామ రామ నిత్యకృత భీమ భీమనుత గత । కామ కామ వైరినుత నామ నా మదిని రావే ॥
చ॥ దేవదేవార్చిత సర్వ జీవ జీవన మహాను- । భావ భావజ రూపశ్రీ పాఽవ పావన రాఘవ ॥
చ॥ మాయ మాయెడ వద్దురా ధ్యేయ ధ్యేయ విషయాలేల ।
రోయరో ఎప్పుడు దేవ రాయ రాయా ఈ దేహము ॥
చ॥ రాజరాజ వందిత వి రాజరాజ హరే దిన- । రాజరాజ నయన త్యాగ రాజరాజ దశరథ ॥

256)రామ సమయము బ్రోవరా మధ్యమావతి ఆది - తాళమ్

ప॥ రామ సమయము బ్రోవరా నా పాలి దైవమా ॥
చ॥ రామదనుజగణభీమ నవఘన- । శ్యామ సంతతము నామసంకీర్తనము
ఏమరకను అతి నేమము జే- । సే మహాత్ములకు కామిత ఫలద ॥
చ॥ దాంత సంరక్షణా గమాంతచర భాగవ- । తాంతరంగచర శ్రీకాంత కమనీయ గు- ।
ణాంత కాంతక హితాంత రహిత ముని । చింతనీయ వేదాంతవేద్య సా- ।
మంత రాజనుత యాంతభాంత ని- । శాంత సుకరుణాస్వాంత నీకిది ॥
చ॥ బృందారకాది ముని బృందార్చిత పదార- । వింద సద్భక్తి జీవానందకర సూర్యకుల ।
చందనారి హర నందకాయుధ స- । నందనాదినుత కుందరదన వర- ।

*****************************************************************************************************

మందర ధర గోవింద ముకుంద। సందేహము నీకెందుకు నాపై॥
చ॥ ఈ జగతిని నీ వవ్యాజ కరుణామూర్తివని। పూజ జేసితి గజరాజ రక్షక త్యాగ-।
రాజ వందిత ఇభరాజవందన ఫణి। రాజశయన వినరా జగత్పతీ।
భూజానాయక రాజితమకుట ధ-। రాజ సన్నుత సురాజ ఇపుడే॥
257)రారా నన్నేలుకోరా శ్రీ సౌరాష్ట్ర చాపు తాళమ్
ప॥ రారా నన్నేలుకోరా శ్రీ రఘువీర నన్నేచ మేరా॥
అప॥ సారాసారోదారయఖిలా ధారాద్భుతగుణధారాళముగ॥
చ॥ ధారాధరాభ శరీర నాయెడ నీవు। నేర మెన్నక యాదుకోర శ్రీరామ సం-।
సార కానన విహారుడైన నాకు। సారమౌ నామమే తారకమౌర॥
చ॥ సీతాహృత్కమల ఖద్యోతాప్త జనపారి-। జాతా ఘనిధి పోతాబ్జ హితకుల।
జాత రక్షించు విధాతజనక ఇష్ట-। దాత పైన సాకేతాగారా॥
చ॥ రా జాగేల ధర జామాతపై। నా జాలెరింగి ఓ యాజానుబాహుజ వి-।
రాజమాన ద్విజరాజానన సుర। రాజార్చిత త్యాగరాజనుతాజ॥
258)లావణ్యరామ కన్నులార పూర్ణషడ్జం /రుద్రప్రియ రూపక తాళమ్
ప॥ లావణ్యరామ కన్ను లార జూడవే అతి-॥
అప॥ శ్రీవనితా చిత్త కుముద శీతకర శతానన్యజ॥
చ॥ మీ మనసు నీ సొగసు నీ దినుసు వేరే। తామస మత దైవమేల త్యాగరాజనుత దివ్య॥
259)లీలగాను జూచే కులశీలుల దుందుభి /దివ్యమణి దేశాది తాళమ్
ప॥ లీలగాను జూచే కులశీలుల నా - పాలగల్గజేసి పాలింతువయ్యా॥
అప॥ పాలుమాలిన పామరుల నొల్ల పరమాత్మ ఈలోకములను॥
చ॥ నరకిన్నర కింపురుషాసుర ని ర్జర రాజశివాది రమాపతుల॥
చ॥ తరు భూధరాననేకాండముల - త్యాగరాజనుత శ్రీరాముని॥
260)లేకనా నిన్ను చుట్టుకొన్నారు అసావేరి దేశాది తాళమ్
ప॥ లేకనా నిన్ను చుట్టుకొన్నారు। ఏకహృదయులై నిత్యానందము॥
చ॥ శ్రీకర కరుణా సాగర నిరుపమ। చిన్మయ శ్రిత చింతమణి నీయెడ॥
చ॥ సౌందర్యములో సుఖము సీతమ్మకు। సౌమిత్రికి కనుల జాడలో సుఖము॥
చ॥ సుందర ముఖమున సుఖము భరతునికి। సుజ్ఞాన రూపమున సుఖము రిపుఘ్నునికి॥
చ॥ చరణ యుగ్మమునందు సుఖ మాంజనేయునికి। వరగుణ త్యాగరాజ వరదానందము॥
261)లేమి దెల్ప పెద్దలెవరు లేరో నవనీతం ఆది తాళమ్
ప॥ లేమి దెల్ప పెద్దలెవరు లేరో॥
అప॥ ఆ మహిమలెల్ల మాని-। ఈ మహిలో బుట్టిరో॥
చ॥ నీ రూపము బూని మనసు-। నిర్మలులై యుండలేదా। ధారా ధరాభ శరీర త్యాగరాజ వినుత॥
262)వద్దనేవారు లేరు షణ్ముఖప్రియ ఆది తాళమ్
ప॥ వద్దనేవారు లేరు॥
అప॥ అద్దంపు మోమును జూడనే-ననయ మంగలార్చితే జూచి॥
చ॥ కోరిక లిలలో దివిలో కొంచమైన లేని నామనసు। దారి తెలియు దైవము నీవు సుమీ।
త్యాగరాజ హృద్భూషణ నిను వినా॥

*****************************************************************************************************

263)వరదరాజ నిను గోరి స్వరభూషణి రూపక తాళమ్

ప|| వరదరాజ నిను గోరి వచ్చితి మ్రొక్కే రా ||

అప|| సురలు మునులు భూ-సురులు చుట్టి చుట్టి సేవించే ||

చ|| వరగిరి వైకుంఠమట వర్ణింప దరము గాదట ని-|ర్జరులను తారకములలో-చంద్రుడై మెరయుదువట ||
వర త్యాగరాజనుత గరుడసేవ జూడ ||

264)వర నారద నారాయణ విజయశ్రీ ఆది తాళమ్

ప|| వర నారద నారాయణ స్మరణానందానుభవముకల ||

అప|| శరదిందునిభాపఘనానఘ - సారముగాను బ్రోవుమిక ||

చ|| సకల లోకములకు సద్గురు వనుచు సదా నేనతడనుచు హరియు |
ప్రకటంబుగ కీర్తి నొసంగెనే భావుక త్యాగరాజనుత ||

265)లోకావన చతుర బేగడ ఆది తాళమ్

ప|| లోకావన చతుర పాహి మాం ||

చ|| సాకేతాధిప సరసగుణాప్రమేయ-|సరసిజాసన సనందన వందితాంఘ్రి-|యుగ పదనిర్జితముని శాప ||

చ|| రాకాబ్జముఖ పరాకా చెంతకు|రాక తన కోర్వతరమా|
పాకారి వినుత నీకాసించితి|గాక నేనన్యమెంచను నీదువాడనయ్య రామయ్య ||

చ|| నీలాకృతిగల నీలావణ్యము|నీలాగని కనుపింపవే|
బాలార్కాభ సుచేలా వృత న-|న్నేలుకో మనసు రాదిక తాళజాల న్యాయమా రామ ||

చ|| చేప ఆదిగ పది రూపాలను గొను|చాపాలంకృత సుందర అవ-|
నీపాద్భుతమగు నీపాదమె గతి|శ్రీపతే వరద పాలిత త్యాగరాజ సార్వభౌమ ||

266)వరశిఖ వాహన వారిజ సుప్రదీపం ఆది - తాళమ్

ప|| వరశిఖ వాహన వారిజ లోచన|కురుశం తనుజిత కుసుమ శరాయుత ||

అప|| శరజభావం బుధ వాహనాది|సురనుతపావన సుగుణ కుమార ||

చ|| తారకశూర పద్మాసుర తూల|దహన భూధర సుతానందన ధీర ||

చ|| శ్రీరఘువీర భాగినేయాప్త మం-|దార గుణాకర త్యాగరాజార్చిత ||

267)వరదాన వనీతాశా పాహి - రాగపంజరం చాపు తాళమ్

ప|| వరదాన వనీతాశా పాహి|వరదా నవమదనాశా ఏహి ||

చ|| శరదాభకర విధృతశరాశ్ర|శరదాశుగ సుమశరదా శరహిత ||

చ|| ద్విరదాద్భుతగమన పురదహననుత -|స్ఫుర దాభరణా జరావనపర-|
గర దాశన తురగరథా ద్యుతజిత|వరదాసజనాగ్రేసర త్యాగరాజ ||

268)వరరాగలయజ్ఞులు తామనుచు చెంచుకాంభోజి దేశాది తాళమ్

ప|| వరరాగలయజ్ఞులు తామనుచు వదరేరయా ||

అప|| స్వరజాత మూర్ఛన భేదముల్-|స్వాంతమందు తెలియకయుండియు ||

చ|| దేహోద్భవంబగు నాదముల్|దివ్యమే ప్రణవాకారమనే|
దాహం బెరుగని మానవుల్|త్యాగరాజనుత యేచేరు రామ ||

269)వాసుదేవ వరగుణ బిలహరి ఏక - తాళమ్

ప|| వాసుదేవ వరగుణ మామవ |||

అప|| వాసవ హృదయ నివాస చిద్విలాస ||

చ|| సాగరశయన భవసాగర తారక ||

చ|| నీరజ నయన ఘన నీల సుజన పాల ||

చ|| భాగవత ప్రియ త్యాగరాజార్చిత ||

270)వరాలందు కొమ్మని నాయందు ఘూర్జరి ఆది - తాళమ్

ప|| వరాలందు కొమ్మని నాయందు వంచనసేయ న్యాయమా ||

చ|| సురాసుర వినుత రామనామన | సుభక్తినె కోరియుండగ నను |
మనమున నిజముగ నమ్మిన వారి ||

చ|| మనసు కొంచ ఫలమాసించరా | దనుచు ఘనుని జేసిన నీ బిరుదుకు |
కనక కశిపు సుతుడు సాక్షిగాదా ||

చ|| అవివేకముతో తెలిసి తెలియకను | భవసుఖముల కాసించినగాని |
ధృవమైన ఫలమొసగు నీశక్తికి | ధృవుడు సాక్షిగాదా రామ నను ||

చ|| చరాచరాత్మక సురపూజిత ఇక | పరాకు లేకను సతతము నీ ద- |
య రావలె ననుచు కోరిన శ్రీత్యా- | గరాజునిపై కృపలేక నను ||

271)వాచామ గోచరమే మనసా కైకవశీ దేశాది తాళమ్

ప|| వాచామ గోచరమే మనసా | వర్ణింపదరమె రామ మహిమ ||

అప|| రేచారి మారీచుని బడగబెట్టి | రెండోవాని శిఖి కొసగెనే ||

చ|| మానవతీ మదెరింగి చా- | మరమౌట కస్త్రము నేయ గని |
మానంబుకై మెడదాచగ | మాధవుడు కని కరగి వేగమే |
దీనార్తి భంజనుడై ప్రాణ | దానం బొసగ మున్నుచనిన |
బాణంబు నటు చెదర సేయలేదా | గానలోల త్యాగరాజనుతు మహిమ ||

272)వాడేరా దైవము మనసా పంతువరాళి ఆది తాళమ్

ప|| వాడేరా దైవము మనసా ||

అప|| ఆడిన మాటలు తప్పడనుచును | ఆచంద్రార్కముగ కీర్తి కలిగిన ||

చ|| దండి రక్కసుల మదమణచను అ- | ఖండలాది సురకోటులను భూ- |
మండల సుజనుల బాలింపను గో- | దండపాణి రూపముతో వెలసిన ||

చ|| దారి తెలియలేని అజ్ఞులకు భవ | నీరధి దాటి మోక్షమందుటకు |
నీరజారి ధరు డుపదేశించే | తారకనామముతోను వెలసిన ||

చ|| ధాతృ వినుతుడైన త్యాగరాజుని | చేతి పూజలంది బాగుగ ప్ర- |
ద్యోతనాన్వయమునను జనించి | సీతాపతియని పేరు కలిగిన ||

273)విడజాలదురా నా మనసు జనరంజని ఆది తాళమ్

ప|| విడజాలదురా నా మనసు వినరా ||

అప|| అడియాసలచే దగిలి నే నార్తిబడినా పదంబులను ||

చ|| తనువేపనులకు చనినామరి కనరానిది కనుగొనినా | నినుగా భావించి సంతసిల్లిన శ్రీత్యాగ రాజనుత ||

274)వినతాసుత వాహన శ్రీరమణ జయంతసేన ఆది తాళమ్

ప|| వినతాసుత వాహన శ్రీరమణ | మనసారగ సేవించెదరామ ||

అప|| నిను సారెకు జూడని బ్రతుకేలే | మనుజులనేచే జీవన మేలే ||

చ|| మతభేదమనే శకనాస్తిక స- | మ్మత వాక్కులు బల్కుట సుఖమా |

క్షితిలో సత్సంగతి సౌఖ్యము పా-।లిత త్యాగరాజా మరపాల॥

275)విన నాసకొని యున్నానురా ప్రతాపవరాళి - ఆది తాళమ్

ప॥ విన నాసకొని యున్నానురా విశ్వరూపుడనే-।మనసారగ వీనుల విందుగా మధురమైన పల్కుల॥

చ॥ సీతారమణితో ఓ మనగుంటలాడి గెలుచుట।చేత నొకరి కొకరు చూచుచు సా-।
కేతాధిప నిజమగు ప్రేమతో పల్కుకొన్న ముచ్చట।
వాతాత్మజ భరతులు విన్నటుల త్యాగరాజ సన్నుత॥

276)వినరాదా నామనవి దేవగాంధారి దేశాది తాళమ్

ప॥ వినరాదా నామనవి॥

చ॥ కనకాంగ కావేటి రంగ శ్రీకాంత।కాంతలెల్ల కామించి పిలచితే॥

చ॥ తేజినెక్కి బాగ తెరవున రాగ।రాజసతులు చూచి రమ్మని పిలచితే॥

చ॥ భాగధేయ వైభోగ రంగ శ్రీ।త్యాగరాజనుత తరుణులు పిలచితే॥

277)వినవే ఓ మనసా వివరంబుగ వివర్ధిని రూపక - తాళమ్

ప॥ వినవే ఓ మనసా వివరంబుగ నేదెల్పెద॥

అప॥ మనసెరంగ కుమార్గమున మరి పొరలుచు చెడవలదె॥

చ॥ యీనడతలు పనికిరాదు ఈశ్వర కృపకలుగబోదు।ధ్యాన భజన సేయవె వర త్యాగరాజు మనవి॥

278)విధి శక్రాదులకు దొరకునా యమునాకల్యాణి రూపక తాళమ్

ప॥ విధి శక్రాదులకు దొరకునా ఇటువంటి స-।న్నిధి వేడుక చూతాము రారె॥

అప॥ సుధీజన రక్షకి ధర్మాంబుధి సేవజూడ॥

చ॥ ఉడుపతి ముఖులెల్ల వరుసగా బిరుదులనుబట్టి।అడుగడుగు జయ జయ మనగా యావేల్పుల వెల-।
పడుచులు నిజనాట్యమాడగా సమయమున బ-।
సిడి సుమవర్షము గురియగ వడి వడిగా మరకోటులు।
తడబడ భూమిని దండము లిడగా సం-।తోషమునను కడగంటిని జూచు సొగసు॥

చ॥ శ్రీరమణిని జూచి బల్కగ నవరత్నాల।హారపు సరు లల్లాడగ ఆ మొలక నగవు।
గౌరవ మంతటను మెరయగ నావేళ సనక।నారదాదులెల్ల పొగడగా కరమునను।
బూనిసరిగ చీరకాంతి మెరయగా శృం-।గారి కొలువుండు శుక్రవారపు సొగసెల్ల జూడ॥

చ॥ తరుణారుణ వదనకమలిని అత్యంతమైన।కరుణాకర పూర్ణనేత్రిని శ్రీపంచనద।
పురమున నెలకొన్న తల్లిని శ్రీత్యా-।గరాజ పరిపాలిని సర్వరూపిణి।
శరణాగత వత్సలిని వరమణులు ధగధగయని।మెరయ కంకణ యుతకర పర దేవిని సేవింప॥

279)విరాజ తురగ రాజరాజేశ్వర బలహంస ఆది తాళమ్

ప॥ విరాజ తురగ రాజరాజేశ్వర।నిరామయుని జేయవే॥

అప॥ జరాదిరోగయుత తనువు చే-।నరాధములు ఏమి సాధించిరి॥

చ॥ నిరంతరంబు సకల విషయ దుఃఖ।పరంపరలచే చివుకగ మదిలో।
దురంతకామ మదమును బాధించగ।దుర్మతుడే త్యాగరాజ సన్నుత॥

280)వినాయకునివలెను బ్రోవవే నిను మధ్యమావతి ఆది తాళమ్

ప॥ వినాయకునివలెను బ్రోవవే నిను-।వినావేల్పు లెవరమ్మా॥

అప॥ అనాథ రక్షక శ్రీ కామాక్షి సుజ-।నాఘ మోచని శంకరి జనని॥

చ॥ నరాధములకును వరాలొసగ నుం-।డరాములై భూసురాధి దేవ-।

తలు రాయిడిని జెందరాదు దయ జూ-।డ రాదా కాంచీపురాధి నాయకి ॥
చ॥ పితామహుడు జనహితార్థమై ని-।న్నుతా దెలియ వేడ దాలిమిగల య-।
వతారమెత్తి ఇకను దామసము సే-।య తాళజాలము నతార్తిహారిణి ॥
చ॥ పురాణి దయచే గిరాలు మూకని-।కరాజేసి బ్రోచు రాజధరి త్యా-।
గరాజుని హృదయ సరోజమే-।లే రామసోదరి పరాశక్తినను ॥

281)వేంకటేశ నిను సేవింపను పది - మధ్యమావతి ఆది తాళమ్
ప॥ వేంకటేశ నిను సేవింపను పది-।వేల కనులు కావలెనయ్య ॥
చ॥ పంకజాక్ష పరిపాలిత ముని జన।భావుకమగు దివ్యరూపమును కని ॥
చ॥ ఎక్కువ నీవని దిక్కుల బొగడగ।అక్కర గొని మదిసొక్కి కనుంగొన।
నిక్కము నీవే గ్రక్కున బ్రోవు త-।ళుక్కని మెరసే చక్కతనముగల ॥
చ॥ ఏనోము ఫలమో నీ నామామృత।పానము అను సోపానము దొరికెను ॥
శ్రీనాయక పరమానంద నీసరి-।గానము శోభాయమానాంఘ్రులు గల ॥
చ॥ యోగి హృదయ నీవే గతియను జన।భాగధేయ వరభోగీశ శయన।
భాగవత ప్రియ త్యాగరాజనుత।నాగాచలముపై బాగుగ నెలకొన్న ॥

282)శంభో మహాదేవ శంకర పంతువరాళి రూపక/చాపు తాళమ్
ప॥ శంభో మహాదేవ శంకర గిరిజా రమణ ॥
అప॥ శంభో మహాదేవ శరణాగత జన రక్షక।అంభోరుహలోచన పదాంబుజ భక్తిం దేహి ॥
చ॥ సా-సని దని సాని దనీదనిని దాపదపమ పదనీ।సా దనిసా దనిద పదనిదా పదపమ గమ గారీ।
సని సానిరీస గారీ గమపామ దాపనీద సని।సరి గరిస నిరిసని దనిసాని దప పామ పద ॥
చ॥ పరమ దయాకర మృగధర ధరగంగాధర ధరణీ।ధర భూషణ త్యాగరాజ వరహృదయ నివేశ।
సురబృంద కిరీట మణివర నీరాజిత పద గో-।పురవాస సుందరేశ గిరీశ పరాత్పర భవహర ॥

283)శంభో శివశంకరాగురు అంభోరుహ శంకరాభరణం - రూపక - తాళమ్
ప॥ శంభో శివశంకరాగురు అంభోరుహ నయన ॥
చ॥ ధరణీధరవర భూషణ సురసేవిత చరణ ॥
చ॥ తరుణారుణ కిరణాభసు-చరణా సురహరణ ॥
చ॥ కమనీయ నిగమ సన్నుత హిమగిరిజా రమణ ॥
చ॥ శమనాంతక విమలాంగ పరమ కారుణ్యనిధే ॥
చ॥ సమలంకృత కమలాహిత కమలాసుత హరణ ॥
చ॥ నతపోషణ హితభాషణ ధృతచారు కురంగ ॥
చ॥ మతభేద పతిత మానవ మదసంతత భంగ ॥
చ॥ సుతపోధన హితకర పాలిత త్యాగరాజ ॥

284)శశివదన భక్తజనావన శంకర చంద్రజ్యోతి ఆది తాళమ్
ప॥ శశివదన భక్తజనావన శంకర నే తాళగలనా ॥
చ॥ పసితనమందే ముని యాగమున నీ-।బాహు పరాక్రమమును నెరుంగ నా రాకా ॥
చ॥ దిన దిన మౌపాసన జపతప ధ్యానమను।యాగమువేళ మనసున బుట్టిన।
ఘన దంభునితోడను మారీచుని।పని చెరచిన యా త్యాగరాజార్చిత ॥

285)శరణు శరణనుచు మొరలిడిన మధ్యమావతి ఆది తాళమ్

ప॥ శరణు శరణనుచు మొరలిడిన నా-।గిరములన్ని పరియాచకము లౌనా॥
అప॥ శరజనయన పరమపురుష నిన్ననను-।సరణతో కరుణతో మరి మరి॥
చ॥ శరము తనను తరుముగాక కాకా-।సురుడు సురుల నరయ వేడగాను ద-।
శరథ వరకుమారుని బాణ మనుచును।వెరచి జరగ మరల తానుగని గా-।
బరపడి సరగున శరణను మాత్రమున।ఇరవుగను రజతగిరి నాథాదులు।
వరమగు బిరుదున సరసత మెచ్చను।కరుణను స్థిరముగ వరమిచ్చిన నిను॥
చ॥ మునుపు మనసున నసూయలను తపో-।ధనుడు వినయమునను ద్రౌపదిని శో-।
ధనము ఘనముగ నిజమునసేయ దృఢ-।మునను తన మదిని శరణనగానే।
కనికరమున వేగన నీవెంతో చను-।వున మునులు సుజనులు సురాసుర।
గణము లవనిపాల నరులు బొగడను।వనజ నయన లఘువున బ్రోచిన నిను॥
చ॥ మదిని బెదురు సుదతిని గని నీదు।పదములు దయను ధరలోను బ్రోచే।
గదర మదజనదళనాప ఘనజిత।మదన బుధజన ధన త్యాగరాజ।
హృదయ కుముద జలజధర సంహరణా-।రి దమన సదమల రదన ముని మనో-।
సదన శుభద నను ముదమున బ్రోవుము।సదయుడ కొదవల వదలింపుము నిను॥

286)శివే పాహిమామంబికే శ్రితఫలదాయకి కల్యాణి ఆది - తాళమ్
ప॥ శివే పాహిమామంబికే శ్రితఫలదాయకి॥
అప॥ కవేరజోత్తర తీరవాసిని కాత్యాయని ధర్మసంవర్ధని॥
చ॥ స్వభావమా నీ ప్రభావము మహా-।ను భావురాలైన భారతికి బొగ-।
డ భారమైయుండ భావజారా-।తి భామ నేనెంత భాగ్యదాయిని॥
చ॥ కలార్థమవు శశికలాధరీ యుప-।వలారి మాయావిలాసినీ స-।
కలాగమనుతే భలారి యన శుభ-।ఫలా లొసగు పరమ లాలసమ్మున।
చ॥ చరా చర మయీ కరారవిందము-।న రామచిలుకను బిరాన బూని।
పరాకుగా జూడరాదు శ్రీరఘు।వరాప్తుడగు త్యాగరాజవినుతే॥

287)శ్రీ జానకీ మనోహర శ్రీరాఘవ ఈశ మనోహరి - దేశాది తాళమ్
ప॥ శ్రీ జానకీ మనోహర శ్రీరాఘవ॥
చ॥ నాజాలిని నీవే దెలిసి। నమ్మానను డౌటకేమి కారణము॥
చ॥ నేసేయు దుష్కర్మ దేవత నీసన్నిధిని నిల్వసాగెనో।
నీసేవ నిల్వగ నేలరా నీరజాక్ష త్యాగరాజ సన్నుత॥

288)శ్యామ సుందరాంగ సకల ధన్యాసి రూపక తాళమ్
ప॥ శ్యామ సుందరాంగ సకల శక్తియు నీవేరా॥
అప॥ తామస రహిత గుణసాంద్ర।ధరను వెలయు రామచంద్ర॥
చ॥ దుష్టదనుజ మద విదార శిష్టజన హృదయ విహార।ఇష్ట దైవము నీవే ఇలను త్యాగరాజువేర॥

289)శ్రీకాంత నీయెడ బలాతిబల భవప్రియ దేశాది తాళమ్
ప॥ శ్రీకాంత నీయెడ బలాతిబల చెలంగగ లేదా వాదా॥
అప॥ పాకారినుత నీవారి బలాబలమును తెలియగ లేదేమి॥
చ॥ కాకా దైత్యునేక శరమున నేయ-।కంజాస్త్రమై బరగలేదా।
శ్రీకర ద్విజులై తారెరుంగ లేని।చింత నీకు దోచదేమి త్యాగరాజనుత॥

290)శ్రీ జనకతనయే శ్రిత కమలాలయే కలకంఠి ఆది తాళమ్

ప॥ శ్రీ జనకతనయే శ్రిత కమలాలయే ॥

అప॥ రాజన్నవమణి భూషణే శ్రీరఘురామ సఖి సతతం మామావ ॥

చ॥ శతవదనా ద్యాశర జలధరానిలే। నతమానవ మానస సత్సదనే।
శతమఖ కిరీట లసన్మణి గణ విరా-। జిత చరణే త్యాగరాజార్చితే ॥

291)శ్రీ నారద నాద సరసీరుహ కానడ రుపక తాళమ్

ప॥ శ్రీ నారద నాద సరసీరుహ భృంగ శుభాంగ ॥

అప॥ దీనమాన రక్షక జగదీశ భేద సంకాశ ॥

చ॥ వేదజనిత వరవీణా వాదన తత్త్వజ్ఞ। ఖేదకర త్రితాప రహిత ఖేచర వినుత ॥
యాదవకులజాప్త సదా మోదహృదయ మునివర్య। శ్రీద త్యాగరాజనుత శ్రీకర మాంపాలయ ॥

292)శ్రీ నారసింహ్వ మాంపాహి క్షీరాబ్ధి ఫలరంజని దేశాది తాళమ్

ప॥ శ్రీ నారసింహ్వ మాంపాహి క్షీరాబ్ధి కన్యకారమణ ॥

చ॥ దీనార్తి నివారణ భవ్యగుణ। దితి తనయ తిమిర సూర్యత్రినేత్ర ॥

చ॥ ప్రహ్లాద పరాశర నారద హృత్। పంకేరుహ నీరజ బంధో।
ఆహ్లాదకరా శుభరోగ సంహార। వరద త్యాగరాజాది వినుత ॥

293)శ్రీపతే నీపదచింతనే జీవనము నాగస్వరావళి దేశాది తాళమ్

ప॥ శ్రీపతే నీపదచింతనే జీవనము ॥

అప॥ నే పరదేశి నాగాసి బాపవే చనువున దయచేసి ॥

చ॥ రాజాధిరాజ రవికోటితేజ పూజించి నిన్నింద్రాదులు ది-। గ్రాజులై వెలయలేదా రాజిల్లు శ్రీత్యాగరాజునికి ॥

294)శ్రీమానినీ మనోహర చిరకాలము పూర్ణషడ్జము దేశాది తాళమ్

ప॥ శ్రీమానినీ మనోహర చిరకాలము మాట। యొకటేరా వేమారు బల్కజాలరా ॥

అప॥ శ్రీమంతులా నీసోదరులు సేయురీతి పాదసేవ కోరితిని ॥

చ॥ ధర్మాద్యఖిల పురుషార్థములు దాశార్హ నీరూప మబ్బిన।
మర్మంబు వేరెయున్నది మన్నించుమిక త్యాగరాజనుత ॥

295)శ్రీరఘువర సుగుణాలయ సరసీరుహలోచన భైరవి ఆది తాళమ్

ప॥ శ్రీరఘువర సుగుణాలయ సరసీరుహలోచన విరోచనాభ ॥

అప॥ తరానలేని పరాకులేటికి బిరాననను। బ్రోవగ రాదా వాదా ॥

చ॥ కమలహిత నత కమలాహిత ధర। మమత దెలిసి నను మన్నించరాదా ॥

చ॥ కలశ జలధిలో లక్ష్మితో నాడే। కలకాలమున నీసేవ రాజేసే। నా మనసెరింగి బల్కు మికను ॥

చ॥ కనికరమున ననుకని కరముననిడి। చనువున నొక మనవిని బల్క రాదా ॥

చ॥ ఆగమమూల అవనిజాలోల। వేగమే దెలిసికో త్యాగరాజార్చిత ॥

296)శ్రీ రఘుకులమందు బుట్టి హంసధ్వని దేశాది తాళమ్

ప॥ శ్రీ రఘుకులమందు బుట్టి సీతను చెయికొనిన రామచంద్ర ॥

చ॥ ఆ రామమందు మునుల కోరిక। లీడేర సేయ పూనుకొన్న రామ ॥

చ॥ నవరత్న పీఠమందు మజ్జనము। పుడమిసురుల చేత గైకొన్న రామ ॥

చ॥ పరమ భక్తులను పాలనము సేయ। సాకేతవాస త్యాగరాజనుత ॥

297)శ్రీ రమ్యచిత్తాలంకార స్వరూప - జయమనోహరి - ఆది తాళమ్

************************************************************

ప॥ శ్రీరమ్యచిత్తాలంకార స్వరూపబ్రోవుము ॥
అప॥ మురారి దేవేంద్ర పితామహాదృష్ట దిక్పాలసేవ్య ॥
చ॥ సురేశారి జీవాపహార వరసోదర ధరాప శ్రీప। వరానంద నేనీవలెగానరా త్యాగరాజార్చిత పద ॥

298)శ్రీనారదముని గురురాయ - భైరవి - ఆది తాళమ్

ప॥ శ్రీనారదముని గురురాయగంటి-।మేనాటి తపమో గురురాయ ॥
అప॥ మనసార గోరితి గురురాయ నేడు। కనులార కనుగొంటిమి గురురాయ ॥
చ॥ మీ సేవ దొరకెను గురురాయ భవ-।పాశము దొలగెను గురురాయ ॥
చ॥ నీవె సుజ్ఞానము గురురాయ। నీవె అజ్ఞానశిఖి గురురాయ ॥
చ॥ రాజిల్లు వీణెగల గురురాయ। త్యాగరాజుని బ్రోచిన సద్గురురాయ ॥

299)శ్రీపప్రియ సంగీతోపాసన - అఠాణ - ఆది తాళమ్

ప॥ శ్రీపప్రియ సంగీతోపాసన చేయవే ఓ మనసా ॥
అప॥ తాపస జనమాన ధనము త్రి-।తాప రహిత సప్తస్వరచారి ॥
చ॥ రంజింప జేసెడు రాగంబులు। మంజుళమగు నవతారము లెత్తి।
మంజీరము ఘల్లని నటించు। మహిమ దెలియు త్యాగరాజ నుతుడగు ॥

300)సంగీత శాస్త్రజ్ఞానముసారూప్య - ముఖారి/సాళంగభైరవి - దేశాది తాళమ్

ప॥ సంగీత శాస్త్రజ్ఞానముసారూప్య సౌఖ్యదమే మనసా ॥
అప॥ శృంగార రసాద్యఖిలసార పూ-।రిత రామకథాసుధాబ్ధియుత ॥
చ॥ ప్రేమ భక్తిసుజనవాత్సల్యము। శ్రీమద్రమావర కటాక్షము।
నేమ నిష్ఠ యశో ధన మొసంగునే। నేర్పుగల త్యాగరాజు నేర్చిన ॥

301)సందేహమును దీర్పవయ్య సాకేత - రామప్రియ - దేశాది తాళమ్

ప॥ సందేహమును దీర్పవయ్య సాకేతనిలయ రామయ్య ॥
అప॥ నందార్చితపద యుగములు మేలో। నాగరికమగు పదయుగములు మేలో ॥
చ॥ నరమౌను లెల్ల చరణమ్ములను। స్మరియింప నీదు పద మొసంగెనే।
భరతార్చనచే పాదుకలు। ధర నిన్నొసంగె త్యాగరాజ భాగ్యమా ॥

302)శ్రీరఘువర కరుణాకర నీ పద - దేవగాంధారి - ఆది తాళమ్

ప॥ శ్రీరఘువర కరుణాకర నీ పద చింతనమే జీవనము ॥
అప॥ వారణ రక్షక భక్తజనాఘ ని-।వారణ సన్మృదుభాషణ సద్గుణ ॥
చ॥ మార మారనుత నా మనవిని విను। మా రమారమణ మరువకురా నుకు-।
మార మా రసనమున నీ నామము। మారు మారు బల్కను దయసేయుము ॥
చ॥ వారి వారి మంచికి దగినట్టు। వారి వారి భాగ్యము లీవాదే-।
వారి వారి దానిల శంబర జీ-।వారి వారి జాసన జనకహరే ॥
చ॥ రాజరాజ వందిత పదయుగ దిన-।రాజరాజ నయన పాలితామర।
రాజరాజ పూజిత శ్రీత్యాగ-।రాజ రాజ రాఘవనను బ్రోవుము ॥

303)సనాతన పరమపావన ఘనాఘన - ఫలమంజరి - దేశాది తాళమ్

ప॥ సనాతన పరమపావన ఘనాఘన వర్ణ కమలాసన ॥
అప॥ తనవాడనే యభిమానము దైవమైన నీకేల కలుగును ॥
చ॥ రాజాధిపాన్వయ సాగరరాజ నీపై విలసిల్లి। తేజరిల్లగా కృపజూతువే ఈ జగాన త్యాగరాజ సన్నుత ॥

************************************************************

******************************************************************************************

304)సమయము ఏమరకే మనసా - కల్గడ - ఆది తాళమ్
ప॥ సమయము ఏమరకే మనసా ॥
చ॥ సుమతులౌ నరులనుచేరి నిజ।సుఖ మనుభవించుటకు నీ కి దే ॥
చ॥ అంతరంగమున కలుగు భయమున।ఆంతరిక భక్తిమార్గము తెలిసి।
దాంత సంరక్షకుడైన శ్రీ।త్యాగరాజ సన్నుతుని జూడ ॥
305)స్మరణే సుఖము (శ్రీ) రామనామ జనరంజని దేశాది - తాళమ్
ప॥ స్మరణే సుఖము (శ్రీ) రామనామ।నరుడై పుట్టినందుకు రామనామ ॥
అప॥ వర రాజ యోగనిష్ఠలో।వారి కానంద మందేటట్టు ॥
చ॥ రామనామ శ్రవణమువల్ల।నామరూపమె హృదయంబు నిండి।
ప్రేమపుట్టసేయగ లేదా ని-।ష్కామ త్యాగరాజుసేయు నామ ॥
306)సంసారులై నేమయ్యా శిఖి - సావేరి/శ్రీ - ఆది తాళమ్
ప ॥ సంసారులై నేమయ్యా శిఖి-।పింఛావతంసు డెదుట నుండగ ॥
అప॥ హింసాదు లెల్లరోసి హంసాదుల గూడి ప్ర-।శంసజేయుమనే ప్రొద్దు కంసారిని నమ్మువారు ॥
చ॥ జ్ఞాన వైరాగ్యములు హీనమైనట్టి భవ-।కాననమున తిరుగు మానవులు సదా।
ధ్యాన యోగయుతులై నామము బల్కుచు।నానా కర్మఫలము దానము సేయువారు ॥
చ॥ క్రూరపు యోచనల మారుచేసి తన ।దార పుత్రుల పరిచారకుల చేసి।
సారరూపుని పదసారస యుగములు।సారె సారెకు మనసార పూజించువారు ॥
చ॥ భాగవతుల గూడి భోగములెల్ల హరి-।కే గావింపుచును వీణాగానములతో।
ఆగమచరుని శ్రీరాగమున బాడుచు।త్యాగరాజ నుతుని బాగుగ నమ్మువారు ॥
307)సుముఖాన నిల్వగల్గునా కమలాసన - కోకిలవరాళి - దేశాది - తాళమ్
ప॥ సుముఖాన నిల్వగల్గునా కమలాసన ॥
అప॥ క్షమకల్గు భూ తనయ లక్ష్మణా-।ది మహాత్ములకేగాని అన్యులకు ॥
చ॥ కమలాసనాద్యమర దికృతులు।కలశవార్ధిలో జూడనేరక।
గుమిగూడి మొరలిడిన కార్యములు।కొనసాగెనట త్యాగరాజ వినుత ॥
308)సరససామదన భేద దండ - కాపీనారాయణి - దేశాది తాళమ్
ప॥ సరససామదన భేద దండ చతుర।సాటి దైవమెవరె బ్రోవవే ॥
అప॥ పరమ శాంభవాగ్రేసకుండగుచు।పల్కు రావణుడు తెలియలేకపోయె ॥
చ॥ హితవుమాట లెంతో బాగ బల్కితివి।సతముగా నయోధ్య నిచ్చేనంటివి।
నత సహోదరుని రాజు చేసిరాక।హతము చేసితివి త్యాగరాజ నుత ॥
309)సరసీరుహనయన నీ కటాక్షమే చాలు - బిలహరి - చాపు తాళమ్
ప॥ సరసీరుహనయన నీ కటాక్షమే చాలు సజ్జన జీవన ॥
చ॥ మీనమర్భకుల కామించి కన్నట్లు।దానమీ లంకను దయ జూచినట్లు ॥
చ॥ సాధుసంగతి నేను సల్పినయట్లు।మాధుర్య భోజన మటు చేసినట్లు ॥
చ॥ ధనకనకములెల్ల దగిలిన యట్లు।దినము దురాసలు దీరినయట్ల ॥
చ॥ సింహాసనమున చెలగినయట్ల।బ్రహ్మేంద్ర పట్టానుభవ మందినట్ల ॥
చ॥ నాలుగొక్క పది భువన మేలనట్ల।కలుగు కులములెల్ల కడతేరినట్ల ॥
చ॥ రాజీవ భవనుత రమణీయ చరిత।రాజిల్లు శ్రీత్యాగరాజ వినుత ॥

******************************************************************************************

310)సరివారిలో చౌక చాలదాయెనా - భిన్నషడ్జము - దేశాది తాళమ్

ప॥ సరివారిలో చౌక చాలదాయెనా ॥

అప॥ పొరుగింండ్ల వారలచేతి పూజజూచి చల్లనాయెనా ॥

చ॥ తారుమారుగా బల్కు వారలు। తత్తరించగా జూడ న్యాయమా।
పారమార్థికుల దుఃఖజాలముల। బాపలేదా శ్రీత్యాగరాజనుత ॥

311)సరిజేసి వేడుక జూచేది - తీవ్రవాహిని - దేశాది తాళమ్

ప॥ సరిజేసి వేడుక జూచేది-సాకేత రామ న్యాయమా ॥

అప॥ ధరలోన నీ నిజదాసులకు। దర్పకాదుల పరివారులను ॥

చ॥ కొక్కు శాస్త్రవిదులు నర సన్నుతిచే। గొప్ప బహుమతుల నందేరయ్యు।
చక్కగాను భక్తిశాస్త్రవిదులు। చాలరని నవ్వేరు త్యాగరాజవినుత ॥

312)సత్తలేని దినములు వచ్చెనా - నాగనందిని - ఆది తాళమ్

ప॥ సత్తలేని దినములు వచ్చెనా ॥

అప॥ సత్తమాత్రమా సచ్చిత్తశాయి। సాకేత నిలయా దైవ ॥

చ॥ కలిలోన ప్రథమ పాదములో। తలిదండ్రి గురుభక్తియులేక।
పలుమారు దుష్కృత్యం బొనర్చ। వలెనా త్యాగరాజనుత దైవ ॥

313)సర్వాంతర్యామి నీవనే సామ్రా - భైరవి - ఆది తాళమ్

ప॥ సర్వాంతర్యామి నీవనే సామ్రాజ్యము నిజమే రామ ॥

అప॥ నిర్వాహము లేని ఈ జనులగని। నిర్మలాత్మ లెటు సైరించిరో గాని ॥

చ॥ దారి తెలియలేరు కొందరు। దరిద్రులైనారు సుదురహం-।
కారులై పరమనికృష్ట మతాచార్యులైనారు। జారులైనా రదిగాక తారు-।
మారుపనుల జేసేరు సం-। సారులైనారు త్యాగరాజ। స్వాంతసదన కపటమేమో తెలియ ॥

314)సాకేత నికేతన సాకే ననగ - కన్నడ - రూపక తాళమ్

ప॥ సాకేత నికేతన సాకే ననగ లేదా ॥

అప॥ నీకేమరులైతిని నీకేల యీ గుణము ॥

చ॥ రాకేందు ముఖ ఇంత పరాకేమి నెనరున నీ-। రాకే మిగుల కోరితిరా కేశిహరణ।
రాకేమైన చెప్పకురా కేకలు వేతురు-। రా కేశవ శ్రీత్యాగరాజనుత శుభచరిత ॥

315)సామికి సరి జెప్పజాల - బేగడ - చాపు/రూపక తాళమ్

ప॥ సామికి సరి జెప్పజాల వేల్పుల రామ ॥

అప॥ నా మన సతనిపై నాటియుండగ నొరుల ॥

చ॥ ఏటియోచన చాలు ఎవరి కెటులో వ్రాలు। మాటలాడేదె మేలు మదికిదె పదివేలు ॥

చ॥ తనకంటి కెంతో ముద్దు తప్ప డాడిన పద్దు। చనవుచేయు నేప్రొద్దు చల్లనిచూపు కద్దు ॥

చ॥ అన్ని వేల్పులలోన అతనికి సరిగాన। తన్ను బ్రోచిన ఘన త్యాగరాజసఖుడైన ॥

316)సార్వభౌమ సాకేతరామ మన - రాగపంజరం - దేశాది తాళమ్

ప॥ సార్వభౌమ సాకేతరామ మన-। సార బల్కు రాదా దేవతా ॥

చ॥ పార్వతీరమణార్చితపాద రమా-। పతివంద్య పరాత్పర దీనబంధో ॥

చ॥ ముద్దు ముద్దుగా మాటలాడినది। ముందు రాక సదా వెత జెందుమను।
కద్దు కద్దనుచు జిరకాలము। కఱగుచుండ వలెనా(వశమా) త్యాగరాజనుత ॥

****************************************************************************************************************

317)సాక్షి లేదనుచు సాధింపకే - బంగాళ - దేశాది తాళమ్

ప॥ సాక్షి లేదనుచు సాధింపకే। సత్యసంధ సద్భక్తపాలక॥

చ॥ వీక్షకాదు లెల్ల నవ్వరా జగత్। సాక్షివంశనీరధిపూర్ణ చంద్ర॥

చ॥ శక్తి నీయెడ నిండారలేదా పరా-। శక్తిబ్రోవలేదా విషయమందు వి-।
రక్తి కల్గు శ్రీత్యాగరాజుని నిజ। భక్తి నీ వెఱుగలేవ మానవుల॥

318)సారమేగాని యన్యమార్గ - పంతువరాళి -చాపు తాళమ్

ప॥ సారమేగాని యన్యమార్గవి-। చార మేటికే ఓ మనసా॥

అప॥ వారు వీరు దెలియలేక బల్కు। వార్తలు విననేలే రామనామము॥

చ॥ మారకోటిలావణ్యుడైన రఘు-। వీరుని నామసుధారసమును।
సారెకు బాపము జేసి జగద్వి-। హారుడై వెలయు నారాయణ।
నారాయణ యనుచును। వరము శరదంబుదనిభుడౌ శ్రీ।
నారదముని వల్మీక జాతునికి। గూరిమి నుపదేశించ లేదా॥

చ॥ పరమపావనుని శరణాగతజన। పరిపాలనబిరుదాంకుని సీతా।
వరుని నామసుధారసపానము। నిరతమునను జేసి హరి హరి।
హరి యనుచు సంతతంబును। సరియులేని కీర్తి గాంచి దేహము।
పరవశంబు జెంది శుకబ్రహ్మ। పరీక్షిత్తు కొసగలేదా వాదా॥

చ॥ సామగానలోలుడౌ రజతగిరి। ధాముడైన త్యాగరాజశివు డతి।
నేమముతో నామామృతపానము। ఏమఱుకను జేసి రామ రామ।
రామ యనుచు సతతము। శ్రీమదాదిగౌరికి శృంగారికి।
యా మహిమల నా రహస్యముల నతి।ప్రేమను నుపదేశించ లేదా॥

319)సారి వెడలిన యీ కావేరిని - అసావేరి - ఆది తాళమ్

ప॥ సారి వెడలిన యీ కావేరిని జూడరే॥

అప॥ వారు వీరనుచు జూడక తా న-। వ్వారిగాభీష్టముల నొసంగుచు॥

చ॥ దురమున నొక తావున గర్జన భీ-। కర మొక తావున నిండు కరుణతో।
నిరతముగ నొకతావున నడచుచు। వర కావేరి కన్యకామణీ॥

చ॥ వేడుకగా కోకిలలు మ్రోయగను। వేడుచు రంగేశుని జూచి మఱి యీ।
రేడు జగములకు జీవనమైన। మూడు రెండునదినాథుని జూడ॥

చ॥ రాజరాజేశ్వరియని పొగడుచు। జాజి సుమముల ధరామర గణములు।
పూజ లిరుగడల సేయగ త్యాగ-। రాజసన్నుతురాలై ముద్దుగ॥

320)సీతాపతి కావవయ్య - శంకరాభరణం - ఆది తాళమ్

ప॥ సీతాపతి కావవయ్య ॥

అప॥ నతాఘహరణ వినతాసుతగమన। కృతాపరాధి సుకృతం బెఱుగనే॥

చ॥ సదాగతిజహిత సదాశివప్రియ। ముదాన మనుపుము దానవహరా॥

చ॥ ధరావనధురంధరరాజ భవ సా-। గరార్తిహర త్యాగరాజవినుత॥

321) సీతావర సంగీతజ్ఞానము ధాత - దేవగాంధారి - దేశాది తాళమ్

ప॥ సీతావర సంగీతజ్ఞానము ధాత వ్రాయవలెరా రామ॥

అప॥ గీతాద్యఖిలోపనిషత్సార-భూత జీవన్ముక్తు డౌటకు॥

చ|| ఆకాశశరీరము బ్రహ్మమనే ఆత్మారాముని తా సరిజూచుచు। లోకాదులు చిన్మయమనే సుస్వత-।
లోలుడౌ త్యాగరాజసన్నుత ||

322) సీతామనోహర శృంగార శేఖర - రామమనోహర - దేశాది తాళమ్

ప|| సీతామనోహర శృంగార శేఖర ||
అప|| వాతాశ నారివర వాహన-వారిజాసనాది వందితపద ||
చ|| తొలిజన్మములను జేసిన పూజా-ఫలమో లేక నీకు కటాక్ష। బలమో నీవాడను నేనని లోకులు।
బల్కేరుగా ధన్యుడనైతిని ||
చ|| దీనలోక సంరక్షక దైవాధీనముగా నీరూపము నాదు।
మానసాబ్జమున నాటియుండగ నేనెంతటి భాగ్యశాలినో ||
చ|| దిట్టతనమునను భక్తిస్థిరమౌనట్టుగా శ్రీరామ యెన్నటికి।
గట్టిగాను త్యాగరాజుని చెయిపట్టి రక్షించేలుకోవయ్య ||

323) సుందరి నిన్ను వర్ణింప బ్రహ్మాది సురల - ఆరభి - చాపు తాళమ్

ప|| సుందరి నిన్ను వర్ణింప బ్రహ్మాది సురలకైన తరమా ||
అప|| కుందరవదన సనందనాది వందిత నే నెంత త్రిపుర ||
చ|| కలకలమను ముఖకళలను గని కలు-। వలరాజు భువికి రాడాయె। చెలగు నీ లావణ్యమును గని।
యలనాడె వలరాజు గానక పోయె। నిలువరమగు నీ గంభీరమును గని। జలరాజు జడవేషు డాయె।
బలమైన ధీరత్వమును గని కనకా-। చలుడు తా శిలరూపు డయె త్రిపుర ||
చ|| కనులను గని సిగ్గుపడి గండుమీనులు। వనధివాసము సేయ నాయె।
జనని నీ చిఱునవ్వు కాంతి సోకి శివు-। డనుపమౌ శుభ్రుడాయె।
మినుకు సొమ్ములచేల కాంతుల మెఱపులు। గని నిముషము నిలువదాయె।
కనకాంగి నీ స్వరమును విని వాణి మ-। గని జిహ్వను దా బూనికాయె త్రిపుఅ ||
చ|| పావనము సేయు బిరుదును గని భక్త। పాపము పారిపోనాయె। ఏవేళ నీ దయచేత సత్కవులెల్ల।
కావ్యములను సేయనాయె। మావరునికి చెల్లెలని సంతోసమున। దేవి పెద్దలు బల్కనాయె।
భావించి నీ పాదమున త్యాగరాజు। భావుక మనుకోనాయె త్రిపుర ||

324) సుందరి నన్నిందరిలో జూచి బ్రోవవ - బేగడ - రూపక తాళమ్

ప|| సుందరి నన్నిందరిలో జూచి బ్రోవవమ్మ త్రిపుర ||
అప || సందడియని ఇందుముఖి జాలము వద్దమ్మ త్రిపుర ||
చ|| బాలే పాలితసురజాలే గమనజిత మ-। రాళే స్వకృతాఖిలలీలే తిలకాంకిత।
ఫాలే నీభక్తియు మేలే నీదయ రా-। దేలే తల్లి త్రిపుర ||
చ|| వాణీవినుతే శుకపాణీ వర శేష-। వేణీ లలితే కల్యాణీ సాంబశివుని।
రాణీ మాధుర్యవాణీ నమ్మితి బూ-। బోణీ తల్లి త్రిత్రిపుర-। వారీశ స్తుత గంభీరే యాదిపుర వి-।
హారీ దీనజనాధారీ నగరాజ కు-। మారీ దుష్కర్మవిదారీ త్యాగరాజు। కోరియున్న త్రిపుర ||

325) సుందరతర దేహం వందేహం రామం - పంతువరాళి - ఆది తాళమ్

ప|| సుందరతర దేహం వందేహం రామం ||
అప|| కుందరదన మాప్తకుముద శశాంకం। కందర్పశతకోటికాంతి మతినిష్కలంకం ||
చ|| పతితజనపావనం పరిపాలితభువనం। శ్రుతినికరసదనం శుభకరవదనం।
యతివరజీవనం ఇభరాజపాలనం। దితిజమదదమనం దీనజనావనం ||

చ॥ నవదూర్వదళనీలం నందితామరజాలం। అవనతసురపాలం అద్భుత లీలం।
భవభయహరణకాలం భక్తజనవత్సలం। శివ మద్వైత మమలం శ్రీమత్కనకాభ చేలం॥
చ॥ ఆగమసంచారం అఖిలలోకాధారం। వాగధిపకుమారం వరవీరవరం।
రాగాదిసంహారం రాఘవ ముదారం। త్యాగరాజహృత్సంచారం కారుణ్యపారావారం॥

326) సుందరి నీదివ్యరూపమును జూడ - కల్యాణి - ఆది తాళమ్
ప॥ సుందరి నీదివ్యరూపమును జూడ దనకు దొరికెనమ్మ॥
చ॥ మందగమన నీకటాక్షబలమో। ముందటి పూజాఫలమో త్రిపుర।
నిసరి నీసధని పధపమాప గమపధనిసానిధప। మగారీస నీరిరిసగా గారిధ పామగధా ధానిధని।
సని ధరిసానిధ గరీగరి గసరీ సరిసనిసాని। ధని పధాపమపగమప మపధ పధని ధనిస।
ధనిసరిగా రిసనిధా పమగరీ నిసరిగామ పధ॥
చ॥ భువిలో వరమౌ శ్రీమదాది। పురమున నెలకొన్న నీ సొగసు విని।
సువివేకులైన బ్రహ్మాది సురలు గుంపు గూడి। కవివాసరపుసేవ కనుంగొని।
కలుగునా యని కరగుచు మదిలో। దివి దత్తరము పడుచునుండగా। దీనజనార్తిహారిణి త్రిపుర॥
చ॥ కలిలో దీనరక్షకి యని సభ। కలిగిన తావున బొగడుదు నమ్మా।
సలలితగుణ కరుణాసాగరి నీ సాటి యెవరమ్మా। అలసివచ్చినందుకు నా మనసు।
హాయి చెందునా యని యుండగ మఱి। కలకలమని సురసతులు వరుసగా।
గొలుచు శుక్రవారపు ముద్దు త్రిపుర॥
చ॥ నన్ను గన్న తల్లి నా జన్మము। నాడు సఫలమాయె నమ్మా ఇపుడు।
ఘనదరిద్రునికి పైకమువలె గనుల పండువుగా।
వనజనయన ఎండుపైరులకు జలమువలె శుభదాయకి కామ।
జనకుని సోదరి శ్రీత్యాగరాజమనోహరి గౌరి॥

327) సుధామాధుర్యభాషణ సుధాక రానన - సింధురామక్రియ - ఆది తాళమ్
ప॥ సుధామాధుర్యభాషణ సుధాక రానన॥
అప॥ కథామృతముచే బహుకాలము ఆ-। కలి దీరియున్నాను బ్రోవుము॥
చ॥ దురాత్ములగు భూకిరాతకులజే-। ర రాదనుచు సుందరాకార నీ-।
పరాయణుల చెలిమి రా గోరు త్యా-। గరాజనుత ఓ పరాత్పర సుగుణ॥

328) సుందరేశుని జూచి సురల - శంకరాభరణం - ఆది తాళమ్
ప॥ సుందరేశుని జూచి సురల జూడ మనసు వచ్చునా॥
అప॥ అందముగల వర కాశికి సమానమైన గోపుర-। మందు వెలయుమా॥
చ॥ చరణములను బంగారునూపురములు। కరముల రవకంకణయుగములు శ్రీ-।
కర ముఖమున కస్తూరితిలకము। మెఱయుచునుండు లావణ్యముగల॥
చ॥ ఒక చో బ్రహ్మాదిసురలు ఒకచో నిర్జరవారతరుణులు। ఒక చో తుంబురు నారదాదులు।
ఒక చో భక్తులెల్ల బాడు॥
చ॥ రాజరాజునికి చెలికాడయిన రాజశేఖరుని గోపురనిలయుని। రాజసగుణరహితుని శ్రీత్యాగరాజ।
పూజితుని రజతగిరీశుని॥

329) హరి దాసులు వెడలే ముచ్చట - యమునాకల్యాణి - ఆది తాళమ్
ప॥ హరి దాసులు వెడలే ముచ్చట ఆనందమాయె దయాళో॥

అప|| హరి గోవింద నరహరి రామకృష్ణయని | వరుసగ నామము కరుణతో జేయుచు ||
చ|| సంగతిగాను మృదంగఘోషములచే | బొంగుచు వీధుల కేగుచు మెఱయుచు ||
చ|| చక్కని హరిచే జిక్కితిమని మది | జొక్కుచు నామమె దిక్కని పొగడుచు ||
చ|| దిట్టముగా నడుకట్టుతో నడుగులు | బెట్టుచు తాళము బట్టిగల్-గలనగ ||
చ| జ్ఞానముతో రామధ్యానముతో మంచి | గానముతో మేను దాన మొసంగుచు ||
చ|| రాజరాజునిపై జాజులు చల్లుచు | రాజిల్లుచు త్యాగరాజునితో గూడి ||

330) క్షీణమై తిరుగ జన్మించే - ముఖారి - ఆది తాళమ్

ప|| క్షీణమై తిరుగ జన్మించే సిద్ధి మానురా ఓమనసా ||
చ|| గీర్వాణ నాటకాలంకార వేదపు- | రాణ యజ్ఞజపతపాదుల ఫలము ||
చ|| ఏదిచేసిన జగన్నాథుడు శిరమున | హృదయమున వహించి |
పదిలమైన సత్పదము నొసంగే బాట | త్యాగరాజవినుతుని భజనరా ||

331) శ్రీగణనాథం భజామ్యహం - కనకాంగి - ఆది తాళమ్

ప|| శ్రీగణనాథం భజామ్యహం | శ్రీకరం చింతితార్థ ఫలదం ||
అప|| శ్రీగుహాగ్రజ మగ్రపూజ్యం | శ్రీకంఠాత్మజం శ్రిత సామ్రాజ్యం ||
చ|| రంజిత నాటకరంగ తోషణం | శింజితవర మణిమయ భూషణం |
ఆంజనేయావతారం సుభాషణం | కుంజరముఖం త్యాగరాజపోషణం ||

332) సదా మదిం దలతు గదరా - గంభీరవాణి - దేశాది తాళమ్

ప|| సదా మదిం దలతు గదరా | ముదాస్పద నగజాధిపతే ||
అప|| సదా శివానంద స్వరూప | సదయ మోద హృదయ పద సరోజములనే ||
చ|| దిగంబరాంధక దైత్యహర | దిగీశ సన్నుత గంగాధర |
మృగాంక శేఖర నటన చతుర | మనుప సమయ మిదిరా త్యాగరాజనుత ||

333) ఎవరున్నారు బ్రోవ - మాళవశ్రీ - దేశాది తాళమ్

ప|| ఎవరున్నారు బ్రోవ | ఇంత తామస మేలనయ్య ||
అప|| వివరంబుగ దెల్పవయ్య | విశ్వేశ శ్రీపంచనదీశ ||
చ|| మనసారగ ధ్యానింపను | మనసు నిలుపు మర్మంబు దెలిపి |
తనవాడనే దలచి ధైర్య | మొసగు త్యాగరాజనుత ||

334) సారసనేత్రా పారగుణ - శంకరాభరణం - ఆది తాళమ్

ప|| సారసనేత్రా పారగుణ | సామజ శిక్షాఽగోద్ధరణ ||
చ|| పాప ఘనాభ్ర సమీరణ పామర | పాలిత పావన నామచరణ |
తాపస మానస సారసభ్రమ | రాఽనఘ రాఘవ మార- | మణ యోగివంద్య పాహి హే |
సాగరా ర్తిహరణ రాగలోభ దూర | శ్రీత్యాగరాజపోషణ ||

335) గానమూర్తే శ్రీకృష్ణవేణు - గానమూర్తి - దేశాది తాళమ్

ప|| గానమూర్తే శ్రీకృష్ణవేణు ||
అప|| గానలోల త్రిభువనపాల పాహి ||
చ|| మానినీమణి శ్రీరుక్మిణి | మానపాపహర మార జనక దివ్య ||
చ|| నవనీతచోర నంద సత్కిశోర | నరమిత్ర ధీర నరసింహ్వాశూర |
నవమేఘతేజ నగజా సహజ | నరకాంతకాజ నత త్యాగరాజ ||

****************************************************************************************************

336) కలశవార్ధిజాం సతతం - రత్నాంగి - ఆది తాళమ్
ప|| కలశవార్ధిజాం సతతం భజే ||
చ|| కమల లోచనాం రమాం మాం | కలభ గామినీం కరిభిర్వృతాం | కమలనాభ హృత్కమల శ్రితాం ||
చ|| కమనీయ జయ ధనధాన్యరూపాం | కనకాది ధైర్యలక్ష్మీ స్వరూపాం |
కమలాం మహాసంతాన రూపాం | కమలాలయాం త్యాగరాజ మోక్షరూపాం ||

337) రారా ఫణిశయన రవి - హరికాంభోజి - రూపక తాళమ్
ప|| రారా ఫణిశయన రవి జలధిజ నయన ||
అప|| రాకా శశివదన రమణీయాపఘన ||
చ|| రారా భవతరణ రారామిత సుగుణ | రారా భూరమణ రారాబ్జ సుచరణ ||
చ|| రారా సుకుమార రారా సమశూర | రారా రఘువీర రారా యుధి ధీర ||
చ|| రారా జానకితో రారా సహజులతో | రారా పవనజతో రారా భక్తులతో ||
చ|| నాగవర నేతా రాగ గుణ విరహితా | సాగర తనయాయుత త్యాగరాజవినుత ||

338) రామరమ రామరమ - శ్యామ - ఆది తాళమ్
ప|| రామరమ రామరమ రామరమ రామరమ | రామరమ రామమాంపాహి ||
చ|| వనమున చని మునిజన గణమును కను- | గొని నెనరున ఘనమున పాలించిన ||
చ|| వనజ నయన నిను మనమున దిన దిన- | మును కనుగొన నను యనఘుని శాయవే ||
చ|| సురనర పరశ్రిత చరణ కమలయుగ | కర(వర) ధృత గిరివర యరమర శాయక ||
చ|| మురఖర హరహరి పరిచర కరుణా- | కర గర ధరనుత కరివర వరదా ||
చ|| శరణు శరణనుచు నిరతము నిను హృ- | త్సరసిజమున రఘువర పూజింతును ||
చ|| కలియుగమున నెలకొన్న యితర విబు- | ధుల కని నిను నా మదిని దలంతును ||
చ|| బహువచనము లెందుకు ఇక నీవే | ఇహపరములు నా సర్వస్వమ్మను ||
చ|| సరసిజభవ ముఖవందిత పదయుగ | నిరుపమగుణ పాలిత త్యాగరాజ ||

339) శంకర గిరిజారమణ మృగాంక - యమునాకల్యాణి - రూపక తాళమ్
ప|| శంకర గిరిజారమణ మృ-గాంక కళాధర పాహి ||
అప|| పంకజ భవసుర పతిముఖ-సంకటహరణ సుఖార్ణవ ||
చ|| పరమ దయాకర శుభకర-గిరీశ పరాత్పర భవహర ||
చ|| సుందరవందిత సనక స-నందన మందర ధరనుత ||
చ|| రాజిత మృగధర త్యాగ-రాజను తామర పాలక ||

340) గట్టివాడే యనుచు పేరు - బేగడ - ఆది తాళమ్
ప|| గట్టివాడే యనుచు పేరు-బెట్ట వచ్చురా నీకు ||
అప|| సొట్ట మూలబలము తామే-కొట్టుకొనను సేయు నీకు ||
చ|| పట్టికై దశరథుడు-ఇష్టి శాయబుట్టు నీకు ||
చ|| పుట్టునటి సతిని చెట్ట-బట్టునట్టు సేయు నీకు ||
చ|| రావణేశు దలలు దునిమి వే-డ్క (వి)జయము బూను నీకు ||
చ|| రట్టు తీర్చి త్యాగరాజు చెట్ట-బట్టునట్టు సేయు నీకు ||

341) తీరునా నాలోని దుగ్ధ - సావేరి - జంపె తాళమ్
ప|| తీరునా నాలోని దుగ్ధ ||

అప॥ సారమౌ నీ పాదసారము । నాదు హృదయారవిందమున బెట్టి కట్టుకోక ॥
చ॥ కమ్మవిల్తుని గన్న కాంతి గల్గిన హరే । ముమ్మారు పాలన్నము భుజియింప బెట్టి ।
కమ్మని విడెంబొసగి కడురత్నములు మెరయు । తమ్మపుటికను బట్టి తానెపుడు నిలువకను ॥
చ॥ అనుదినము నీదు పాదాబ్జముల నొత్తుచును । కనకమయమౌ సురటి కరమునిడి విసరి ।
ఘనమైన ఫణితల్పమున నుంచి పాడుచును । కనులార సేవించి కాలముల గడుపకను ॥
చ॥ రాజాధిరాజ సురరాజవందితపాద । శ్రీ జానకీ రమణ శృంగార జలధే ।
రాజవరు డగు త్యాగరాజ పూజితు డనుచు । రాజిల్లు నీ కీర్తి రాజిగా బొగడకను ॥

342) రామాభిరామ రఘురామ ఓ రామ - సావేరి - జంపె తాళమ్

ప॥ రామాభిరామ రఘురామ ఓ రామ ॥
అప॥ తామసం బేల సీతామనోరమణ ॥
చ॥ పగసేయు టెల్లనా పాలా- । వగలేల విడజాలవు గజేంద్ర పాలా ॥
చ॥ నీ సొమ్ము నే నడుగ లేదు నిండు- । మోసమౌ ప్రపంచ మందాసలేదు ॥
చ॥ ఆస నీ యెడ తనకు పోదు నిజ- । దాస రక్షక నిను వినా గతియు లేదూ ॥
చ॥ నీ సరిసమాన మెవరిలలో రామ । నీరజదళాక్ష చిక్కితిరా నీ వలలో ॥
చ॥ శ్రీపతే నను మరువదగునా యిది । పాపమేగాని ఎడబాయ మనసగునా ॥
చ॥ ఆజానుబాహు కరమీరా శ్రీ త్యాగ- । రాజుని భవాబ్ధి దాటించి వరమీయరా ॥

343) దయరానీ దయరానీ దాశరథే - మోహన - ఆది తాళమ్

ప॥ దయరానీ దయరానీ దాశరథే రామ ॥
చ॥ వివరింప తరమా రఘువీరానందమున రామ ॥
చ॥ తలచితే మేనెల్ల పులకరించేని రామ ॥
చ॥ కనుగొన నానందమై కన్నీరు నిండేని రామ ॥
చ॥ చరణ కౌగిలివేళ చెలగి మైమరచేని రామ॥
చ॥ చెంత నుండగ నాదు చింతలు తొలగేని రామ॥
చ॥ ఆసించు వేళ జగమెల్ల తృణమయ్యాని రామ॥
చ॥ శ్రీ త్యాగరాజుని చెలికాడు నీవే రామ॥

344) దయ సేయవయ్య సదయ రామ - యదుకుల కాంభోజి - ఆది తాళమ్

ప॥ దయ సేయవయ్య సదయ రామచంద్ర ॥
చ॥ క్షితినాథుల రాకయు సమ్మతి లేక శ్రీసాకేత- ।
పతి రాడే యనవచ్చు నంటె సతికి కల్గి నానందము ॥
చ॥ చెలియరో నావలె నాథునకు గలరేమో రాలేదని జాలి ।
దెలిసి మ్రొక్కుకో బోవువేళ బలిమిని నెదురైన సుఖము ॥
చ॥ కొంచెె మీ రూపమా విల్లు వంచకూడక పోనాయని ।
ఎంచి జాలి చెందమేను బెంచి కనిపించినట్లు ॥
చ॥ ఎట్టి వారికైన దొరక-నట్టి జనకజను బొట్టు ।
కట్టి కరము పట్టువేళ కాంతకున్న సుఖము తనకు ॥

345) ఎట్లు కనుగొందునో శ్రీహరిని - ఘంటా - చాపు తాళమ్

ప॥ ఎట్లు కనుగొందునో శ్రీహరిని నే ॥

అప|| చుట్ట రగడియ దోవకు నా మదిలోని | జాలి దెలిసి విభునితో దెల్పువారి ||
చ|| ధరలో వెలయు సంపదలరోసి తనువును | మరచి హరినిగూడే మహరాజులకుగాక ||
చ|| మలయని మదమున దెలియకుంటిని కాని | యలనాడెసదయుని అనుసరించకపోతి ||
చ|| చిన్నప్రాయమునాడె శ్రీహరిపైనాస | గొన్న జీవుడగాన కోదండపాణి నే-||నెట్లు|
చ|| ఈ జన్మ మీ భగ్య మీసొమ్ము లెల్ల ప్ర- | యోజనమా త్యాగరాజ వినుతునే ||

346) వచ్చును హరి నిన్ను జూడ వచ్చును - కల్యాణి - ఆది తాళమ్

ప|| వచ్చును హరి నిన్ను జూడ వచ్చును హరి నిన్ను జూచి మెచ్చును హరి ||
అప|| కుచ్చిత విషయాదుల జొచ్చురీతి నెంచి నీవు |
హెచ్చుగాను మా స్వామిని మచ్చికతో నుతియింపుము ||
చ|| ధీరుని సీతారామావ-తారుని సకలలోకా- |
ధారుని నిజభక్త మం-దారుని నుతియింపవయ్య ||
చ|| ధన్యుని వేల్పులలోమూ-ర్ధన్యుని ప్రతిలేని లా- |
వణ్యుని పరమకా-రుణ్యుని నుతియింపవయ్య ||
చ|| ఏజపతపములకు రాడు యాజనాదులకు రాడు |
రాజిగానుతియించు త్యాగ-రాజనుతుడు ఈవేళ ||

347) ఇందుకా యీతనువును సాకిన - పున్నాగవరాళి - చాపు తాళమ్

ప|| ఇందుకా యీతనువును సాకిన ||ది||
అప|| ఇందుముఖుడు రాక హృదయము పగులగ | నందరిలో జాలి జెందనీయని యంద ||మి||
చ|| పాముల కే మేను పలు గట్టిగా నుండ | నేమో కారణమని ఎంచుచు నుంటినే ||నిం|
చ|| మనకేల నెపమని మన్నించిరో లేక | తనువు బెల్లము గాదు తాళదు దైవము ||ఇం||
చ|| నా జన్మమును జూచి నమ్మరే దేవుని | రాజిల్లు శ్రీత్యాగరాజ వరదుడు తా ||నిం||

348) నిజమైతే ముందర నిలువుము - భైరవి - చాపు తాళమ్

ప|| నిజమైతే ముందర నిలువుము ఈ వేళ ||
అప|| అజుడైన హరిహయుడైన నాభక్తియు||
చ|| గాసి చెందుచును నేను గర్భములోనుండ- | దేశికవరుడుప దేశించిన దెల్ల ||
చ|| ఉన్నతమున నుండి పడద్రోసినవేళ | నుర్విదేవి నన్నెత్తి బ్రోచిన దెల్ల ||
నాగ నాగములు నను బాధించగ త్యాగరాజ | నుతుడు నన్నుగాచిన దెల్ల ||

349) నారదముని వెడలిన సుగుణాతి - పంతువరాళి - చాపు తాళమ్

ప|| నారదముని వెడలిన సుగుణాతిశయము వినరే ||
అప|| సారెకు శ్రీహరి పదసారసముల ధ్యానించుచు |
నారాయణ నామములను పారాయణ మొనరించుచు ||
చ|| భేదా భేద రహితమగు వేదాంతరసభరితు డా- |
హ్లాదము మీరగ ప్రహ్లాదునకు శుభము దెలుపను ||
చ|| కడుతెల్ల దేహమున బసిడి వీణె మెరయగ దా- |
నెడ బాయని ప్రేమతో నడుగడుగుకు వాయించుచు ||
చ|| రాజిల్లిన శ్రీ త్యాగరాజ సఖుని మర్మములను |
ఈ జగతిని విన్నవారి కే జయము జయమని ||

350) ఇపుడైన నను దలచినారా -ఆరభి - చాపు తాళమ్
ప॥ ఇపుడైన నను దలచినారా స్వామి॥
అప॥ కృపకు పాత్రుడనని కీర్తించినారా॥
చ॥ దయచేసి నా మాట లెల్ల నా తల్లితో బలికినకొల్ల।
నయముగ వింటి నీవల్ల నేడు నా మన్సుకు ఎంతో చల్లనాయె॥
చ॥ ఉన్నతదయ కానగొంటి నేను బన్నములకు బాలైయుంటి।
కన్నులార మిముగంటి నేడు కర్ణామృతపు మాట వింటి స్వామీ॥
చ॥ పలురూపములు తాను పూని నన్ను బాధించి వేడ్కజూచెను।
పలుమారు నన్నే నే చేయు పుణ్యపాపము హరిచెంత గాని ఏమందు॥
చ॥ భూమిని బుట్టగ లేను భూయో భూయో హరిని నమ్మినాను।
తామసమును తాళలేను వర త్యాగరాజాప్తా మదిలో॥

351) ఎన్నగ మనసునకు రాని పన్నగశాయి - నీలాంబరి ఆది తాళామ్
ప॥ ఎన్నగ మనసునకు రాని పన్నగశాయి (నీ) సొగసు।పన్నుగ గనుగొనని కన్నులేలే కష్టిమిన్న లేలే॥
చ॥ మోహముతో నీలవారి వాహకాంతిని గేరిన।శ్రీహరిని గట్టుకొనని దేహమేలే దేహమేలే॥
చ॥ సరసిజ మల్లె తులసి విరువాజి పారిజాతపు।విరులచే పూజించిన కరములేలే యీ కాపురములేలే॥
చ॥ మాలిమిని త్యాగరాజు నేలిన రామమూర్తిని।లాలించి పొగడని నాలికేలే నాలికేలే సూత్రమాలికేలే॥

352) ఏటి జన్మ మిది హా ఓ రామ వరాళి చాపు తాళమ్
ప॥ ఏటి జన్మ మిది హా ఓ రామ॥
అప॥ ఏటి జన్మమిది ఎందుకు కల్గెను।ఎంతనిసైరింతు హా ఓ రామా॥
చ॥ సాటిలేని మారకోటి లావణ్యుని।మాటిమాటికి జూచి మాటలాడని తన॥
చ॥ సారెకు ముత్యాల హారమురము పాలు-।గారు మోమును గన్నులార జూడని తన॥
చ॥ ఇంగిత మెఱిగిన సంగీతలోలుని।పొంగుచు తనివార కౌగలించని తన॥
చ॥ సాగరశాయనుని త్యాగరాజనుతుని।వేగమె చూడక వేగేని హృదయము॥

353) ఎంతనుచు వర్ణింతునే యీ-ఇందిరారమణుని సౌరాష్ట్ర చాపు తాళమ్
ప॥ ఎంతనుచు వర్ణింతునే యీ-ఇందిరారమణుని నే॥
అప॥ సంతతమునమ్ము సజ్జనులయా-సంతతీర్చు వసంతకుమారు॥
చ॥ మెరగు బంగరుచేల మిరవొంద మరియునూ-।పురములు ఘల్లనగ భక్తులగని।
కరుణామృతము చల్లగ యోగుల దహరములు।ఝల్లన వేంచేసిన॥
చ॥ తిలకము చెలగగ జలజాక్షుడిలకుక-।దలు తీవి వినిపింపగ తుంబురు నార-।
దులు కని నుతుయింపగ సురలు సుమ-।ముల వాన గురియింపగ వేంచేసిన॥
చ॥ ఘన నీలమును గేరు తనువుపై బునుగు చం-।దనము పరిమళింపగ బాగు ఉర-।
మున ముక్తామణులాడగ త్యాగరాజు।గని చేలా గియ్యగ వేంచేసిన॥

354) ఏ నాటి నోమొ ఫలమొ భైరవి ఆది తాళమ్
ప॥ ఏ నాటి నోమొ ఫలమొ ఏ దానబలమొ ॥ఏ॥
అప॥ శ్రీనాథ బ్రహ్మకైనను నీదు సేవ దొరకునా తనకు గలుగుట ॥కే॥
చ॥ నేను కోరిన కోర్కె లెల్లను నేడు తనకు నెరవేరెను।
భానువంశతిలక నా పాలి భాగ్యమా సజ్జన యోగ్యమా తన ॥కే॥

చ॥ నీదు దాపు నీదు ప్రాపు దొరికెను। నిజముగా నే నీ సొమ్మైతిని।
ఆదిదేవ ప్రాణనాథ నా-। దంకమందు నుంచి పూజింప॥
చ॥ సుందరేశ సుగుణ బృంద దశరథ। నందనారవిందనయన పావన।
అందగాడ త్యాగరాజనుత సుఖ-। మనుభవింప దొరికె గాన దనకిక॥

355) నన్ను బ్రోవకును విడువను శంకరాభరణం త్రిపుట తాళమ్

ప॥ నన్ను బ్రోవకును విడువనురా రామ॥
చ॥ కాసును వెదుకగ గన్న రత్నము రీతి। దోసము తొలగింప దొరికితివి కాని॥
చ॥ అంబలి దినువేళ అమృతమిచ్చిన రీతి। తుంబురుసన్నుత దొరికితివి కాని॥
చ॥ చెయ్యవలసిన వేళ తెప్పదొరకురీతి। అయ్యా నా పాలిటి కమరితి గాని॥
చ॥ ఆడబోయిన తీర్థ మెదురైన రీతి। ఈడు జోడు లేని ఇష్టుడ వైతి॥
చ॥ సిగ్గుపోవువేళ చీర లబ్బిన రీతి। నొగ్గి మా యింటికి వచ్చితివి గాని॥
చ॥ ఆగమనిగమ చయార్థము నీవని। త్యాగరాజనుత తలచియున్నాను॥

356) అడుగు వరముల నిచ్చేను ఆరభి చాపు తాళమ్

ప॥ అడుగు వరముల నిచ్చేను॥
అప॥ అడుగడుగుకు నిన్నే దలచుచున్నాను। అద్భుతమైన భక్తికి సొక్కినాను॥
చ॥ ధనకనకములు ఎన్నైన నీకు। దారాపుత్రులు సొగసైన ఇండ్ల।
చనువున నొసగుదు సంశయమేల। తనువు చిక్కగనేల దానవబాల॥
చ॥ అక్రమదనుజుల గొట్టి నీ యాపదలకు తలమెట్టి। విక్రమమున బహు విఖ్యాతిగా విధి।
శక్రాదుల పట్టములొసగేను॥
చ॥ వాజిగజాందోళికములు నీకు। వరమైన మణి భూషణములు।
రాజిగ నొసగక రవ తాళలేను। వర త్యాగ రాజాప్తుడ నేను॥

357) తనలోనే ధ్యానించి తన్మయమే దేవగాంధారి ఆది తాళమ్

ప॥ తనలోనే ధ్యానించి తన్మయమే గావలెరా॥
అప॥ తన గుహలో తానుండే తావును తెలియగవలెరా॥
చ॥ నీ మర్మ మాక్షణమే నిశ్చయమై తెలుసునురా॥
చ॥ ఎనను మాయావేళ ఏ వంకో తెలియదురా॥
చ॥ తొలి కర్మమే బలము తోయకూడదు విధికి॥
చ॥ ప్రకృతి స్వభావములు ప్రజ్వలించుచు నుండు॥
చ॥ లక్ష్యము చేయరు మదిలో లక్షాంతరములకైనా॥
చ॥ మ్రింగిన కళ్ళను రుచుల మేలు గనేవారెవరు॥
చ॥ భూతము లైదును నీవు పొరల చేయుచున్నావు॥
చ॥ నిరవధి శయ్యపై నీవు నిత్యానందమున నున్నావు॥
చ॥ శ్రీ త్యాగరాజును చేపట్టి రక్షించేవు॥

358) ఓ రామ రామ సర్వోన్నత నాగగాంధారి చాపు తాళమ్

ప॥ ఓ రామ రామ సర్వోన్నత నీకిపు-। డోరవంచన ఏలరా ఘృణాకార॥
చ॥ వేదశిరము లెల్ల నాదరణతో నీ-। పే దైవమని నమ్మగ నమ్మితి॥
చ॥ పెద్దలైన వారివద్దనే సత్యము। కద్దని నమ్మితిని సమ్మతిని॥

చ॥ బంధురత్నమా దయాసింధు వీవని సత్య-। సంధుడ నను కొంటిని రమ్మంటిని ॥
చ॥ భరతుచర్య సహచరునితో నిండార । కరగుచు బలికితివే గాచితివే ॥
చ॥ సతి మాటలు సదా కపిజుచేవిని స-। మ్మతిని గౌగలించిన శుభానన ॥
చ॥ ముని భక్తకోటులు గొనియాడ నీవు । వారల బ్రోచినదిలేదా మరియాద ॥
చ॥ ఈ జగతిని త్యాగరాజుని బ్రోచుట-। కీజాలమిక తాళను నీవేళను ॥

359) శ్రీరామ జయరామ శృంగార రామ మధ్యమావతి ఆది తాళమ్

ప॥ శ్రీరామ జయరామ శృంగార రామ ॥
చ॥ గారవమున బ్రోవు కరుణాసముద్ర ॥
చ॥ నాలోని జాలి నీకేల తోచదురా ॥
చ॥ మనసిచ్చి నాతోను మాటాడే దెపుడు ॥
చ॥ తాళ నీవేళ నిక జాల మా రామా ॥
చ॥ బలిమిని తలచితే చలమా ఓ రామా ॥
చ॥ ఈ సౌఖ్యమీ భాగ్య మెందైన గలదా ॥
చ॥ జపమేమొ తపమేమొ అపరాధమేమొ ॥
చ॥ పంకజనయన నా కుంకుమ నీవే ॥
చ॥ అవనిజాధిప నాసొగ సెవరిదే రామ ॥
చ॥ నీవు నిముషములేని భావుక మేలె ॥
చ॥ తోషింప కెన్నాళ్ళు తోచునే రామ ॥
చ॥ ఎల్ల సౌఖ్యములు మనసొల్లదే రామ ॥
చ॥ పాయగా మేను సగమాయనో రామ ॥
చ॥ ఈ యంచ మీ చంద మెందైన గలదా ॥
చ॥ కూర్చు వెతలార్చు కడతేర్చవే రామ ॥
చ॥ మిక్కిలి మ్రొక్కి చేజిక్కితి రామ ॥
చ॥ రాజిల్లు శ్రీ త్యాగరాజాది వినుత ॥

360) వద్దనుండేదే బహుమేలు వారిజా వరాళి చాపు తాళమ్

ప॥ వద్దనుండేదే బహుమేలు వారిజాక్షా నా- ॥
అప॥ అద్దంపు మోముగల రంగ అనుపమ మోహనాంగ ॥
చ॥ బంగారుపూల బూజింతు బాగుగ నిన్ను సేవింతు । శృంగారించి కౌగలింతు చిరకాల మారాధింతు ॥
చ॥ ముంగలనే నటియింతు ముద్దుమాటల దేలింతు । సంగీతము వినిపింతు సారెకునే సంతోషింతు ॥
చ। సత్తమాత్రమా నీ యందె చిత్తముగాని పోదెందు । తత్తరము దీర్చుకొందు త్యాగరాజసులభు డందు ॥

361) ఆనంద మానంద మాయెను భైరవి ఆది తాళమ్

ప॥ ఆనంద మానంద మాయెను బ్రహ్మానంద-నిత్యానంద సదానంద పర ॥మా॥
చ॥ శ్రీరామ నే ధన్యుడనైతిని ఆనంద । నీరధిలో నీదనైతినిరామ । సారెకు నీవాడనని పేరు గాంచితి ॥
చ॥ ఆనాటి మొదలు నిన్ను వేడితి దుష్ట-। మానవుల చెలిమి వీడితి నా-।
మానమె నీకు భారమనుచు తలచితి ॥
చ॥ పాపములకు భయమందితి హృత్తాపములెల్ల ।
చల్లచేసితి రామ నీపాద మురమున నుంచి ధ్యానించగ ॥

******************************************************************************************

చ|| కలికి యాసలు రోసినాడను ఈ। కలికి బ్రతుకు నామసారము ఇట్లు। పలికి పలికి తొలగిపాయ విచారము ||
చ|| ఇలలో సుఖము లేమాయెను అంటే। కలగన్న భాగ్యపు చందమాయె నిన్ను।
కొలిచి ధ్యానించి తెలిసికొంటి నీ మాయను ||
చ|| నీ యందము కని సొక్కితి నెడ-। బాయని ప్రేమచేత చిక్కితి నా। ప్రాయములెల్ల నీ పాలుచేసి మ్రొక్కితి ||
చ|| నలువకైనను ఇంద్రునికైనను చంద్ర-। కళను ధరించు వానికైనను రామ।
తలచినదెల్ల చెప్ప తరమా నోటికి రాదు ||
చ|| రాజస గుణమును మానితి రామ। నీజపమును మదిబూనితి త్యాగ-। రాజు చేసినపుణ్య రాశియని యెంచితి ||

362) అందుండకనే వేగ వచ్చెదనని పంతువరాళి త్రిపుట తాళమ్
ప|| అందుండకనే వేగ వచ్చెదనని నాపై ఆనపెట్టిపోరా ||
అప|| మద్దరధర నీ వాప్తులతో గూడి మరచితే ఏమి సేతునే రామ ||
చ|| కనవలెనను వేళ లేకుంటే కన్నీరు కాలువగా బారునే।
ఇనకులాధిప నీవురాను తామసమైతే ఇల్లు వాకిలయ్యేనే ఓ రాఘవ ||
చ|| నిరుపమానందశయ్య పై లేకుంటే నిముషము యుగమౌనే।
పరమాత్మ నినుగానక భ్రమసినవేళ పరులు నవ్వుటకౌనె ఓ రాఘవ ||
చ|| పరమభక్తియు నా ప్రాయము దనుజుల పాలుగా బోనౌనే।
వరద శ్రీ త్యాగరాజార్చిత పదయుగ వారిధి ముందరనే ఓ రాఘవ ||

363) నన్ను విడిచి కదలకురా రీతిగౌళ చాపు తాళమ్
ప|| నన్ను విడిచి కదలకురా రామయ్య। నిన్ను బాసి అరనిముష మోర్వనురా ||
చ|| అబ్ధిలో మునిగి శ్వాసమును బట్టి। ఆణిముత్యము గన్నట్లాయె శ్రీరమణ ||
చ|| తరముగాని ఎండవేళ కల్ప-। తరునీడ దొరికినట్లాయె నీవేళ ||
చ|| వసుధను ఖననముచేయు ధన-। భాండ మబ్బిన రీతి గనుగొంటి డాసి ||
చ|| బాగుగ నన్నేలుకోరా అల్ల-। త్యాగ రాజనుత తనువు నీవేరా ||

364) ఏమని వేగింతునే శ్రీరామ హుసేని ఆది తాళమ్
ప|| ఏమని వేగింతునే శ్రీరామ రామ ||
అప|| ఏమని వేగింతు నెంతని సైరింతు। నా ముద్దు దేవుడు నను బాసె నయ్యోయో ||
చ|| పాలించి లాలించి పలుమారు కౌగలించి। తేలించినను పరదేశి చేయతోచెనే ||
చ|| ఆడిన ముచ్చట నా దంతరంగము నిండ। ఈడులేదని యుంటి నిందాక సరివారిలో ||
చ|| ఎడబాయక త్యాగరాజు నేలు శ్రీహరి తొల్లి। బడలికలార్చి నా చెయి పట్టినది తలచుచు ||

365) ఎంత పాపినైతి నేమిసేయుదును గౌళిపంతు చాపు తాళమ్
ప|| ఎంత పాపినైతి నేమిసేయుదును హా। ఏలాగు తాళుదునే ఓ రామ ||
అప|| అంత దుఃఖములను దీర్చు హరిని జూచి। ఎంతవారైనను పాయ సహింతురే ||
చ|| మచ్చికతో దాను ముచ్చటలాడి మోస-। పుచ్చి యేచ మది వచ్చెనే కట కటా ||
చ|| ఆసమించి ఆయాసపడను విధి-। వ్రాసెనా నా ముద్దు వెన్నుని గాననే ||
చ|| సేవచేయుటే జీవనమని యుంటి। దైవమా నాపాలి భాగ్యమిట్లాయెనే ||
చ|| రాజిల్లు శ్రీ త్యాగరాజు తా పొంగుచు। పూజించు శ్రీరఘురాజిందు లేనందు ||

366) చెలిమిని జలజాక్షుగంటే చెప్ప యదుకులకాంభోజి ఆది తాలమ్
ప|| చెలిమిని జలజాక్షుగంటే చెప్పరయ్యా మీరు ||

అప|| పలుమారు మ్రొక్కెదను దయతో పలుకరయ్యా ఎంతో ||
చ|| శరచాపము కరమున నిడి మెరయునయ్యా ఎంతో | కరుణారసమున నిండిన కన్నులయ్యా ||
చ|| చూడ చూడ మనసు కరగె సుముఖుడయ్యా భక్తుల | జాడ తెలిసి మాటలాడే జాణుడయ్యా ||
చ|| శృంగారిని బాసి మేను చిక్కెనయ్యా హరి | చెంగట మున్నే నామది చిక్కెనయ్యా హరి ||
చ|| నాలోని జాలి బల్క జాలనయ్యా హరి | మీలో మీరే తెలిసి మర్మమీయరయ్యా హరి ||
చ|| త్యాగరాజ సఖుడని తలతునయ్యా మీరు | బాగుగ నాయంగలార్పు బాపరయ్యా ||

367) పాహి కల్యాణరామ పావన -కాపీ ఆది తాళమ్

ప|| పాహి కల్యాణరామ పావనగుణధామ ||
చ|| నా జీవాధారము నా శుభాకారము ||
చ|| నా నోముఫలము నా మేనుగుణము ||
చ|| నా వంశధనము నా దైదోతనము ||
చ|| నా చిత్తానందము నా సుఖకందము ||
చ|| నా సంతోషము నా ముద్దువేషము ||
చ|| నా మనోహరము నాదు శృంగారము ||
చ|| నా పాలిభాగ్యము నాదు వైరాగ్యము ||
చ|| నాదు జీవనము నాదుయౌవనము ||
చ|| ఆగమసారము అసుర దూరము ||
చ|| ముల్లోకాధారము ముత్యాలహారము ||
చ|| దేవాది దైవము దుర్జనాభావము ||
చ|| పరమైన బ్రహ్మము పాపేభసింహము ||
చ|| ఇది నిర్వికల్పము ఈశ్వర జన్మము ||
చ|| ఇది సర్వోన్నతము ఇది మాయాతీతము ||
చ|| సాగర గుప్తము త్యాగరాజాప్తము ||

368) రార మా ఇంటిదాకారఘు వీరా అసావేరి దేశాది తాళమ్

ప|| రార మా ఇంటిదాకారఘు వీరా | సుకుమారా మ్రొక్కేరా ||
అప|| రారా దశరథకుమారా నన్నేలు- | కోరా తాళలేరా ||
చ|| కోరిన కోర్కెలు కొనసాగకయే | నీరజనయన నీదారిని గని వే- |
సారితిగాని సాధుజనావన | సారివెడలి సామినేడైన ||
చ|| ప్రొద్దునలేచి పుణ్యముతోటి | బుద్ధులు చెప్పి బ్రోతువుగాని |
ముద్దుగాను నీమోమును జూచుచు | వద్ద నిలిచి వారము పూజించేను ||
చ|| దిక్కునీవనుచు దెలసినన్నుబ్రోవ | గ్రక్కునరావు కరుణను నీచే- |
జిక్కియున్న దెల్ల మరతురా ఇక శ్రీ- | త్యాగ రాజుని భాగ్యమా ||

369) కమల భవుడు వెడలెకను కల్యాణి చాపు తాళమ్

ప|| కమల భవుడు వెడలెకనుగొనరే ||
అప|| విమల హృదయమున విష్ణుని దలచుచు ||
చ|| దండము బట్టి కమండలువు బూని- | కొండాడుచును కోదండపాణిని జూడ ||
చ|| సారెకు హరినామసారము గ్రోలుచు | ధీరుడు నీరధి తీరమునకునేడు ||

చ॥ ఆజాను బాహుడు అమరేంద్ర వినుతుడు । రాజీవాక్షుని త్యాగరాజనుతుని జూడ ॥

370) దొరకునాయని సురల దొర తోడి రూపక తాళమ్

ప॥ దొరకునాయని సురల దొరవెడలెనుకనరే ॥

అప॥ కరకుబంగరువలువగట్టి సొమ్ములు పెట్టి । హరిసేవ కనులార అంతరంగమునను కన ॥

చ॥ ఘనమైన హరినామ గానమొనరించుచు । చనవునను వారిసేవ సల్పనెవ్వరికైన ॥

చ॥ నేడు తననోముఫల మీడేరె ననిహరిని । పాడుచును మనసార వేడుచును సేవింప ॥

చ॥ రాజముఖుడవని జారమణితో జెలగంగ । పూజించు శ్రీత్యాగరాజసన్నుతునిగన ॥

371) చల్లరే శ్రీరామచంద్రునిపైన పూల ఆహిరి చాపు తాళమ్

ప॥ చల్లరే శ్రీరామచంద్రునిపైన పూల ॥

చ॥ సొంపైన మనసుతో నింపైన బంగారు । గంపలతో మంచి చంపకములను ॥

చ॥ పామరములు మాని నేమముతోడ । మామనోహరునిపైన తామరపూల ॥

చ॥ ఈజగతిని దేవ పూజార్హమౌ పూల । రాజిల్లుమేలైన జాజిసుమముల (దెచ్చి ) ॥

చ॥ అమితపరాక్రమ ద్యుమణికులార్ణవ । విమలచంద్రునిపై హృత్కుముదసుమముల ॥

చ॥ ఎన్నరాని జనన మరణములు లేకుండ । మనసార త్యాగరాజనుతునిపై ॥

372) వరమైన నేత్రోత్సవమును గను ఫరజు చాపు తాళమ్

ప॥ వరమైన నేత్రోత్సవమును గనుగొన । తరణి వెడలె చూడరే ॥

అప॥ ధరను విధీంద్రులు కరచామరముల నిరుగడలను మెరయ ।
నిరతముగను గగనమున సురలచేతి విరులవాన కురియ ॥

చ॥ పరమ భాగవతచయములు బాగుగ హరినామము సేయ ।
దురమున ప్రహ్లాదుడు కనికరమున హరియని తలపోయ॥

చ॥ వారిధిరాజు నారదసనకాదులు సారెకు నుతియింపగ ।
వారము శ్రీత్యాగరాజు వరదుడల్ల వారలగని బ్రోవ ॥

373) జయమంగళం నిత్య శుభమంగళం మోహన ఝంపె తాళమ్

ప॥ జయమంగళం నిత్య శుభమంగళం ॥

చ॥ మంగళం మంగళం మారామచంద్రునకు । మంగళం మంగళం మాధవునకు ॥

చ॥ నిజదాసపాలునకు నిత్యస్వరూపునకు । అజరుద్ర వినుతునకు నగధరునకు ॥

చ॥ నిత్యమై సత్యమై నిర్మలంబైన యా- । దిత్యకుల తిలకునకు ధీరునకును ॥

చ॥ రాజాధిరాజునకు రవికోటితేజునకు । త్యాగరాజనుతునకు రామరత్నమునకు ॥

374) శృంగారించుకొని వెడలిరి - సురటి ఆది తాళమ్

ప॥ శృంగారించుకొని వెడలిరి శ్రీకృష్ణునితోను ॥

అప॥ అంగరంగ వైభోగముతో గోపాంగనామణులు ఎంతో సొగసుగ ॥

చ॥ నవ్వుచు కులుకుచు నొకతె కొప్పున । పువ్వులు ముడుచుచు నొకతె ।
దువ్వుచు కురులను నొకతె కృష్ణుని । రవ్వ జేయుచును యొకతె వేడ్కగ ॥

చ॥ మగడు వీడనుచు నొకతె రవికె । బిగువును జేర్చుచు నొకతె ।
తగును తన కనుచు నొకతె పాద- । యుగముల నొత్తుచు యొకతె వేడ్కగ ॥

చ॥ సొక్కుచు సోలుచు నొకతె కృష్ణుని । గ్రక్కున ముద్దిడు నొకతె ।
పక్కకు రమ్మనుచొకతె, మడుపుల । నక్కర నొసగుచు నొకతె వేడ్కగ ॥

చ|| పరిమళము లందుచు నొకతె శ్రీ-|హరిహరి యనుచును నొకతె|
యురమున జేర్చుచు నొకతె పయ్యెద|జరిపి వేడుకొను చొకతె వేడ్కగ||
చ|| సారసాక్ష యనుచు నొకతె కను-|సైగను బిలుచుచు నొకతె|
రారా యనుచును నొకతె త్యాగ-|రాజ సఖుడనుచు నొకతె వేడ్కగ||

375) చూడరే చెలులార యమునాదేవి పంతువరాళి చాపు తాళమ్

ప|| చూడరే చెలులార యమునాదేవి|సొగసెల్ల సంతోషమున||
చ|| ఎర్రని పంకేరుహములే అందు|ఇంపైన భృంగనాదములే||
చ|| ఇసుక తిన్నెలు ఎంత తెలుపే మేను|ఇంద్ర నీలమువంటి నలుపే||
చ|| మెటికలు వజ్రంపు శిలలే అందు|కుటిలమైన చిన్న అలలే||
చ|| హంసల రవళిచే చాలదేవి|యదిగో చెలంగె నీవేళ||
చ|| పొలతులార పొదరిండ్లే తేనె-|లొలుకు ఖర్జూరపు పండ్లే||
చ|| ఫలములచే ద్రాక్షలత లే అందు|పచ్చని చిలుకల జత లే||
చ|| వింత వింత విరులవానే మది-|కెంతెంతో మరులయ్యేనే||
చ|| కోకిలములు మ్రోసెనే మరుడు|కుసుమశరంబు లేసెనే||
చ|| చల్లని మలయ మారుతమే కృష్ణ-|స్వామిని గూడేది సతమే||

376) ఆడవారమెల్ల గూడి మనమాడు యదుకులకాంభోజి చాపు తాళమ్

ప|| ఆడవారమెల్ల గూడి మన-మాడుదాము హరిని వేడి||
చ|| కృష్ణుడు చూడగమనము జల-క్రీడసలుప మంచిదినము||
చ|| కమలనేత్రుని బాసి సుఖమా ఓడగట్టుచేర్చ మనతరమా||
చ|| రాకుమారుడు వీడు నవరత్న-సొమ్ములు బెట్టినాడు||
చ|| పసిబిడ్డగాదటమ్మా వీడు భయపడునో తెలియదమ్మా||
చ|| తల్లితో చాడిపలుకుదురే మన-తలలు వంచదూరుదు రే||
చ|| మాటకు చోటౌనుగాని మన-యాటలు తెలియకబోని||
చ|| యువతులార మీలోనే మీరు యోచింప ప్రొద్దుపొయ్యేని||
చ|| చాలుచాలిటు రారమ్మ ఓడ సలిలమున త్రోయరమ్మ||
చ|| త్యాగరాజాప్తుడు వీడు వనితల మాటలు వినలేడు||

377) ఏమని నెరనమ్ముకొందుము కృష్ణ సౌరాష్ట్ర చాపు తాళమ్

ప|| ఏమని నెరనమ్ముకొందుము కృష్ణ ఎందుకింత వాదు||
చ|| జలకమాడు వేళ వలువలుదాచిమ-మ్మలయింపగ లేదా||
చ|| ముదితలు రమ్మని తిలకములిడి పంట-మోవినొక్క లేదా||
చ|| మును నీవు వెన్నారగించి తరుణుల మోమున పూసిపోలేదా||
చ|| వదినెగారి చందమునవచ్చి పావడ వదలించి పోలేదా||
చ|| దొరికితివని చాడిచెప్పబోతే తల్లి యురమున నుండలేదా||
చ|| కామించి యజ్ఞపత్నులు వేడగ వేణుగాన మొనర్ప లేదా||
చ|| ఆనాడు పొంగలి నీకిడి కొన్నాళ్ళు వాననుండలేదా||
చ|| ధరను త్యాగరాజవినుతుని పలుకులు తప్పిపోవనలేదా||

378) ఏమేమొ తెలియక బలికేరు చెలులార సౌరాష్ట్ర చాపు తాళమ్

ప॥ ఏమేమొ తెలియక బలికేరు చెలులార నామిద దయలేక ॥
చ॥ మును మందరగిరి మునుగ కూర్మమై వీపున తాల్చగ లేదా ॥
చ॥ కరిరాజు మకరిచే గాసిచెందగ నేను కరుణ జూడలేదా ॥
చ॥ వెరువకనీట జొచ్చిన సోమకునిగొట్టి వేదము తేలేదా ॥
చ॥ కాళిందిలోని కాళీయుని మదంబును కాలణచలేదా ॥
చ॥ మకరము గొంపోయిన గురుపుత్రుని మరిదెచ్చి యొసగలేదా ॥
చ॥ త్యాగరాజునకు సఖుడైన నాదు ప్రతాపము వినలేదా ॥

379) ఓడను జరిపే ముచ్చట గనరే సారంగ ఆది తాళమ్

ప॥ ఓడను జరిపే ముచ్చట గనరే వనితలార నేడు ॥
అప॥ ఆడవారు యమునకాడ కృష్ణుని। గూడి ఆడుచు నందరు చూడగ ॥
చ॥ కొందరు హరి కీర్తనములు పాడ। కొంద రానందమున ముద్దులాడ।
కొందరు యమునా దేవిని వేడ। కొందరి ముత్యపు సరులసియాడ ॥
చ॥ కొందరు తడవడ పాలిండ్లు కదల। కొందరి బంగరు వల్వలు సడల।
కొందరి కుటిలాలకములు మెదల। కొందరు బలుకుచు కృష్ణుని కథల ॥
చ॥ కొందరు త్యాగరాజ సఖుడే యనగ। కొందరి కస్తూరి బొట్టు కరుగగ।
కొందరి కొప్పుల విరులెల్ల జారగ। కొందరి కంకణములు ఘల్లనగ ॥

380) తనయందే ప్రేమయనుచు విరిబోణులు భైరవి చాపు తాళమ్

ప॥ తనయందే ప్రేమయనుచు విరిబోణులు తల తెలియక నాడేరు ॥
అప॥ అనయము మోహము మీరగ కృష్ణుడు। నందరి కన్ని రూపము లెత్తి యాడగ ॥
చ॥ కొందరి బంగారు కొంగులు బట్ట। కొందరి పదములు బాగుగ నెట్ట।
కొందరి సొగసును కనులార జూడ। కొందరి మనసు దెలిసి మాటలాడ ॥
చ॥ కొందరి యంకమునను పవ్వళింప। కొందరిపెదవుల పలుకెంపులుంచ।
కొందరి తనువుల కరలీలసేయ। కొందరి వెనుక నిల్చి జడవేయ ॥
చ॥ కొందరి నుదుట కస్తూరి బొట్టు బెట్ట। కొందరి తళుకు చెక్కుల ముద్దుబెట్ట।
కొందరి పాలిండ్ల పన్నీరు జిల్క। కొందరితో త్యాగరాజనుతుడు పల్క ॥

381) ఏ నోము నోచితిమో చెలుల పున్నాగవరాళి రూపక తాళమ్

ప॥ ఏ నోము నోచితిమో చెలుల-మేదాన మొసగితిమో ॥
అప॥ శ్రీనాథు కొలువమరె చెలుల చెక్కిళ్ళు నొక్కుచును। మానకమో వానుచు చంద్రానను హృదయమునునుంచ ॥
చ॥ స్త్రీరత్నములు మనము చెలులు, శ్రీమించు యౌవనము। వారిజలోచనుడు చెలుల పాలాయెగద వమ్మ।
కోరిక లీడేరను యదు వీరుని కనులార జూడ ॥
చ॥ బంగారు సొమ్ములను చెలులు బాగుగ బెట్టుకొని। శృంగారాంబరములను చెలులు చెలువొంద గట్టుకొని।
సంగతిగా నంగములు శుభాంగుని కొసగంగ మన ॥
చ॥ పొంగారు యీ నదిలో చెలులు పొందుగా గుమిగూడి। మంగళాకారునితో చెలులు మనసార గూడితిమి।
రంగపతి యుప్పొంగుచు మన చెంగటను చెలగంగ మన ॥
చ॥ వాగీశాద్యమరులకు చెలుల, వర్ణింప తరమౌనే। త్యాగరాజాప్తునితో చెలులు, భోగములందుచును।
బాగుగ తమిరేగను నయ రాగము లీలాగు బాడ ॥

382) చాలు చాలు నీ యుక్తులు నడవదు సావేరి చాపు తాళామ్

ప॥ చాలు చాలు నీ యుక్తులు నడవదు సారసాక్ష కృష్ణా॥
అప॥ శులధరాధులకరుదైన మముగూడి।సుఖములనుభవింపవే శ్రీకృష్ణా॥
చ॥ అధర రదనముల గని సొక్కుచు మేము ఆసించి వచ్చితిమి।
బుధ రక్షక శల్యసారధ్య మొనరించి బొంకే దెరుగమైతిమి శ్రీకృష్ణా॥
చ॥ కండచక్కెరవంటి పలుకులు విని మేము కామించి వచ్చితిమి।
ఉండి ఉండి బాలుని గిల్లి మరితొట్లనూచే దెరుగమైతిమి శ్రీకృష్ణా॥
చ॥ త్యాగరాజనుతుడని అతిప్రేమచే తరుణులు వచ్చితిమి।
భోగీశయన మామాటలు మీరకు బుద్ధిశాలి వౌదువు శ్రీకృష్ణా॥

383) చూతామురారే యీ వేడ్కను సుదతులారనేడు కాపీ చాపు తాళమ్

ప॥ చూతామురారే యీ వేడ్కను సుదతులారనేడు॥
అప॥ పురుహూతాదుల కరుదైన యోడలో।ఉవిదలెల్లహరిని గూడి యాడెదరు॥
చ॥ ఒకరి కొకరు గంధము నలదేరు। ఒకరి కొకరు తిలకము దిద్దేరు।
ఒకరి కొకరు వీడెము లొసగేరు। ఒకరి కొకరు హారము వేసెదరు॥
చ॥ ఒకరి కొకరు వలువలు గట్టేరు। ఒకరి కొకరు రవికెలు దొడిగేరు।
ఒకరి నొకరు కౌగిట గూర్చేరు। ఒకరి కొకరు తమలో సొక్కేరు॥
చ॥ ఒకరి కొకరు పాటలు పాడేరు। ఒకరి నొకరు సరసము లాడేరు।
ఒకరి నొకరు హరియని చూచేరు। ఒకరి నొకరు కానక భ్రమసేరు॥

384) ఎవరు మనకు సమానమిలలో దేవగాంధారి ఆది తాళమ్

ప॥ ఎవరు మనకు సమానమిలలో నింతులార నేడు॥
అప॥ అవని హరిహర బ్రహ్మాదిసురలు, ఆసచే మోసపోయిరి గనుక॥
చ॥ నలువ తనయపై మోహము చెంది నాడే తగిలిపోయె ముద్దు-।
లొలుకు శ్రీహరి వలచుచు బృందాలోలుడై పోయె।
చిలుక భూషణుడు దారుకావనపు చెలుల పాలాయె గో-।
కులమున త్యాగరాజ నుతుడు మనవలలో తగిలిపోయె॥

385) ఉన్న తావున నుండనియ్యదు వాన ఘంటా చాపు తాళమ్

ప॥ ఉన్న తావున నుండనియ్యదు వాన ఉరుములైతే వెనక తియ్యదు॥
చ॥ సుడిగాలి యోడజుట్టి వడిగా వానలైతే గొట్టి॥
చ॥ ఓడలో రంధ్రము గలిగె, యీవని తల కెవ్వరు సలిగె॥
చ॥ కనుల కెందు గానరాదు గతికాళింది మనకిక మీదు॥
చ॥ మతిపోవు దారి జనిరమ్మా అపుడె మదమింత వలదంటినమ్మా॥
చ॥ మన మొక్కచో గూడరాదు ప్రళయమన నిదిగా వేరులేదు॥
చ॥ రాజ వదినలు రారమ్మా త్యాగరాజ సఖుని జూడరమ్మ॥

386) అల్ల కల్లోల మాయెనమ్మ యమునా సౌరాష్ట్ర ఆది తాళమ్

ప॥ అల్ల కల్లోల మాయెనమ్మ యమునాదేవి మా యార్తులెల్లను దీర్చవమ్మ॥
అప॥ మొల్లలచే బూజించి మ్రొక్కేము బ్రోవువమ్మ॥
చ॥ మారు బారికి తాళలేక ఈ రాజకుమారుని దెచ్చితినిందాక।
తారుమారాయె బ్రతుకు, తత్తళించేదెందాక॥

*****************************************************************************************************

చ॥ గాలివానలు నిండారాయె మా పనులెల్ల గేలిసేయుట కెడమాయె।
మాలిమితో మమ్మేలు మగని యెడబాయనాయె ॥
చ॥ సొమ్ములెల్ల నీకొసగేమమ్మా యమునాదేవి యీ సుముఖుని గట్టు జేర్పవమ్మ।
యెమ్మెకాని బలిమిని యేలదెచ్చితిమమ్మ ॥
చ॥ నళినభవుడు వ్రాసిన వ్రాలు యెట్లయిన గాని నాథుడు బ్రతికియుంటే చాలు।
ప్రళయములయ్యేని ఏ పనులు చేసిన భామలు ॥
చ॥ దేహము లెల్లనొసగేమమ్మ ఓ దేవి కృష్ణ దేవుని గట్టు జేర్పుమమ్మ।
మోహనాంగుని మేము మోసపుచ్చితివమ్మ ॥
చ॥ మే మొక్క టెంచబోతిమమ్మ మా పాలి దేవుడేమో ఎంచు కొన్నాడమ్మ।
రామరో శ్రీత్యాగరాజాప్తుని బాయమమ్మ॥
387) పెరుగుపాలు భుజియించి తనువును ఘంటా ఆది తాళమ్
ప॥ పెరుగుపాలు భుజియించి తనువును బెంచినదెల్ల నిందుకా ॥
అప॥ నిరవధి సుఖదాయక మా వయసు నీటను గలిపేటందుకా ॥
చ॥ అత్తమామలతో నీకై మేమెదు రాడిన దెల్ల ఇందుకా।
సత్తగల్గి ఇకనైనా యుందుమని సంతసిల్లినందుకా ॥
చ॥ ఆసదీర నీ సేవవలయునని యలసిన దెల్ల నిందుకా।
పాసి యుండనేరక పెద్దలచే బాముల చెందినదిందుకా ॥
చ॥ స్నానపానములు సేయు వేళనిను ధ్యానముచేసిన దిందుకా।
మేనులనీ సొమ్ములు సేయుటకై మేమల్లాడినదిందుకా ॥
చ॥ తలిరుబోణులై యమునా నదిలో తల్లడిల్లేదిందుకా।
వలచుచు తొలిజన్మము రామునిచే వరములు బడసిన దిందుకా ॥
చ॥ కోటి జన్మములు తపముచేసి కోరిన దెల్లనిందుకా।
సాటిలేని నీ లీలలు మనసున సైరించి యున్న దిందుకా ॥
చ॥ ఆగమనిగమ పురాణచారుడని అనుసరించినదిందుకా।
త్యాగరాజనుత తారకనామ నీ తత్త్వముదెలసిన దిందుకా ॥
388) కృష్ణా మాకేమిదోవ బలుకీర్తి పున్నాగవరాళి చాపు తాలమ్
ప॥ కృష్ణా మాకేమిదోవ బలుకీర్తిగల్గును దేవదేవ బాల ॥
చ॥ సరిగరవికెలెల్లబోయె వెట్టి। చలికి మేనులోర్వనాయె శ్రీ॥
చ॥ సరివారిలో సిగ్గుపోయె నీరు। జానులపై దాకనాయె బాల ॥
చ॥ సర్వము నేననుకొన్న నీదు। సామర్థ్యము జూపు చిన్న బాల ॥
చ॥ పాయలేనిమమ్ము నీవుయే యు-। పాయమైన దెల్పిబ్రోవు ॥
చ॥ మాతోజేరగ ఇంతబాధ గల్గె। మరతుమ ఇక ప్రాణనాథ బాల ॥
చ॥ ఇందుకనుచు తల్లిసాకెనోలేక। యే పాపుల కండ్లు తాకెనో బాల ॥
చ॥ రాకేందు ముఖదయరాద। త్యాగరాజార్చిత బ్రోవరాదా బాల ॥
389) ఇందుకేమి సేతుమమ్మ కృష్ణు వరాళి చాపు తాళమ్
ప॥ ఇందుకేమి సేతుమమ్మ కృష్ణు డెట్టు మాటలాడెనమ్మ ॥
చ॥ మగువలంటె ఇంతవాదా మాకు మానమే ప్రాణముగాదా ॥

చ॥ గుస గుసలందేమి వచ్చు చెలుల ఉసురుంటే ఊరుపోవచ్చు ॥
చ॥ వనితల కెవరికైన కృష్ణ వంచనగా బలుకతగునా ॥
చ॥ మాటలు సేయు వేళగాదు ఆత్మహత్యగాని వేరెలేదు ॥
చ॥ నగ్నముగానిలువ వశమా కృష్ణనలుగురిలో నీకు యశమా ॥
చ॥ నా మాటలు విని మీరలు చెలులార ననుగట్టు చేర్చ బోనీరు ॥
చ॥ లలనల పాపములేమో యీ, లాగువ్రాతలుండెనేమో ॥
చ॥ వెలకు తీసిన వలపురాదుగాక వెలదులనిక నమ్మరాదు ॥
చ॥ రాజన్య ఇటులెంచవలదు త్యాగరాజ వినుత ప్రేమగలదు ॥

390) వేదవాక్యమని యెంచిరి యీ వెలదు మోహన చాపు తాళమ్

ప॥ వేదవాక్యమని యెంచిరి యీ వెలదులెల్ల సమ్మతించిరి ॥
చ॥ చీరలన్ని వదలించిరి ఎంతో సిగ్గు చేతనందునుంచిరి ॥
చ॥ అందున నిలువకపోయెను మేను లందరికి తడవనాయెను ॥
చ॥ కనుగొందురోయని సరగున పాలిండ్లకరమున మూసితే మరగునా ॥
చ॥ మానములను మూసికొందురో తమ ప్రాణములను గాచుకొందురో ॥
చ॥ చెలులనోరు ఎండనాయెను నీరు చిలుచిలుమని ఎక్కువాయెను ॥
చ॥ వలువ కానకపోయెను సతుల వదనములు స్రుక్కనాయెను ॥
చ॥ కరిగికరిగి యంగలార్చిరి చెలులు కమలాక్షునురమున జేర్చిరి ॥
చ॥ కనుల కాటుగ నీరుకారగాజూచి కాంతుడెంతో ముద్దుగారగ ॥
చ॥ రమణుల మదమెల్ల విరిగెను త్యాగరాజ నుతుని మది కరగెను ॥

391) హరిహరి నీయొక్క దివ్యపాదార పున్నాగవరాళి ఆది తాళమ్

ప॥ హరిహరి నీయొక్క దివ్యపాదారవిందమియ్యరే ॥
అప॥ ధరను గల్గు భోగభాగ్యమెల్లను తథ్యముగాదు సుమీ శ్రీకృష్ణ ॥
చ॥ సనకసనందన శ్రీనారద శుకార్జున ఘనులెల్ల నుతించు ।
వనజనయన బ్రహ్మాది సక్రందను లనయము సేవించు ॥
చ॥ నిను వేదపురాణాగమ శాస్త్రవిద్యలయందు చరించు ।
ఘనసమనీల నిరంజన నిర్గుణ కనికరముగ త్యాగరాజు భావించును ॥

392) ఘుమ ఘుమ ఘుమ యని సౌరాష్ట్ర త్రిపుట తాళమ్

ప॥ ఘుమ ఘుమ ఘుమ యని వాసనలతో ముద్దు గుమ్మలు వెడాలి చూడరే ॥
అప॥ మమతతోన సురతరులెల్ల సుర తరు-।సుమవాసనలు గురియింపగా వేడ్కన ॥
చ॥ నలువంక పగలు వత్తులు తేజరిల్లగ। చెలగు సాంబ్రాణి బొగలుగ్రమ్మగంధ పొ-।
డులు చల్లుచు పయ్యెదల దీయుచు పన్నీ-। రులు జిల్కుచు యదుకుల వీరునితో ॥
చ॥ బంగారు చీరలు రంగైన రవికలు। ఉంగరములు వెలయంగ సొగసున భు-।
జంగశయనుడగు రంగపతిని జూచి। పొంగుచు తనివార కౌగలించుచును ॥

393) మాకులమునకిహపర మొసగిన నీకు సురటి చాపు తాళమ్

ప॥ మాకులమునకిహపర మొసగిన నీకు మంగళం శుభ మంగళం (జయ) ॥
అప॥ మౌనుల బ్రోచిన మదన జనక నీకు మంగళం శుభ మంగళం ॥
చ॥ మదగజగమన మానిత సద్గుణనీకు మంగళం శుభ మంగళం ।

*******************************************************************************************

మదమోహరహిత మంజులరూప మరినీకు మంగళం శుభ మంగళం ॥
చ॥ మనసిజ వైరిమానస సదన నీకు మంగళం శుభ మంగళం ।
మనవిని విని మమ్మేలుకొన్న నీకు మంగళం శుభ మంగళం ॥
చ॥ మా మనసున నెలకొన్న రామ నీకు మంగళం శుభ మంగళం ।
మా మనోహర పాలిత త్యాగరాజ మంగళం శుభ మంగళం ॥

394) ఆతడే ధన్యుడు ఓ మనసా కాపీ చాపు తాళమ్
ప॥ ఆతడే ధన్యుడు ఓ మనసా ॥
చ॥ సతతయాన సుత ధృతమైన । సీతాపతి పాదయుగముల సతతము ధ్యానించు ॥
చ॥ వెనకతీక తనమనసును రంజిల్లగ । ఘనమైన నామకీర్తన పరుడైనట్టి ॥
చ॥ తుంబురువలె తన తంబుర బట్టి ద- । యాంబుధి సన్నిధానమున నటియించు ॥
చ॥ చాయకు సుజనుల బాయక తాను ను- । పాయమునను పొద్దు హాయిగ గడిపిన ॥
చ॥ కరి వరదుని తత్త్వమెరుకను మరిగించి । అరిషడ్వర్గములను ఫరవలేక తిరుగు ॥
చ॥ ఉల్లపుతాపము చల్లజేసి యన్ని । కల్లలనుచు ఎంచి సల్లాపమున నుండు ॥
చ॥ ఆర్తిని మరియు ప్రవృత్తిని తొలగించే । కీర్తి గల్గిన రామమూర్తిని నెరనమ్ము ॥
చ॥ కలుగని నిజ విప్రకులమున జన్మించి । నిలువరమగు ముక్తిఫలమును జేకొన్న ॥
చ॥ కాసువీసముల కోసము యాసతో । వేసము ధరియించి మోసము చెందని ॥
చ॥ కర్మనిష్ఠుడైన ధర్మశీలుడైన । శర్మ రామనామ మర్మము తెలసిన ॥
చ॥ అందముగా నామ మందరు చేసిన । సుందర రాముని యందు లక్ష్యము బెట్టు ॥
చ॥ ఇన్నిపాట్లకు సర్వోన్నతమౌ సుఖ- । మున్న యనుభవించుకొన్నవాడెవడో ॥
చ॥ రాజస జనులతోదా జతగూడక । రాజిల్లు శ్రీత్యాగరాజనుతుని నమ్ము ॥

395) అభిమానము లేదేమి నీ వభినయ అందాళి చాపు తాళమ్
ప॥ అభిమానము లేదేమి నీ వభినయ వచనములాడేదేమి ॥
చ॥ మాలిమించుకైన లేదా తన్ను మాలిన ధర్మముగలదా వన- ।
మాలినాపై దయరాదా పాలు మాలినగుణమిక నైబోదా ॥
చ॥ కలిమియుంటే బెట్టుకోరా కృపకలుగు ననుచు వేడినారా నా- ।
కలువరములు వినిరారా పోకలు నీకు కలదని నే నెరుంగనా ॥
చ॥ రాజ నీవని నమ్మినాను గజరాజన్న వితము విన్నాను రతి- ।
రాజ దాసుల వేడలేను త్యాగరాజు నీవాడనిపేరుకొన్నాను ॥

396) ఇంతకన్న, దెల్ప తరమా జగదీశ్వర సావేరి చాపు తాళమ్
ప॥ ఇంతకన్న, దెల్ప తరమా జగదీశ్వర నే నీకితరమా ॥
చ॥ నీటిలోని రా జీవమురా రామ నినునమ్మి బ్రతుకు జీవమురా ॥
చ॥ నీవేతన కిహపరము రామ నను నమ్మిన కాపురము ॥
చ॥ రజనీశు జూచుకుముదమురీతి రాజిల్లు ననుజూడముదము ॥
చ॥ నీ కరుణే రాజయోగము రామ మాయయె రాజభోగము ॥
చ॥ రాఘవ శుభకరమూర్తే త్యాగరాజు నీవాడని కీర్తే ॥

397) ఇందుకా యీ తనువును బెంచిన ముఖారి చాపు తాళమ్
ప॥ ఇందుకా యీ తనువును బెంచిన ॥దిం॥

*******************************************************************************************

******************************************************************************************************************

చ॥ నీ సేవకులేక నీదు చెంతకురాక। ఆసదాసుడై అటు నిటు తిరిగే ॥టం॥
చ॥ నిరతము నీదృష్టి నేనార్జించక। ఒరుల భామలను ఓర జాపులుచూచే ॥టం॥
చ॥ సారెకు నామ స్మరణ సేయక। ఊరిమాట లెల్ల నూరక వదరే ॥టం॥
చ॥ కరములతో బూజకావింపకడాచి। ధరలోనలేని దుర్దానములకు జాచే ॥టం॥
చ॥ వారము నీ క్షేత్రవరములను జుట్టక। ఘూరికి ముందుగ సారి సారి తిరిగే ॥టం॥
చ॥ నీ వాడను పేరు నిందు వహింపక। నా వాడని యముడు నవ్వుచు బాధించే ॥టం॥
చ॥ రామయ్య శ్రీ త్యాగరాజ వినుత నిన్ను। భావింపక ప్రొద్దు పారగొట్టుకొనే ॥టం॥

398) ఎన్నాళ్ళు నీ దోవ జూతు రామ కాపీ చాపు తాళమ్

ప॥ ఎన్నాళ్ళు నీ దోవ జూతు రామ ఏమని నే ప్రొద్దుతోడు ॥
చ॥ నీకే మనసిచ్చి నేను రామ నేమేనని పెంచినాను ॥
చ॥ ధరను కర్మములను గోరి యుంటి తలచుకొన్నది వేరేదారి ॥
చ॥ అందరివలెనే నీభువిలో బొమ్మ లాటలాడుదుగాని మదిలో ॥
చ॥ రామయ్య నలుగురిలోన నా లో మర్మముల్లు దెలుపవలెనా ॥
చ॥ రసికుల కేసరిపోను వట్టి। తసులకే హాస్యమౌను ॥
చ॥ తొలి భక్తులవద్ద కొలువో రావు। కలుగు ధనములకు సెలవో ॥
చ॥ ఎందుకు ఇంతపారాకు రామ ఇకను తిప్పుల పెట్టబోకు ॥
చ॥ ఎంతని రాల్తు కన్నీరు జాలి ఎవరితో తెలిపితే తీరు ॥
చ॥ తనకే పుట్టిన ఇల్లు నీవు తప్పక నీ కృపచెల్లు ॥
చ॥ ఆసించినదే తప్పా నీ కాబుద్ధి వద్దు మాయప్పా ॥
చ॥ కలిమర్మము తెలియలేని నా వలె దీనుడిలలోను గలడా ॥
చ॥ పలుమారు నిను దూరుకొంటి అ-। ఫలము ననుభవించికొంటి ॥
చ॥ తొలికర్మము రాకబోనా భక్తివెలగుచే దీరకబోనా ॥
చ॥ పూలమ్మి బ్రతికినవారు రామ పుల్లలమ్మ బిల్వరారు ॥
చ॥ ఆచులకన నీకుగాదా రామ ఏచు బుద్ధి విడరాదా ॥
చ॥ ఓ జగదీశ ఖరారే త్యాగరాజు నీవాడని పేరే ॥

399) ఓ రమారమణ రామ రామ కేదారం ఆది తాళమ్

ప॥ ఓ రమారమణ రామ రామ నే-। నోర్వజాల రఘు రామ ॥
చ॥ సారసాక్ష మనసార నమ్మితిని। చేరరానీ యుపచార మాయెగా ॥
చ॥ అంగలార్చ్పగని పొంగుగాని శ్రీ-। రంగని మది కరగంగ లేదుగా ॥
చ॥ చుట్టి చుట్టి నా గుట్టు నంగడిని। బెట్టజేసి చెయి బట్టకుండితి ॥
చ॥ మేటియౌ పలుకు బోటిపతికినే-। నాటి క్రోధమో తోడి వారిలో ॥
చ॥ ధీరుడనుచు నిను గోరుకొన్న నీ-। వారలీవెసన వార్ధి నుండిరా ॥
చ॥ నిన్ను నమ్మినే ఖిన్నుడైతె యా-। పన్ననరులకే మున్న దీతరిని ॥
చ॥ మానరక్షక పురాన సజ్జన ని-। దానుడనుచు నిను దాన మడిగితిని ॥
చ॥ గాన నీకు సరిగానలోల ఇక। గానరారు పెద్దాన బెట్టుదును ॥
చ॥ యోగసిద్ధులకు నేగతో యనుచు। వేగతోచదా త్యాగరాజనుత ॥

400) ఓ రామా ఓ రామా ఓంకార ధామ ఆరభి ఆది తాళమ్

******************************************************************************************************************

******************************************************************************************

ప॥ ఓ రామా ఓ రామా ఓంకార ధామ । ఓ రామా ఓ రామా ఒనరింతుప్రేమ ॥
చ॥ నా మేలు నందరు నవ్వుట కాయా । ఏమని తాళుదు నిక దేవరాయా ॥
చ॥ నన్నే చినందుకు నయమేమి కలిగె । నిన్నే నెరనమ్మితి నీవేనాసలిగె ॥
చ॥ నీకే తగియున్నాను నిజము నా మాట । సాకేతరామా రక్షణసేయ పూట ॥
చ॥ ధరలోన రక్షకర్తలు వేరుదేవ । వెఱచితే వెఱచితే మాకేమిదోవ ॥
చ॥ ఈ జన్మమెందుకు ఎవరు తనకేలా । రాజీవనేత్ర దయరానిదిమేలా ॥
చ॥ హృదయము చలువైతె ముదము నీపాలు । సుదయాళో లేదైతే సుఖము నీవేలు ॥
చ॥ ఆత్మకై యొకటైన ఆసించలేదు పర- । మాత్మ నీకని బల్క మనసేలరాదు ॥
చ॥ నీరైన పాలైన నీకే యనుకొంటి । తీరైన చక్కని దేవ కనుగొంటి ॥
చ॥ నీకాసించితిగాని నిముషము । ఏకమై నన్నేలుకో కుంటె మాన ॥
చ॥ నీకంటె దొరకునా నిరుపమగాత్ర ప- । రాకేల శ్రీత్యాగరాజుని మిత్ర ॥

401) కరుణా జలధే దాశరథే కమనీయానన నాదనామక్రియ ఆది తాళమ్

ప॥ కరుణా జలధే దాశరథే కమనీయానన సుగుణనిధే ॥
అప॥ నీమయమేగానిలను ఏమని నే దూరుదును ॥
చ॥ నిజదాసుల యనుభవమొకటి । నినుదెలియని జనమతమొకటి ॥
చ॥ వలచుచు నామము సేయుదురే । దలచుచు ప్రొద్దు పోగొట్టుదురే ॥
చ॥ సుకృతము లొప్పగింతురే, నీ- । ప్రకృతిని దెలిసేగింతురే ॥
చ॥ మనసారగ బూజింతురే । మాటి మాటికి యోజింతురే ॥
చ॥ నిను కనులను గనకోరుదురే, నవ- । నిధులబ్బిన స్వస్థులు కారే ॥
చ॥ తమలో బొలగుచు నుందురే । తారక రూపుని గందురే ॥
చ॥ నీవన్నిటయని బల్కుదురే । నీవే తావని కులుకుదురే ॥
చ॥ భాగవత ప్రహ్లాదహిత రామ । భావుక త్యాగరాజనుత ॥

402) కువలయదళనయన బ్రోవవే కుంద నాటకురంజి ఆది తాళమ్

ప॥ కువలయదళనయన బ్రోవవే కుందకుట్మల రదన ॥
చ॥ మమతమించి నీదుపైని, మరలుకొన్న నేనెందుబోదు ॥
చ॥ కమనీయాననముదలచి నేగరగి నిల్వజాడవేటి గుణము ॥
చ॥ మనసు దెలసి నీవు నన్ను మఱచి మఱవనట్లున్నావు ॥
చ॥ మహిలో కలిభయమా రాపు । మహిమలేని దైవమానీవు ॥
చ॥ దేవశిరోమణి నీవనుచును । ఏవేళమదిని బాడుచుంటి ।
చ॥ అన్యమతము లెరుగ శ్రీరాజన్య । భజనచేసితి మది కరగ ॥
చ॥ నేను భువిని మాని నీవు ఘృణ- । హీనుడనుచు పేరురాదో యని ॥
చ॥ బుద్ధినొసగి త్యాగరాజుని । వద్ద నిలిచి పూజగొనుము బాగ ॥

403) గత మోహాశ్రితపాలా ద్భుత -శంకరాభరణం రూపక తాళమ్

ప॥ గత మోహాశ్రితపాలా ద్భుతసీతారమణ ॥
చ॥ భవసారసభవ మానసభవనామరవినుత ॥
చ। భవతారాక సవపాలన భవాశరహరణ । వినతాజగమన రాఘవముని పూజిత చరణ ॥
చ॥ శతకోటి చరిత మానస మద ఛేదక దమన ॥

******************************************************************************************

చ|	కరశోభితశర పాపతిమిర భాస్కర సుగుణ ||
చ||	శరజానన కరుణాకర వరవారణశమన ||
చ||	నతమానసహిత కర పాలిత త్యాగరాజ ||

404) జయ జయ సీతారామం జయ సావేరి చాపు తాళమ్

ప||	జయ జయ సీతారామం జయ జయ రఘురాం ||
అప||	జయ జయ కల్యాణ సుందర కారుణ్యరాం ||
చ||	శరణాగత వత్సలా గమసార | పరమ పురుష నమ్మితిని మనసార ||
చ||	పరిపూర్ణ కారుణ్య పారావార | సురమునిజన యోగిగణపరివార ||
చ||	నీమర్మమెరుగ బ్రహ్మాదులవశమా | రామచంద్ర నిజదాస స్వవశమా ||
చ||	నిశిచర హరణ ధరాధిప రాకా- | శశిముఖనాపై నీకింత పరాకా ||
చ||	కావవే నను సచ్చిదానంద ఘనమా | నావంటి దీనుని బ్రోచుట ఘనమా ||
చ||	నీవే దైవమని నెరనమ్మినాను | దేవ నీకు నాదు మే నమ్మినాను ||
చ||	అజముఖపాలన నిత్యాగరాజా- |త్మజ పతినుత పాలిత త్యాగరాజ ||

405) జయజయ శ్రీరఘురామ సజ్జన - గౌరి ఆది తాళమ్

ప||	జయజయ శ్రీరఘురామ సజ్జన హృదయార్ణవసోమ ||
చ||	సమ్మతమున నామేను నీ- | సొమ్మని వేడుకొన్నాను ||
చ||	గతిహీనుడనై యలసివ- | చ్చితి నీవేగావలసి ||
చ||	అన్యుల నే కోరితినా రా- | జన్య నిన్ను దూరితినా ||
చ||	నిన్నే నామది కోర రామ | నన్నలయించుట మేర ||
చ||	నను మరవకు శుభకరమా ని- | న్ననుసరించ నా తరమా ||
చ||	మాకిక నెవ్వరు లేరు జూడ | నీకిక న్యాయముగాదు ||
చ||	ఆదరించను పరాకా ఈ- | భేదము లిక నెందాక ||
చ||	విపరీతము లెంచితినో ఏ- | మపరాధము జేసితినో ||
చ||	వాసి లేదనుచు చలమో నే- | జేసిన పూజాఫలమో ||
చ||	నీ సరివేల్పులు లేరు రామ | నా సరి దీనులు లేరు ||
చ||	తెలుపను ఎవ్వరు లేదా నా- | కలవరములు వినరాదా ||
చ||	పాదములకు వందనము నా- | మీదనేల దంధనము ||
చ||	తాళజాల యీ రట్టురామ | జాలమేల చెయిబట్టు ||
చ||	నరవరులీ ధరలోన నీ- | కరుణ లేదనగవలెనా ||
చ||	నేర మెంచుటకు పోక సరి- | వారల నవ్వగనీక ||
చ||	మానము నీదే సుమ్మా అభి- | మానము నేలుకొమ్మ ||
చ||	పాదములే గతియంటి కలి- | బాధ తరము గాదంటి ||
చ||	చక్కని నీ రూపమును గని | సొక్కితి నా హృదయమున ||
చ||	కటకట పావననామ మన- | సిటు తిరుగనీ శ్రీరామ ||
చ||	ఆసించని నాపైని నీ- | కాశునిండు దయరాని ||
చ||	నా భాగ్యము నీదేరా పద్మ- | నాభామర పరివారా ||
చ||	చాలు చాలు రఘువీరా న- | న్నేలుకోర మనసారా ||

చ॥ రాజిత నవమణిభూష త్యాగ- । రాజ వినుత మృదుభాష ॥

406) దశరథ నందన దానవ మర్దన - అసావేరి ఆది తాళమ్

ప॥ దశరథ నందన దానవ మర్దన దయామాంపాహి ॥

చ॥ చాలును మాయాజాలము చేయజాలను । తోయజాలయా రాయ ॥

చ॥ మనసున నారీమణులను గోరి । జనులతో జేరి చెప్ప నీదారి ॥

చ॥ ధనికునినెంచి తనవునుబెంచి । వనితలగాంచి వదరుదుబొంచి ॥

చ॥ నే పరదేశి నేర్పునగాసి । బాపవేడాసి పావనుజేసి ॥

చ॥ సర్వమునీవు సారెకురావు । గర్వములు లేవు గ్రక్కునబ్రోవు ॥

చ॥ వలచితి నీలవర్ణ సుశీల । చలమికనేల స్వామి నేదాళ ॥

చ॥ సాగరశయన సారసనయన । త్యాగరాజావన తారకసుగుణ ॥

407) తవ దాసోహం తవ దాసోహం తవ దాసోహం పున్నాగ వరాళి ఆది తాళమ్

ప॥ తవ దాసోహం తవ దాసోహం తవ దాసోహం దాశరథే ॥

అప॥ వరమృదుభాష విరహితదోష నరవరవేష దాశరథే ॥

చ॥ సరసిజనేత్ర పరమపవిత్ర సురపతిమిత్ర దాశరథే ॥

చ॥ నిను కొరితిరా నిరుపమశూరా నన్నేలుకోరా దాశరథే ॥

చ॥ మనవిని వినుమా మరువ సమయమా ఇనకులధనమా దాశరథే ॥

చ॥ ఘనసమనీల మునిజనపాల కనకదుకూల దాశరథే ॥

చ॥ ధర నీవంటి దైవము లేదంటి శరణనుకొంటి దాశరథే ॥

చ॥ ఆగమవినుత రాగవిరహిత త్యాగరాజనుత దాశరథే ॥

408) దీనజనావన శ్రీరామ దానవహరణ భూపాలం చాపు తాళమ్

ప॥ దీనజనావన శ్రీరామ దానవహరణ శ్రీరామ ॥

అప॥ వీనవిమాన శ్రీరామ మీనశరీర శ్రీరామ ॥

చ॥ నిర్మలహృదయ శ్రీరామ కార్ముకబాణ శ్రీరామ ॥

చ॥ శర్మఫలప్రద శ్రీరామ కూర్మావతార శ్రీరామ ॥

చ॥ శ్రీకరసుగుణ శ్రీరామ శ్రీకరలాలిత శ్రీరామ ॥

చ॥ శ్రీకరుణార్ణవ శ్రీరామ సూకరరూప శ్రీరామ ॥

చ॥ సరసిజనయన శ్రీరామ సురపతివినుత శ్రీరామ ॥

చ॥ నరవరవేష శ్రీరామ నరహరిరూప శ్రీరామ ॥

చ॥ కామితఫలద శ్రీరామ పామరదూర శ్రీరామ ॥

చ॥ సామజవరద శ్రీరామ వామనరూప శ్రీరామ ॥

చ॥ అఘ తిమిరాదిత్య శ్రీరామ విగళితమోహ శ్రీరామ ॥

చ॥ రఘుకులతిలక శ్రీరామ భృగుసుతరూప శ్రీరామ ॥

చ॥ కుశలవజనక శ్రీరామ కుశలదచతుర శ్రీరామ ॥

చ॥ దశముఖమర్దన శ్రీరామ దశరథనందన శ్రీరామ ॥

చ॥ కలిమలహరణ శ్రీరామ జలజభవార్చిత శ్రీరామ ॥

చ॥ సలలితవచన శ్రీరామ హలధరరూప శ్రీరామ ॥

చ॥ సిద్ధజనప్రియ శ్రీరామ ప్రసిద్ధచరిత్ర శ్రీరామ ॥

చ॥ బద్ధసువసన శ్రీరామ బుద్ధావతార శ్రీరామ ॥
చ॥ జయకరనామ శ్రీరామ విజయరథసారథే శ్రీరామ ॥
చ॥ భయనాశన హరే శ్రీరామ హయముఖరూప శ్రీరామ ॥
చ॥ భాగవతప్రియ శ్రీరామ ఆగమమూల శ్రీరామ ॥
చ॥ నాగసుశయన శ్రీరామ త్యాగరాజార్చిత శ్రీరామ ॥

409) ధరను నీసరి దైవము గాన వరాళి ఆది తాళమ్

ప॥ ధరను నీసరి దైవము గానరా రఘువర ॥
చ॥ శ్రీరాజవందన సింధు బంధన। శ్రీ దశరథనందన శ్రితహృత్స్యందన ॥
చ॥ పాపవిమోచన పంకజలోచన। ప్రాపగుటకు యోచనా భక్తపాలన ॥
చ॥ సాలవిదళన సర్వలోకావన। పాలయచంద్రానన పతితపావన ॥
చ॥ ఇందిరా భాగ్యమా ఇనకులోత్తమ। చందము కనుపింపుమా సత్తా మాత్రమా ॥
చ॥ పాదార విందము పావన కందము। నీ దయ ధన బృందము నిత్యానందము ॥
చ॥ వాగీశ సన్నుత త్యాగరాజార్చిత। నాగశయన పాలిత నతసుచరిత ॥

410) నమోనమో రాఘవాయ అనిశం నమో - దేశితోడి త్రిశ్రలఘువు తాళమ్

ప॥ నమోనమో రాఘవాయ అనిశం నమో నమో రాఘవాయా ॥
చ॥ శుకనుతాయ దీనబంధవే సకలలోక దయాసింధవే ॥
చ॥ శ్రితదురితతమోబహురవయే సతితపాలితాద్భుతకవయే ॥
చ॥ నిజసేవక కల్పతరవే అజరుద్రాద్యమర సుగురవే ॥
చ॥ దీనమానస గణపతయే దానవాంతకాయ సుమతయే ॥
చ॥ ఆయురారోగ్యదాయినే వాయుభోజి భోగశాయినే ॥
చ॥ నూతన నవనీతభక్షిణే భూతలాది సర్వసాక్షిణే ॥
చ॥ వరగజకరతులితబాహవే శరజిత దానవసుబాహవే ॥
చ॥ నాగ రాజపాలనాయ త్యాగరాజ సేవితాయ ॥

411) నమ్మకనే మోసపోదునటరా నట అసావేరి రూపక తాళమ్

ప॥ నమ్మకనే మోసపోదునటరా నటరాజవినుత ॥
చ॥ దుర్విషయమ్ములు మనసున దూరకచేసే నిను ॥
చ॥ ధన తనయ కళత్రాదులు తమదని బుద్ధియని నిను ॥
చ॥ ఇంద్రియముల కాహ్లాదమిచ్చే రూపముగల నిను ॥
చ॥ బొమ్మరిండ్లుగాని, నెఱనమ్మకు భవమును యనునిను ॥
చ॥ నెమ్మదిలేని జనన మరణమ్ముల తొలగించే నిను ॥
చ॥ రఘుకులరత్నమా త్యాగరాజార్చితపదయుగ నిను ॥

412) నాథాబ్రోవవే రఘునాథా బ్రోవవే భైరవి ఆది తాళమ్

ప॥ నాథాబ్రోవవే రఘునాథా బ్రోవవే ॥
చ॥ సలలితుండని మును బలికిన వాల్మీ -। కుల వాక్కులు కల్లలాయెనా ॥
చ॥ భయములుగల మునిచయముల జూచి హృ-। దయము కరగగ అభయమొసంగిన రఘు ॥
చ॥ వరమగు నుదుటి ముంగురులను దొలగించి। కరుణను నిజభక్తవరులను జూచే ॥
చ॥ అగణిత రిపులను వగలొనరించి స్వ-। నగరమున నేలవచ్చే సొగసును జూపు రఘు ॥

చ|| కలకలమను ముఖకళగని పురభా-|మలు వలచగను తల్లులవలె జూచేరఘు ||
చ|| భరతుని గని మది కరగగ వాని|యురమున జేర్చి కరమును జూపు రఘు ||
చ|| నిరుపమ నిర్గుణ సరసిజలోచన|మఱవక త్యాగరాజవరద శ్రీరామ రఘు ||

413) పరమపావన గుణశాలీ నన్ను పంతువరాళి చాపు తాళమ్

ప|| పరమపావన గుణశాలీ నన్ను-పాలింపవే వనమాలీ ||
చ|| అన్ని నీవై యుండలేదా, నీవఖిలాడములబ్రోవలేదా ||
చ|| అన్న నీకిక దయరాదా నిన్ననుసరించిన వాడగాదా ||
చ|| నీవాడనై ఆరుదూర? రామ-నీవునన్నే చేదేమిర ||
చ|| భావమునను నీవేరా మహాను-భావమాకితరులయ్యేరా ||
చ|| దేవుడైనా యా భాను-కులతిలకానీవాడను నేను ||
చ|| దైవములను వేడలేదు-నీకు దగినట్టు లోకువైనాను ||
చ|| విత్తములేల వెయివేలు, రామ-సత్తమాత్రమానీవేచాలు ||
చ|| భక్తులకోసము నీవు రామ-శక్తుడవై వెలసినావు ||
చ|| రాజసపుజూపు సేయకురా-త్యాగరాజపూజిత మఱవకురా ||

414) పరిపాలయ పరిపాలయ పరిపాలయ రీతిగౌళ ఆది తాళమ్

ప|| పరిపాలయ పరిపాలయ పరిపాలయ రఘునాథ ||
చ|| తనువే నీకనువైన సదనమౌరా రఘునాథ ||
చ|| స్థిరచిత్తము వర చామీకర పీఠము రఘునాథ ||
చ|| సుపదధ్యానము సుర గంగాజలమౌరా రఘునాథ ||
చ|| ఇభపాలక అభిమానము శుభచేలము రఘునాథ ||
చ|| భుజకీర్తిని బల్కే వాసనగంధము రఘునాథ ||
చ|| హరినామ స్మరణంబులు విరులౌరా రఘునాథ ||
చ|| తొలిదుష్కృత ఫలమెల్ల గుగ్గులు ధూపము రఘునాథ ||
చ|| నీ పదభక్తే ప్రొద్దును, దీపంబగు రఘునాథ ||
చ|| నేజేయు సుపూజాఫలము భోజనమౌ రఘునాథ ||
చ|| నినుజూచుటే ఘన దీపారాధనమౌ రఘునాథ ||
చ|| ఎడబాయని నాయెడగల్గు సుఖమువిడెమౌరా రఘునాథ ||
చ|| పూజావిధినైజ త్యాగరాజకృతము రఘునాథ ||

415) పరిపాలయ దాశరథే రామ దర్బారు చాపు తాళమ్

ప|| పరిపాలయ దాశరథే రామ మాం ||
చ|| కపటనాటక సూత్రధార కన-|కపటావృతలోకాధార ||
చ|| అపరిమితానందబోధ రామ|అపహృత శ్రిత బాధ ||
చ|| మారకోటి నిభదేహ సుకు-|మార పాలిత వైదేహమాం ||
చ|| శరజితాశర సర్వస్వ రామ|శరణాగతప్త సర్వస్వ ||
చ|| పామర జనగణ దూర భూ-|పాలక నిచయాధారమాం ||
చ|| పవనజధృత పాదకమల|హృత్తాప వనకుఠార వినుత ||
చ|| రాజాధిరాజవేష త్యాగ-|రాజ భూషిత మృదుభాషమాం ||

****************************************************************************************************

416) పలుకవేమి పతితపావన కరుణ ఆరభి త్రిశ్రలఘువు తాళమ్
ప॥ పలుకవేమి పతితపావన కరుణ-।జిల్కవేమి సుజనజీవన ॥
చ॥ ఓర్చిన తాపమార్చిన అంగ-।లార్చిన ఎంత నేర్చిన ॥
చ॥ తలచిన నిన్ను గొలిచిన యెంత-।వలచిన బాగపిలచిన ॥
చ॥ తెలిసిన, మనసు నిలిపిన పూజ-।సలిపిన మతము కలిపిన ॥
చ॥ కాంచిన నినుభజించిన మదము-।వంచిన యురమునునుంచిన ॥
చ॥ పట్టిన ఎంత తిట్టిన నిన్ను-।జుట్టిన పదముబట్టిన ॥
చ॥ ఆడిన నిన్ను బాడిన యెంత-।వేడిన కొనియాడిన ॥
చ॥ కోరిన మఱుగుజేరిన నిన్ను-।దూరిన యెంతపోరిన ॥
చ॥ తెలిసిన బుద్ధిగలసిన జూచి-।పొలసినపేరు తెలిసిన ॥
చ॥ మ్రొక్కిన నీచే జిక్కిన యెంతో-।సొక్కిన నీకే దక్కిన ॥
చ॥ నాగరాజశయన వేగరా శ్రీ-।త్యాగరాజనుత ఘృణాసాగర ॥
417) పాలయ శ్రీరఘువీర సుకృపా దేవగాంధారి ఆది తాళమ్
ప॥ పాలయ శ్రీరఘువీర సుకృ-।పాలయ రాజకుమారమాం ॥
చ॥ తారాధీశవదన తారాధీశదమన మాం ॥
చ॥ హిమకరకోటినిభాంగ ఏ-।హి మకరహరణనిస్సంగమాం ॥
చ॥ రాక్షస జనగణదూర మక-।రాక్ష సమరహరశూరమాం ॥
చ॥ శ్రీదశరథకులశరణరామ।శ్రీద శరధిమదహరణమాం ॥
చ। కుమనో జనగణభీమ రామ।సుమనోవారిధి సోమమాం ॥
చ॥ జయ విజయాఘవిరామ రవిజ-।యమలాలితనామమాం ॥
చ॥ త్యాగరాజనుత చరణ ని-।త్యాగరజధర సుగుణమాం ॥
418) పాహి కళ్యాణ సుందర రామ పున్నాగవరాళి చాపు తాళమ్
ప॥ పాహి కళ్యాణ సుందర రామ మాం।పాహి కళ్యాణ సుందర రామ ॥
చ॥ చదివినవాడనుగాను రామ ఇది బుద్ధ్యనుచు తెలియలేను ॥
చ॥ భజియించుటకుబుద్ధిలేక రామ గతిమాలి తిరిగితిందాక ॥
చ॥ దినదిన ముదరముకొరకై రామ ధనికులగాచితీవరకై ॥
చ॥ ఆలుసుతులపైని ప్రేమ నీ పదాలనుంచనైతి రామ ॥
చ॥ సంసారసుకము సతమని నామసారమెరుగ మరచితిని ॥
చ॥ విషయాదులను నేను రోయక విర్రవీగి మోసమాయె ॥
చ॥ నేరమెంతో చేసినాను ఏమి నేరమనుచు వేడినాను ॥
చ॥ శుకసన్నుత నన్నుగన్న తండ్రి యొకపారి శరణనుకొన్న ॥
చ॥ తమ్మి కన్నుల రఘువీర నినునమ్మితి నను ఏలుకోర ॥
చ॥ నిను నమ్మువారిదే మేలు రామ నీ పాదసేవ వెయివేలు ॥
చ॥ సాకేతరామ నామిద ప్రేమ లేకుండుటకు మరియాద ॥
చ॥ శరణ్యసాకేతరాజ రామ పరిపాలిత త్యాగరాజ ॥
419) పాహిమాం హరే మహానుభావ - సౌరాష్ట్రం - రూపక - తాళమ్
ప॥ పాహిమాం హరే మహానుభావ రాఘవ ॥

చ|| పాహిరామ యనుచు రేయిపగలు వేడితి। పాహిరామ నీవను సంపదను వలచితి ||
చ|| పాహి రామ యనుచు బారిపారికోరితి। పాహిరామ నామముతో ఫలములేరితి ||
చ|| పాహిరామ యనుచు భువిని బాగబుట్టితి। పాహిరామ యనుచు గట్టి పట్టు పట్టితి ||
చ|| పాహిరామ యనుచు నీదు పదము నమ్మితి। పాహిరామ యనుచు మనసు బాగుగ్రమ్మితి ||
చ|| పాహిరామ యనుచు నీదు పదము బాడితి। పాహిరామ యనుచు పరమపదము వేడితి ||
చ|| పాహిరామ యనుచు ధ్యానపరుడనైతిని। పాహి త్యాగరాజవినుత భక్తుడైతిని ||

420) పాహిరామ రామ యనుచు భజన - ఖరహరప్రియ - త్రిశలఘువు - తాళమ్

ప|| పాహిరామ రామ యనుచు భజనసేయవే ||
చ|| కనికరంబు బల్కి సీత కాంతుని కనగా। మనసు రంజిల్ల బల్కె మదనజనకుడు ||
చ|| వల్వను దిద్ది సౌమిత్రివలచి నిల్వగా। కలువ రేకులను గేరు కనులజూచెను ||
చ|| భరతుడావేళ కరగి కరగి నిల్వగా। కరముబట్టి కౌగలించె వరదుడప్పుడు ||
చ|| చండ శతృఘ్నుడపు డఖండవృత్తితో। నుండ సంసిల్లె కోదండరాముడు ||
చ|| మనసు దెలసి కలసి హనుమంతుడుండగా। చనవు మాటలాడుచుండె సార్వభౌముడు।
చ|| వీరికరుణ గలిగి యెపుడు వెలసియుందునో। సారమైన భక్తిచే సమ్మతింతునో ||
చ|| ధర్మార్థ కామ మోక్షదానమేలనే। మర్మ మెరుగలేని ఇంద్రశర్మమేలనే ||
చ|| బాగ కరుణజేసి ఎపుడు భవ్యమొసగునో। త్యాగరాజు చెయినిబట్టి దయనుజూచునో ||

421) పాహిమాం శ్రీరామచంద్ర కాపీ చాపు తాళమ్

ప|| పాహిమాం శ్రీరామచంద్ర ||
చ|| అక్కరతో పాదములకు। మ్రొక్కితి ఏల పరాకు ||
చ|| దిక్కు నీవైయుండగాను। గ్రక్కున వేడుకొన్నాను ||
చ|| మక్కువతో రామ నీవు। యెక్కువజేసి నన్నుబ్రోవు ||
చ|| చక్క నీ ముద్దుమోము। నొక్కసారి కనుపింపుము ||
చ|| అన్నిటను నెలకొన్న నిన్ను। మించినవారెవరన్న ||
చ|| పన్నగభూషణుడు చాల। నిన్నుగొనియాడువేళ ||
చ|| చిన్ననాడె యనుసరించు-। కొన్నవాడను నన్ను బాలించు ||
చ|| మన్నన జేసేలవయ్యా-। పన్నరక్షక రామయ్య ||
చ|| పన్నుగ శ్రీత్యాగరాజ। సన్నుత భాస్కరతేజ ||

422) పాహి రామచంద్ర రాఘవ హరే - యదుకులకాంభోజి - త్రిశ్రలఘు - తాళమ్

ప|| పాహి రామచంద్ర రాఘవ హరే మాం। పాహి రామచంద్ర రాఘవ ||
చ|| జనక సుతారమణ కానవేగతి నీవు। గనుక నన్ను వేగ బ్రోవవే ||
చ|| ఎంత వేడుకొన్న నీకు నా యందు ఇసు-। మంత దయలేకయుండునా ||
చ|| కష్టములను దీర్పమంటిని నీవు నా-। కిష్టదైవ మనుకొంటిని ||
చ|| శోధనలకు నేను పాత్రమా రామ య-। శోధనులకు నుతి పాత్రమా ||
చ|| ఆటలనుచు దోచియున్నదో లేక నాల-। లాట లిఖితమర్మ మెట్టిదో ||
చ|| అంబుజాక్ష వేగజూడరా నీ కటా-। క్షంబులేని జన్మమేలరా ||
చ|| నీవు నిన్ను జూడవేళరా కన్న కన్న। తావుల నేవేడ జాలరా ||
చ|| నన్ను బ్రోచువారు లేరురా రామ నీ-। కన్నదైవ మెందులేదురా ||

********************************************************************************

చ॥ రాజరాజపూజిత ప్రభోహరే। త్యాగరాజ రాజరాఘవ ప్రభో॥

423) పాహి రమారమణ మాం పాహి - వరాళి - ఆది - తాళమ్

ప॥ పాహి రమారమణ మాం ।పాహి సద్గుణ హరేరామ॥

చ॥ చింతమాని నీదు ఇసుమంత కరుణరాదు హరే రామ॥

చ॥ ఎంతనిసైరింతు నన్నెంతని వేగింతు హరేరామ॥

చ॥ అహహ చిలుకకూన బ్రహ్మాస్త్రమునకు తగునా హరే రామ॥

చ॥ చేతిమల్లెపూవు గుండ్రాతి కోర్వబోదు హరేరామ॥

చ॥ దోసపండుకెట్టు రామ తోచు నినుపకట్టు హరేరామ॥

చ॥ దేవదేవ వెన్న కత్తిదెబ్బ కోర్చుకొన్న హరేరామ॥

చ॥ తల్లిదండ్రి బ్రోవకుంటె తనయునికే ద్రోవ హరేరామ॥

చ॥ రాజన్యశరణ త్యాగరాజవినుత చరణ హరేరామ॥

424) పాహి పరమాత్మ సతతం మాం - వరాళి - ఆది - తాళమ్

ప॥ పాహి పరమాత్మ సతతం మాం ॥

చ॥ రామసకల రిపుభీమ ముని మనోధామ త్రిజగదభిరామ॥

చ॥ భాగ్యదాయ కారోగ్యకర సువైరాగ్య భక్తజనయోగ్య॥

చ। రామచంద్ర నీ నామమందు నిజప్రేమలేని బ్రతుకేమి॥

చ॥ సతతంబు తన యంతరంబున నీ చింతలేని వాడెంత॥

చ॥ దొరకరాని నీ చరణభక్తి యేమరిన మానవు డసురుడే॥

చ॥ ఆరుశత్రులను దూరుచేసి నను గారవించు వారులేరు॥

చ॥ మనసున నొకటి వచనమున వేరై వినయము లాడుకొనినానా॥

చ॥ బాగుగాను శ్రీ త్యాగరాజనుత నాగరిగ ననువేగ॥

425) పాహిపాహి దీనబంధో మాం పాహి - సౌరాష్ట్రం - ఝంపె - తాళమ్

ప॥ పాహిపాహి దీనబంధో మాం పాహి పరానంద సింధో॥

చ॥ తారకాసుర వైరినుతరామ తారక శుభకర చరిత॥

చ॥ బ్రహ్మారుద్రాది సభే శారీభసింహ్వాసన జితభేశ॥

చ॥ శక్రాది జనక సంహరణ శంఖచక్రాది ధరాశ్రిత చరణ॥

చ॥ రాఘవాన్వయ సుప్రదీప సుకరాఘవన కుఠారరూప॥

చ॥ శరశర జగదాధార అఖిలా శరశరదాశుగ ధీర॥

చ॥ కువలయదళ సమనేత్ర పాలిత కువలయ దళితామిత్ర॥

చ॥ కమలాహిత గుణభరితరామ కమలాహిత ధరవినుత॥

చ॥ త్యాగరాజనుత చరణ నిత్యాగరాజధర సుగుణ॥

426) పాహి రామచంద్ర పాలిత సురేంద్ర - శంకరాభరణం - ఆది - తాళమ్

ప॥ పాహి రామచంద్ర పాలిత సురేంద్ర పరమ పావన సద్గుణసాంద్ర॥

చ॥ నీరదనీల మునీంద్రహృదయ నారదసేవిత సారసనయన॥

చ॥ శ్రీకరరూప సుధాకరవదన శోకనివారణ సుందరవదన॥

చ॥ నిర్మలరూప నిందిత మదన శర్మద సకలేశార్ణవ సదన॥

చ॥ రాజరాజనుత రాఘవ త్యాగరాజ హృదయాలయ రక్షితనాగ॥

427) బలము కులము ఏలరామ - సావేరి - రూపక - తాళమ్

ప॥ బలము కులము ఏలరామ భక్తి కారణము ॥

అప॥ వెలయు సకల సిద్ధులెల్ల వెంటవచ్చుగాని మేను ॥

చ॥ నీటకాకి మీను మునుగ నిరతముదయ స్నానమా ॥

చ॥ పత్రములను మేయు మేక బలమైన యుపాసమా ॥

చ॥ చిత్రపక్షులెగయ సూర్యచంద్రులకు సామ్యమా ॥

చ॥ గుహలవేష కోటులుంటే గుణముగల్గు మౌనులా ॥

చ॥ గహనముననుకోతులుంటే ఘనమౌ వనవాసమా ॥

చ॥ జంగమములు బలుకకుంటే సంగతిగా మౌనులా ॥

చ॥ అంగము ముయ్యని బాలురు యపుడు దిగంబరులా ॥

చ॥ వలచు త్యాగరాజవరదు వరభక్తులు సేయు భక్తి ॥

చ॥ చెలగు సకల జనులకెల్ల చెల్లినకాసౌనుగా ॥

428) బ్రోచేవారెవరే రఘుపతీ నిను వినా - శ్రీరంజని - ఆది - తాళమ్

ప॥ బ్రోచేవారెవరే రఘుపతీ నిను వినా । శ్రీరామా నెనరున సకలలోక నాయక నరవర నీ సరి ॥

చ॥ దేవేంద్రాదులు మెచ్చుటకు లంక దయతో దానమొసంగి సదా ॥

చ॥ మునిసవంబు జూడ వెంటజని ఖల మారీచాదుల హతంబుజేసి ॥

చ॥ వాలినొక్క కోలనేసి రవిబాలుని రాజుగగావించి జూచి ॥

చ॥ భవాబ్ధి తరణోపాయము నేరని త్యాగరాజుని కరంబిడి ॥

429) భజరే రఘువీరం శర-భరిత - కల్యాణి - ఆది - తాళమ్

ప॥ భజరే రఘువీరం శర-భరిత దశరథ కుమారం ॥

చ॥ నీవు దురాసలరోసి పర-నిందలనెల్లను బాసి ॥

చ॥ పంచేంద్రియమ్ముల నణచు-ప్రపంచసుఖము విసమనుచు ॥

చ॥ కామాదుల నేగించి నీ-కార్యములను సాధించి ॥

చ॥ అన్నియు పనికొదిగేనా ఇటు-అటు తిరిగిన తెలసేనా ॥

చ॥ వేరే పనులకుబోక గోముఖ-వ్యాఘ్రము చందముగాక ॥

చ॥ తప్పుతంటలను మాని భవ-తరణము ననుమతి బూని ॥

చ॥ కర్మము హరికి నొసంగి సత్-కార్యములం దుప్పొంగి ॥

చ॥ భక్తిమార్గమును దెలిసి నిజ-భాగవతుల జత గలసి ॥

చ॥ మాయారహితుని గొలిచి నీ-మనమున రాముని దలచి ॥

చ॥ రాఘూధిపుగా వెలసి త్యాగ-రాజ వరదుడని తెలిసి ॥

430) భజరామం సతతం మానస - హుసేని - ఆది - తాళమ్

ప॥ భజరామం సతతం మానస ॥

చ॥ అమిత శుభాకారం పాపతిమిర విభాకరం ॥

చ॥ శతముఖ నుతగీతం సకలాశ్రిత పారిజాతం ॥

చ॥ పాలితలోకగణం కపాలితవినుతగుణం ॥

చ॥ సరోజ వరనాభం యమపురారాతి లాభం ॥

చ॥ వరానందకందం నతసురాదిముని బృందం ॥

చ|| కమనీయ శరీరం ధీరం మమ జీవాధారం ||
చ|| కరధృతశరచాపం రామం భరితగుణ కలాపం ||
చ|| భవజలనిధిపోతం సారస భవముఖనిజతాతం ||
చ|| వాతాత్మజ సులభం వరసీతా వల్లభం ||
చ|| రాజ రవి నేత్రం త్యాగరాజవర మిత్రం ||

431) మరవకవే నవమన్మథరూపుని - దేవగాంధారి - దేశాది - తాళమ్

ప|| మరవకవే నవమన్మథరూపుని ||
చ|| నీటో మెల్లని మాటో కన్నుల | తేటో మరి వలెవాటో మనస ||
చ|| కులుకో పావల గిలుకో కపురపు | బలుకో చెక్కుల తళుకో మనస ||
చ|| విల్లో ఘంటల ఘల్లో సుమముల | ఇల్లో సేవపు కొల్లో మనస ||
చ|| కేలో ఉంగరాలో బంగ- | రుయ్యాలో చెంతనిల్లాలో మనస ||
చ|| శరమో కనకాంబరమో శ్రీకర | యురమో బ్రోచే దురమో మనస ||
చ|| ఆజన్మము హృద్రాజీవముతో | పూజింతునె త్యాగరాజనుతుని మనస ||

432) మానస సంచరరే రామే - పున్నాగవరాళి - చాపు - తాళమ్

ప|| మానస సంచరరే రామే ||
చ|| వరముని భక్తలోకచయార్యే ||
చ|| పరమ పావన నిర్జరవర్యే ముఖజితభార్యే ||
చ|| స్వరజిత ఘన రవ మాధుర్యే | సురవైరినిచయ తమస్సూర్యే నిరుపమశౌర్యే ||
చ|| వికసిత సరసీరుహనేత్రే | మకరాంకకోటి సన్నిభగాత్రే కౌశికమిత్రే ||
చ|| శుకముఖవినుత సుచారిత్రే | అకళంక సీతానుకళత్రే కరుణాపాత్రే ||
చ|| అగణితలోకగణాధారే | నగవైరి రిపుజలదసమీరే దుర్జనదూరే ||
చ|| విగళితమద హృదయాగారే | నిగమాగమ సంచారే హరిపరివారే||
చ|| కమలాసన నుతగుణగ్రామే | కమలారిశేఖర ప్రియరామే వారిదశ్యామా ||
చ|| కమలా హృదయ కుముదసోమే | అమల చిత్త జనరిపుభీమే గోపికాకామే ||
చ|| వాగీశేంద్ర రుద్రాధీశే | రాగలోభ మద వినాశే సకలాధీశే ||
చ|| రాజ రాజ పూజిత రమేశే | త్యాగరాజ హృదయనివేశే సాకేతపురీశే ||

433) రామాభి రామ రమణీయనామ - దర్బారు -చాపు - తాళమ్

ప|| రామాభి రామ రమణీయనామ | సామజరిపుభీమ సాకేతధామ ||
చ|| వనజలోచన నీవు వలసి యలసితి, నీ- | మన్నన దయలేదు మల్లాడి ఫలమేమి ||
చ|| మనసను చెలి నీకే మరులుకొన్నదిగాని | చనవున చెయిబట్టి సంరక్షించవు ||
చ|| కమనీయ మగు పాన్పు గావించితి నందు | రమి యింపకనె నన్ను రచ్చజేసెవు ||
చ| కోరికోరి నిన్ను గొలువగ నీకు | దారి వేరేయని ధాత వ్రాతేమో |
చ|| దిక్కు నీవని నేను దినదినమును నమ్మ | ఎక్కు తక్కువలందు ఎనసె గుణమేమొ ||
చ|| నీకే దయ బుట్టి నీవు బ్రోవవలె | రాకేందుముఖ శ్రీత్యాగరాజరక్షక ||

434) రామ రామ కృష్ణ యనరే - గౌళిపంతు - ఆది - తాళమ్

ప|| రామ రామ కృష్ణ యనరే- రాతిరి పగలు మాసీతా ||
చ|| ఇతర మార్గ సౌఖ్యములకు- అతని హృదయమే సాక్షియ ||

చ॥ కాని పనులు కోరికోరి- కరగుచుండే మానవులు ॥
చ॥ కుత్సితపు మాటలకు-కుత్తుకో పొరలేటి జనులు ॥
చ॥ ఎదుటి పచ్చజూడ లేక-హితవుమాటలాడే జనులు ॥
చ॥ చాల శాస్త్రములన్ని చదివి-ఆసదాసులైనవారు ॥
చ॥ చల్లని వాక్కులు బల్కి-స్వాంతమనలమైనవారు ॥
చ॥ పలుకనేర్చి యడుగ బోతే-తెలివికి హానియైనవారు ॥
చ॥ జాతిహీనులైనవారు-జాణలై నారదే సాక్షి ॥
చ॥ పాము పంది గజ పిశాచ-పాత కాగ్రేసరులేసాక్షి ॥
చ॥ త్యాగరాజు తెలిసికొన్న-తారక మిహపర సాధనము ॥

435) రామ రామ గోవింద రక్షించు - సౌరాష్ట్ర - ఆది - తాళమ్

ప॥ రామ రామ గోవింద రక్షించుముకుంద ॥
చ। కలియుగ మనుజులు నీకు మహాత్మ్యము । కలదు లేదనే కాలమాయెగా ।
చ॥ కాముని దాసులు నా పలుకులు విని । కావలసినటుల నాడనాయెగద ॥
చ॥ పామరులను గని సిగ్గుపడుచు మరి- । మోము మరుగుజేసి తిరుగనాయెను ॥
చ॥ క్రొవ్వుగల నరుల కొనియాడగజిఱు- । నవ్వులతో నను జూడనాయెగద ॥
చ॥ మతిహీనులు శ్రీపతి దాసులకీ- । గతి రారా దని పల్కనాయెగద ॥
చ॥ నమ్మినాడనే పేరుకైన నీ- । తమ్మునితోనైన బల్కవైతివి ॥
చ॥ కార్యా కార్యము సమయమాయెను నీ- । శౌర్యమెందు దాచు కొంటివయయో ॥
చ॥ రాగరాగ బ్రతుకిట్లాయెను శ్రీ- । త్యాగరాజనుత తరుణముగాదు ॥

436) రామ రామ రామ సీతారమణ - హుసేని - రూపక - తాళమ్

ప॥ రామ రామ రామ సీతా-రమణ పాపహరణ ॥
చ॥ చెంత రాకయుండు టెవరి-చలిమో నిండుకలిమో ॥
చ॥ మనమేచేమనుచు ఇంత-మదమా కామదమా ॥
చ॥ నను వినా గతి యెవ్వరనుచు-నగవో లేక బిగవో ॥
చ॥ కరుణ జూతువనుచు పలుకు-కరవా బ్రోవ బరువా ॥
చ॥ ఇల రక్షణ సేయలేని-కులమా వ్యాకులమా ॥
చ॥ రామాయని మొరలిడ మది-రాయా దేవరాయా ॥
చ॥ ఇన్ని విన్నపములకు మది-ఇనుమా మాట వినుమా ॥
చ॥ శశిముఖ నన్నేచేది-యశమా నాదు వశమా ॥
చ॥ భళి భళి తన కర్మమెంత-బలమో లేక చలమో ॥
చ॥ వలచి పాడి ఇంత బల్క-వలెనా, తాళగలనా ॥
చ॥ లేమిదెల్ప పెద్దలెవరు-లేరో నీదు పోరో ॥
చ॥ ఉండినను నిన్ను బో-లుందురే, యాడుకొందురే ॥
చ॥ వశము గాదు త్యాగరాజ-వరద కుంద సురద ॥

437) రామనామ భజరే మానస - మధ్యమావతి - ఆది - తాళమ్

ప॥ రామనామ భజరే మానస ॥
చ॥ దొంగరీతి తిరుగంగనేల శ్రీ- । రంగని పదములు కౌగలించుకొని ॥

చ॥ దేహమెత్తి సందేహ పడక పై-।దేహి భాగ్యమా దేహిదేహియని ॥
చ॥ ఎక్కడైన హరి యెక్కడనుచు మది-।చక్కదనము గని సొక్కి సంతతము ॥
చ॥ ఎందుబోక రాకేందు ముఖుని, నీ-।యందు జూచి ఫలమందు కోర శ్రీ-॥
చ॥ సాధు సజ్జనుల బోధచేత, భవ-।బాధ మానవలె సాధకమ్ముతో ॥
చ॥ రాగ రహిత జన భాగధేయుని, వి-।నాగతి యెవ్వరె త్యాగరాజనుత ॥

438) రామ పాహి మేఘశ్యామపాహి - కాపీ - చాపు - తాళమ్

ప॥ రామ పాహి మేఘశ్యామపాహి గుణ-।ధామ మాంపాహి ఓ రామ॥
చ॥ మూడు లోకములలో ఈడులేదని నిన్ను।వేడుకొంటిని నేను ఓ రామ ॥
చ॥ లోకుల నెరనమ్ముకోక నే నీకే।లోకువనే నైతిని ఓ రామ ॥
చ॥ ఏ వేళ నాపాలి దేవాది దేవుడు।నీవే యనుకొంటిని ఓ రామ ॥
చ॥ అన్ని కల్లలని నిన్నే నిజమను-।కొన్నవాడనైతిని ఓ రామ ॥
చ॥ తలచినంతనే మేను పులకరించగ నీపై।వలచి నీవాడనైతిని ఓ రామ ॥
చ॥ దుర్జన గణముల వర్జించుటకు, నామ-।గర్జనే గతి యంటిని ఓ రామ ॥
చ। మన్నన నిత్యనూతనమైన చక్కని।తనమును కనుగొంటిని ఓ రామ ॥
చ॥ అవని సుతాధవ భవమున ఎవ్వరి-।కెవరు లేదనుకొంటిని ఓ రామ ॥
చ॥ మంచి కృత్యములు నీకంచు ఇచ్చితి నా-।పంచ భూతసాక్షిగా ఓ రామ ॥
చ॥ వనజనయన నా వచనములెల్ల సత్య-।మనుచు యాలకించుమీ ఓ రామ ॥
చ॥ ఇకనైన శంకరసఖ బ్రహ్మానంద-।సుఖసాగర బ్రోవుమీ ఓ రామ ॥
చ॥ ఆజానుబాహూ సరోజానన త్యాగ-।రాజ సన్నుత చరిత ఓ రామ ॥

439) రామ రామ రామ రామా యనినంత - మోహన - చాపు - తాళమ్

ప॥ రామ రామ రామ రామా యనినంత ।రాజపుజూపేలరా ఓ రామా ॥
చ॥ ఏటి జన్మమిది ఏటికి బ్రతుకు రామ।ఏమెంచుకొన్నావో ఓ రామా ॥
చ॥ ఆటలైన నాదు పాటలు వినుచు।మాటలాడ వెందుకో ఓ రామా ॥
చ॥ సరివారిలో నన్ను గరుణ జూచినాడు।కరము బట్టవెందుకో ఓ రామా ॥
చ॥ ఆసకొన్న నాదు గాసి దీర్పలేక।వాసి ఏమి గల్గెనో ఓ రామా ॥
చ॥ దయతో నను శేషశయన ఇందరిలోన।నయము సేయ తక్కువా ఓ రామా ॥
చ॥ పతిత పావన నీకు హితులైన వారి।జతగూడకపోతినా ఓ రామా ॥
చ॥ నాటి భక్తులు నీకేటి వాపులోకొంచ-।పాటిలేక పాయనా ఓ రామా ॥
చ॥ అలనాడు నీవారు గొలిచినటులనాదు।తలపుగాకపోయెనా ఓ రామా ॥
చ॥ బ్రోచి బ్రోవకను చూచి చూడకను।ఏచుటకే దోచెనా ఓ రామా ॥
చ॥ ఓ జగ దావన సరోజనయన త్యాగ-।రాజ రక్షక సుగుణ ఓ రామా ॥

440) రామ సీతారామరామ రాజ తనయ - బలహంస - ఆది - తాళమ్

ప॥ రామ సీతారామరామ-రాజ తనయ రామ దశరథ।రామ సీతారామ రామ-రఘుకులాబ్ధిసోమ ॥
చ॥ ఉరగములు పెనగినట్టున్నది నా మనసు।కరుణజేసి కంట జూచి కరముబట్టు రామ ॥
చ॥ కల్ప భూజమున తీగ-గట్టు రీతి మనసు।కల్పములెన్నైన విడిచి కదలదు శ్రీరామ ॥
చ॥ సత్సతి పతిసేవసేయు చందాన నామనసు।ఉత్సవములు సేయుట-కుప్పొంగీని ॥
చ॥ అద్వైత సామ్రాజ్యములు-అబ్బినట్టు రామ।సద్వైరాగ్యము నిదియు సాయుజ్యమే రామ ॥

చ|| ఆగమ నిగమములకు-అర్థమిది రామ | త్యాగరాజుచే జేయించి-భోగమొందు రామ ||

441) రామ ఏవ దైవతం రఘుకుల - బలహంస - రూపక - తాళమ్

ప|| రామ ఏవ దైవతం రఘుకుల తిలకోమే ||

చ|| విగతకామ మోహమదో-విమల హృదయ శుభఫలదో ||

చ|| జితగౌతమ కృతశాపో-నతవరద సీతాపో ||

చ|| భక్తచిత్త తాపహరో-భావుక దానచతురో ||

చ|| సురతారకగణ చంద్రో-ముర నరకే భమృగేంద్రో ||

చ|| హరిపద్మజ శర్వేశో-హరిదశ్వసు సంకాశో ||

చ|| త్యాగరాజ హృత్సదనో-నాగరాజవరశయనో ||

442) రామ రామ రామ రామ రారా సీతా- ఝుంఝూటి - రూపక - తాళమ్

ప|| రామ రామ రామ రామ రారా సీతా- ||

చ|| సంతతంబు పదముల నర్చింతు ఏ- | కాంతమునను నిన్నారాధింతు సీతా- ||

చ|| తనివి దీర నిన్ను కౌగలింతు నాదు | దాహమెల్ల దీర్చి సేవింతు సీతా- ||

చ|| కనులు చల్లగాను నిన్నుగందు, నాదు | తనువు పులకరించ మెచ్చుకొందు సీతా- ||

చ|| అడుగడుగుకు మడువుల నందిత్తు ని- || న్ననుసరించి మెల్లబల్కు-నిత్తు సీతా- ||

చ|| కన్నులను జాడలను తెలిసి నడుతు-రామ | కడమజాలి దూరమునను విడుతు సీతా- ||

చ|| పామర విషయాదుల నేమరతు-రామ | నీమనసున చెలిమి చేసి కరతు సీతా- ||

చ|| కొసరి కొసరి సన్నిధినె కొలుతు-రామ | కోరి సురటిచే విసురుచు బిలుతు సీతా- ||

చ|| తొడరిమేనొసంగి తొడలననుతు ని- | న్నెడబాయక భావమునను దలతు సీతా- ||

చ|| సమ్మతమున నిత్తును చెయివ్రాలు-రామ | కమ్మని విడెమిమ్మని నన్నేలు సీతా- ||

చ|| ఇట్లు దొరకునా బ్రహ్మకైన నే- | నిలను వెలసి నీవే నేనైన సీతా- ||

చ|| నిక్కముగా తాళజాలరట్టు-రామ | ఎక్కువగా నాదు చెట్టబట్టు సీతా- ||

చ|| జాడల విన్నపము తెలుసుకోరా, నీ- | వాడుగాక త్యాగరాజు వేరా సీతా- ||

443) రామ శ్రీరామ జయరామ గతకామ - వరాళి - ఆది - తాళమ్

ప|| రామ శ్రీరామ జయరామ గతకామ ||

చ|| దేవ ఏమిదోవ నన్ను బ్రోవ వేగరావ ||

చ|| బాలభక్తపాల సుగుణశీల తాళజాల ||

చ|| ధీర సుశరీరనిర్వికార యేలుకోర ||

చ|| ఆదరింపరాదా నమ్మలేదా మరియాదా ||

చ|| ఆరురిపులపోరు దీర్చువారు ఎవరున్నారు |

చ|| రాయా మనసురాయా, మునిగేయా తాళదాయా ||

చ|| వాదుకారాదు ఇకమీదు గతిలేదు ||

చ|| చింతదీర్చుట కెంతసేవించ శ్రీరామ ||

చ|| బిన్నబ్రోచే నన్ను బ్రోవకున్న విడనన్న ||

చ|| పద్దు తప్ప వద్దు ఏ పొద్దు మఱవవద్దు ||

చ|| శ్రీ జానకిరాజ త్యాగరాజకృత పూజ ||

444) రామ రామ రామ మాంపాహి - యమునాకల్యాణి - ఆది - తాళమ్

ప॥ రామ రామ రామ మాంపాహి ॥
చ॥ వనమున జని మునిజన గణమును, గను-।గొని నెనరున ఘనముగ బాలించిన ॥
చ॥ వనజనయన నిను మనసున, దినదిన-।మును గనుగొనవను నఘునిసేయవే ॥
చ॥ సరసిజభవ సురపతి వందితపద।పురహరనుతపాలిత త్యాగరాజ ॥

445) రామ రామ రాజచంద్ర శ్రీరామ - ఘంట - ఝంపె - తాళమ్
ప॥ రామ రామ రాజచంద్ర శ్రీరామ రామ గుణసాంద్రె ॥
చ॥ ఘల్లుఘల్లు నీ కరముబట్టి క్రీగన్నులగంటే మున్నదితరము ॥
చ॥ నా జూపు సరిగా జేసితే జేయునా సుఖము ఎవరికి యెఱుక ॥
చ॥ ఇది బుద్ధియనుచు, యానతియ్యు, వేరే వేల్పు లేటికి దనకురామయ్యు ॥
చ॥ చెట్టబట్టని నా భీతి రామ బొట్టుకట్టని కన్యకరీతి ॥
చ॥ ఎవరికి దగునే బాగ రాజాపవలె రామ త్యాగరాజ పరిపాల ॥

446) రేమానస చింతయ శ్రీరామం - తోడి - రూపక - తాళమ్
ప॥ రేమానస చింతయ శ్రీరామం ॥
చ॥ సాకేతనగరనాథుని సమానరహిత మావరుని ॥
చ॥ గత కామజన హృదయార్ణవ కలాధరుని ఇళాధిపుని ॥
చ॥ భక్తాఘపయోధర ప్రభంజనుని నిరంజనునుని ॥
చ॥ వినతాతన యార్తితమో విభాకరుని శుభాకారుని ॥
చ॥ దేవేశ సమారాధ్యుని దిగంబరుని చిదంబరుని ॥
చ॥ వందారు బృందారక వరాభయదుని రాఘవుని ॥
చ॥ వరత్యాగరాజార్చిత పదాంబుజుని సదాహితుని ॥

447) వరలీల గానలోల సురపాల సుగుణజాల -శంకరాభరణం - త్రిశ్రలఘువు - తాళమ్
ప॥ వరలీల గానలోల సురపాల సుగుణజాల-।భరితగళ హృదాలయ శృతిమూల, సు-।
కరుణాలవాల పాలయాశుమాం ॥
చ॥ సురవందితాప్త బృంద-।వర మందరధర సుందరకర కుం-।దరదనేందు ముఖ సనందననుత ॥
చ॥ (ముని) చింతనీయ స్వాంతనర-కాంతకనిగ-।మాంత చరణ సుకాంత కుశల-।
వాంతరహిత దాంతకుజ వ-।సంత సంతతాంత-కస్తుత ॥
చ॥ వరపూష వంశభూష నతపోషణ।మృదుభాషణ రిపుభీషణ।
నరవేష నగపేషణ।వరశేష భూష తోషితానఘ ॥
చ॥ సుకవీశ హృన్నివేశ జగదీ-।శకుభవపాశరహిత శ్రీశ।
సురగణేశహిత జలేశశయన।కేశవా శమీశ దుర్లభ ॥
చ॥ రణధీర సర్వసార సుకుమార।బుధవిహార దనుజనీరధర।
సమీరణ కరుణారస పరిపూర్ణ।జారచోర పాహిమాం ॥
చ॥ నరరక్షక నీరజాక్ష వరరాక్షస।మదశిక్షక సురయక్ష సన-।
క రుక్షపతినుతాక్షహరణ-।పక్ష దక్షశిక్షక ప్రియ ॥
చ॥ రఘురాజ త్యాగరాజనుత।రాజదివసరాజనయన భో-।
జగదవన జనక రాజసుతా వి-।రాజ రాజ రాజ పూజిత ॥

448) శ్రీరామ దాసదాసోహం అన - ధన్యాసి - చాపు - తాళమ్

ప॥ శ్రీరామ దాసదాసోహం అన। నీరజనేత్ర నీకేల సందేహం॥
చ॥ గట్టుగానరాని గుంటారామ। పట్టుక దాట నీపేరు తెప్పంటా॥
చ॥ చల చిత్తమనునలలకును రామ। చెలగు నీ వామహస్తము వైరియగును॥
చ॥ కామాదులను నక్రబాధ దీర్ప। రామయ్య నీచేతి చక్రములేదా॥
చ॥ అహమను జడత్వమణచిబ్రోవ। సహజమా నీచేతి శరములు లేవ॥
చ॥ దుష్కర్మలనుకొండ లెగయ రామ। నిష్కల్మష పవన జుడుండ సదయ॥
చ॥ జనన మరణమను సుడిని నిల్ప। ఘనమైన నీ యాజ్ఞగాదను వడిని॥
చ॥ జాతికొకరు గూడినారం ప్రీతి। చేత తెలిసికొంటి మినామసారం॥
చ॥ పన్నుగ భవమతి ఘోరం రామ। నిన్ను వినా అన్యదైవములను కోరం॥
చ॥ మదమత్సరములను గజములకు నీ-। పదకమలాంకుశ లేఖ అంకుశము॥
చ॥ శోకాదులను పర్వతములకు। నీ కరాంకిత వజ్రరేఖ వజ్రము॥
చ॥ వరగుణ రాజాధిరాజ రామ। పరమపావన పాలిత త్యాగరాజ॥

449) శ్రీరామా రామ రామ సీతాహృజ్జలధి - సావేరి - ఆది - తాళమ్

ప॥ శ్రీరామా రామ రామ సీతాహృజ్జలధి సోమ॥
చ॥ నీ పాదముల భక్తి నిండారగా నొసగి। కాపాడు నాపాపమేపాటి రామ॥
చ॥ పలికి కొన్నాళ్ళిపుడు పలుకకుంటే విడతునా। కులమర్మములనెల్ల దలచినను బ్రోవవయ్యా॥
చ॥ పలుమారు నిను బాడిపాడి వేడుకొన్నాను। కలకలమని నాతో బలుకవేమయ్యా ఇపుడు॥
చ॥ లోకుల నెరనమ్మికొక నీ పాదము లిం-। దాకను మదినుంచ క్రీగంట జూడవేమి॥
చ॥ రాజశేఖర దేవరాజ రాజీవభవ। పూజార్హ శ్రీ త్యాగరాజుని మొరాలించు॥

450) శ్రీరామచంద్రరాఘవ సకలలోకా - సావేరి - ఆది - తాళమ్

ప॥ శ్రీరామచంద్రరాఘవ సకలలోకా-। ధారత్వమేవమామవ॥
చ॥ కంటికెదురుగా రారా శ్రీరామ నీ-। వంటి దైవము గానరా॥
చ॥ వింటే ఏడకు బోదురా శ్రీరామ నాపే-। రంటే నీకెంత వాదురా॥
చ॥ వేసట తోచదాయెనే నా మాట పరి-। హాసకముగ బోయెనా॥
చ॥ పతికోపించితే మానవతియైన నిజ-। సతిరీతి నడుచుకోనా॥
చ॥ తల్లి గొట్టితే సరగున బాలుడు పద-। పల్లవముల విడచునా॥
చ॥ అకలంక గుణసాంద్ర నాపై కపట మెం-। చకుమయ్య రామచంద్ర॥
చ॥ పతినీవు పరమ పావన శ్రీరామ స-। ద్గతి నీవు సుందరానన॥
చ॥ చాపధర బ్రోవయోచనా నిజభక్త। పాప తిమిర విమోచన॥
చ॥ దాసుడౌ త్యాగరాజ రక్షక చిద్వి-। లాస సాకేత రాజ॥

451) శ్రీరామ శ్రీరామ శ్రీమనోహరమా - శహన - ఆది - తాళమ్

ప॥ శ్రీరామ శ్రీరామ శ్రీమనోహరమా॥
చ॥ ఏలరా నీ దయ ఇంతైన రాదయ॥
చ॥ చాలదా సదయ సామి తాళదయ॥
చ॥ ఇప్పుడే లేదట ఇకను బ్రోతువట॥
చ॥ ఇక ఈ కర్మమా ఇది నీకు ధర్మమా॥
చ॥ పంకజ వదనమా బాగుగా జూడుమా॥

చ|| ఏ జన్మ పాపమో ఎవ్వరి శాపమో ||
చ|| ఏనాటి కోపమో నెరియనా పాపమో ||
చ|| ఎన్నాళ్ళీ దీనత ఇది నీకు యోగ్యతా ||
చ|| పలికి బొంకవట పరమ శాంతుడవట ||
చ|| భక్త కాంతుడటా పద్మ నేత్రుడటా ||
చ|| సర్వము నీవటా సత్యరూపుడటా ||
చ|| రాగ విరహిత త్యాగ రాజనుత ||

452) శ్రీ రఘువర దాశరథే రామ శంకరాభరణం రూపక తాళమ్

ప|| శ్రీ రఘువర దాశరథే రామ ||
చ|| వందిత సురముని బృంద పరాత్పర | మందరధర శ్రీ సుందర రామ ||
చ|| శ్రీకరకోటి విభాకరభాస సు- | ధాకర వదన ఘృణాకర రామ ||
చ|| సారాత్సార పురారినుతాఘ వి- | దారణ శ్రీ రఘువీర హరే రామ ||
చ|| పాలిత సుజన విశాల నయన గో- | పాల విధృతశరజాల హరే రామ ||
చ|| అగణిత గుణగణ విగళిత మోహ వి- | హగరాజ వరతురగ శ్రీరామ ||
చ|| కాయజ జనక వినాయకనుత వర- | దాయక శ్రీరఘునాయక రామ ||
చ|| భావజ దమన విభావిత దనుజ | భావ మహానుభావ హరేరామ ||
చ|| సనకాది వినుత కనకాంభర ధర | ఇనకుల తిలక జనకసుతారామ ||
చ|| రాక్షసగణ మదశిక్షక దేవా- | ధ్యక్ష సారస దళాక్ష హరేరామ ||
చ|| శంకర సఖ నిశ్శంక ముఖజిత, శ- | శాంక సుగుణ సీతాంశ హరే రామ ||
చ|| రాజానల దినరాజ సునయన వి- | రాజిత త్యాగరాజనుత రామ ||

453) శ్రీరామ జయరామ శ్రితజన రిపుభీమ - వరాళి - చాపు - తాళమ్

ప|| శ్రీరామ జయరామ శ్రితజన రిపుభీమ | శృంగార గుణాధామ ఓరామ ||
చ|| చూచినవారికి చులకనగా దోచ, న- | న్నేచుట కిక న్యాయమా ఓరామ ||
చ|| దుర్జన భూయిష్ఠమున దగిలిన నే- | సజ్జనుడ నెట్లవుదునో ఓరామ ||
చ|| ఏదారి బోయిన నాదారి కడ్డము | వాదాడెదరు గాని ఓరామ ||
చ|| కలి మానవులు వెర్రిచలమున తత్త్వము | తెలియలేరు సుమ్మీ ఓరామ ||
చ|| తామరాకు నీరు విధము ప్రపంచము | తత్త్వముగాదు సుమీ ఓరామ ||
చ|| నేనొక టెంచిన నీ మనసు వేరగుట | కేనేరమో తెలియ ఓరామ ||
చ|| గజ్జ ముండ్లమీద తగులుకొన్న బట్ట | గ్రక్కున దీయ వశమా ఓరామ ||
చ|| అచ్చగ భవమున దగులుకొన్న మది | వచ్చునా నీ వద్దకు ఓరామ ||
చ|| అహిరాజ శయన నీకనుచు చేసిన పను- | లహితముగ దోచెనా ఓరామ ||
చ|| మహిజరీతి నన్ను మన్నించిన నీదు | మహిమ కేమి తక్కువ ఓరామ ||
చ|| బాగుగ సతతము నీ గుణములు బల్కు | త్యాగరాజ వినుత ఓరామ ||

454) శ్రీరామ రామ జగదాత్మ రామ - పూర్ణచంద్రిక - ఝంపె - తాళమ్

ప|| శ్రీరామ రామ జగదాత్మ రామ | శ్రీరామ రఘురామ పాహి పరమాత్మ ||
చ|| జ్యోతిర్మయాఖండ రూప రామ | భూతేశ వినుత అపహృత భక్తతాప ||
చ|| సర్వగ్రహాధారభూత రామ | గీర్వాణ మునివంద్య సుజనేష్ట దాత ||

చ॥ యోగిజన హృదయాబ్జ మిత్రరామ। భోగిశాయి ఘృణారస పూర్ణనేత్ర॥
చ॥ శ్రీదాంత శాంత నిర్వాణ ఫలద।వేదాంత వేద్య అవనీ సురత్రాణ॥
చ॥ త్వాం వినా నాన్యత్ర జానేరామ। త్వాం వినాకోగతి ర్జానకీజానే॥
చ॥ దీన భవ సాగరోత్తరణా రామ। సారతర శ్రీత్యాగరాజనుత చరణ॥

455) శ్రీరామ రామాశ్రితులము గామా - సావేరి - చాపు - తాళమ్

ప॥ శ్రీరామ రామాశ్రితులము గామా। నేరమా బ్రోవ భారమా॥
చ॥ మనసా నా మాట విని సారెకు। ముక్తిగనుమీ మంచిదనుమీ॥
చ॥ పలువిధ కర్మంబులయందు మర్మము। తెలిసికో హరిని కలుసుకో॥
చ॥ లోకులు తమత్రోవ ఏకమందురు ఒప్పు-। కోకవే మోసపోకువే॥
చ॥ మాటిమాటికి నూనె రోటియెద్దులు తిరుగు। ధాటిరా మతమే పాటిరా॥
చ॥ ఆ మతములయందు నేమము స-। త్యము యేమరబోకు పామర॥
చ॥ గత్యంతరము లేదు ప్రత్యేకమున జూడు। నిత్యుని కృతకృత్యుని॥
చ॥ తొలి భవనాటకముల జేయు పాపము। తొలగును సుఖము కలుగును॥
చ॥ నా తలపుననుండు శ్రీదుని మనసెందు। మీదనో యెవరి బోధనో॥
చ॥ జాడ దెలుసుకొని వేడుకొన్న నన్ను। జూడడు మాటాడడు॥
చ॥ క్రోధలోభములతో బాధించిన యా-। రాధనో లేక శోధనో॥
చ॥ సదయుని చిరునవ్వు వదనుని పదభక్తి। వదలను ఎందు గదలను॥
చ॥ నేయముగ తొలినోమున దొరికిన। రాముని జితకాముని॥
చ॥ శీలిని సద్గుణశాలిని జూచుట। చాలును అన్యమేలను॥
చ॥ వలరాజ జనకుని తలచుదునని పేర-। గొలుతును యముని గెలుతును॥
చ॥ నా జయమును త్యాగరాజని రాజాధి-। రాజునకు గూర్తు రాజిని॥

456) సీతానాయక శ్రితజనపోషక శ్రీరఘు - రీతిగౌళ - చాపు - తాళమ్

ప॥ సీతానాయక శ్రితజనపోషక శ్రీరఘుకులతిలక॥
చ॥ నిరుపేద భక్తుల కరికోత బడలేక గిరిపై నెక్కుకొంటివో॥
చ॥ అంగలార్పుజూచి రంగపురమున చెలంగగ పండితివో॥
చ॥ కాచిన భక్తులజూచి యాబలినే యాచించ వెడలితివో॥
చ॥ ఆసమించి నిన్నాశు చేరేరని కీశులజేరితివో॥
చ॥ జాళితో వచ్చుకుచేలునిగని గోపిచేలము లెత్తితివో॥
చ॥ ఇంగిత మెరిగి ఉప్పొంగుచు బ్రోచే బాంగారు దొరవైతివో॥
చ॥ నీగుణములగుట్టు బాగుగ దెలసెను త్యాగరాజ వినుత॥

457) సుందర దశరథనందన వందన - కాపీ - ఆది - తాళమ్

ప॥ సుందర దశరథనందన వందన మొనరించెదరా॥
చ॥ పంకజలోచన ధరజ-యంకమున వెలుగంగని॥
చ॥ పరమదయాకర శుభకర గిరిశమనోహర శంకర॥
చ॥ కరమున గొడుగిడుకొని సోదరు భరతుడు కరుగగ గని॥
చ॥ సుగుణుడనిల తనయుడు గవయగవాక్షులు గొలువగ గని॥
చ॥ ఘటజ వశిష్ఠ మృకండుజ గౌతమాదులు బొగడ గని॥

చ|| అకళంకముఖ త్యాగరాజును బ్రోచిన అవ్యాజ కరుణాసాగర ||

458) శ్రీరామ శ్రీరామ జితరామ గతకామ - వరాళి - ఆది - తాళమ్

ప|| శ్రీరామ శ్రీరామ జితరామ గతకామ ||

చ|| దేవ ఏమిదోవ నన్ను బ్రోవ వేగరావ ||

చ|| బాల భక్త పాల సుగుణశీల తాళజాల ||

చ|| ధీర సుశరీర నిర్వికార యేలుకోర ||

చ|| ఆదరించరాదా నమ్మలేదా మరియాదా ||

చ|| ఆరురిపులపోరు తీర్చువారు ఎవరున్నారు ||

చ|| రాయ మనసురాయ మునిగేయ తాళదాయ ||

చ|| వాదు కారాదు ఇక మీదు గతిలేదు ||

చ|| చింత దీర్చుట కెంత సేవించ శ్రీకాంత ||

చ|| శ్రీనాథావనిలోన ఇట్లుగాన నిజమేన? ||

చ|| పద్దు తప్పవద్దు యే ప్రొద్దు మరువవద్దు ||

చ|| బిన్న బ్రోవు నన్ను బ్రోవకున్న విడనన్న ||

చ|| శ్రీ జానకీరాజ త్యాగరాజకృత పూజ ||

459) స్వర్గలోక దయానిధే సార్వభౌమ - హుసేని - త్రిశ్రలఘు - తాళమ్

ప|| స్వగలోక దయానిధే సార్వభౌమ దాశరథే ||

చ|| పంచభూతములకు నాథుడంచు నే దెలిసికొంటి ||

చ|| భూసుతకరమును బట్టి భూమి వెలయువాడు నీవు ||

చ|| నీరధిపై బాగయోగ నిద్రసేయువాడు నీవు ||

చ|| కమలబంధు కులజవరుల కడతేర్చినవాడు నీవు ||

చ|| పవమాన కుమారుండు బంటైనవాడవు నీవు ||

చ|| అంతరిక్ష కేశనుతానంత నామరూప రహిత ||

చ|| జ్ఞానవైరాగ్య భక్తిదాన మొసగువాడ వీవు ||

చ|| ఆగమనిగమాతీత త్యాగరాజ వినుత చరిత ||

460) హరి యను వారి సరి యెవ్వరే - తోడి - ఆది - తాళమ్

ప|| హరి యను వారి సరి యెవ్వరే ||

చ|| పలువిధముల తలపులరోసి | నిలువరమగు భక్తియుజేసి | మలయుని మత భేదముగోసి ||

చ|| కరగుచు మదిలో కామించి హరి- | చరణములను హృదయముననుంచి | వరశుఖముఖ ధనమని యెంచి ||

చ|| ఈ సుఖమెరుగని జన చెలిమి | వాసుకి విసమే మరి కొలిమి నిజ- | దాసుల సంభాషణ బలిమిన్ ||

చ|| నీ జపమున హృదయము వేగ | రాజిల్లను చేసిన త్యాగరాజ నుతుని పేరుల బాగ ||

461) పాహి రామ దూత జగత్ప్రాణ - వసంత వరాళి - రూపక - తాళమ్

ప|| పాహి రామ దూత జగత్ప్రాణ కుమారమాం ||

అప|| వాహినీ శతరణ దశవదన సూనుతను హరణ |
ఘోరాసుర వారాన్నిధి కుంభ తనయకృతకార్య ||

చ|| పారిజాత తరునివాస పవన తుల్యవేగ ||

చ|| పాదవిజిత దుష్టగ్రహ పతితలోక పావన ||

చ॥ వేదశాస్త్ర నిపుణవర్య విమలచిత్త సతతమాం॥
చ॥ తరుణారుణవదనాబ్జ తపనకోటి సంకాశ॥
చ॥ కరధృత రఘువీర సుచరణ కలి విమలాభ్ర గంధవహ॥
చ॥ కరుణారస పరిపూర్ణ కాంచనాద్రి సమదేహ॥
చ॥ పరమ భాగవతవరేణ్యవరద త్యాగరాజనుత॥

462) ఏ విధముననైనగాని నన్నేలుకో - శంకరాభరణం - ఆది - తాళమ్

ప॥ ఏ విధమునసైనగాని నన్నేలుకో మనసు రాదా రామ॥
అప॥ భావించి జూచుపట్ల నీవే। బ్రోవవలెనుగాని వేరెవరు॥
చ॥ పావనరూప పరాత్పర నీపద।సేవనుకోరితి యేభూసురులను।
నీ వలె కరుణానిధియై బ్రోచిన।దేవత లెవ్వరురా రామ॥
చ॥ దీనదయా-పరమూర్తివి నీవని।నేనెఱ నమ్మితిరా అదిగాకను।
దానవ గర్వ విదారణ నేను స-।దా నిను వేడితిరా రామ॥
చ॥ సాక్షాత్కారము నీవే నీదు క-।టాక్షములే కెవరు బ్రతికిరిజగత్-।
సాక్షియైన జీవనదళాయ-।తాక్ష త్యాగరాజపక్ష ఇపు-॥(డే)

463) శ్రీతులశమ్మ మా ఇంట నెలకొనవమ్మ - దేవగాంధారి - ఆది - తాళమ్

ప॥ శ్రీతులశమ్మ మా ఇంట నెలకొనవమ్మ॥
చ॥ ఈ మహిని నీ సమాన మెవరమ్మ బంగారుబొమ్మ॥
చ॥ కఱకు సువర్ణపు సొమ్ములు బెట్టి। సరిగె చీర ముద్దు గురియగ గట్టి॥
చ॥ కరుణజూచి సిరులను ఒడిగట్టి। వరదుని కరమునను బట్టి॥
చ॥ ఉరమున ముత్యపు సరులసి యాడ। సుర తరుణులు నిన్నుగని కొనియాడ॥
చ॥ వరమును అష్ట దిగీశులు వేడ। వరదుడు నిను ప్రేమ జూడ॥
చ॥ మరువక పారిజాత సరోజ। కురువక వకుళ సుగంధరాజ॥
చ॥ వరసుమములచే త్యాగరాజ। వరద నిను బూజసేతు॥

464) రారా రఘువీర వెంట రారా తోడు - అఠాణ - ఆది - తాళమ్

ప॥ రారా రఘువీర వెంట రారా తోడు॥
చ॥ అనుదినమున నిను మనసునగను గొని। ఆనందమాయె దయాళో॥
చ॥ సకల సుజనులు గొలుచు సన్నిధి గని। చల్లనాయె దయాళో॥
చ॥ తొడరి యడుగడుగు కిది బుద్ధ్యని। సంతోషమాయె దయాళో॥
చ॥ సుముఖమునను తిలకము చెలగగని। సొక్కనాయె దయాళో॥
చ॥ కవగొని భవమున బొరలక నీదే। కార్యమాయె దయాళో॥
చ॥ దశరథ తనయ శుభ చరిత పాలిత। త్యాగరాజ దయాళో॥

465) హెచ్చరికగా రారహే రామచంద్ర - యదుకులకాంభోజి - ఝంపె - తాళమ్

ప॥ హెచ్చరికగా రారహే రామచంద్ర।హెచ్చరికగా రారహే సుగుణ సాంద్ర॥
అప॥ పచ్చవిల్తుని కన్న పాలిత సురేంద్ర॥
చ॥ కనకమయమౌ మకుట కాంతి మెరయగను। ఘనమైన కుండల యుగంబు కదలను।
ఘనమైన నూపురయుగంబు ఘల్లనగ। సనకాదు లెల్లగని సంతసిల్లగను॥
చ॥ ఆణిముత్యాల సరులల్లలాడగను। వాణీసతీంద్రు లిరువరస పొగడగను।

మాణిక్యసోపానమందు మెల్లిగను। వీణ పలుకులు వినుచు వేడ్క చెల్లగను॥
చ॥ నిను జూడవచ్చు భగిని కరంబు చిలుక। మనసు రంజిల్ల నీ మహిమలను బలుక।
మినువాసులెల్ల విరులను చాలజిలుక। ఘన త్యాగరాజు కనుగొన ముద్దు గులుక॥

466) కొలువైయున్నాడే కోదండపాణి - దేవగాంధారి - ఆది - తాళమ్

ప॥ కొలువైయున్నాడే కోదండపాణి॥
అప॥ సలలితమతులై సారెకు శీలులై। వలచుచు కోరి వచ్చి సేవింపగ॥
చ॥ జనకజ భరతాదులతో మంచి నైవేద్యంబుల।
చనువున వేడుక నారగించి మెరపుకోట్లగేరు।
కనక పటము సొమ్ములను ధరించి వేదోక్తములైన।
సనక వచనములచే తోషించి శ్రితుల పోషించి॥
చ॥ వరవగు వాసనలు పరిమళింప సన్నిధిలో వెలుగుచు।
సురవారసతులు బాగ నటింప అదిగాక పరా-।
శరనారద మునులెల్ల నుతింప ఎంతెంతో నెనరున।
సురపతి వాగీశులు సేవింప మేను పులకరింప॥
చ॥ ఉడురాజముఖుడు శేషశయ్యపైని చెలంగగ గని।
పుడమి కుమారి సుగంధము పూయ నమ్మినవారలకే।
కడగంటిని కోరిన వరమీయ త్యాగరాజు నెనరుగ।
అడుగడుగుకు మడుపుల నందీయ శ్రీరామయ్య॥

467) జయ మంగళం నిత్య శుభ మంగళం - నాదనామక్రియ -ఆది - తాళమ్

ప॥ జయ మంగళం నిత్య శుభ మంగళం॥
చ॥ మంగళమవని సుతానాథునికి మంగళ మరవిందాక్షునికి।
మంగళమద్భుత చారిత్రునికి మంగళ మాదిదేవునికి॥
చ॥ సుందరవదనునికి సుదేహునికి బృందారక గణవంద్యునికి।
మందర ధరునికి మనమాధవునికి శుభఫలదునికి॥
చ॥ ఇనకులమున వెలసిన రామునికి జనకవచన పరిపాలునికి।
మనసిజకోటిలావణ్యునికి కనక సింహాసన నిలయునికి॥
చ॥ మందానిలభోజశయనునికి మందాకినీ వర జనకునికి।
మందజనక శత సంకాశునికి మందార రూపునికి॥
చ॥ ఇంద్రాద్యష్ట దిగీశనుతునికి చంద్రాదిత్య సునయనునికి గ-।
జేంద్రుని సంరక్షించిన రామచంద్రునికి జగద్రూపునికి॥
చ॥ రాజశేఖర ప్రియునికి మౌని-రాజరాజ పూజితునికి త్యాగ-।
రాజ వినుతునికి వరగజ రాజాది భక్తవరదునికి॥

468) శోభానే శోభానే - పంతువరాళి - త్రిపుట తాళమ్

ప॥ శోభానే శోభానే॥
చ॥ వదన ద్యుతి జిత సోమ వసుధా మానసకామ।
మద మానవ గణ భీమ మాం పాహి శ్రీరామ॥
చ॥ జనకసుతా హృద్రమణ జమదగ్ని జమదహరణ।

***************************************************************************

ప్రణతా ఘానల వరుణ పాహిమాం ముని శరణ ||

చ|| విగళిత మోహపాశ విధుకోటి సంకాశ |
భగవన్ సకలాధీశ పాహి పాపవినాశ ||

చ|| వర త్యాగరాజనుత వారిజసంభవతాత |
పరమ కల్యాణ యుత పాహిమాం శుభచరిత ||

469) క్షీరసాగర విహార అపరిమిత ఘోర - ఆనందభైరవి - ఝంపె - తాళమ్

ప|| క్షీరసాగర విహార అపరిమిత ఘోరపాతక విదార |
క్రూర జన గణ విదూర నిగమ సంచార సుందర శరీర ||

చ|| శత మఖాహిత విభంగ శ్రీరామ శమన రిపుసన్నుతాంగ |
శ్రిత మానవాంత రంగ జనకజా శృంగార జలజ భృంగ ||

చ|| రాజాధిరాజ వేష శ్రీరామ రమణీయకర సుభూష |
రాజనుత లలిత భాష శ్రీత్యాగరాజాది భక్తపోష ||

470) ఆరగింపవే పాలు - తోడి - రూపక - తాళమ్

ప|| ఆరగింపవే పాలు ||

అప || శ్రీ రఘు వీర జనకజా కర ప- | విత్రితమౌ వెన్న పా- ||లా||

చ|| సారమైన దివ్యాన్నము | షడ్రస యుత భక్షణములు |
దార సోద రాదులతో | త్యాగరాజ వినుత పా- ||లా||

471) బడలికదీర పవ్వళింపవే - రీతిగౌళ - ఆది - తాళమ్

ప|| బడలికదీర పవ్వళింపవే ||

అప|| సడలని దురితములను తెగ- | గోసి సార్వభౌమ సాకేతరామ ||

చ|| పంకజాసనుని పరితాపముగని | పంక జాప్తకుల పతివై వెలసి |
పంకజాక్షితో వనమునకేగి జింకను వధియించి | మంకు రావణుని మదము నణచి |
నిశ్శంకుడౌ విభీషణునికి బంగారు | లంక నొసగి సురల బ్రోచిన | నిష్కలంక త్యాగరాజ నుతరామ ||

472) ఉయ్యాల లూగవయ్య శ్రీరామ - నీలాంబరి- ఝంపె - తాళమ్

ప|| ఉయ్యాల లూగవయ్య శ్రీరామ ||

అప|| సయ్యాట పాటలను సత్సార్వభౌమ ||

చ|| కమలజాద్యఖిల సురలు నిని గొల్వ | విమలులైన మునీంద్రులు ధ్యానింప |
కమనీయ భాగవతులు గుణకీర్త- | నమున నాలాపంబుల సేయంగ ||

చ|| నారదాదులు మెరయుచు నుతియింప | సారముల బాగవినుచు నిను నమ్మ |
వారల సదా బ్రోచుచు వేద- | సార సభలను చూచుచు శ్రీరామ ||

చ|| నవమోహనాంగులైన సురసతులు | వివరముగ బాడగాను నా భాగ్యమా |
నవరత్న మంటపమున త్యాగరా- | జ వినుతాకృతి బూనిన శ్రీరామ ||

473) లాలి లాలీయని యూచేరా వనమాలి - హరికాంభోజి - దేశాది - తాళమ్

ప|| లాలి లాలీయని యూచేరా వన- | మాలి మాలిమితో జూచేరా ||

చ|| దేవ దేవ యని బిలిచేరా మహాను- | భావ భావమున దలచేరా ||

చ|| రామ రామ యని బలికేరా ని- | ష్కామ కామరిపు నుతరారా ||

చ|| కోరి కోరి నిను గొలిచేరా మాయా- | దూర దారి సద్భజానేరా ||

***************************************************************************

చ॥ రాజ రాజ యని పొగడేరా త్యాగ-।రాజ రాజ యని మ్రొక్కేరా॥

474) రామ శ్రీరామ లాలీ ఊగుచు ఘన- శంకరాభరణం - ఆది - తాళమ్

ప॥ రామ శ్రీరామ లాలీ ఊగుచు ఘన-।శ్యామ నను బ్రోవు లాలీ॥

చ॥ చాల పాలింతు లాలీ మీగడ వెన్న।పాలు త్రాగింతు లాలీ శయ్యపైని మల్లె-।
పూలబరతు లాలీ వరమైన వి-।డేల నొసగె లాలీ ఓ వనమాలీ॥

చ॥ కాచి సేవింతు లాలీ శేష తల్పము।నూచి పాడుదు లాలీ ఏకాంతమున।
దాచి పూజింతు లాలీ ఆ వేళ నిన్ను।చూచుచుప్పొంగే లాలీ ఓ వనమాలీ॥

చ॥ వేదవేద్యమా లాలీ కన్నుల జూడ-।వేదయానిధీ లాలీ నాదురమున నీ-।
పాదములుంచు లాలీ శ్రీ త్యాగరాజ।మోదరూపమా లాలీ ఓ వనమాలీ॥

475) లలి యూగవేమా- పాలి దైవమా -నీలాంబరి - రూపక - తాళమ్

ప॥ లలి యూగవేమా- పాలి దైవమా॥

అప॥ లాలి యూగవే నును గాలిదిండి పాన్పుపైన॥

చ॥ పమ్మిన వేడుకమీర తమ్ములతోను।కమ్మని విడె మొసగు యాజనకాత్మజతోను॥

చ॥ బొమ్మదేవర తండ్రి భూమీశుల తోడను।సమ్మతమున త్యాగరాజ సన్నుతి సేయగ॥

476) శ్రీరామ రామ రామ శ్రీమానసాబ్ధి - నీలాంబరి - ఝంపె - తాళమ్

ప॥ శ్రీరామ రామ రామ శ్రీమానసాబ్ధి సోమ॥

అప॥ నారాయణ ఆప్తకామ నళినాక్ష పవ్వళించు॥

చ॥ పల్లవాధర వరేణ్య పాపేభసింహ్వా ధన్య।మల్లి కాతల్పమందు మాధవ పవ్వళించు॥

చ॥ ధారా ధరాభ దేహ తారాధిపానన సదా।నీ రాక కోరియుంటి శ్రీరామ పవ్వళించు॥

చ॥ జనకరాజింట బుట్టి జానకి చెట్టబటి।కనకమౌ సురటిబట్టి గాచినది పవ్వళించు॥

చ॥ వర్ణింపదరము గాని స్వర్ణంపు మేను సీత।పూర్ణమౌ భక్తితోను పూజించు పవ్వళించు॥

చ॥ అశుగాశన సుశయన అంభోజ పత్రనయన।ఆసతో త్యాగరాజు అర్చించ పవ్వళించు॥

477) జోజో రామ ఆనంద ఘన - రీతిగౌళ - ఆది - తాళమ్

ప॥ జోజో రామ ఆనంద ఘన జోజోజో రామ॥

అప॥ జోజో దశరథ బాలరామ।జోజో భూజాలోల రామ॥

చ॥ జోజో రఘుకుల తిలక రామ।జోజో కుటిలతరాలక రామ॥

చ॥ జోజో నిర్గుణరూప రామ-।జోజో సుగుణ కలాపరామ॥

చ॥ జోజో రవి శశినయన రామ।జోజో ఫణివరశయన రామ॥

చ॥ జోజో మృదుతర భాష రామ।జోజో మంజుల వేష రామ॥

చ॥ జోజో త్యాగరాజార్చిత రామ।జోజో భక్త సమాజ రామ॥

478) మేలుకోవయ్య మమ్మేలుకో రామ - బౌళి - ఝంపె - తాళమ్

ప॥ మేలుకోవయ్య మమ్మేలుకో రామ।మేలైన సీతా సమేత నా భాగ్యమా॥

చ॥ నారదాదులు నిన్నుగోరి నీ మహిమల న-।వారిగా బాడుచున్నారిపుడు తెల్ల-।
వారగా వచ్చినది శ్రీరామ నవనీత।క్షీరములు బాగుగా నారగింపను వేగ॥

చ॥ ఫణిశయన యనిమిషరమణు లూడిగము సేయ।అణకువగ నిండారు ప్రణుతి జేసెదరు।
మణిమయాభరణులౌ, యణిమాదురులిడుదీప-।మణులు తెలుపాయెను తరణివంశవరతిలక॥

చ॥ రాజరాజేశ్వర భరాజముఖసాకేత-।రాజ సద్గుణ త్యాగరాజనుత చరణ।

రాజన్య విబుధగణ రాజాదులెల్ల నిను। పూజింపగాచినారీ జగము పాలింప॥

479) మేలుకో దయానిధీ మేలుకో - సౌరాష్ట్రం - రూపక - తాళమ్

ప॥ మేలుకో దయానిధీ మేలుకో దాశరథీ॥

అప॥ మేలుకో దయానిధీ మిత్రోదయమౌ వేళ॥

చ॥ నారదాది మునులు సురలు వారిజభవుడిందుకలా-। ధారుడు నీసన్నిధినే కోరి కొలువుగాచినారు॥

చ॥ వెన్న పాలు బంగారు గిన్నెల నే నుంచినాను। తిన్నగారగించి తేటకన్నులతో నన్ను జూడు॥

చ॥ రాజ రాజాది దిగ్రాజులెల్ల వచ్చినారు। రాజనీతి తెలియ త్యాగరాజ వినుత నన్ను బ్రోవ॥

480) రక్ష బెట్టరె దొరకు రక్షబెట్టరె - భైరవి - ఆది - తాళమ్

ప॥ రక్ష బెట్టరె దొరకు రక్షబెట్టరె॥

అప॥ వక్ష స్థలమున వెలయు లక్ష్మీరమణునికిసాయ॥

చ॥ సీతా కరమును బట్టి చెలగిన దొరకు। వాతాత్మజునికి చెయి వశమైన దొరకు పురు-।
హూతాదుల రక్షింప బాహుజుడైన దొరకు సం-। గీత ప్రియ త్యాగరాజ గేయుడైన దొరకైశ్వర్య॥

481) జానకీనాయకునకు జయమంగళం నృప - ధన్యాసి - ఆది - తాళమ్

ప॥ జానకీనాయకునకు జయమంగళం నృప-। సూనుసుందరమునకు శుభమంగళం హరే॥

చ॥ ఫాలమునకు నీదు కపోలమునకు మంగళం। నీలవర్ణ నీపలువజ్రాల జాలమునకు మంగళం॥

చ॥ యౌవనమునకు చిరునవ్వునకు మంగళం। దువ్విన యలకలమీది పువ్వులకు మంగళం॥

చ॥ మాటలకు రత్నాల కిరీటమునకు మంగళం। నాటక సూత్రధార నీ తేట కండ్లకు మంగళం॥

చ॥ బాణమునకు కుసుమ బాణజనక మంగళం। జాణ తనమునకు లోక త్రాణమునకు మంగళం॥

చ॥ ఉంగరమునకు నీ దృష్టాంగమునకు మంగళం। పొంగుచు పదములనుండు, గంగకును మంగళం॥

చ॥ నీ గుణ జాలమునకు నిత్యశుభ మంగళం। నాగశయన పాలిత త్యాగరాజ మంగళం॥

482) పతికి హారతీరే భామలార - ఆరభి - ఆది - తాళమ్

ప॥ పతికి హారతీరే భామలార నేడు సాకేత-॥

అప॥ మతికి సొంపు గలుగజేయు సద్గుణ-। వతికి మానవతికి శ్రీసీతా-॥

చ। కామది రిపు విదారికి హరికి-। సామాది నిగమాచారికి సూర్య-।
సోమాక్షునికి త్యాగరాజప్రేమావతారునికి కోసల-॥

483) అట్టబలుకుదు విట్టబలుకుదు వందుకేమిసేతు - అఠాణ - ఆది - తాళమ్

ప॥ అట్టబలుకుదు విట్టబలుకుదు వందుకేమిసేతు రామ నీ-॥వ॥

అప॥ తొట్లనర్భకులనూతువు మరిమరి తోచినట్లుగిల్లుదువు శ్రీరామ నీ॥వ॥

చ॥ జీవుల శిక్షింపగ నేర్తువు చిరంజీవులుగా జేయనేర్తువురా।
భావమెరిగిబ్రోతువు సద్భక్తభాగధేయ శ్రీ త్యాగరాజవినుత॥అ॥

484) అటు కారాదని బల్క ఆబిమానము - మనోరంజని - ఆది - తాళమ్

ప॥ అటు కారాదని బల్క ఆబిమానము లేకపోయెనా॥

చ॥ ఎటులోర్తును ఓ దయ జూడవయ్య। ఏ వేల్పు సేయ చలమో తెలిసి॥

చ॥ వేదశాస్త్రోపనిషద్విదుడైన। నిజదారిని బట్టి దాసుడైన। నాదుపై నెపముంచితే త్యాగరాజనుత॥

485) అడిగి సుఖము లెవ్వరనుభవించిరిరా - మధ్యమావతి - చాపు - తాళమ్

ప॥ అడిగి సుఖము లెవ్వరనుభవించిరిరా ఆదిమూలమా రామ॥

అప॥ సడలనిపాప తిమిరకోటిసూర్య సార్వభౌమ సారసాక్ష సద్గుణ ని-॥న్న॥

చ॥ ఆశ్రయించి వరమడిగిన సీత యడవి బోనాయె।
ఆశహరణ రక్కసి ఇష్టమడుగ అపుడె ముక్కుపోయె ఓరామ॥
చ॥ వాసిగ నారదమౌని వరమడుగ వనిత రూపుడాయె।
ఆసించి దుర్వాసు డన్నమడుగ, అపుడె మందమాయె ఓరామ॥
చ॥ సుతుని వేడుకజూడ దేవకి యడుగ యశోద సూడనాయె।
సతులెల్ల రతి భిక్షమడుగ వారివారి పతుల వీడనాయె ఓరామ॥
చ॥ నీకే దయబుట్టి బ్రోతువో నీగుట్టు బయలాయె।
సాకేతధామ శ్రీత్యాగరాజనుతస్వామి ఏటిమాయా ఓరామ ని-॥న్న॥

486) అదికాదు భజన మనసా - యదుకులకాంభోజి - ఆది - తాళమ్
ప॥ అదికాదు భజన మనసా॥
అప॥ ఎదలో నెంచుటొకటి పయ్యెదలో గల్గినచో నొకటి॥
చ॥ గొప్పతనమునకై యాస కుచ్చితవిషయ పిపాస।
మెప్పులకై బహువేసమిడి ఉప్పతిల్లెదరు త్యాగరాజవినుత॥

487) అనాథుడను గాను రామ నే - జంగలా - ఆది - తాళమ్
ప॥ అనాథుడను గాను రామ నే-॥న॥
అప॥ అనాథుడవు నీవని నిగమజ్ఞుల సనాతనులమాట విన్నాను నే-॥న॥
చ॥ నిరాదరవు జూచి ఈ కలి నరాధములనేరు।
పురాణపురుష పురరిపునుత నాగరాట్ఛయన త్యాగరాజనుత నే-॥న॥

488) అన్యాయము సేయకురా రామ - కాపీ - ఆది - తాళమ్
ప॥ అన్యాయము సేయకురా రామ। అన్యునిగా చూడకురా నాయెడ॥
అప॥ ఎన్నో తప్పులుగలవారిని రా-। జన్య నీవు బ్రోచినావు గనుకను॥
చ॥ జడ భరతుడు జింక శిశువు నెత్తి బడలక దీర్చగలేదా।
కడలిని మునిగిన నొక కూర్మము కాపాడగలేదా॥
చ॥ పుడమిని పాండవ ద్రోహిని ధర్మపుత్రుడు బ్రోవగలేదా।
నడిమి ప్రాయమున త్యాగరాజనుత। నాపూర్వజ బాధ దీర్పలేనని॥

489) అనుపమ గుణాంబుధీయని నిన్ను - అఠాణ - ఝంపె - తాళమ్
ప॥ అనుపమ గుణాంబుధీయని నిన్ను। నెరనమ్మి యనుసరించినవాడనైతి॥
అప॥ మనుపకయె యున్నావు మనుపతీ వ్రాసి మేననుప। మా కెవరు వినుమా దయరాని॥
చ॥ జనకజా మాతపై జనకజా మాతవై। జనక జాలము చాలు చాలును హరీ॥
చ॥ కనక పట ధర నన్ను కనకపట మేల తను। కనక పతనము సేతుగాని బూని॥
చ॥ కలలోన నీవే సకలలోక నాథా కో-। కల లోకువగనిచ్చి గాచినది విని॥
చ॥ రాజకుల కలశాబ్ధి రాజ సురపాల గజ-। రాజ రక్షక త్యాగరాజవినుత॥

490) అపరాధముల నోర్వ సమయము కృప - వరాళి - ఆది - తాళమ్
ప॥ అపరాధముల నోర్వ సమయము కృపజూడు ఘనమైన నా-॥
అప॥ చపలచిత్తుడై మనసెరుగకనే జాలికలుగ జేసికొని మొరలనిడే॥
చ॥ సకల లోకుల ఫలాఫలములెరిగి సంరక్షించుచునుండగ న-।
న్నొకని బ్రోవ తెలియను కీర్తన సుశతక। మొనర్చుకొన్న త్యాగరాజుని॥

************************************************************************************************************

491) ఆడమోడి గలదే రామయ్య మాట - చారుకేశి - దేశాది - తాళమ్
ప॥ ఆడమోడి గలదే రామయ్య మాట ॥లా॥
అప॥ తోడునీడ నీవే యనుచు భక్తితో। గూడి పాదముల బట్టిన మాట ॥లా॥
చ॥ చదువులన్ని దెలిసి శంకరాంశుడై। సదయు డాశుగ సంభవుండు మ్రొక్క।
కదలు తమ్ముని బల్క జేసితివి। గాకను త్యాగరాజేపాటి మాట ॥లా॥
492) ఆ దయ శ్రీరఘువర నేడేల - ఆహిరి - ఆది - తాళమ్
ప॥ ఆ దయ శ్రీరఘువర నేడేల రాదయా ఓ దయాంబుధీ నీ ॥కా॥
అప॥ మోదముతో సద్భక్తిమర్మమును బోధనచేసి సదాబ్రోచిన నీ ॥కా॥
చ॥ నిన్ను తిట్టికొట్టి హింసపెట్టినదన్నియు నన్ననలేదా।
ఎన్నరాని నిందల తాళమని మన్నించగ లేదా ॥
చ॥ అన్నము తాంబూల మొసగి దేహము మిన్న సేయలేదా।
కన్న తల్లిదండ్రి మేమనుచు త్యాగరాజునకు బరవశ మీలేదా ॥
493) ఆనందసాగర మీదని దేహము - గరుడధ్వని - దేశాది - తాళమ్
ప॥ ఆనందసాగర మీదని దేహము భూభారమె రామ ॥
అప॥ శ్రీనాయకాఖిల నైగమాశ్రిత సంగీత జ్ఞానమను బ్రహ్మ ॥నం॥
చ॥ శ్రీవిశ్వనాథ శ్రీకాంత విధులు పావనమూర్తు లుపాసించలేదా।
భావించి రాగలయాదుల భజియించే శ్రీత్యాగరాజనుత ॥
494) ఇంత యోచనైతేనే నేమి - ఘంటా - ఆది - తాళమ్
ప॥ ఇంత యోచనైతేనే నేమి సేయుదురా ॥
అప॥ పంకజాక్ష నీవంటి పరమదయానిధి ।కిం॥
చ॥ తీరరాని పోరాయె సారెకు మేను సగమాయె। నేరమేమో తెలియదాయె ఆరడికిక తాళదాయె ॥
చ॥ శ్రీపతి ఎన్నికలులేని తాపత్రయముల నలసితిగాని।
పాపగణము లన్నియు పురుషునిరూపమై బాధించేగాని ॥
చ॥ వాగాధిపవంద్య నిన్నేగాని యొరుల నమ్మని। త్యాగరాజుని పైని బాగాయె శ్రీరామ ॥
495) ఇంతభాగ్యమని నిర్ణయింప బ్రహ్మేం - పున్నాగవరాళి - చాపు - తాళమ్
ప॥ ఇంతభాగ్యమని నిర్ణయింప బ్రహ్మేంద్రాదుల తరమా ॥
చ॥ ముని చింతనీయ శ్రీరాఘవ నిను మది। చింతించు సుజనుల పూజించువారి ॥కిం॥
చ॥ మతిహీనులైన నెమ్మది లేనివారైన। అతిపాపకృతులైన ఎన్నటికి స-। ద్గతి రానివారైన శ్రీరామా।
శృతిపురాణనుత ప్రతిలేని స-। న్నుతిసేయు భక్తుల జతగూడినవారి ॥
చ॥ సారెకు మాయ సంసారమందు చాల। దూరినవారైన కామాదుల। పూరితమతులైన సకల వేద-।
సార నిన్ను మనసార నమ్మిన సుధా। పూరచిత్తులై సేవగోరినవారి ॥
చ॥ ధర్మచేల నీదు మర్మము తెలియని। కర్మమార్గులైన త్యాగరాజనుత। ధర్మరహితులైన లోకములు।
నిర్మించిన నీదు శర్మము స్మరియించు। నిర్మలమతులకు శర్మ మెంచినవారికి ॥
496) ఇంతని వర్ణింపదరమా బ్రహ్మేం - గుండక్రియ- ఆది - తాళమ్
ప॥ ఇంతని వర్ణింపదరమా బ్రహ్మేంద్రాదులకైన ॥
అప॥ కంతునిగన్న మాచక్కని కల్యాణరామచంద్ర నీ సొగ-।సిం॥
చ॥ చల్లనిచూపుల కన్నులు మరి జా-। బిల్లి కళలగేరిన యాననము। మెల్లని మాట లభయకరము లివి-।

************************************************************************************************************

**************************************************************************************************************************

యెల్ల సహజమైన నీ గుణ ||మిం||

చ|| అన్యులుగోరి ఘోర తపము- | లెన్నెన్నో చేసి వరములంది మూ- | ర్ధన్యులైన వారి మదంబుల రా- |
జన్య లఘువున నణచే పరాక్రమ ||మిం||

చ|| వాగీశాది సురకోట్లకు వే- | దాగమ శాస్త్రములకు గనగూడని | నాగరాజ భూషణుడైన శ్రీ- |
త్యాగరాజ సన్నుత నీ మహిమ ||

497) ఇందుకా పుట్టించితివి భైరవి - ఆది - తాళమ్

ప|| ఇందుకా పుట్టించితివి న- ||న్నిం||

చ|| అందగాడ నన్నేల ఎంతో | అలయించి వేడుక జూచుటకు న- ||న్నిం||

చ|| ఓపరాత్పరరూప నాదు స- | మీప జనులచేత నాపదలను నే- |
నే ప్రొద్దును పరితాపమంది సీ- | తాపతి నీదుపై కోపగించ న- ||న్నిం||

చ|| దాసపోషక సదా సదనదారాది | గోసుతాదుల దురాసచేత- |
కాసాస మించి ఏ దోసము తెలియని | వేసధరుల సహవాసము జేయ న- ||న్నిం||

చ|| భోగదాప్తసుల భాగధరణ భవ- | రోగహరణ శ్రీత్యాగరాజనుత |
సోగకనులతో బాగు మీరను | వేగ చూడరాదా గమచర న- ||న్నిం||

498) ఇంక తామసమైతే నెంతని - సావేరి - చాపు - తాళమ్

ప|| ఇంక తామసమైతే నెంతనిసైరింతు ఏమిచేయుదు రామ ||

అప|| కంతు జనక నన్ను వింతచేసితే నిన్నూ- | రంత నవ్వరా సీతాకాంత నను కరుణింప ||

చ|| రాజీవలోచన రాజితో రావేమిరా | జీవనము నీవేరా జీమూతాభతనో ||

చ|| రాజీవాసన జనక రాజిల్లు రఘువంశ | రాజరాజ నీవేరా జీవాధారా ||

చ|| సుందరమూర్తి నాయందు దయరాదు నే- | నెందు బోదురా నీయందు చిత్తముగాని |
యెందున్నావో రాకేందు శేఖరనుత నీ- | కెందు అనుమాన మిందువదన ||

చ|| గారవమేది శృంగారవారిధే బ్రోవ- | గరాదా పావను గారాద మునిహృదయా- |
గారా ప్రత్యక్షము గారాదా ఇక ముద్దు- | గార త్యాగరాజుని గారవింప ||

499) ఇంక దయరాకుంటె ఎంతనిసైరింతురా - నారాయణగౌళ - ఆది - తాళమ్

ప|| ఇంక దయరాకుంటె ఎంతనిసైరింతురా ||

చ|| ఆసించి నన్నేల అడుగడుకు రావేల | వాసిగ సీతాలోల వరదేశిక పరిపాల ||

చ|| ఎంతని తాళుకొందురా ఇకనైనను రాకుందురా | ఇంతటికిని బాగందురా ఎవరిని వేడుకొందురా ||

చ|| నిర్జరవరులిక లేరా నీ సరి తనకయ్యేరా | దుర్జన జలద సమీర దొర నీవని యన్నారా ||

చ|| నయన నిందిత సరోజ నగధర శ్రీరఘురాజ | భయహర భక్తసమాజ పాలిత త్యాగరాజ ||

500) ఇతర దైవములవలన ఇలను - ఛాయాతరంగిణి - రూపక - తాళమ్

ప|| ఇతర దైవములవలన ఇలను సౌఖ్యమా రామ ||

అప|| మతభేదము లేక సదా మదిని మరులుకొన్న తన ||కి||

చ|| మనసు దెలసి బ్రోచినను మరచినను నీవే | తనవాడన తరుణమిది త్యాగరాజ సన్నుత ||

501) ఇక కావలసినదేమి మనసా - బలహంస - ఆది - తాళమ్

ప|| ఇక కావలసినదేమి మనసా సుఖమున నుండవదేమి ||

చ|| అఖిలాండకోటి బ్రహ్మాండనాథు- | డంతరంగమున నెలకొనియుండగ ||

చ|| ముందటి జన్మములను చేసిన యఘబృందము విపినముల కా- |

**************************************************************************************************************************

నంద కందుడైన సీతాపతి నందకాయుధుడై యుండగ ॥
చ॥ కామాదిలోభ మోహమదస్తోమ తమమ్ములకును ।
సోమసూర్య నేత్రుడైన శ్రీరామచంద్రుడె నీయందుండగ ॥
చ॥ క్షేమాది శుభములను త్యాగరాజ కామితార్థములను ।
నేమముతోనిచ్చే దయానిధి రామభద్రుడె నీయందుండగ ॥

502) ఇది నీకు మేరగాదురా శ్రీరామ - పున్నాగవరాళి - ఆది - తాళమ్
ప॥ ఇది నీకు మేరగాదురా శ్రీరామ నామది తల్లడిల్లెరా ॥
అప॥ పదిలముగా గొలిచితే భావము వేరే యుండేది ॥
చ॥ గతిలేనివారిని కడతేరిచే దైవమని । పతితపావన నమ్మితి శ్రీరామ ని-।
న్నతివేగమున వేడితి సంతతము స-। మ్మతిని నిన్నే కోరితి శ్రీరామ ॥
చ॥ పరమ దయాళువని పాలనసేతువని । సరగున దేవరాయ కొలిచిన నాపై ।
కరుణలేదని కన్నీరాయ చూచి నీ మనసు । కరుగ దెందుకు రాయా సీతారామ ॥
చ॥ అన్నిట నిండిన అద్భుతానంద ఘన-। మన్నన సేయరాదా శ్రీరామ నీ-।
కెన్న రాని పుణ్యమురాదా శ్రీ త్యాగరాజ । సన్నుత నీవాడను కాదా సీతారామ ॥

503) ఇది సమయమురా ఇనకుల తిలక - ఛాయాతరంగిణి - దేశాది - తాళమ్
ప॥ ఇది సమయమురా ఇనకుల తిలక ॥
అప॥ విదళిత దుర్మదగజ దమన । మొదట బల్కినది నిజముగ జేయ ॥
చ॥ కలిపురుషుడు నాటకమును గట్టి । దలచినాడు శ్రీ త్యాగరాజనుత ।
ఖలమతము లనే యాగములకు మే-। కలుగ నరుల జేయును దయజూడ ॥

504) ఇదే భాగ్యము గాకేమియున్నదిరా - కన్నడ - త్రిపుట - తాళమ్
ప॥ ఇదే భాగ్యము గాకేమియున్నదిరా రామ ॥
అప॥ సదా నీపదపంకజములను సమ్మతముగ సేవించువారి ॥
చ॥ సుందర దశరథ నంద హృదయార-। విందమున నిన్నుంచి తానె బ్రహ్మా-।
నంద మనుభవించి అదియుగాక । ఇందు ధరు మొదలందరిని సుర-।
బృంద భూసుర బృందముల తా-। నెందుకని ఆనందముగ నీ-।
యందు భావన చెందుచుండు వారి ॥కి॥
చ॥ ఆశపాశముల తెగగోసి యన్నియు మది-। రోసి కర్మము బాసి నిను కరుణా వా-।
రాశియని పూజచేసి దుస్సంగతి-। చేసి మేనుగాసి చెందక ।
శ్రీశ దేవాధీశ నును కా-। శీశ నుతుడని ఆశ నీయెడ-। కీశ భక్తియు చేసినవారి ॥కి॥
చ॥ భోగిశయన నీవే గతియని బట్టి । రాగాదులతోడి పూరితభవ ।
సాగరమును దాటి సంతతమును । యాగపాలన జాగరూక స-।
దాగతిజహిత యోగినుత వేదాగమాదుల । వేగనుతి నిడు భాగవతుడగు త్యాగరాజుని ॥కి॥
చ॥ సా గామ పమరీ సరీసనిస దనిసరీ గమపగమరీ-।
సగమ పామగమరిస దపామ గమపదనిస దనిస-।
రిరీ నిసరిసాస పదనిసగ గామరీస నిరిసని । దనిసరి ససా పపా దపామ పమగమరీ సరిసని ॥

505) ఇన్నాళ్ళు దయరాకున్న పైనమేమి - నారాయణగౌళ - చాపు - తాళమ్
ప॥ ఇన్నాళ్ళు దయరాకున్న పైనమేమి । ఇపుడైన దెలుపవయ్యా ॥

అప|| చిన్ననాటనుండి నిన్నే కాని నే-| నన్యుల నమ్మితినా ఓరామ నీ- ||కి||
చ|| అలనాడు తరణి సుతార్తిని దీర్పను |వెలసి నిల్వగలేదా అదియుగాక |
బలము జూపలేదా వాని నేర-| ములను తాళుకొని చెలిమిజేసి పద-|
ముల భక్తీయగ లేదా నాయందు నీ ||కి||
చ|| ధన గజాశ్వములు తనకు దయసేయు | మని నే నిన్నడిగినానా ఇంక నే-|
కనక మిమ్మనినానా శ్రీరామ నా-| మనమున నిను కులధనముగ సం-|
రక్షణము చేసితికాని మరచినానా ||
చ|| తల్లిదండ్రు లన్నదమ్ములు నీవని | యుల్లము రంజిల్ల పెద్దలతోను |
కల్లలాడక మొల్ల సుమముల నీ-| చల్లని పదము కొల్లలాడుచు వెద-|
చల్లితిగాని త్యాగరాజునిపై నీ ||కి||

506) ఇలలో ప్రణతార్తి హరుడనుచు - అఠాణ - ఆది - తాళమ్

ప|| ఇలలో ప్రణతార్తి హరుడనుచు పే-| రెవ రిడిరే శంకరుడని నీ- ||కి||
చ|| తలచి కరగి చిరకాలము పదమున | దండమిడిన నాయెడ దయ లేదాయె ||
చ|| కర చరణమ్ములు నొసలు భుజమ్ములు | ధరణిని సోకగ మ్రొక్కగలేదా |
శరణమనుచు మొరలిడలేదా పం-| చ నదీశ త్యాగరాజనుత నీ- ||కి||

507) ఇన్నాళ్ళు నన్నేలి యెందుకీ గేలి - ఘంటా - త్రిపుట - తాళమ్

ప|| ఇన్నాళ్ళు నన్నేలి యెందుకీ గేలి ||
అప|| పన్నుగ నాపాలి భాగ్యమా వనమాలి ||
చ|| బాలుడైన నా పరితాపము జూచి | తాళు తాళు మని ధైర్యము పలికి |
జాలిదీర వేడ్క సల్పుచు మరి నీ-| కీలాగు బుద్ధ్యని క్రీగంట జూచుచు ||
చ|| ఎందుబోయిన వెంట నేగివత్తుననుచు | ముందు బల్కిన నీ వెందు బోతివో ||
అందగాడ సత్యసంధుడ నీవైతే | అందరిలో నన్నాదరించుకొమ్మీ ||
చ|| జ్ఆడమాడగ నేను జానకీనాయక |వేడగలేదుగా వేమారులకు |
ఈడుజోడు లేని తోడు నీవేగాని | ఆడి తప్పలేని ఆపద్బాంధవ నీ- ||ఇ||
చ|| ఒకరూపమున బ్రోచి ఒకరూపమున ఏచి | ఒకరూపమున జూచుచుంటిని గాని |
సుఖదాయకసత్త సుంతైన లేదా | అకలంక త్యాగరాజార్చిత చరణ ||

508) ఈమేను కలిగినందుకు సీతారామ - వరాళి- ఆది - తాళమ్

ప|| ఈమేను కలిగినందుకు సీతారామ నామమే బల్కవలెను ||
అప|| కామాది దుర్గుణస్తోమ పూరితమైన |
పామరత్వమేగాని నేమమున లేనట్టి ||
చ|| సంసారమును బ్రోవ దారిని పరహింస చేయు కిరాతుడు |
హంసరూపుల గతినడుగ రామనామ ప్ర-|
శంసజేసి ఉపదేశింప ధన్యుడుగాదా ||
చ|| తాపసిశాపమిడగా జలోరగ రూపము కొనియుండగా |
తాపముసైరించక తల్లడిల్లగ శర-|
చాపధరుని నామ శ్రవణము బ్రోవలేదా ||
చ|| కరిరాజు తెలియలేక బలుడైన మకరిచేత గాసిచెందగా |

అరలేక నిజమున నాదిమూలమనగ ।
వరదుడు వేగమే వచ్చి బ్రోవగలేదా ॥
చ॥ ఆగమ వేదములను దానవుగొంపోవగా చతురాననుడు ।
త్యాగరాజనుత తారకనామ యని ।
బాగుగ నుతింప భయము దీర్పగలేదా ॥

509) ఈవరకు జూచినది చాలదా ఇంక - శంకరాభరణం - ఆది - తాళమ్

ప॥ ఈవరకు జూచినది చాలదా ఇంక నారీతియా ॥
అప॥ పావనముసేయు శక్తికణగని పాపముకలదా కరివరదా న- ॥న్నీ॥
చ॥ శ్రీశరణ ఆశుగాశన శయన ప- ।రేశ నీపద కుశేశయార్చనము ॥
చ॥ నేసేయక దురాసచే భవ- । పాశబద్ధుడై గాసితాళని న- ॥న్నీ॥
చ॥ పరలోక భయ విరహితులైన । నరులు నాదుపై మరి యసూయల- ॥
బరచిన బాధలు తరముగాక నీ- । చరణయుగములను శరణుబొందిన న- ॥న్నీ॥
చ॥ నాగాశన సదాగమన ఘృణా- । సాగర నిన్ను వినా యెవరు నీ- ।
వే గతియని వేవేగ మొరల నిడు । త్యాగరాజుని రాగరహిత న- ॥న్నీ॥

510) ఈశ పాహిమాం జగ - కల్యాణి - రూపక - తాళమ్

ప॥ ఈశ పాహిమాం జగ ॥దీ॥
అప॥ ఆశరగణ మదహరణ బిలేశయభూష సప్తఋ- ॥షీ॥
చ॥ శ్రీనాథ కరార్చిత దొరకేనాల్పుల కీదర్శన- ।
మేనాటి తపఃఫలమో నామము దొరకె ।
శ్రీనారదగానప్రియ దీనార్తినివారణ పర- ।
మానందార్ణవ దేవ యనాపజనక సప్తఋ- ॥షీ॥
చ॥ వ్యాసార్చిత పాలిత నిజదాస భూలోక- ।
కైలాసంబను పల్కులు నిజమే సారెకు గంటి ।
నీసాటి యెవ్వరయ్యా నీ సాక్షాత్కారమున ।
వేసట లెల్ల దొలగు నేడే జన్మము సాఫల్యము ॥
చ॥ సామాది నిగమ సంచార సోమాగ్ని తరణిలోచన ।
కామాది ఖండన సుత్రామార్చిత పాద ।
హేమాచలచాప నిను వినా మరెవరు మునిమనో- ।
ధామ త్యాగరాజప్రేమావతార జగ- ॥దీ॥

511) ఉపచారములను చేకొనవయ్యా ఉరగరాజ - భైరవి - ఆది - తాళమ్

ప॥ ఉపచారములను చేకొనవయ్యా ఉరగరాజశయన ॥
అప॥ చపలకోటి నిభాంబరధర శ్రీజానకీపతి దయచేసి నా- ॥
చ॥ కపటనాటక సూత్రధారివై । కామితఫలము నొసంగే రామ ।
అపరిమిత నవరత్నములు పొదిగిన । అపరంజి గొడుగు నీకే తగునయ్య ॥
చ॥ మెఱపు తీగల రీతిని మెరసే । కఱకు బంగారు కాడ లమరిన ।
శరదిందు ద్యుతి సమానమౌ చా- । మర యుగము నీకే తగునయ్య ॥
చ॥ జాజులు సంపంగులు మరువము । వాజులు కురువేరు వాసనలను వి- ।

రాజమానమగు వ్యజనము త్యాగ-।రాజ వినుత నీకే తగునయ్య ॥

512) ఉపచారము చేసేవారున్నారని - భైరవి - రూపక - తాళమ్

ప॥ ఉపచారము చేసేవారున్నారని మరచితివో ॥

అప॥ కృప కావలెనని నే నీ కీర్తిని బల్కుచు నుండగ ॥

చ॥ వాకిటనే పదిలంబుగ వాతాత్మజ డున్నాడని।శ్రీకరులగు నీ తమ్ములు చేరియున్నారని।
ఏకాంతముననను జానకి ఏర్పడియున్నదని।శ్రీకాంత పరులేలని శ్రీత్యాగరాజనుత ॥

513) ఇన్నాళ్ళవలె వింత సేయకే నీవాడ - దేశితోడి - చాపు - తాళమ్

ప॥ ఇన్నాళ్ళవలె వింత సేయకే నీవాడ ।నిపుడైతి ధర్మాంబికే ॥

చ॥ అన్యుల నెరనమ్ముటవల్ల ఫలము లే-।దమ్మ ఓ ధర్మాంబికే ఓ జనని ॥

చ॥ ఎన్నరాని జననములెత్త నా తరమా వ-।ద్దనరాదా ధర్మాంబికే ॥

చ॥ మనసున విషయాదు లంటనీక నన్ను।మన్నించు ధర్మాంబికే ఓ జనని ॥

చ॥ కామాది గుణములచేత గాసిలేక।కరుణించు ధర్మాంబికే।
నీ మాయలచేత తగిలింపకే ఓ।నిరుపమ ధర్మాంబికే ఓ జనని ॥

చ॥ కలువరించిన నన్ను జూచి నీ మనసేల।కరుగదే ధర్మాంబికే।
అలరుచు వచ్చు అర్భకుని తల్లిరీతి।ఆదుకో ధర్మాంబికే ॥

చ॥ మలయజ గంధి సందడియని మనసున।మఱవకే ధర్మాంబికే ఓ జనని।
గిలుకు సొమ్ములతోను శిశువుకు బాలు తా-।గించిన ధర్మాంబికే ఓ జనని ॥

చ॥ కలకలమని పాలవెలసి నీ ముఖమును।కనుపింపు ధర్మాంబికే।
లలితగుణము గల్గు లలిత విద్యావి-। లాసిని ధర్మాంబికే ఓ జనని ॥

చ॥ ఆటలకై బలికినాడని యెంచక।అంబికే ధర్మాంబికే।
నాటి మొదలుకొని నమ్మినవాడను।నళినాక్షి ధర్మాంబికే ఓ జనని ॥

చ॥ పాదములకు నేను పలుమారు మ్రొక్కితి।పావని ధర్మాంబికే।
పేదసాదల భాగ్యము నీ వనుచు।నెంచితి ధర్మాంబికే ఓ జనని ॥

చ॥ రాజీవభవునకు పొగడ తరమా ని-।రంజని ధర్మాంబికే।
రాజశేఖరి త్యాగరాజుని సతతము।రక్షించు ధర్మాంబికే ఓ జనని ॥

514) ఎంత వేడుకొందు రాఘవ - సరస్వతీ మనోహరి - దేశాది - తాళమ్

ప॥ ఎంత వేడుకొందు రాఘవ ॥

అప॥ పంతమేలరా ఓ రాఘవా ॥

చ॥ చింత దీర్చుట కెంత మోడిరా।అంతరాత్మ నా చెంతరాను నే-॥నెం॥

చ॥ చిత్తమందు నిన్ను జూచు సౌఖ్యమే।ఉత్తమంబనుచు ఉప్పొంగుచును।
సత్తమాత్రమా చాల నమ్మితిని।సార్వభౌమ శ్రీత్యాగరాజనుత ॥

515) ఎంత భాగ్యమో మా పాల - సారంగ - దేశాది - తాళమ్

ప॥ ఎంత భాగ్యమో మా పాల కల్గితివి।ఎవరీడు ముజ్జగములలో దన-॥కెం॥

అప॥ చెంతజేరి సౌజన్యుడై పలికి।చింత బాగ తొలగించి బ్రోచితివి ॥

చ॥ మున్ను మీ సమీపమున వెలయు।స-।న్మునులనెల్ల నణిమాది లీలలేచే।
తిన్నగాను పాలన చేసినటు।నన్ను కాచితివి త్యాగరాజనుత ॥

516) ఎంత రానీ తనకెంత పోనీ నీ చింత - హరికాంభోజి - దేశాది - తాళమ్

ప॥ ఎంత రానీ తనకెంత పోనీ నీ చింత విడువజాల శ్రీరామ ॥
అప॥ అంతకారి నీచెంతజేరి హనుమంతుడై కొలువలేద ॥
చ॥ శేషుడు శివునికి భూషుడు, లక్ష్మణవేషియై వెలయలేదా ॥
చ॥ శిష్టుడు మౌనివరిష్టుడు గొప్ప వసిష్టుడు హితుడు గాలేదా ॥
చ॥ నరవర నీకై సురగణమును వానరులై కొలువలేదా ॥
చ॥ ఆగమాత్తమగు నీ గుణములు శ్రీత్యాగరాజ బాడగలేదా ॥

517) ఎంతనుచు సైరింతును సీతాకాంతుని - యదుకుల కాంభోజి - ఆది - తాళమ్

ప॥ ఎంతనుచు సైరింతును సీతాకాంతుని దయరాదు ॥
చ॥ ముని చింతనీయ శ్రీరామచంద్ర నా- | చెంత రానింక మనసు రాదా ॥
చ॥ విరాజవాహన విరాజమాన క- | పి రాజరక్షక నా తపములన్ని - |
యు రాజసములేనా జ్ఞానమొస- | గరాజజనక నగరాజధర త్యా- | గరాజనుత నాగరాజశయన ॥

518) ఎందుకీ చలము నే నెవరితో దెల్పుదు - శంకరాభరణం - త్రిపుట - తాళమ్

ప॥ ఎందుకీ చలము నే నెవరితో దెల్పుదు ॥
అప॥ కందర్ప జనక నీ కేకాంత చెప్పెనో హరిహరి ॥
చ॥ కౌసల్య చెప్పెనో నీకే సమ్మతిలేదో | అహల్య చెప్పెనో నన్నాదరించలేవో ॥
చ॥ కబరీభారిణి సీతాకాంత చెప్పెనో లేక | శబరి చెప్పెనో నీదు శాంత మెందుబోయె ॥
చ॥ బాలయౌ స్వయంప్రభ చెప్పెనో | తాళ నాతరమా త్యాగరాజునిపై ॥

519) ఎందుకో నీ మనసు కరుగదు ఏమి - కల్యాణి - ఆది - తాళమ్

ప॥ ఎందుకో నీ మనసు కరుగదు ఏమి నేరమొ తెలియ ॥
అప॥ ఎందు చూచినగాని దశరథ నందనుగా భావించిన నాపై ॥
చ॥ సుముఖులైన యీ లోకులు నన్నసూయలచే జూచెదరు |
విముఖులై ఎంతటివాడని బహువిధముల దూరెదరు |
సముఖునకు యోగ్యుడుగాడని మఱి జూడగ నెంచెదరు |
గమకమునను రక్షించెడివారలు గారని నిన్నే కోరిన నాపై ॥
చ॥ ధన తనయ కళత్రాదులు తమదని భ్రమసెదరు |
వెనుకముందు తెలియని యా ధనికుల వెంబడి తిరిగెదరు |
ఇనకుల జలధిసోమ రామ నన్నిటులసేయక నీ వెయ్యారు |
మనవులడుగు నాపైని కరుణతో మన్నించి కాపాడను రామ ॥
చ॥ రాగరహిత శ్రీరామ ఇంత పరాకు చేయక శర- |
ణాగత వత్సల నమ్మితి తారకనామ పరాత్పర |
త్యాగరాజ హృదయ సదనుడని యత్యంతము వేడితిరా నీ- |
వే గతియనుచు రేయిపగలు వెయివేల మొరలబెట్టిన నాపై ॥

520) ఎందుకు దయరాదురా శ్రీరామచంద్ర - తోడి - త్రిపుట - తాళమ్

ప॥ ఎందుకు దయరాదురా శ్రీరామచంద్ర నీ- ॥కెం॥
అప॥ సందడియని మఱచితివో ఇందులేవొ నీ- ॥కెం॥
చ॥ సారెకు దుర్విషయసార మనుభవించు- | వారి చెలిమి సెయనేరక మేను |
శ్రీరామ సగమాయె చూచిచూచి | నీరజ దళనయన నిర్మలాపఘన ॥

************************************************************************************************

చ॥ తీరని భవనీరధి యారడిసైరింప। నేరక భయమందగ పంకజపత్ర-।
నీరువిత మల్లాడగ ఇట్టి నను జూచి। నీరదాభ శరీర నిరుపమ శూర॥
చ॥ జాగేల ఇది సమయమేగాదు చేసితే। ఏగతి పలుకవయ్య శ్రీరామ నీ-।
వేగాని దరి లేదయ్య దీనశరణ్య। త్యాగరాజ వినుత తారక చరిత॥

521) ఎందు కౌగలింతురా నిన్నెంతని వర్ణింతురా- శుద్ధదేశి - ఆది - తాళమ్

ప॥ ఎందు కౌగలింతురా నిన్నెంతని వర్ణింతురా॥
అప॥ అందమైన కుందరదన ఇందిరాహృన్మందిరానే ॥నెం॥
చ॥ నీదు పలుకే పలుకురా నీదు కులుకే కులుకురా। నీదు తళుకే తళుకురా నిజమైన త్యాగరాజనుత నే- ॥నెం॥

522) ఎందుకు నిర్దయ ఎవరున్నారురా - హరికాంభోజి - దేశాది - తాళమ్

ప॥ ఎందుకు నిర్దయ ఎవరున్నారురా॥
అప॥ ఇందు నిభానన ఇనకుల చందన॥
చ॥ పరమపావన పరిమళాపఘాన॥
చ॥ నే పరదేశి బాపవేగాసి॥
చ॥ ఉడుత భక్తిగని ఉప్పతిల్లగ లేదా॥
చ॥ శతృల మితృల సమముగ జూచే నీ- ॥కెం॥
చ॥ ధరలో నీపై త్యాగరాజుపై॥

523) ఎందుకు పెద్దలవలె బుద్ధీయవు- శంకరాభరణం - దేశాది - తాళమ్

ప॥ ఎందుకు పెద్దలవలె బుద్ధీయవు। ఎందు పోదువయ్య రామయ్య॥
అప॥ అందరివలె దాటి దాటి వదరితి। అందరాని పండాయె గదరా॥
చ॥ వేదశాస్త్ర తత్త్వార్థములు తెలిసి। భేదరహిత వేదాంతములు తెలిసి।
నాదవిద్య మర్మంబులను దెలిసి। నాథ త్యాగరాజనుత నిజముగ॥

524) ఎందు బాయరా దయ ఇనకులతిలక దయ - ధన్యాసి - రూపక - తాళమ్

ప॥ ఎందు బాయరా దయ ఇనకులతిలక దయ॥
అప॥ ఇందువదన కుందరదన మందరధర నీ దయ॥
చ॥ శాంతభూష భక్తపోష శరణు శేషశాయీ॥
చ॥ శ్రిత శరణ్య సురవరేణ్య కృతసుపుణ్య ధన్యాదయ॥
చ॥ నాగరాజ ధరనుతాజ త్యాగరాజ వరదా దయ॥

525) ఎందుండి వెడలితివో ఏయూరో నే - దర్బారు - త్రిపుట - తాళమ్

ప॥ ఎందుండి వెడలితివో ఏయూరో నే తెలియ। ఇపుడైన తెలుపవయ్యా॥
చ॥ అందచందము వేఱై నడతలెల్ల త్రిగు-। ణాతీతమై యున్నదేగాని శ్రీరామ నీ ॥వెం॥
చ॥ చిటుకంటెనపరాధ్యయముల తగిలించే శివలోకముగాదు।
వటురూపుడై బలిని వంచించి యణచువాని వైకుంఠముగాదు।
విటవచనములాడి శిరము ద్రుంపబడ్డ విధిలోకముగాదు।
దిటవు ధర్మము సత్యము మృదుభాషలు కల్గు।
దివ్యరూప త్యాగరాజ వినుత నీ- ॥వెం॥

526) ఎందు దాగినాడో ఈడకు రా - తోడి - త్రిపుట - తాళమ్

ప॥ ఎందు దాగినాడో ఈడకు రా రా-। డెన్నడు దయవచ్చునో ఓ మనసా॥

****************************************************************************************************

చ॥ ఎందుకు చపలము వినవే నా మనవిని। ముందటివలె భక్తుల పోషించుట ॥కెం॥
చ॥ గారినీ రీనిదా నీనిసా దనిసా। దనిసరి గారినీ రీనిదా।
నీనీ రిరిగారీ మగామాదా। దాని దమ గాగా మగరిరీ గరిస।
దామగ నీద గరిరీ గరి సనిద। దానిద మగ మద నిగరి నిదమ గరిని॥
చ॥ అలనాడు కనక కశిపు నిండారు। చలము చేసి సుతుని సకల బా-।
ధల బెట్టగా మదిని తాళక ని-। శ్చలుడైన ప్రహ్లాదుకొరకు కంబము లో-।
పల నుండగా లేదా ఆ రీతిని నే ॥డెం॥
చ॥ మును వారివాహ వాహనన తనయుడు మద-। మున రవిజుని చాల కొట్టుట జూచి।
మనసు తాళలేక ప్రేమ-। మున పాలనముసేయ తాళ తరువు మరు-।
గున నిల్వగ లేదా రీతిని నే ॥డెం॥
చ॥ తొలి జన్మములనాడు జేసిన దుష్కర్మ-। ముల నణగనుసేయ ఆరు శ-।
త్రులబట్టి పొడిసేయ అదియుగాక। ఇలలో చంచలము రహిత నిజభక్త జ-।
నులను త్యాగరాజుని రక్షింప నే ॥డెం॥

527) ఎటుల కాపాడుదువో శ్రీరామచంద్ర - ఆహిరి - త్రిపుట - తాళమ్

ప॥ ఎటుల కాపాడుదువో శ్రీరామచంద్ర న- ॥న్నె॥
అప॥ ఎటుల కాపాడుదువో రఘువీర। మటు మాయ సంసారమందు దగిలిన న- ॥న్నె॥
చ॥ అనుదినమును దారతనయ వర్గాదుల పా-। లనము సేయుటకొరకు ధనములు కలిగిన।
మనజులబొగడి యార్జించిన పైకముల జూచి। తనకు సరిలేదని బిగువున దిరిగిన న- ॥న్నె॥
చ॥ కాయ జనక నా ప్రాయము లెల్లను। మాయాపూరితులైన దాయాదులచేత।
సాయపర్యంతము కాయక్లేశము చెంద। నాయెనుగాని మౌని ధ్యేయ నిను తెలియలేని న- ॥న్నె॥
చ॥ సతమని బాంధవుల జతను నమ్మి మదికి। హితవు లేక యోపతితపావన సం-।
తతము త్యాగరాజహిత సురనికర పూ-। జిత నిన్నె శరణుజొచ్చితిగాని రామ న- ॥న్నె॥

528) ఎటులైన భక్తివచ్చుటకే యత్నము సేయ - శ్యామ - చాపు - తాళమ్

ప॥ ఎటులైన భక్తివచ్చుటకే యత్నము సేయవే ఓ మనసా ॥
అప॥ మటుమాయ భవమును మనదని యెంచక। వట పత్రశయనుని పాదయుగమునందు ॥
చ॥ విద్యాగర్వము లేలే నీ వవిద్యావశముగానే లే। ఖద్యోతాన్వయ తిలకుని పురమేలే।
బుద్ధ్యాశుగ తోచలేదేలే ఓ మనసా ॥
చ॥ రామనామము సేయ సిగ్గా కారా-। దేమి బల్కవు పుంటిబుగ్గా।
భామల కడ దాటకుమంటే జగ్గా। పామర తనువు నమ్మి నీర్బుగ్గా ॥
చ॥ భోగభాగ్యములయందు నిజ-। భాగవతులు గాని పొందురోసి।
త్యాగరాజవరదుని నీయందు। బాగుగా ధ్యానించు భవరోగమందు ॥

529) ఎందుకో బాగ తెలియదు - మోహన - ఆది - తాళమ్

ప॥ ఎందుకో బాగ తెలియదు ॥
చ॥ అందగాడ శ్రీరామ యీతను-। వస్థిరమని యీ కలి మానవుల ॥
చ॥ రిగసరిస దాస పదప గారిగరి సారిసరిస దసపద।
పరిసగరి పగదప సదరి సగరిసదారి సదపా సదపగా పగరిసా సదరి ॥
చ॥ గట్టిగ రాళ్ళను గట్టిన గృహముల। మట్టు మితము లేనట్టి పరిజనుల।

చుట్టుకొన్న నిజచుట్టాల కొరుల।పట్టుల కతిథులకు।పెట్టలేక తమపొట్టసాకు కొ-।
న్నట్టి దేహముల రట్టు సంచులను।
కట్టిన ధనములపెట్టెలతోడను।పెట్టి పొయ్యేమట్టు కనుంగొని॥

చ॥ కల్లలాడి కడుపు పల్లము నింపుట-।కెల్లవారి ధనమెల్ల జేర్చుకొని।
పల్లవాధరుల నెల్లగని శునక-।పిల్లలవలె తిరిగి।ఒళ్ళు రోగములు కొళ్ళగా దగల।
తొల్లిపైకములు మెల్లజార జను-।లెల్లదూర పరమెల్ల బార భువి।మళ్ళి పుట్టి ఫలమెల్ల కనుంగొని॥

చ॥ వంచకుల ననుసరించిన యలమట।ఇంచుకైన సైరించలేక తమ।
సంచిత కర్మములంచు తెలిసి వే-।రెంచువారల జూచి।మంచువలె ప్రతిఫలించే సంపద-।
లంచు గోరకను మంచి త్యాగరా-।జంచితముగ పూజించి నుతించు ప్ర-।పంచనాథుని భజించుదామనుచు॥

530) ఎదుట నిలిచితే నీదు సొమ్ములేమి - శంకరాభరణం - ఆది - తాళమ్

ప॥ ఎదుట నిలిచితే నీదు సొమ్ములేమి బోదురా।నుదుటి వ్రాతగాని మట్టుమీరను నా॥

చ॥ తరము తెలిసి మోసము పోదునా।సరాసరిగ జూతురా నా యవ-।సరాల తెలియుము వరాలడుగ జా-।
లరా సకల దేరాయ మనవి వి-।నరాఘహర సుందరాకార నా॥

చ॥ విదేహజా రరమణదేవ బ్రోవగ।నిదే సమయమన్న దేవతల వే-।
డదే మనసు తెలియదేమి రాఘవ।ఇదేటి శౌర్యము పదెపదే నా॥

చ॥ తరాన దొరకని పరాకు నాయెడ-। ను రామ చేసితే సురాసురలు మె-।
త్తురా ఇపుడు ఈ హరామి తనమే-। లరా భక్త త్యాగరాజనుత నా॥

531) ఎన్నడు చూతునో ఇనకుల తిలకుని - కళావతి- ఆది - తాళమ్

ప॥ ఎన్నడు చూతునో ఇనకుల తిలకుని-॥న్నె॥

అప॥ పన్నగశయన భక్తజనావన।పున్నమ చందురుబోలు ముఖమ్మును॥

చ॥ ధరిణిజ సౌమిత్రి భరత రిపుఘ్ను వా-।నర యూథపతి వరుడాంజనేయుడు।
కరుణను ఒకరు ఒకరు వర్ణింప నా-।దరణను బిలిచే నిను త్యాగరాజార్చిత॥

532) ఎన్నాళ్ళు తిరిగేది - మాళవశ్రీ- ఆది - తాళమ్

ప॥ ఎన్నాళ్ళు తిరిగేది॥

అప॥ ఎన్నరాని దేహాలెత్తి ఈ సంసార గహనమందు।పన్నుగ చోరుల రీతి పరులను ఏవగించుచును॥

చ॥ ఉప్పు కప్పురము వరకు ఉంఛవృత్తిచే నార్జించి।మెప్పులకు పొట్టనింపి మేమే పెద్దలమనుచు॥

చ॥ రేపటి కూటికి లేదని రేయిపగలు వెసనమంది।శ్రీపతి పూజలు మరచి చేసినట్టి వారి వలెనే॥

చ॥ భ్రమనుకొని ఇరుగు పొరుగు భక్షింపరమ్మని పిల్వ।అమరుచుకో పూజ జపము నా సొయము ననుచు॥

చ॥ నా యందు ఉండే తప్పులు నాడే తెలిసికొంటిగాని।బాయవిడుక మహానుభావ త్యాగరాజవినుత॥

533) ఎన్నాళ్ళూరకే యుందువో జూతాము - పంతువరాళి - ఆది - తాళమ్

ప॥ ఎన్నాళ్ళూరకే యుందువో జూతాము।ఎవరడిగేవారు లేదా శ్రీరామ॥

చ॥ కొన్నాళ్ళు సాకేతపురమేల లేదా।కోరిక మునులకు కొనసాగలేదా॥

చ॥ సతి మాటల నాలకించి।సద్భక్తకోటుల సంరక్షించగ లేదా॥

చ॥ మతిమంతుల బ్రోచే మతము మాదనలేదా।సతతము శ్రీ త్యాగరాజు నమ్మగలేదా॥

534) ఎవరిచ్చిరి రా శరచాపములు నీ - మధ్యమావతి - ఆది - తాళమ్

ప॥ ఎవరిచ్చిరి రా శరచాపములు నీ కినకులాబ్ధిచంద్ర॥

అప॥ అవతరించు వేళనుండెనో లేకావనికేగి యార్జించితివో॥

చ॥ ఒకటేసిన పది నూరై వెయ్యైయె। చకపకలాడి శత్రుల నణచేవట ఆ।
వికలుని కాకిని బ్రోవ త్రిమూర్తులు। వెనుకతీసినారటా।
సకల నదీ పతికై ద్రుమకుల్యుల సంహరించెనటా।
ప్రకట కీర్తి కలిగిన కోదండపాణి శ్రీత్యాగరాజవినుత॥

535) ఎవరికై యవతార మెత్తితివో - దేవమనోహరి - చాపు - తాళమ్

ప॥ ఎవరికై యవతార మెత్తితివో। ఇప్పుడైన తెలుపవయ్యా రామయ్య నీ-॥వె॥
చ॥ అవనికి రమ్మని పిలిచిన మహరా-। జెవడో వానికి మ్రొక్కెను రామ॥
చ॥ వేద వర్ణనీయమౌ నామముతో। విధి రుద్రులకు మేల్మియగు రూపముతో।
మోదసదనమగు పటుచరితముతో। ముని రాజవేషియౌ త్యాగరాజనుత॥

536) ఎవరితోనే దెల్పుదురామ నాలోని జాలిలేని - మానవతి - దేశాది - తాళమ్

ప॥ ఎవరితోనే దెల్పుదురామ నాలోని జాలిలేని॥
అప॥ కనుగొని సదా భజనసేయ కార్యములన్ని వేరాయె॥
చ॥ గణ నాథుజేయగోరి కడు వానరుండై తీరెగా। గుణ మయా మయాంబుద సమీర గోపాల త్యాగరాజనుత॥

537) ఎవరు తెలియగ బొయ్యేరు నీ మహిమలు - తోడి - రూపక - తాళమ్

ప॥ ఎవరు తెలియగ బొయ్యేరు నీ మహిమలు॥
అప॥ భువిలో వరమౌ నాగపురమున గనుగొంటి। లవలేశమైనను నీలాయతాక్షి సామర్థ్యము॥
చ॥ కరకు బంగారు వల్వగట్టి సొగసు మీర। కరమున చిలుకనుబట్టి నిర్జర తను-।
విరులను కొప్పునిండ జుట్టి అదియుగాక। హరుని అట్టిట్టాడించినట్టి నీ లీలలను॥
చ॥ హరి బ్రహ్మాదులు నిను కొల్వ ఆ వేళను। విరిబోణులందముతో నిల్వ అసుర వర-।
తరుణులు నాట్యముచే గొల్వ అన్నియుజూచి। కరుణా రసము జిల్కు బిల్వ, అట్టి నీ దయ॥
చ॥ నాగభూషణునికి రాణివైన నిన్ను వి-। నాగతి ఎవరు నీలవేణి, భక్తుల।
భాగధేయమైన శర్వాణి, సంతతమును। త్యాగరాజు బల్కిన వాణి ప్రియమైన ని॥న్నె॥

538) ఎవరురా నిను వినా గతి మాకు - మోహన - చాపు - తాళమ్

ప॥ ఎవరురా నిను వినా గతి మాకు॥
అప॥ సవనరక్షక నిత్యోత్సవ సీతాపతి॥
చ॥ రాదానాదుపై నీదయ బల్కరాదా। ఇది మరియాదా నాతో।
వాదమా నే భేదమా మాకు॥
చ॥ రాక నన్నేచ న్యాయమా పరాకా నేనంటే హేయమా రామ।
రాకాశశిముఖ నీ కాసించితి సాకుమా పుణ్య శ్లోకమా మాకు॥
చ॥ శ్రీశారిగణారాతివి నాదాశా తెలియకపోతిని ఆప-।
గేశార్చిత పాలితేశా నవకాశమా స్వప్రకాశమా మాకు॥
చ॥ రాజాబిగు నీకేలరా త్యాగరాజార్చిత తాళజాలరా।
ఈ జాలము సేయ రాజా బ్రోవ సంకోచమా సురభూజమా మాకు॥

539) ఎవ్వరే రామయ్య నీ సరి - గాంగేయ భూషణి - దేశాది - తాళమ్

ప॥ ఎవ్వరే రామయ్య నీ సరి॥
అప॥ రవ్వకు తావులేక సుజనులను। రాజిగ రక్షించే వా-॥రె॥
చ॥ పగవానికి సోదరుడని యెంచక। భక్తినెరిగి లంకా పట్టణ మొసగగా।

*****

నగధర సురభూసుర పూజిత వర-। నాగశయన త్యాగరాజవినుత సరి ॥

540) ఎవరైనలేరాపెద్దలు ఇలలోన దీనుల - సిద్ధసేన - దేశాది - తాళమ్

ప॥ ఎవరైనలేరాపెద్దలు ఇలలోన దీనులబ్రోవను ॥

అప॥ భవకాననమ్మున చరించే, బలుగాసి రామునితో దెలుప ॥

చ॥ కలి మానవాధముల కార్యముల్, కామమత్సరాదుల కృత్యముల్ ।
చలచిత్తము లేనివారిపుడు చాల, త్యాగరాజనుతునితో దెల్ప ॥

541) ఎవరు తెలియబొయ్యేరు వివరములులేని - పున్నాగవరాళి - చాపు - తాళమ్

ప॥ ఎవరు తెలియబొయ్యేరు వివరములులేని పూజలు చేసేరు ॥

చ॥ ముదమున పరుల రూకలకు పర-। సుదతుల కాసించి తాగూడుటకు ।
ఉఆరము నింపుట కొరకు చాల । ఊరనూర తిరిగే రావరకు ॥

చ॥ కొన్నతొత్తుల మాట మీరలేక । అన్నదమ్ముల తల్లిదండ్రులు నేర-।
మెన్నుటే పనిగాని సారమైన । పన్నగశయన నీ పదము నమ్మేరా ॥

చ॥ ఆలు బిడ్డలను నమ్మేరు వారి । కాశించి పరుల కొంపల బొంకేరు ।
కాలుని వల్ల నిండారు రామ । కష్టము చెంది భువిని పుట్టేరు ॥

చ॥ పెద్దలతో కల్లలాడి రామ । బుద్ధిలేని ధనికుల దావేడి ।
వద్దన వారితో మోడి ఇట్లు । పొద్దుపోవుటగాని పతితులగూడి ॥

చ॥ ఈసున మరియాదలేదు నిండు । కాసు కల్గినవాని కన్నిట వాదు ।
ఆస నీ యెడ కల్గబోదు నిజ । దాసులు ఎవరో కన చేతగాదు ॥

చ॥ పన్నుగ మనకే సక్తియని । అన్ని కల్ల లనిచును దొంగభక్తి ।
అన్న ఇదేటి విరక్తిరామ । కన్నతండ్రి ఇదాపేదయుక్తి ॥

చ॥ యోగులు మేనెరుగలేక తమ-। కీ గతియని ధ్యానింతురు గాక ।
భోగిశయన ఏలుకోక రామ । త్యాగరాజునిపై నీకింక పరాకా ॥

542) ఎన్నడో రక్షించితే నేనిపుడీ -సౌరాష్ట్ర - ఆది - తాళమ్

ప॥ ఎన్నడో రక్షించితే నేనిపుడీ వగనునుండవలెనా ॥

అప॥ పన్నగశయనపెద్దల స్వభావమిట్లుండగ బాగుగ నన్నే నీ ॥వె॥

చ॥ చీకటిచేతను గాసిజెంది యీలోకులు సకలకర్మలకై మన-।
రాకకొరకు చూచెదరని తెలసి విభాకరుడు మదిని ।
ప్రాకటముగ దారాను చెల్లునని వ్యాకులుడై అతివేగమునను ।
వేకువజామున తోషముకలుగను తా కరుణ నరుణునిబనుపలేదా ॥

చ॥ నీరులేక సజ్జనగణములు మనడారిని జూచేరనుచు దెలిసి కా-।
వేరి తాను రాను చెల్లువనుచు, విచార హృదయురాలై ।
సారెకు వచ్చుననుచు సంతోషము వీరులనుకెల్లనుగల్గ పడమటి ।
మారుతచంచలములబనిపి చెలమ లూరజేయలేదా రామ ॥

చ॥ గర్వించిన ఆరావణబాధల, నోర్వలేకను విభీషణుడు నిన్ను ।
సర్వలోక శరణ్యావందనమన నిర్వికారుడై నీవు ।
సర్వదా రక్షించెదననుచు సార్వభౌమ లంకాధిపత్యమును ।
సర్వజ్ఞుని లక్ష్మణునిమ్మనగా, సర్వసన్నుత త్యాగరాజుని ॥

*****

543) ఏటి యోచనలు చేసేవురా - కిరణావళి - దేశాది - తాళమ్
ప॥ ఏటి యోచనలు చేసేవురా। ఎదురు బల్కువారెవరు లేరురా॥
అప॥ నోటిమాట జార్చగరాదురా। కోటి వేల్పులలో మేటియైన నీ-॥ఏ॥
చ॥ మెండు శూరులలో వెనుకతీయవని। రెండు మాటలాడేవాడు గాదని।
అండకోట్ల పాలించేవాడని। చండమౌనులాడ త్యాగరాజనుత॥

544) ఏతావున నేర్చితివో రామ ఎందుకింతగాసి - యదుకులకాంభోజి - ఆది - తాళమ్
ప॥ ఏతావున నేర్చితివో రామ ఎందుకింతగాసి॥
అప॥ సీతాలక్ష్మణ భరత రిపుఘ్న। వాతాత్మ జాదులతో నాడేనాటక॥మే॥
చ॥ ఆలు వజ్రాల సొమ్ములడిగిరో। అనుజులు తల్లిదండ్రులన్న మడిగిరో।
శీలులైన వరభక్తులు పిలచిరో చిర-। కాలము త్యాగరాజనుత నీ-॥ఏ॥

545) ఏదారి సంచరింతురా, ఇక బల్కురా - శృతి రంజని - దేశాది - తాళమ్
ప॥ ఏదారి సంచరింతురా, ఇక బల్కురా॥
అప॥ శ్రీదాది మధ్యాంతరహిత। సీతాసమేత గుణాకర నే-॥నే॥
చ॥ అన్ని తానను మార్గమున చనితే। నన్ను వీడెను భారమని యనేవు।
తన్ను బ్రోవరా సదాయంటే। దైత్యుడనేవు త్యాగరాజనుత॥

546) ఏపనికో జన్మించితినని, నీ వెంచవలదు - అసావేరి - దేశాది - తాళమ్
ప॥ ఏపనికో జన్మించితినని, నీ వెంచవలదు శ్రీరామనే-॥నే॥
అప॥ శ్రీపతి శ్రీరామచంద్ర నీ చిత్తానికి తెలియదానే-॥నే॥
చ॥ వాల్మీకాదిమునులు నరులు నిన్ను-। వర్ణించిన నాయాస దీరునా।
మేల్మియైయుండు సద్భక్తులు। మెచ్చుదురే త్యాగరాజనుతనే-॥నే॥

547) ఏది నీబాహు బల్పారాక్రమ మెన్నాళ్ళ - కాపీ - ఆది - తాళమ్
ప॥ ఏది నీబాహు బలపరాక్రమ మెన్నాళ్ళ కెన్నాళ్ళు॥
అప॥ ఆది దేవ నిజదాసులకుగన నాసయుండగా కరివరదా॥
చ॥ కరమున మెరసే శరచాపము ఆకలిగొనలేదా।
మురఖరశోణిత పాపము బహుదినములు గాలేదా వాదా॥
చ॥ సరస భూసురుల బాధలు విని రోసము రాలేదా।
మొరలిడగా యోగనిద్దురనిలిపి మోముజూపరాద వాదా॥
చ॥ వరుసతప్పు బుద్ధులు నీచులకు వచ్చినది తెలియదా।
వెరపులేక తిరిగేరు చాలనుచు వేగమే శ్రీత్యాగరాజ సన్నుత॥

548) ఏ పాపము చేసితిరా రామ - అఠాణ - త్రిపుట - తాళమ్
ప॥ ఏ పాపము చేసితిరా రామ నీ-। కేపాటైన దయరాదు నే॥నే॥
అప॥ నీ పాదములను గన మొఱలిడితే। నీ పాటున విని విననట్లుండుటకు నే॥నే॥
చ॥ నాథ రూపుడవని వినినే శ్రీ-। నాథ నిన్ను నమ్మితిని।
నాదాపురమున నుండియు। నన్నాదరించక యూరకుండుటకు నే॥నే॥
చ॥ ఎందుకనుచు సైరింతురా రామ। ముందు వెనుక తోచదురా।
ముందర నిలచి బలుకురా నా-। యందు నీకు ఈవరకు మరపురా॥
చ॥ గారవింప దయరాదా పాలు-। గారు మోముజూపరాదా।

ఊరకుండుట మరియాదా నా-।దూరా దెల్పువారెవ్వరు లేరా ॥
చ॥ కన్నవారిని వేడినానా నా-।యన్న నిన్నాడు కొన్నానా।
నిన్ను నమ్మినవాడను గానా ముని।సన్నుత కపటములన్ని నాతోనా ॥
చ॥ వినవయ్య ఇనకులధనమా రామా।నినునమ్మి ఇంక దురితమా భు-।
వనమున నీ కిది ఘనమా నీ-।మనసిటువంటి దనుచును దెలుపమా ॥
చ॥ సదయుడై ఇంక పరాకా నా-।హృదయదాసుడు నీవేగాక।
ఇది బుద్ధియనుచు దెల్పలేక నాడు।మొదలుగాను యురకున్నావుగాక।
చ॥ రాజశేఖర సన్నుతాంగ త్యాగ-।రాజ హృదబ్జ సుభృంగ।
రాజిత కరుణాపాంగ రతి-।రాజ జనక పాపధ్వాంత పతంగ ॥

549) ఏమని మాట్లాడితివో రామ - తోడి - ఆది - తాళమ్
ప॥ ఏమని మాట్లాడితివో రామ।ఎవరి మనసు కేవితమో తెలసి ॥
అప॥ మామ మరదులనుజులు తల్లిదండ్రులు।భామలు పరిజనులు స్వవశమౌట ॥కే॥
చ॥ రాజులు మునులు సురారులు వరది-।గ్రాజులు మరి సూరులు శశిధర, దిన-।
రాజులు లోబడినడువను త్యాగ-।రాజ వినుతనయ భయముగ ముద్దుగ ॥

550) ఏమందునే విచిత్రమును, ఇలలోన మనుజ - శ్రీమణి - ఆది - తాళమ్
ప॥ ఏమందునే విచిత్రమును, ఇలలోన మనుజులాడే ॥
అప॥ ఏమంత్రమహిమ నెఱుంగలేక।సామాన్యులై బల్కేరు నీతో ॥
చ॥ తామసంబుచేత తత్త్వము బలుకుచు।కామదాసులై కరుణమాలి మదిని।
భూమిసంచరించి పొట్ట నింపుచు।తామెపెద్దలట త్యాగరాజనుత ॥

551) ఏమని పొగడుదురా శ్రీరామని- వీరవసంత - ఆది - తాళమ్
ప॥ ఏమని పొగడుదురా శ్రీరామని- ॥న్నే॥
అప॥ శ్రీమన్న భోమణి వంశల-।లామ భువనవాసీ మారామని- ॥ న్నే॥
చ॥ శివునికి తామస గుణమిచ్చి కమల-।భవునికి రాజసగుణ మొసగి శచీ-।
ధవుని గర్వహృదయునిగా జేసిన।దాశరథీ త్యాగరాజ వినుతని ॥న్నే॥

552) ఏమి చేసితే నేమి శ్రీరామ - తోడి - చాపు - తాళమ్
ప॥ ఏమి చేసితే నేమి శ్రీరామ।స్వామి కరుణ లేనివారిలలో ॥
అప॥ కామమోహ దాసులై శ్రీరాముని।కట్టు తెలియలేని వారిలలో ॥
చ॥ సవము చేసితేనేమి కలిమికి పుత్రో-।త్సవము కల్గితే నేమి భువిలో।
నన్య బీజ జనితునికొని యేమి।శివకర శ్రీరాముని దయలేని వారిలలో ॥
చ॥ మేడ గట్టితేనేమి అందున లాందర్ జోడుగట్టితేనేమి।
చేడియలను మెప్పించ దెలిసితేనేమి।ఈడులేని రాముని దయలేనివా- ॥రే॥
చ॥ ఇమ్ము గలిగితేనేమి ఇల్లాలికి సొమ్ముబెట్టితేనేమి।కమ్మ విల్తుకేళిని తెలిసియేమి।
తమ్మికంటి వాని కరుణలేని వారిలలో ॥
చ॥ రాజ్యమేలితేనేమి బహుజనులలో బూజ్యులైతేనేమి।ఆజ్యప్రవాహముతో నన్నమిడితేనేమి।
పూజ్యుడైన రాముని దయలేని వారిలలో ॥
చ॥ గురువు తానై ఏమి, కంటికి మేను గురువై తోచితేనేమి।వరమంత్రమన్యుల కుపదేశించితేనేమి।
వర త్యాగరాజనుతుని దయలేని వారిలలో ॥

553) ఏమి నేరమో నన్నుబ్రోవ ఎంతభారమో - శంకరాభరణం - ఆది - తాళమ్
ప॥ ఏమి నేరమో నన్నుబ్రోవ ఎంతభారమో నావల్ల ॥
అప॥ సామజరాజ వరదుడని మునులలో। సత్కీర్తి కల్గలేదా నాపై ॥
చ॥ దీనబంధువని దేవదేవుడని। మానఘనుడని ధర్మాత్ముడనుచును।
జ్ఞానఘనులు గుణగానముసేయ, బి-। రాన జూడవో త్యాగరాజార్చిత నాపై ॥
554) ఏమిదోవ బల్కుమా ఇకను నేనెందు - సారంగ - ఆది - తాళమ్
ప॥ ఏమిదోవ బల్కుమా ఇకను నేనెందుపోదు శ్రీరామ ॥
అప॥ రామదాసువలెనైతే సీతా భామమందలించును నీతో తన ॥కే॥
చ॥ దట్టిగట్టి కరమున శరచాపము। బట్టి మూలబలమును రావణు తల-।
గొట్టినిల్వ నావేళ త్రిమూర్తులు కోరినుతింపగా-। నట్టివారికెదురు బల్కి రాజుకు।
పట్టియనగ నీకు నాదుపై దయ-। బుట్ట కారణంబేమి దెలసె వర। భోగి శయన త్యాగరాజనుత తన- ॥కే॥
555) ఏ రాముని నమ్మితినో నే నేపూల - వకుళాభరణం - త్రిపుట - తాళమ్
ప॥ ఏ రాముని నమ్మితినో నే నేపూల పూజచేసితినో ॥
అప॥ వారము నిజదాసవరులకు రిపులైన। వారి మదమణచే శ్రీరాముడుగాదో ॥
చ॥ ఏకాంతమున సీతా సోకూర్చి జోకొట్ట। కాకాసురుడు చేయు చీకాకుసైరించు-।
కోక మదిని దయలేక బాణమునేసి। ఏకాక్షుని జేసిన సాకేతపతిగాదో ॥
చ॥ దారపుత్రులవద్ద చేరనీక రవి కు-। మారుని వెలపట బారదోలి గిరి-।
జేరజేసినట్టి తారానాయకుని సం-। హారముజేసిన శ్రీరాముడుగాదో ॥
చ॥ రోషముననాడు దుర్భాషలను విని వి-। భీషణు డావేళ ఘోషించి శరణన।
దోషి రావణు మదశోషకుడవైన ని-। ర్దోషి త్యాగరాజ పోషకుండుగాదో ॥
556) ఏల తెలియలేరో రామ నిన్నేల - దర్బారు - త్రిపుట - తాళమ్
ప॥ ఏల తెలియలేరో రామ నిన్నేల తెలియలేరో। పూర్వకర్మ మేలాగున జేసిరో ॥
అప॥ బాలశశాంక కలాలంకృతనుత। నీలవర్ణ సుగుణాలయ నీమహిమ ॥
చ॥ బాలవయసున శూలధరుని వి-। శాల ధనువును లీలగా భూ-।
పాలకులు గనకేల విరిచి కు-। శాలగా శ్రీనేలిన ని- ॥న్నే॥
చ॥ నాల్గు నొకపదివేల కంచు ర-। థాల సురరిపు మూలబలముల।
లీలగా నొక కోలనేసి। కాల యమపురి పాలజేసిన ని- ॥న్నే॥
చ॥ రాజశేఖర నీ జగతిలో। రాజసమ్మున పూజచేయు।
రాజులను గజరాజులకు మృగ-। రాజ త్యాగరాజనుతుని ॥
557) ఏ వరమడుగుదురా శ్రీరామ - కల్యాణి - ఆది - తాళమ్
ప॥ ఏ వరమడుగుదురా శ్రీరామని- ॥న్నే॥
అప॥ పావనమౌ నీపాదభజనసేయుటకై। దోవ లేబరమైనది దేవరా ఇందు నే- ॥నే॥
చ॥ శ్రీరఘువీర సకలాధారక నీమనసున। కోరినపనులను పదసారసముల నామన-।
సారగ విడవననే సారతరవైరాగ్యము। సారెకు సతతగతికుమారునిపాలైనది ॥
చ॥ నీలఘనాభ సదాకాలము నీభక్తుల। జాలములను కని పరిపాలనచేయుచు నీ-।
వోలికగాజూచే మేలునగలసౌఖ్యము। బాలుడగు రిపుఘ్నుని పాలైయుండగనే- ॥నే॥
చ॥ నీమహిమలవినగా నామనముదలగా। భూమిని పదరేఖల నేమరకను కనగ।

తామరసనయన గుణధామ మనసుకరగే।ప్రేమరసము భరతస్వామిపాలైయుండగ ॥
చ॥ వారము నీదు మనసుదారి ననుసరించుచు।నేరములేకను ఆహారసుషుప్తులను ని-।
వారణచేయు పరిచారక భాగ్యమలం।కారియగు సుమిత్రకుమారునిపాలైనది ॥
చ॥ శ్రీహరి భరితశరసమూహ సదా నిను హృ-।ద్గేహమునను దుర్దాహములను రోసి వి-।
వాహనుడు నీవను మోహంబుననుమరచి।సోహమను సుఖముపై దేహిపాలైయుండగ ॥
చ॥ ఈజగతినిగల సుఖరాజిని మరి నిర్జర-।రాజపదంబును ఈజన్మమునడుగను।
రాజవదన త్యాగరాజుని మదికెప్పుడు।రాజపదములైతే జయమౌగాని ॥
558) ఏవితమునన్నైనగాని నన్నేలుకో మనసు - శంకరాభరణం - ఆది - తాళమ్
ప॥ ఏవితమునైనినగాని నన్నేలుకో మనసు రాదారామ ॥
అప॥ భావించి చూచుపట్ల నీవే బ్రోవవలెనుగాని వేరెవరు ॥
చ॥ పావనరూప పరాత్పర నీపద-।సేవను కోరితి యేభూసురులను।
నీవలె కరుణానిధియై బ్రోచిన।దేవత లెవ్వరురా రామ ॥
చ॥ దీనదయాపరమూర్తివి నీవని।నేనెరనమ్మితిరా అదిగాకను।
దానవగర్వవిదారణ నేను స-।దా నిను వేడితిరా రామ ॥
చ॥ సాక్షాత్కారము నీవే నీదుక-।టాక్షము లేకెవరు బ్రతికిరి జగత్-।
సాక్షియైన జీవనజదళాయ-।తాక్ష త్యాగరాజపక్ష ఇపు-॥డే॥
559) ఏహి త్రిజగదీశ శంభో మాం పాహి - సారంగ - చాపు - తాళమ్
ప॥ ఏహి త్రిజగదీశ శంభో మాం।పాహి పంచనదీశ ॥
అప॥ వాహినీశరిపునుత శివసాంబ।దేహి త్వదీయ కరాబ్జావలంబం ॥
చ॥ గంగాధర ధీర నిర్జరరిపుపుంగవసంహార।
మంగళకర పురభంగ విధృత సుకు-।
రంగాప్త హృదయాబ్జభృంగ శుభాంగ ॥
చ॥ వారణాజినచేల భవోదధితారణ సురపాల।
క్రూర లోకాభ్రసమీరణ శుభ్ర శ-।రీర మామకాఘహర పరాత్పర ॥
చ॥ రాజశేఖర కరుణాసాగర నగరాజాత్మజా రమణ।
రాజరాజపరిపూజితపద త్యాగ-।రాజరూప వృషరాజాధిరాజ ॥
560) ఏలావతారమెత్తికొంటివో ఏమికారణమో - సాళగభైరవి - ఆది - తాళమ్
ప॥ ఏలావతారమెత్తికొంటివో ఏమికారణమో రాముడై ॥
అప ॥ ఆలముసేయుటకా అయోధ్యపాలనసేయుటకా ఓరాఘవ ॥
చ॥ యోగులనుచూచుటకా భవ-।రోగులను బ్రోచుటకా శత-।
రాగరత్నమాలికను రచించిన।త్యాగరాజునకు వరమొసగుటకా ॥
561) ఒకసారి చూడగరాదా - కలావతి - ఆది - తాళమ్
ప॥ ఒకసారి చూడగరాదా ॥
అప॥ శుకమానసార్చితపాద సదా।శుద్ధాంతరంగ ముదంబుతో ॥
చ॥ వరులైన దిగీశులు చంద్రవిభా-।కర మౌనివరాదులు రామ నీ-।
కరుణాకటాక్షముచేత వెల-।సిరేగాని త్యాగరాజసన్నుత ॥
562) ఒకమాట ఒకబాణము ఒకపత్నీవ్రతుడే - హరికాంభోజి - రూపక - తాళమ్

ప॥ ఒకమాట ఒకబాణము ఒకపత్నీవ్రతుడే మనసా ॥
అప॥ ఒక చిత్తముగలవాడే ఒకనాడును మరవకవే ॥
చ॥ చిరజీవిత్వము నిర్జరపరసౌఖ్యమొసగునే । ధర బరగేదేవుడే త్యాగరాజనుతుడే ॥

563) ఒరుల నాడుకొనవలసినదేమి - శుద్ధసావేరి - ఆది - తాళమ్

ప॥ ఒరుల నాడుకొనవలసినదేమి । పరమపావన శ్రీరామ ॥
అప॥ పరితాపముతాళక మొరలిడగా । కరుణలేక నీవేననుచూడగ ॥
చ॥ మంచివారిసహవాసము బాసి । కొంచెపు నరులకొరకు నుతి జేసి ।
యెంచినకార్యము కూడనిగాసి స- । హించకుండెడిది నాపేరువాసి ॥
చ॥ రాశియనుచు వదలను చేబూని । వాసియుండెడిది భవాని ।
ఆశప్రియనే ముందురాని । చేసిన కర్మయనుకొవలెగాని ॥
చ॥ దేవ త్యాగరాజవినుత సనక । భావనీయ రఘుకులతిలక ।
ఈవరకును నాదుతనువలయక । నీవే తెలుసుకోవలె గాక ॥

564) ఓరచూపు చూచేది న్యాయమా - కన్నడగౌళ - దేశాది - తాళమ్

ప॥ ఓరచూపు చూచేది న్యాయమా । ఓ రఘూత్తమా నీవంటివానికి ॥
అప॥ నీరజాక్ష మును నీదాసులకు । నీకేటివావులు తెల్పవే ॥
చ॥ మానమించుకైన నీకు దోచలేకపోయిన । వైనమేమి పుణ్యరూపమా ।
దీనరక్షకా శ్రితమానవసం- । తాన గానలోల త్యాగరాజనుత ॥

565) ఓ రాజీవాక్ష ఓరచూపులుజాచే - ఆరభి - చాపు - తాళమ్

ప॥ ఓ రాజీవాక్ష ఓరచూపులుజాచే- । వేరా నేనీకు వేరా ॥
అప॥ నేరనినాపై నేరములెంచితే । కారాదనిబల్కేవారు లేనినన్ను ॥
చ॥ మక్కువతోనిన్ను మ్రొక్కినజనులకు । దిక్కు నీవై అతిగ్రక్కున బ్రోతువని ।
ఎక్కువజనులయొక్క మాటలువిని । చక్కని శ్రీరామదక్కితిగదరా ॥
చ॥ మితిమీరలేని ప్రకృతిలోనదగిలినే- । మతిహీనుడై సన్నుతిసేయనీరక ।
బతిమాలి నీవేగతియని నెర న- । మ్మితిగాని నిను మరచితినాసంతతము ॥
చ॥ మావర సుగుణ ఉమావరసన్నుత । దేవర దయచేసి బ్రోవగరాదా ।
పావనభక్తజనావన మహాను- । భావ త్యాగరాజభావిత ఇంకనన్ను ॥

566) కంటజూడుమీ ఒకసారిక్రీ- వాచస్పతి - దేశాది - తాళమ్

ప॥ కంటజూడుమీ ఒకసారిక్రీ- ॥గం॥
అప॥ బంటుడై వెలయు బాగుగాని తప్పు । తంటలెల్ల మానుకొన్న నన్నుగ్రీ- ॥కం॥
చ॥ అలనాడు సౌమిత్రి పాదసేవ । చెలరేగి సేయువేళ సీతతో ।
పలికిచూచినంత పులకాంకితుడై । పరగినయటు త్యాగరాజునిక్రీ॥గం॥

567) కడతేర రాదా మనసా తోడి - దేశాది - తాళమ్

ప॥ కడతేర రాదా మనసా ॥
అప॥ ఎడలేక భజనచేసి నీ-। యెడగల్లు దబ్బరలను తెలసి ॥
చ॥ ఖలచిత్తలౌకికమనే శృం- । ఖలమందు దగలకనే ఉలూ- ।
ఖలబద్ధునికి నిజదాసుడై । విలసిల్లు త్యాగరాజునిమాట విని ॥

568) కదలేవాడు కాడే రాముడు - నారాయణగౌళ - ఆది - తాళమ్

ప॥ కదలేవాడు కాడే రాముడు కథలెన్నో కలవాడే ॥
అప॥ మొదలే తానైనాడే తుదమొదలే లేనివాడైనాడే ॥
చ॥ కల్పనలెన్నడు లేడు సంకల్పముచే కలవాడు శేష-।
తల్పశయనుడేవాడు శ్రీత్యాగరాజనుతుడై నాడే ॥

569) కమలాప్తకుల కలశవార్ధి చంద్ర - బృందావనసారంగ - ఆది - తాళమ్

ప॥ కమలాప్తకుల కలశవార్ధి చంద్ర। కావవయ్యనన్ను కరుణాసముద్ర ॥
చ॥ కమలాకళత్ర కౌసల్యాసుపుత్ర। కమనీయగాత్ర కామారిమిత్ర ॥
చ॥ మునుదాసుల బ్రోచినదెల్ల చాల। విని నీచరణాశ్రితుడైతినయ్య।
కనికరంబున నాకభయమివ్వుమయ్య। వనజలోచన శ్రీత్యాగరాజవినుత ॥

570) కరుణజూడవమ్మ కమలవైరి - తోడి - ఆది - తాళమ్

ప॥ కరుణజూడవమ్మ కమలవైరికలాధరునికొమ్మ ॥
అప॥ ధరను సరియుదొరకని పంచనద నగరనాయిక ధర్మసంవర్ధిని ॥
చ॥ అనేక జగదాధారివి నీ-। వనే మదిని నెరనమ్మితిగా నే-।
మనేవాడనో యని నీమది నెం-। చ నేవద్దనుచు నాతనివేడు-।
దునే నాదుపై వినే చాడిచా-। లునే నీదుదయకు నేపాత్రుడా-।
దునే కువలయ నయనే సువసన-। జఘనే విధునిభవదనే సంతతము ॥
చ॥ మదాన తెలియకజేసిన కర్మ-। విదారి నీవని నమ్మితినే నీ-।
పదారవింద యుగళభక్తిమ్మ-। ని దానమడిగితినే తోచదేమి।
ఉదారి నీదయను దాచరాదు ద-। రిదాపులేకను సదా మొరలిడ వి-।
నదా చెవులు ఎవరుదా బ్రోతురిక। సదాశివహితే ముదాన సతతము ॥
చ॥ పరాశక్తి నాయొకచిత్తము తా-। మరాకునీరువితము తల్లడి-।
ల్ల రాదు అందున కేమిఫలము శం-। బరారికి యర్ధశరీరి।
పురాణపురుషుడగు రామునికి యా-। పురారికిని నీకు రాజధరి మ-।
చ్చరాన వేరెంచరాదు అను త్యా-। గరాజునిక విడువరాదు సతతము ॥

571) కరుణా సముద్ర రామ కావవే - దేవగాంధారి - ఆది - తాళమ్

ప॥ కరుణా సముద్ర రామ కావవే శ్రీరామభద్ర ॥
అప॥ శరణాగత హృచ్ఛిద్రశమన నిర్జితనిద్ర ॥
చ॥ నా పాపము నాతో నుంటే శ్రీప నీ బిరుదుకేమి బ్రతుకు।
ఏపాపుల శాపమో ఎందుకీచలము త్యాగరాజనుత ॥

572) కరుణ చూడవయ్య మాయయ్య - సారంగ - ఆది - తాళమ్

ప॥ కరుణ చూడవయ్య మాయయ్య కావేటిరంగయ్య ॥
అప॥ పరమపురుష విను మాపాలి పెన్నిధానమా।
వరద నలుగురిలో వరమొసగి కరమిడి ॥
చ॥ సపా మపదపమరిగ మరీసని సరి ససాస।
పపాదపమ రిగమప రీగమప దాపమపా।
దనిస దానిసరిస గరిసనీ రిసనిదా।
సనిదపా నిధపమా దదపమరీ పమరీ।

సరీస సామదాప సానిరీస గరినిరిగమ రీస ||
చ|| చారడేసి కనులచే చెలంగుభయనా-|చ్చారులతోను మరి సద్భక్తులతో యాళ్-|
వారులతో నీవు వర నైవేద్యముల|నారగించు వేళల హరి త్యాగరాజునిపై ||

573) కలుగునా పదనీరజసేవ గంధవాహ - పూర్ణలలిత - ఆది - తాళమ్
ప|| కలుగునా పదనీరజసేవ గంధవాహతనయ ||
చ|| పలుమారు చూచుచు బ్రహ్మానందుడై|బరగే భక్తాగ్రేసర తనకు ||
చ|| వేకువజామున నీకరమున నిడి|శ్రీకాంతుడమృత స్నానము చేసి|
పాకములను శ్రీరంగేశునిక-|ర్పణముచేసి తా సీ-|తాకరములచే భుజించి నిను సా-|
త్విక పురాణపఠన సేయమనే|సాకేతపతిని సర్వాధారుని|
ప్రాకటముగ త్యాగరాజనుతుని కన ||

574) కట్టుచేసినావో రామబందు - అఠాణ - ఆది - తాళమ్
ప|| కట్టుచేసినావో రామబందు ||
అప|| మట్టు మితము లేనట్టి దేవతా మతములలో|జొరబడుదామంటే ||
చ|| మామతములను లలాటమున పి-|తామహుడు వ్రాయలేదనుచును|
కామమదములకు హితవనుచు ని-|ష్కామ త్యాగరాజుకుదోచే ||

575) కద్దనువారికి కద్దు కద్దని - తోడి - ఆది - తాళమ్
ప|| కద్దనువారికి కద్దు కద్దని మొరలనిడు|పెద్దల మాటలు నేడబద్ధమౌనో ||
అప|| అద్దంపు చెక్కిళ్ళచే ముద్దుగారు మోముజూడ|బుద్ధికల్గినట్టి మావద్ద రావదేమిరా ||
చ|| నిద్దుర నిరాకరించి ముద్దుగా తంబురపట్టి|శుద్ధమైన మనసుచే సుస్వరముతో|
పద్దుతప్పక భజియించే భక్తపాలనము సేయు|తద్దయశాలివి నీవే త్యాగరాజ సన్నుత ||

576) కన్నతల్లి నీవు నాపాల గలుగ - సావేరి - ఆది - తాళమ్
ప|| కన్నతల్లి నీవు నాపాల గలుగ గాసి చెంద నేలనమ్మ ||
చ|| వెన్నయుండ నేతికెవరైన|వెసపడుదురా త్రిపురసుందరి ||
చ|| నిదాసా సరీసరి మాగరి సరి|మపామ దాసనీ దపాదమ పద సానిదరీ సగా|
రీసనిద సరిగరీసని దసారిని దమగరి సనిదాసారి ||
చ|| ఎల్లవారి ధనములశ్వములు మరి|ఎక్కువైన గట్టి మిద్దెలన్నియు|
కల్లగాని కన్నవారలు|గాంచు సుఖము సున్నయనుచును|
ఉల్లమునను బాగ తెలిసికొంటిని|ఊరకే ధనిక సంభాషణము నే-|
నొల్ల మాయలని తెలసి రజ్జుపై|యురగబుద్ధి చెందనేల నమ్మానను ||
చ|| పలుకుమంచిగాని బాంధవులు మరి|బావమరదు లక్కలన్నదమ్ములు|
కలిమి జూచువారు లేమిని|కనుల గాంచరాదు అనుచును|
తలచుకొన్న వెనుక వారి మాయల-|తగులజాలనమ్మా మరు మరీచి-|
కలను చూచి నీరని భ్రమసి|కందురా ఆదిపుర విహారిణీనను ||
చ|| కనకభూషణముల బెట్టి మరియు|సొగసుజేసి పాలుబోసి పెంచిన|
తనువు సతముగాదు నిర్మల-|తనమించుకలేదు అనుచును|
అనుదిన మొనరించు సత్క్రియల నీ-|కని పల్కిన త్యాగరాజ రక్షకి|
విను మన్నిట నీవనెరిగి వేల్పుల|వేరని యెంచుదురా త్రిపురసుందరినను ||

****************************************************************************************************************************

577) కన్నతండ్రినాపై కరుణ మానకే -దేవమనోహరి - దేశాది - తాళమ్
ప॥ కన్నతండ్రినాపై కరుణ మానకే గాసితాళనే ॥
అప॥ నిన్నసేయు పనులు నేడుగాక వే- ।రెన్న లేదనుచు వేమారులను ॥
చ॥ ఎదురుతాననే ఇంగితంబెరింగి । చెదర నీక పంచేంద్రియమణంచి నిను ।
వదలలేని ధైర్యశాలిగాదని । మదన కోటిరూప త్యాగరాజనుత ॥
578) కర్మమే బలవంతమాయా తల్లి - సావేరి - చాపు - తాళమ్
ప॥ కర్మమే బలవంతమాయా తల్లి కాయారోహణజాయా ॥
అప॥ నిర్మలమగు నాగపురమున నెలకొన్న । నీలాయతాక్షి సకలలోక సాక్షి ॥
చ॥ ధరను ధనికులగోరి నానా । పరితాపములు దీర్పలేరైరి యని ।
సరగుననే బయలుదేరి వచ్చి । పరమపావని నీసన్నిధిచేరినా ॥
చ॥ వారిధిమది గర్వించి ఈ- । వసుధకు తారానెంచి నిన్ను ।
సారెకుగని తలవంచి యుండు । ధీరతనము కల్గు నిను బొడగాంచినా ॥
చ॥ కాసాసలేని నా మదికి నీ- । కరుణే ధనమని పల్కనిం- ।
డాసతో వచ్చి సన్నిధికి నిజ- । దాసుడైన శ్రీ త్యాగరాజునికి ॥
579) కరుణ ఏలాగంటే నీ విధమే - వరాళి - ఆది - తాళమ్
ప॥ కరుణ ఏలాగంటే నీ విధమే కల్యాణ సుందరరామ ॥
అప॥ పరమాత్ముడు జీవాత్ముడు యొకడై । పరగుచుండు భక్త పరాధీనుని ॥
చ॥ అనృతం బాడడు అల్పుల వేడడు । సునృపుల గొలువడు సూర్యుని మరువడు ॥
చ॥ మాంసము ముట్టడు మధువును త్రాగడు । పరహింసల జేయడు యెరుకను మరవడు ॥
చ॥ మూడీషణముల వాడడు జీవ- । న్ముక్తుడై ముదమును చూపడు ॥
చ॥ వంచన సేయడు వరులతో బొంకడు । చంచల చితుడై సౌఖ్యము విడువడు ॥
చ॥ సాక్షియని దెలసి యందు లక్ష్యము విడువడు కం- । జాక్షుని త్యాగరాజ రక్షకుడైనవాని ॥
580) కారుబారు సేయువారు కలరే నీవలె - ముఖారి - ఆది - తాళమ్
ప॥ కారుబారు సేయువారు కలరే నీవలె సాకేత నగరిని ॥
అప॥ ఊరివారు దేశజనులు వరమును- । లుప్పొంగుచు భావుకులయ్యే ॥
చ॥ నెలకు మూడువాన లఖిల విద్యల । నేర్పుగల్గి దీర్ఘాయువు గలిగి ।
చలము గర్వరహితులు గాలేదా । సాధు త్యాగరాజవినుత రామ ॥
581) కారు వేల్పులు నీకు సరి - కల్యాణి - ఆది - తాళమ్
ప॥ కారు వేల్పులు నీకు సరి ॥
అప॥ కారుకు జిలక రసంబాకంతరమైనట్టు గాని ॥
చ॥ దీవటికి దీపము రీతి కావేటికి కాలువలు రీతిగాని ॥
చ॥ తమ్మివైరికి తారకల రీతి । కమ్మవిల్తునికి కాంతిసరుల రీతి గాని ॥
చ॥ సాగరానికి సరసు రీతి । త్యాగరాజనుత ధరలో రామ నీకు సరి ॥
582) కొలువమరె గదా కోదండపాణి - తోడి - ఆది - తాళమ్
ప॥ కొలువమరె గదా కోదండపాణి ॥
అప॥ నలువకు పలుకుల చెలియకు రుక్మిణికి । లలితకు సీతకు లక్ష్మణుని కరుదైన ॥
చ॥ వేకువజామున వెలయుచు తంబుర- । చేకొని గుణముల చెలువొంద బాడుచు ।

****************************************************************************************************************************

శ్రీకరుని కాశ్రిత చింతామణునికి । ఆకలి దీర పాలారగింపను చేసే ॥
చ॥ వినవయ్య సరిపొద్దువేళ నాథునికి । చనువున పన్నీట స్నానము కావించి ।
ఘనునికి దివ్యభోజనమును బెట్టి క-। మ్మని విడె మొసగుచు మరవక సేవించే ॥
చ॥ భాగవతులు బాగుగా ఘన నయ-। రాగములచే దీపారాధన మొనరించి ।
వేగమె శ్రీహరి విరులపై బవళించి । జోకొట్టి త్యాగరాజ సుముఖుని లేపే ॥

583) కాసిచ్చేదే గొప్ప యనురా కలిలో -గౌళిపంతు - ఆది - తాళమ్
ప॥ కాసిచ్చేదే గొప్ప యనురా కలిలో రాజులకు ॥
చ॥ (హరి) దాసులు సేవింపరనుచు ప్రభువులు । దయ మానిరి పరమెంచక పోయిరి ॥
చ॥ రాజాంగము నాల్గుజాతుల రక్షణ పరసుఖమో ।
రాజసులై సన్మార్గ మెరుగక పరాకుసేయ ఘనమో ।
ఆజన్మము గొలిచే విప్రవరుల కానందము గలవో త్యాగ-।
రాజవినుత నీమాయగాని నీరజనయన సుజనాఘ విమోచన ॥

584) కుల బిరుదును బ్రోచుకొమ్ము రమ్ము - దేవమనోహరి - రూపక - తాళమ్
ప॥ కుల బిరుదును బ్రోచుకొమ్ము రమ్ము ॥
అప॥ ఇలగల భూదేవి సురాదుల కాధారుడగు నీ- ॥
చ॥ నిగమాగమచర నీకు నిత్యమంగళము కల్గు । వగసేయకు శ్రీరామ వందిత త్యాగరాజ ॥

585) కొనియాడే నాయెడ దయ వెలకు - కోకిలధ్వని - ఆది - తాళమ్
ప॥ కొనియాడే నాయెడ దయ వెలకు-। కొని యాడేవు సుమీ రామా నిను ॥
అప ॥ అనయము నీ సొగసును కని పొంగుచు । నంతరమున నతిప్రేమతో నిను ॥
చ॥ వింత వింత మతములలో జొరబడి । వెతజెందగ లేడను నీ మనసును ।
ఇంత దెలసి త్యాగరాజ సన్నుత । యే వేళను నీ శుభచరితంబును ॥

586) కృప జూచుటకు వేళరా రామ - ఛాయాతరంగణి - ఆది - తాళమ్
ప॥ కృప జూచుటకు వేళరా రామ ॥
చ॥ అపరాధముల నోర్వ వశమా । యనబోక వెసరివారలలో ॥
చ॥ పరమార్థమౌ మార్గ మెఱుగరు । ప్రభువులెల్ల నీచసేవకులురా ।
పరలోకభయ మెంత గానరు । వరత్యాగరాజ హృత్సదన ॥

587) కొలువైయున్నాడే కోదండపాణి - నటభైరవి - ఆది - తాళమ్
ప॥ కొలువైయున్నాడే కోదండపాణి ॥
అప॥ తొలికర్మ మణగ జూతాము రారే । తోయ జారి రోహిణి గూడినరీతి ॥
చ॥ మనసు రంజిల్ల సురసతులు అణి-। మాదులు కొలువ వేయివన్నెల ।
కనక శలాకను గేరు సీతా-। కాంతతోను త్యాగరాజ వినుతుడు ॥

588) కోటినదులు ధనుష్కోటిలో నుండగా - తోడి - ఆది - తాళమ్
ప॥ కోటినదులు ధనుష్కోటిలో నుండగా । ఏటికి తిరిగేవే ఓ మనసా ॥
అప॥ సూటిగ శ్యామ సుందరమూర్తిని । మాటి మాటికి చూచే మహరాజులకు ॥
చ॥ గంగ నూపురంబునను జనించను । రంగని కావేరి కని రాజిల్లును ।
పొంగుచు శ్రీరఘునాథుని ప్రేమతో । పొగడే త్యాగరాజు మనవి వినవే ॥

589) కోరితినయ్యా కొదండపాణి నిన్ను - బిలహరి - ఆది - తాళమ్

ప|| కోరితినయ్యా కొదండపాణి నిన్ను ||
చ|| చూచుటకెంతో సుందరమూర్తివనుచు ||
చ|| చిత్తానికి నీ కృప విత్తమనుచు చాల ||
చ|| మెండుగుణములచే నిండుకుండయనుచు ||
చ|| రాజాధిరాజ త్యాగరాజనుత చరిత ||

590) కోరి సేవింపరారే కోర్కు లీడేర - ఖరహరప్రియ - ఆది - తాళమ్

ప|| కోరి సేవింపరారే కోర్కు లీడేర ||
అప|| శ్రీరమణీకరమౌ కోవూరి సుందరేశ్వరుని ||
చ|| సురులు వెయివన్నె బంగారు విరులచే పూజింపగ |
సురులు సనకాది మౌనివరులు నుతింపగ |
సిరులిత్తునని కొలువైయుండే శ్రీసౌందర్య నాయికా |
వరుని శ్రీ త్యాగరాజవరదుని పరమాత్ముని హరుని ||

591) గట్టిగాను నను చెయిబట్టే దెన్నటికో - బేగడ - త్రిపుట - తళమ్

ప|| గట్టిగాను నను చెయిబట్టే దెన్నటికో ||
అప|| పుట్టిన నాటనుండి ఇట్టి విధములే కాని ||
చ|| గొప్పతనము మనదని మద మెప్పటికిని తలకెక్కి |
తప్పుపలుకు లాడుచు దా నుప్పతిల్లుచును |
తెప్పున ఇంగిత మెరుగక మెప్పుల కాసించే యా- |
చప్పని ప్రభువుల కడకును త్రిపుటలేలరా యనుచు ||
చ|| వరమైన సజ్జనులకు పరిచారకుల నెల్లను |
సరిచేసి దానమొసగి పరమెంచకను |
కరి ధన మదములు కలిగిన నరులను పూజించే యా- |
తర మెరుగని ధనికుల యనుసరణ ఏలరా యనుచును ||
చ|| శివపూజలు మరియును మాధవపూజల నొనరించుచు |
భువినా సరిచేసేవా రెవరనుచును యెంచే |
అవివేక ధనమత్తుల శివ శివ వేడగవద్దని
కువలయ దళలోచన సువిభవ త్యాగరాజనుత ||

592) గిరి రాజసుతా తనయ సదయ - బంగాళ - దేశాది - తాళమ్

ప|| గిరి రాజసుతా తనయ సదయ ||
అప|| సురనాథ ముఖార్చిత పాదయుగ | పరిపాలయ మాం ఇభరాజముఖ ||
చ|| గణనాథ పరాత్పర శంకరా- | గమ వారినిధీ రజనీకర |
ఫణిరాజ కంకణ విఘ్ననివారణ శాం- | భవ శ్రీ త్యాగరాజనుత ||

593) గీతార్థము సంగీతానందము - సురటి - దేశాది - తాళమ్

ప|| గీతార్థము సంగీతానందము | నీతావున జూడరా ఓ మనసా ||
అప|| సీతాపతి చరణాబ్జము లిడుకొన్న | వాతాత్మజునికి బాగ తెలుసురా ||
చ|| హరి హర భాస్కర కాలాది కర్మము - | లను మతముల మర్మముల నెరిగిన |
హరి వరరూపుడు హరిహయ వినుతుడు | వర త్యాగరాజ వరదుడు సుఖిరా ||

594) గారవింప రాదా గరుడగమన రామ - ఘంటా - రూపక - తాళమ్

ప॥ గారవింప రాదా గరుడగమన రామ నను ॥

అప॥ శ్రీరమా మనోహర శ్రితహృదయ విహార। చేర రావదేర శ్రీరఘువర ధీర ॥

చ॥ పేరుకైన లేదా పిలచితే రారాదా। సరివార లాడలేదా విని వరద కరుణ రాదా।
మారు బల్కవాదా ముమ్మారు నమ్మలేదా ॥

చ॥ తనయు డాడుమాట తల్లిదండ్రుల కది యాట గాదా।
నిను పాడిన పాట విని నీముద్దునోట యే-। మనవల దిచ్చోట మాధవ ఇక తెరచాట ॥

చ॥ రూక లొసగికొన్న సతి రూపమెట్లున్న। శ్రీకర గుణమున్న చెలి చెలిమి వీడరన్న ప-।
రాకు నీకు మిన్న త్యాగరాజవినుత బిన్న ॥

595) గతి నీవని కోరివచ్చితి తల్లి - తోడి - ఆది - తాళమ్

ప॥ గతి నీవని కోరివచ్చితి తల్లి పరాకా ॥

చ॥ మతిని ఎంతో వెదకి సమ్మతిని శ్రీప్రవృద్ధ శ్రీ-। మతి నీపద యుగముల నే నెర న-।
మ్మితిని బ్రోవుమిక నిజదాసులకు ॥

చ॥ పరమౌ శ్రీతపస్తీర్థన-। గరమందు నెలకొన్న పరమానందినీ పొగడ।
తరమా బ్రహ్మకైనను। ధరలో నీ సరిగాన తల్లి నీ వాడను గానా।
పరితాపములెల్ల దొలగ యూరక। పురనాథుల జతగూడి యభీష్ట-।
వరములిచ్చు దైవము నీవని మును। స్థిరమతులై గాచినారు కనుక ॥

చ॥ ఈ పురమున బాగు కా-। పురము సేయవా రేపుణ్యము జేసిరో।
శ్రీపుర నిలయే ప్రాపుకోరి యున్నాను। అంబ పరుల నేను వేడగలేను।
చూపు జాగుసేయక నీవే దరి-। దాపు గాని అన్యులెవరు నాయెడ।
రేపు మాపనక నీమహిమలు బలు-। గోపురంబు గాని సుజని ॥

చ॥ రాకా శశివదనే సర్వలోక నా-। యకి వినుమా యనే వేల్పు-।
ల కాదియౌ నీ కటాక్షము చేత। ఏకచిత్తమైనందుకు అంబ।
ఇంక నిర్దయ ఎందుకు। నీకని ధనధాన్యములకొరకు యీ-।
లోకులనే మాటి మాటి కడుగుట। చౌకగాని నీ కీర్తికి నెందాక విన్న వింతు త్యాగరాజుని ॥

596) గ్రహబలమేమి శ్రీరామానుగ్రహ బల - రేవగుప్తి - దేశాది - తాళమ్

ప॥ గ్రహబలమేమి శ్రీరామానుగ్రహ బలమేబలము ॥

అప॥ గ్రహబలమేమి తేజోమయ వి-। గ్రహమును ధ్యానించేవారికి నవ- ॥

చ॥ గ్రహపీడల పంచపాపముల నా-। గ్రహములు కల కామాదిరిపుల ని-।
గ్రహముసేయు హరిని భజించే త్యా-। గ రాజునికి రసికాగ్రేసరులకు ॥

597) గురులేక ఎటువంటి గుణికి తెలియగబోదు - గౌరీమనోహరి - ఝంపె - తాళమ్

ప॥ గురులేక ఎటువంటి గుణికి తెలియగబోదు స- ॥ద్గు॥

అప॥ కరుకైన హృద్రోగ గహనమును గొట్ట స- ॥ద్గు॥

చ॥ తనువు సుతధనదార దాయాది బాంధవులు। జనియించి చెదరు జాలిని కరుణతో।
మనసునంటక మంచి మందనుచు తత్త్వబో-। ధనచేసి కాపాడు త్యాగరాజాప్తుడగు ॥

598) చవితోడితేనే ఓ మనసా - హరికాంభోజి - ఆది - తాళమ్

ప॥ చవితోడితేనే ఓ మనసా ॥

చ॥ కనికరమ్ముతో కని కరమిడి చిర-।కాలము సుఖమనుభవింప వేగమె॥
చ॥ పతితుల బ్రోచే పట్టాధికారిని।పరమార్థమత వసిష్ఠానుసారిని।
ద్యుతి నిర్జితశత శంబారారిని।ధురీణ త్యాగరాజ హృచ్చారిని॥

599) చల్లగ నాతో బల్కుమీ రామ - వేగవాహిని - ఆది - తాళమ్
ప॥ చల్లగ నాతో బల్కుమీ రామ।సారసవదన సాధుసంత్రాణ॥
చ॥ ఉల్లమునను నీకే మరులు కొన్నాను।ఉరగశయన నా తప్పులెంచక॥
చ॥ నిరుపమశూర నిఖిలాధార।పరకామినీదూర పాపవిదార।
సరసిజనేత్ర శ్యామలగాత్ర।వర త్యాగరాజ హృద్వారిజమిత్ర॥

600) చాల కల్లలాడుకొన్న సౌఖ్యమేమిరా - ఆరభి - ఆది - తాళమ్
ప॥ చాల కల్లలాడుకొన్న సౌఖ్యమేమిరా॥
అప॥ కాలముపోను మాట నిలుచును।కల్యాణరామ నాతో॥
చ॥ తల్లి తండ్రినేనుండ తక్కిన భయమేలరా యని।పలుమారు నీ వెన్నో బాసలు చేసి।
ఇలలో సరివారలలో ఎంతెంతో బ్రోచుచుండి పె-।ద్దలతో బల్కి మెప్పించి త్యాగరాజునితో॥

601) చేతులార శృంగారముచేసి చూతునో - ఖరహరప్రియ - ఆది - తాళమ్
ప॥ చేతులార శృంగారముచేసి చూతునో శ్రీరామ॥
అప॥ సేతుబంధన సురపతి సరసీరుహ భవాదులు పొగడ నా-॥
చ॥ మెరుగు బంగారందెలు బెట్టి।మేటియౌ సరిగవల్వలు గట్టి।
సురతరు సుమముల సిగనిండజుట్టి।సుందరమగు మోమున ముద్దువెట్టి॥
చ॥ మొలను కుందనపు గజ్జెలు గూర్చి।ముద్దుగా నుదుట తిలకముదీర్చి।
అలకలపై రావిరేకయు జార్చి।అందమైన నిన్నురమున జేర్చి॥
చ॥ ఆణిముత్యాల కొండె వేసి।హౌసుగా పరిమళ గంధము బూసి।
వాణిసురటిచే విసరగ వాసి।వాసి యనుచు త్యాగరాజనుత అన్నిరోసి॥

602) చేర రావదేమిరా రామయ్య - రీతిగౌళ - దేశాది - తాళమ్
ప॥ చేర రావదేమిరా రామయ్య॥
అప॥ మేరగాదురా ఇక మహామేరుధీర శ్రీకర॥
చ॥ తల్లిదండ్రిలేని బాల తన నాథుగోరు రీతి।పలుమారు వేడుకొంటే పాలించరాదా।
వలచుచు నేను నీదు వదనారవిందమును।తలచి కరగగజూచి త్యాగరాజ సన్నుత॥

603) చేసినదెల్ల మరచితివో ఓ రామరామ - తోడి - ఆది - తాళమ్
ప॥ చేసినదెల్ల మరచితివో ఓ రామరామ॥
అప॥ ఆసకొన్నట్టి నన్నల యించుటకు మున్ను॥
చ॥ ఆలు నీకైన భక్తురాలో యనుచు నాడు।ప్రాలుమాలక రవిబాలుని చెలిమియు॥
చ॥ భాష తప్పకను విభీషణుని కొరకాది।తమ్ముడగు తమ్ముని పోషించమని రాజు॥
చ॥ రామ శ్రీ త్యాగరాజ ప్రేమావతార సీతా-।భామ మాటలు తెల్పు భీమాంజనేయు బ్రహ్మ॥

604) జనకజా సమేత దుర్జనాగ పురుహూత - అసావేరి - రూపక - తాళమ్
ప॥ జనకజా సమేత దుర్జనాగ పురుహూత॥
అప॥ సనకాది సుమునిగీత సజ్జనగణ పారిజాత॥
చ॥ దేవదేవ సకల జీవన భువనేశ।భావజరిపు భావసదన భవ్యగుణమణికోశ॥

చ॥ జలజాప్త కులాంభోనిధి జలజహార పరేశ। జలజారుణ చరణా సురజలదాశుగ శ్రీశ॥
చ॥ శ్యామసుందరాంగ రంగ శయన విగతమాయ। తామసజన హృద్దూర త్యాగరాజగేయ॥

605) జానకీ రమణ భక్తపారి-జాత పాహి - శుద్ధసీమంతిని - ఆది - తాళమ్

ప॥ జానకీ రమణ భక్తపారి-జాత పాహి సకలలోక శరణ॥
అప॥ గానలోల ఘన సమాననీల కరుణాలవాల సుగుణశీల॥
చ॥ రక్త నళినదళనయన నృపాల। రమణీయానన ముకుర కపోల।
భక్తిహీన జన మదగజ జాల। పంచవదన త్యాగరాజ పాల॥

606) తనవారి తనములేదా తారకాధి పావన - బేగడ - దేశాది - తాళమ్

ప॥ తనవారి తనములేదా తారకాధి పావన వాదా॥
అప॥ ఇనవంశ రాజుల కీగుణము। లెన్నడైన గలదా నాదుపై॥
చ॥ అలనాడు అన్న మారగించువేళ। బలువానరుల పంక్తినుంచ లేదా।
చ॥ పేరపేర బిలచి హారములు ప్రేమ। మీర మీరొసగ లేదా నాదుపై॥
చ॥ రామరామరామ రచ్చసేయకవే। తామసంబుయేల త్యాగరాజనుత॥

607) తనమీదనే చెప్పుకొనవలె గా - భూషావళి - దేశాది - తాళమ్

ప॥ తనమీదనే చెప్పుకొనవలె గా-। కను నిన్నాడ బని లేదురా॥
అప॥ చనువున కొంత బల్కేవు యీ-। సునకొంత బల్కేవను నేరమెల్ల॥
చ॥ ఒకవేళ నిన్ను ప్రేమమీర మది। నుంచి మంచి పూల బూజింపుచు।
ఒకవేళ కోపగించి నిన్ను దూరు। చుంటిగాని రామ త్యాగరాజనుత॥

608) తత్త్వమెరుగ తరమా పర - గరుడధ్వని - రూపక - తాళమ్

ప॥ తత్త్వమెరుగ తరమా పర-॥
అప॥ తత్త్వమనియనే వాక్యార్థము రామ నీవనుపర-॥
చ॥ తామస రాజస గుణములు తన్ను కోళ్ళబోదయా।
రామ భక్తుడైన త్యాగరాజవినుత వేదశాస్త్ర॥

609) తప్పి బ్రతికి ప్రోవతరమా రామ కలిలో - తోడి - రూపక - తాళమ్

ప॥ తప్పి బ్రతికి ప్రోవతరమా రామ కలిలో॥
చ॥ ముప్పున విషయ తటాకమున మునుగక దృఢమనసై।
సరీస సాధని పదమప గమాగరిని సరిని దనిసరి।
దని గరినిద గమని దమగ దనిగరిరిగ రిరిని దదని।
దమగ మదని గరీని రినీద నిదామ దదాని దని॥
చ॥ కంచు మొదలులోహ ధనకనకములను జూచి విస-।
మంచు మరియు పెంకులనుచు నెంచి యంటని మనసై॥
చ॥ నంగనాచుల మానగు యంగవస్త్రముల బాగగు।
ముంగురులను గని యంతరంగమున ఆసించక॥
చ॥ జాజిమల్లె మందార సరోజములను మనసార।
రాజపథముచే త్యాగరాజనుతుని పూజించక॥

610) తలచినంతనే నాతనువైతే ఝల్లనెరా - ముఖారి - ఆది - తాళమ్

ప॥ తలచినంతనే నాతనువైతే ఝల్లనెరా॥

అప|| జలజవైరి ధరాది విధీంద్రుల। చెలిమి పూజలందిన నిను నే ||
చ|| రోటికి కట్టదగిన నీలీలలు। మాటి కెక్కువైన నీదు గుణమ్ములు।
కోటి మదన లావణ్యమునైన। సాటిగాని నీదివ్య రూపమును ||
చ|| నిద్రాలస్య రహిత శ్రీరాన భద్రానిలజ సులభ సంసార।
చ్ఛిద్రార్తిని దీర్చేశక్తిని విధిరుద్రాదులను తమౌ చరితంబును ||
చ|| పాద విజితముని తరుణీశాప మోచ। త్యాగరాజనుత ధరాప।
నాద బ్రహ్మానందరూప వేదసారమౌ నామధేయమును ||

611) తలిదండ్రులు గల పేరుగాని - బలహంస - ఆది - తాళమ్
ప|| తలిదండ్రులు గల పేరుగాని। ఇల నీసరి దైవము లెవరే ||
అప|| ఇలు కలశ సముద్రము గాకను నీ-। కిల్లాలు విదేహతనయ భళి ||
చ|| గిరీశాది విధీంద్రార్క శశాంకా-। మరకోటులు వానరులై కొలువ।
ధర చక్ర ఫణీంద్రులు సోదరులై। తగివేడగ త్యాగరాజ వినుత ||

612) తనయుని బ్రోవ జనని ఒచ్చునో - భైరవి - ఆది - తాళమ్
ప|| తనయుని బ్రోవ జనని ఒచ్చునో। తల్లివద్ద బాలుడు బోనో ||
చ|| ఇనకులోత్తమా యీ రహస్యమును। యెరిగింపుము మోమును గనిపింపుము ||
చ|| వత్సము వెంట ధేనువు చనునో। వారిదములుగని పైరులు చనునో।
మత్స్యకంటికి విటుడు వెడలునో। మహిని త్యాగరాజ వినుత రమ్ము దెల్పుము ||

613) తప్పగనే వచ్చు నా తనువుకులంపట - శుద్ధబంగాళ - రూపక - తాళమ్
ప|| తప్పగనే వచ్చు నా తనువుకులంపట నీకృప ||
అప|| మెప్పులకై కొప్పులు గల మేటి జనులచూచి భజన ||
చ|| రూకలకైపైకి మంచి కోకలకై యాహారమునకు।
నూకలకై ధ్యానించితి త్యాగరాజనుతుని భజన ||

614) తులసీ జగజ్జననీ దురితా - సావేరి - రూపక - తాళమ్
ప|| తులసీ జగజ్జననీ దురితా పహారిణీ ||
అప|| నిలవరమగు నీ సరివేల్పులు లేరట బ్రోవుమికను ||
చ|| చరణ యుగంబులు నదులకు బరమ వైకుంఠమట।
సరసీరుహాక్షి నీ మధ్యము సకల సురావాసమట।
శిరమున నైగమ కోటులు చెలగుచు నున్నారట।
సరస త్యాగరాజాది వరభక్తులు పాడేరట ||

615) తులశమ్మ మా ఇంట నెలకొనవమ్మ - దేవగాంధారి - ఆది - తాళమ్
ప|| తులశమ్మ మా ఇంట నెలకొనవమ్మ శ్రీ||
అప|| ఈ మహిని నీ సమానమెవరమ్మ బంగారు బొమ్మ శ్రీ||
చ|| కళికు సువర్ణపు సొమ్ములుబెట్టి। సరిగ చీర ముద్దుగురియ గట్టి।
కరుణజూచు సిరులను ఒడిగట్టి। వరదుని కరమునను బట్టి శ్రీ||
చ|| ఉరమున ముత్యపు సరులసియాడ। సురతరుణులు నిన్ను కనుగొనియాడ।
వరమునులష్ట దిగీశులు వేడ। వరదుడు నిను బ్రేమ జూడ శ్రీ||
చ|| మరువక పారిజాత సరోజ। కురవక వకుళ సుగంధ రాజ।

వర సుమములచే త్యాగరాజ। వరదుని నిను పూజసేతు శ్రీ॥

616) తొలి జన్మమున సేయు దుడుకు తెలిసెను - బిలహరి - ఝంపె - తాళమ్

ప॥ తొలి జన్మమున సేయు దుడుకు తెలిసెను రామ॥

అప॥ నీ మహిమఫలమేమో అరచేతి పుంటి కద్దమువలె॥

చ॥ రాగిపైరుల చెంత రమ్యమౌవరి మొలక। రాజిల్ల నేర్చునటరా।
నాగశయన త్యాగరాజు పాపముతోను। నామపుణ్యము చెలగునా, నేను॥

617) తొలి నేను చేసిన పూజాఫలమీలాగే - కోకిలధ్వని - ఆది - తాళమ్

ప॥ తొలి నేను చేసిన పూజాఫలమీలాగే॥

అప॥ వెలవేసి తీయగవచ్చునా, వెతదీరు నా మనసారగ॥

చ॥ పరమాత్మ నీకాయాసపడ పనిలేదురా కరుణాకర।
వరభక్త వేసము వేయువేళ। వర్జ్యకాలమేమో త్యాగరాజనుత॥

618) దయలేని బ్రతుకేమి దాశరథీ రామ - నాయకి - ఝంపె - తాళమ్

ప॥ దయలేని బ్రతుకేమి దాశరథీ రామ॥

అప॥ వయసు నూరైన ఈ వసుధ నేలినగాని॥

చ॥ రాజాధిరాజ రతిలావణ్య। పూజ జపములవేళ పొందుగా నెదుట।
రాజిల్లి లోకాంతరంగ మర్మము దెలిపి। రాజిసేయని త్యాగరాజాది వినుత॥

619) దయ జూచుటకిది వేళరా దాశరథీ - గానవార్ధి - ఆది - తాళమ్

ప॥ దయ జూచుటకిది వేళరా దాశరథీ॥

చ॥ భవవారణ మృగేశ జలజో-। ద్భవార్తిహర మంజుళాకార నను॥

చ॥ ముని నీవానతిచ్చిన పనులాసగొనినే-। మనసారగ నిదానముగ స-।
ల్పినాను వర త్యాగరా జాప్తనను॥

620) దరిదాపులేక వేడితే దయరాదేమో - సావేరి - దేశాది - తాళమ్

ప॥ దరిదాపులేక వేడితే దయరాదేమో శ్రీరామ॥

అప॥ కరి ధనములు కలిగితే కరుణించి బ్రోతువేమో॥

చ॥ అలనాడు నిర్జరవైరి బాలుని జూచి బ్రోచితివిగాని।
వలచి పదములు నమ్మితే వరమీదోచునా త్యాగరాజు॥

621) చింతిస్తున్నాడే యముడు - ముఖారి - ఆది - తాళమ్

ప॥ చింతిస్తున్నాడే యముడు। సంతతము సుజనులెల్ల సద్భజనచేయుట చూచి॥

అప॥ శూలపాశధర భటజాలముల జూచి మరి మీ-।
కోలాహలములుడిగే కాలమాయెనేయనుచు॥

చ॥ వారిధి శోషింపజేయు క్రూరకుంభజునిరీతి।
ఘోరనరకాదులచే తారకనామమును దలచి॥

చ॥ దారి తెలియకలేక తిరిగే వారలైన చాలునంటే।
సారమని త్యాగరాజు సంకీర్తనము పాడేరనుచు॥

622) చిన్ననాటినే చెయి బట్టితినే - కళానిధి - దేశాది - తాళమ్

ప॥ చిన్ననాటినే చెయి బట్టితినే॥

అప॥ ఎన్నరాని యూడిగము గైకొని। ఎంతో నన్ను పాలనము చేతునని॥

******************************************************************************************

చ॥ ఇట్టివేళ విడనాడుదామనో। ఏలుకొందమని ఎంచినావో తెలియ।
దేగుట్టు బ్రోవవే సుగుణ వారినిధీ। గొప్ప దైవమా త్యాగరాజనుత॥

623) చెడే బుద్ధిమానురా - అఠాణ - ఆది - తాళమ్

ప॥ చెడే బుద్ధిమానురా॥
అప॥ ఇడే పాత్ర నెవరో చూడరా॥
చ॥ భూవాసికి తగు ఫలము కల్గునని। బుధులు పల్క వినలేదా మనసా।
"శ్రీవాసు దేవ స్సర్వ" మనుచును। చింతించర త్యాగరాజవినుతుని॥

624) దాచుకోవలెనా దాశరథి నీదయ - తోడి - ఝంపె - తాళమ్

ప॥ దాచుకోవలెనా దాశరథి నీదయ॥
అప॥ చూచు వారలలోన చులకనే ననుజూచి॥
చ॥ కనికరము కాంతపై కలిగి ముద్దిడువేల। జనకజనామాట సమయమని బల్కితే॥
చ॥ కరగి పదములవ్రాలగని కరుణసేయువేళ। భరతుడెంతో నన్ను భక్తుడని పల్కితే।
నేమమున బరిచర్య నేర్పును పొగడువేళ। సౌమిత్రి త్యాగరాజుని మాట బల్కితే॥

625) దరిని తెలుసుకొంటి త్రిపురసుందరి నిన్నే - శుద్ధసావేరి - ఆది - తాళమ్

ప॥ దరిని తెలుసుకొంటి త్రిపురసుందరి నిన్నే శరణంటి॥
అప॥ మరునిజనకుడైన మాదశరథ కు-। మారుని సోదరి దయాపరి మోక్ష॥
చ॥ అంబత్రిజగదీశ్వరీ ముఖజిత విధు-। బింబ యాదిపురమున నెలకొన్న కన-।
కాంబరి నమ్మినవారి కభీష్ట వ-। రంబులొసగు దీనరక్షకి।
అంబుజభవ పురుహూత సనందన। తుంబురు నారదాదులందరు నీదు ప-।
దంబునుకోరి సదానిత్యానం-। దాం బుధిలో నోలలాడుచుండే॥
చ॥ మహదైశ్వర్యమొసగి తొలి కర్మ-। గహనమును గొట్టి బ్రోచు తల్లి।
గుహగజ ముఖజనని యరుణపంకే-। రుహనయన యోగి హృత్సదన।
తుహినాచల తనయ నీ చక్కని। మహిమాతిశయమ్ముల చేతను యీ-।
మహిమలో మునిగణములు ప్రకృతి వి-। రహితులై నిత్యానందులైన॥
చ॥ రాజితమణిగణ భూషణి మదగజ-। రాజగమన లోకశంకరి దనుజ-।
రాజగురుని వాసరసేవ తన-। కే జన్మఫలమో కనుగొంటిని।
ఆ జన్మముపెద్దలు సదామదిలో। నీ జపమే ముక్తిమార్గమనుకొన।
రాజ శేఖరుడగు శ్రీత్యాగ। రాజమనోహరి గౌరి పరాత్పరి॥

626) దాశరథీ నీ ఋణముదీర్పనా తరమా - తోడి - దేశాది - తాళమ్

ప॥ దాశరథీ నీ ఋణముదీర్పనా-। తరమా పరమ పావన నామ॥
అప॥ ఆశదీర దూరదేశములను ప్ర-। కాశింపజేసిన రసిక శిరోమణి॥
చ॥ భక్తిలేని కవిజాల వరేణ్యులు। భావమెరుగ లేరని కలలోజని।
భుక్తిముక్తి కల్గునని కీర్తనముల। బోధించిన త్యాగరాజకరార్చిత॥

627) దాశరథే దయాశరధే - కోకిలప్రియ - దేశాది - తాళమ్

ప॥ దాశరథే దయాశరధే॥
అప॥ ఆశర హరణ పరాశర గేయక-। వీశ సుహృదయనివేశ ఘృణాకర॥
చ॥ సరసిజనాభా జలధరశోభా పరిపాలితేభా వరభక్తలాభా।

పరిచరకీశ పాపవినాశ తరణి సంకాశ త్యాగరాజేశ ||

628) దినమణివంశ తిలక లావణ్య - హరికాంభోజి - ఆది - తాళమ్

ప|| దినమణివంశ తిలక లావణ్య దీనశరణ్య ||

అప|| మనవిని బాగుగా మదిని తలంచుచు | చనువున నేలు చాలుగా జాలు ||

చ|| శర్వవినుత నను సంరక్షించను | గర్వము లేల గాచువారెవరే |
నిర్వికారణగుణ నిర్మల కరధృత- | పర్వత త్యాగరాజ సర్వస్వమౌ ||

629) దేవ రామ రామ మహాదేవ రాఘవ - సౌరాష్ట్రం - రూపక - తాళమ్

ప|| దేవ రామ రామ మహాదేవ రాఘవ ||

అప|| భావజారి రూపఖేల భావ పావనావ మహా- ||

చ|| శంకర కరుణాకరానిశం కరధృతశరభక్త వ- |
శంకర దనుజాహవనిశ్శంకరసిక త్యాగరాజ ||

630) దేవాది దేవసదాశివ దిననాథ సుధాకర - సింధురామక్రియ - దేశాది - తాళమ్

ప|| దేవాది దేవసదాశివ దిననాథ సుధాకర దహననయన ||

అప|| దేవేశ పితామహమృగ్యశమాది గుణాభరణ గౌరీరమణ ||

చ|| భవచంద్రకళాధర నీలగళ | భానుకోటి సంకాశ శ్రీశనుత |
తవపాద భక్తిందేహి దీనబంధో | దరహాస వదన త్యాగరాజనుత ||

631) దేవి శ్రీ తులశమ్మ బ్రోచుటకిది - మాయామాళవగౌళ - ఆది - తాళమ్

ప|| దేవి శ్రీ తులశమ్మ బ్రోచుటకిది సమయమమ్మ మాయమ్మ ||

అప|| పావని బ్రహ్మేంద్రాదులు నీ భక్తిచే విలసిల్లిరట మాహా ||

చ|| నీవులేక శంకరి మారమణుడు నీరజాదులనొల్లడట |
నీవులేక తీర్థము సేవించుట నీరనుచు పేరాయెనట |
నీవులేక త్రాసున శ్రీహరి సరినిల్వక బొసెనట |
నీవులేక వనమాలని బల్కేరా నీసరెవరే త్యాగరాజ వినుతే మహా ||

632) దేవ శ్రీతపస్తీర్థ పురనివాస దేహి - మధ్యమావతి - త్రిపుట - తాళమ్

ప|| దేవ శ్రీతపస్తీర్థ పురనివాస దేహి భక్తిమధునా ||

అప|| పావన ప్రవృద్ధ శ్రీమతి హృ- | ద్భవన సకలజగదవన శ్రీమహా ||

చ|| పాశహస్త గణేశహరణ ప- | లాశ నారినుతేశ వరద కు- |
శేశయారి ధరా శరేభమృ- | గేశ సప్తఋషీశ దేవ ||

చ|| నీలగళ సురజాలనుత నత- | పాల గిరీశ విశాలఫాల కృ- |
పాలవాల సుశీల గౌరీ- | లోల శివ మాం పాలయాద్భుత ||

చ|| నాగపూజిత నగదనుజహ- | రా గమర్దన వాగధిపను- |
తా గణితగుణ రాగమదదూ- | రా ఘహర శ్రీ త్యాగరాజ ||

633) దేహి తవ భక్తిం వైదేహి - శహన - ఆది - తాళమ్

ప|| దేహి తవ భక్తిం వైదేహి పతితపావని మే సదా ||

అప|| ఈహికాముష్మిక ఫలదే కమలాసనాన్యజవరజనని ||

చ|| కలశ వారాశిజనితే కనక భూషణలసితే |
కలశజగీతముదితే కాకుత్థ్సరాజసహితే ||

చ॥ అఖిలాండరూపిణి అళికుల నిభవేణి।
మఖసంరక్షక రాణి మమభాగ్యకారిణి॥
చ॥ శరణాగతపాలనే శతముఖ మదదమనే।
తరుణాబ్జనయనే త్యాగరాజ హృత్సదనే॥

634) ద్వైతము సుఖమా అద్వైతము సుఖమా - రీతిగౌళ - ఆది - తాళమ్
ప॥ ద్వైతము సుఖమా అద్వైతము సుఖమా॥
అప॥ చైతన్యమావిను సర్వసాక్షి వి-।స్తారముగాను దెల్పుము నాతో॥
చ॥ గగన పవన తపన భువనాద్యవనిలో।నగధరాజ శివేంద్రాది సురలలో।
భగవద్భక్త నరాగ్రేసరులలో।బాగరమించే త్యాగరాజార్చిత॥

635) ధ్యానమే వరమైన గంగాస్నానమే - ధన్యాసి - ఆది - తాళమ్
ప॥ ధ్యానమే వరమైన గంగాస్నానమే మనసా రామ॥
అప॥ వాననీట మునుగ మునుగ లోని -।వంచన ద్రోహమను కరపోవునా॥
చ॥ పరధన నారీమణులను దూరి।పరనిందల పరహింసల మీరి।
ధరను వెలయు శ్రీరాముని కోరి।త్యాగరాజు తెలిసికొన్న రామ॥

636) నడచి నడచి చూచే రయోధ్యా - ఖరహరప్రియ - ఆది - తాళమ్
ప॥ నడచి నడచి చూచే రయోధ్యానగరము కానరే॥
అప॥ పుడమిసుత సహాయుడై చెలంగే।పూర్ణుని ఆత్మారాముని గూడ॥
చ॥ అట్టే కనులగూర్చి తెఱచి సూత్రము।బట్టి వెలికి వేసధారులై।
పుట్టు చావులేని తావు తెలియక।పొగడేను త్యాగరాజవినుతుని॥

637) నను బ్రోవ నీకింత తామసమా - ఆభోగి - దేశాది - తాళమ్
ప॥ నను బ్రోవ నీకింత తామసమా।నాపై నేరమేమి బల్కుమా॥
అప॥ చిన్ననాడె నీ చెలిమి కల్గగోరి।చింతించలేదా శ్రీరామ॥
చ॥ నిజదాసపరులగు తమ్ములతో।నీవు బాగ పుట్టగ లేదా।
గజరాజరక్షక తనయులను।గని పెంచలేదా త్యాగరాజనుత॥

638) నన్ను కన్నతల్లి నాభాగ్యమా - సింధుకన్నడ - దేశాది - తాళమ్
ప॥ నన్ను కన్నతల్లి నాభాగ్యమా ।నారాయణి ధర్మాంబికే॥
అప॥ కనకాంగి రమాపతి సోదరి।కరుణింపవే కాత్యాయిని॥
చ॥ కావు కావు మని నే మొఱపెట్టగా।కరగ నేమిమది కమలలోచని।
నీవు బ్రోవకున్న యెవరు బ్రోతురు స-।దా పరంబొసగు త్యాగరాజనుతే॥

639) నమ్మిన వారిని మరిచేది న్యాయమా - భైరవి - ఆది - తాళమ్
ప॥ నమ్మిన వారిని మరిచేది న్యాయమా రామ॥
అప॥ కమ్మ విల్తునికన్న మా చక్కని కల్యాణరామ నిన్ను॥
చ॥ చిన్ననాటనుండి చిత్తమురా నడచి।
ఎన్నరాని యూడిగములెంచుచు బూజించి నిన్ను॥
చ॥ ఆసమించి రామ నిన్నంతరంగముననుంచి।
వాసి వాసి యనుచును వర్ణించుచు ఎంతో నిన్ను॥
చ॥ భోగములందువేళ బుద్ధి నీయెడనుంచే।

త్యాగరాజ సన్నుత తారకచరిత నిన్ను ॥

640) నమ్మివచ్చిన నన్ను నయముగ బ్రోవవే - కల్యాణి - రూపక - తాళమ్

ప॥ నమ్మివచ్చిన నన్ను నయముగ బ్రోవవే నిను ॥

అప॥ కొమ్మని వరములనొసగే కోవూరి సుందరేశ ॥

చ॥ వేదపురాణాగమ శాస్త్రాదులు గుమిగూడి ।
పాదములను గనజాలక బతిమాలి వేడ ।
నాదరూప సౌందర్యనాయకీప మత ।
వాదరహిత త్యాగరాజవరద సుందరేశ్వర నిను ॥

641) నరసింహ్వా ననుబ్రోవవే శ్రీలక్ష్మి - బిలహరి - త్రిపుట - తాళమ్

ప॥ నరసింహ్వా ననుబ్రోవవే శ్రీలక్ష్మి ॥

అప॥ కొరమాలిన నరుల గొనియాడను నేను ।
పరమ పావన నా పాలి శ్రీలక్ష్మి ॥

చ॥ నీదు భక్తాగ్రేసరుడు ప్రహ్లాదుడపుడొక కనక కశ్యపు ।
వాదులోర్వక మిము శరణనియాదుకోమన గాచినావు ॥

చ॥ ఎందుకని సైరింతు నీ మనసందు తెలియనిదేది లోకుల ।
నిందకోర్వక నిన్నుగోరినందు కెంతని కరుణ జూతువో ॥

చ॥ నీ జపము నీ స్మరణ నీ పదపూజ నీ వారి చెలిమి యొసగ ।
రాజిగాదయసేయు త్యాగరాజ సన్నుత తరముగాదు ॥

642) నాటిమాట మఱచితివో ఓరామ - దేవమనోహరి - ఆది - తాళమ్

ప॥ నాటిమాట మఱచితివో ఓరామచిన- ॥

అప॥ మాటి మాటికి నాపై మన్నన జేయుచు ।
ఏటికి యోచన యీ భాగ్యమునీదను ॥

చ॥ తరుణుల బాగు వర్తనములు జూచువేళ ।
చరణములను గనినే గఱగుచు సేవింప ।
భరతుని కనచామరమును నిల్పుచు ।
కరుణను త్యాగరాజ వరదుడని పల్కిన ॥

643) నళినలోచన నీవుగాక అన్యులనమ్మ - మధ్యమావతి - చాపు - తాళమ్

ప॥ నళినలోచన నీవుగాక అన్యులనమ్మ నరజన్మ మీడేరునా ॥

అప॥ జలజాప్తకుల భూషణ సుభాషణ సజ్జన పోషణ జనక సుతారమణ ॥

చ॥ కొంగవంటి ధ్యానము చేసితే తన కోరిక కొనసాగునా ।
దొంగమగని భక్తిమీర నమ్మితె మమ్ము దోవజూపనేర్చునా ।
గంగలోని ఓడనునమ్మి భవసాగరము దాటవచ్చునా ।
నంగనాచుల శరణనుటచేత నసంగుడు జ్ఞానోపదేశము చేయునా ॥

చ॥ పరమ వంధ్యకు పాలుపెరుగుబోసితే చంటి-పాలు కలుగు నేర్చునా ।
నెరయ ధనములు దాయాదుల కిచ్చితే నెనరు మాట కల్గునా ।
ఎరువువేసి యూషరభూమి విత్తితే ఏమైన ఫలియించునా ।
పరమైనపేరు గలుగు గంగ రాతికి వందన మొనరించితే ప్రోవనేర్చునా ॥

చ॥ సొగసైన బూరుగులను బెంచితే సురస ఫలము లిచ్చునా।
భాగ్యముకల తిరుమంజన విభవము పరిచారకులు కబ్బునా।
రాగలోభముతో తపము జేసితే పరగతి కలుగనేర్చునా।
త్యాగరాజ సన్నుత సద్గుణ సత్యస్వరూప మిర్వికార పరాత్పర॥

644) నా జీవాధార నా నోము ఫలమా - బిలహరి - ఆది - తాళమ్

ప॥ నా జీవాధార నా నోము ఫలమా। రాజీవలోచన రాజరాజ శిరోమణి॥
చ॥ పదసాసనిద పదపామగరి గపదరీరిసని।
దగరిగ సరిసని దసాసరిసనిద పదాప।
మగరిస రిగగగరి సనిద పాదస పదసరి।
సారిగ సరిగస దదనిని దగరిసని దరిసానిద।
పదపామగ రిగరీసని దసరిగ॥
చ॥ నా చూపు ప్రకాశమా నానాసికా పరిమళమా।
నా జపవర్ణ రూపమానాదు పూజసుమమా త్యాగరాజనుత॥

645) నాడాడినమాట నేడు తప్పవలదు - జనరంజని - త్రిపుట - తాళమ్

ప॥ నాడాడినమాట నేడు తప్పవలదు నా తండ్రి శ్రీరామ॥
అప॥ ఏడాదినాడుగ ఎడబాయనివాని। పోడిమిగ గాపాడుదునని చిన్న -॥
చ॥ తలకు వచ్చిన బాధ తలపాగకుసేతు। వలచి నమ్మిన వాని వలలోన దగులుదు।
ఇల భక్తిసాగర మీద జేతునని। తలపోసి బల్కితివే త్యాగరాజార్చిత॥

646) నాదలోలుడై బ్రహ్మానంద మందవే - కల్యాణ వసంతం - రూపక - తాళమ్

ప॥ నాదలోలుడై బ్రహ్మానంద మందవే మనసా॥
అప॥ స్వాదు ఫలప్రద సప్తస్వరరాగనిచయ సహిత॥
చ॥ హరిహరాత్మభూ సురపతి శరజన్మగణేశాది।
వరమౌను లుపాసించరే ధర త్యాగరాజు తెలియు॥

647) నాదసుధారసంబిలను నరాకృతాయ మనసా - ఆరభి - రూపక - తాళమ్

ప॥ నాదసుధారసంబిలను నరాకృతాయ మనసా॥
అప॥ వేద పురాణాగమ శాస్త్రాదుల కాధారమౌ॥
చ॥ స్వరములు యారొక ఘంటలు। వర రాగము కోదండము మే-।
దుర నయ దేశ్యము త్రిగుణము నిరతగతి శరమురా।
సరస సంగతి సందర్భముగల గిరములురా।
ధరభజనే భాగ్యమురా త్యాగరాజు సేవించు॥

648) నాదోపాసనచేసే శంకర నారాయణ - బేగడ - దేశాది - తాళమ్

ప॥ నాదోపాసనచేసే శంకర నారాయణ। విధులు వెలసిరి ఓ మనసా॥
అప॥ వేదోద్ధరులు వేదాతీతులు। విశ్వమెల్ల నిండియుడెడివారలు॥
చ॥ మంత్రాత్ములు యంత్రతంత్రాత్ములు మరి। మంత్రములన్నియు కలవారలు।
తంత్రీనిలయ స్వర రాగవిలోలురు। త్యాగరాజ వంద్యులు స్వతంత్రులు॥

649) నామకుసుమములచే బూజించే - శ్రీ - దేశాది - తాళమ్

ప॥ నామకుసుమములచే బూజించే। నరజన్మమే జన్మము మనసా॥

అప॥ శ్రీమన్మానస కనక పీఠమున । చెలగజేసికొని వరశివ రామ ॥
చ॥ నాదస్వరామనే నవరత్నపు వేదికపైసకల లీలా వి- । నోదుని పరమాత్ముని శ్రీరాముని ।
పాదములను త్యాగరాజ హృద్భూషణుని ॥

650) నా మొఱాలకింపవేమి శ్రీరామ - దేవగాంధారి - రూపక - తాళమ్
ప॥ నా మొఱాలకింపవేమి శ్రీరామ ॥
అప॥ నీ మహిమలు విని వినినేనెంతో నెఱనమ్మితి ॥
చ॥ ఒక వనచరుడలనాడు సహోదరు బాధలు తా- । ళక మొఱలిడ బ్రోచితివి తనకు సుగ్రీవముగాదా ॥
చ॥ ఒక నిశిచరుడన్న మాటలోర్వక శరణనగా । శుకవచనములో నాదుపలుకులన్ని విభీషణమా ॥
చ॥ పూసలుగుచ్చిన యటువలె పూని భజించగ । ఆసలుగల త్యాగరాజు దాసుడనుచు దెలిసి ॥

651) నా మొఱలను విని ఏమరవలెనా - ఆరభి - దేశాది - తాళమ్
ప॥ నా మొఱలను విని ఏమరవలెనా । పామరజనులలో ఓ రామ ॥
అప॥ తోమర నారాచములై మనసుకు దోచెనా । భక్త పాపవిమోచన ॥
చ॥ ఇభ రాజేంద్రుడు యెక్కువైన లంచమిచ్చినదేమిరా ।
సభలో మానము బ్రోవుసమయంబున । సతియే మిచ్చెనురా ఓ రామ ॥
చ॥ భాగవతాగ్రేసర రసికావన జాగరూకుడను పేరే ।
రాగస్వరయుత ప్రేమ భక్తజన రక్షక త్యాగరాజ వందిత ॥

652) నాయెడ వంచనసేయకురా ఓ రాఘవ - నభోమణి - ఆది - తాళమ్
ప॥ నాయెడ వంచనసేయకురా ఓ రాఘవ ॥
చ॥ నలుగురికై నమ్మలేదురా శ్రీరామచంద్ర ॥
చ॥ మాయపు మానవులజేరి మత్సరుడై తిరిగితినా ।
దాయాదుల పోరైనగాని దాసుడని వేడుకొన్న ॥
చ॥ వాదాడుచు బాలుడు యెచ్చటివాడౌనిలురా బుద్ధి ।
లేదాయన తాళిమిగలవారై తలిదండ్రులు చూచి ।
మోదముతో తనయులనుచును ముద్దుబెట్టి కౌగిలిగూర్చ ।
లేదా యటునేగాదా బ్రోవవే త్యాగరాజసన్నుత ॥

653) నిజమర్మములను తెలిసిన వారిని - ఉమాభరణం - ఆది - తాళమ్
ప॥ నిజమర్మములను తెలిసిన వారిని । నీవల యించే దేమొకో రామ ॥
చ॥ అజగజరక్షక గజచర్మాంబ- । రాది దైవ భేదములను లీలగల్గజేసిన ॥
చ॥ శ్రుతిశాస్త్ర పురాణవిదాదిషణ్- । మతనిష్ఠుల నామపరాదుల ।
క్షితిపతులంగుమతులుగా జేసిన । క్షేమ త్యాగరాజనుత శ్రీమనోహర ॥

654) నిను వినా సుఖముగాన నీరజ - తోడి - రూపక - తాళమ్
ప॥ నిను వినా సుఖముగాన నీరజనయన ॥
అప॥ మనసుకెంతో ఆనందమై మైపులకరగించగా ॥
చ॥ రూపము ప్రతాపము శరచాపము సల్లాపముగల ॥
చ॥ కరుణారస పరిపూర్ణవరదా మృదువార్తలుగల ॥
చ॥ రాగరసిక రాగరహిత త్యాగరాజభాగధేయ ॥

655) నిన్ననవలసిన దేమి రామ నన్నన - కల్యాణి - చాపు - తాళమ్

ప॥ నిన్ననవలసిన దేమి రామ నన్ననవలెగాక ॥

అప॥ కన్నతండ్రి నీకన్న వేల్పులెవ-।రున్నారురా యాపన్న రక్షక నే-॥

చ॥ కనసైరించని దుర్జనుల భాషణలేక।మనసున నెనరున నిను జూచినానా।
అనుదినమును నినుగన సజ్జనసేవ।వినయమునను నిజమున జేసినానా॥

చ॥ వినవయ్యమనవిని సనకాదివినుత నే-।ధనమును కొనిన భామను ప్రేమమీర।
యెనయక మనసను వనజమున నతివే-।గనపాదమున పూజనొనరించినానా॥

చ॥ కలిమానవులు సేయు చలకార్యములను నే-।నిలలోను తెలియక వలచితిగాని।
కలలోను గలిగిన కలుములవలెనెంచి।వలచక బలు తపములు చేసినానా॥

చ॥ జలజాప్తకుల వరతిలక వీనులనీక-।థలు విన్న బలుపాపములుపోనుగాని।
కలుములు పలుకుల చెలులు వశ్యలుగాని।తొలిజన్మముల పూజాఫలమేమో తెలియ॥

చ॥ శరచాపధర యోగివరనుత పరిపూర్ణ।నరరూపనిరతము వరత్యాగరాజ।
పరిపాల సురభూమిసురులను స్థిరముగ।కరుణించే బిరుదు నీకరమున మెఱయ॥

656) నిను బాసి యెట్లుయుందునో నిర్మలాత్మ - బలహంస - ఆది - తాళమ్

ప॥ నిను బాసి యెట్లుయుందునో నిర్మలాత్మలౌ జనులు॥

అప॥ అనఘసుపుణ్య అమరవరేణ్య।సనక శరణ్య సత్కారుణ్య॥

చ॥ కనులకు చలువ చెవులకమృతము।విను రసనకు రుచి, మనసుకు సుఖము।
తనువుకు నానందమును గల్గజేసే।త్యాగరాజ హృద్ధామ పూర్ణకామ॥

657) నిన్నే నెఱనమ్మినాను నీరజాక్ష - ఆరభి - చాపు - తాళమ్

ప॥ నిన్నే నెఱనమ్మినాను నీరజాక్ష నను బ్రోవుము॥

అప॥ కన్న కన్నవారిని వేడుకొన్నను ఫలములేదని నే-॥

చ॥ దార తనయుల ఉదర పూరణము సేయుకొఱకు।దూరదేశములను సంచారముచేసి।
సారమింతైన లేక వేసారి ఈ సంసారపారా-।వారమందు గలుగు ఫలమీదారియని తెలిసి రామ॥

చ॥ సంచితకర్మము తొలగించి నన్నేవేళగరు-।ణించిబ్రోచే దైవము నీవంచు యాసించి।
కొంచెపునరుల నుతియించను నా వల్లనుగా-।దంచును దుస్సంగతి చాలించి సంతతము రామ॥

చ॥ భూతలమున నొకరిచేతి ధనమపహరించు।ఘాతకుల పరలోక భీతియులేని।
పాతకులబట్టి యమదూతలు గొట్టెడివేళ।బ్రోతునని బల్క నెవరిచేతగాదని శ్రీరామ॥

చ॥ ఎందు నిండియుండే రఘునందన వేగనామనసు-।నందు దలచిన యంతానందమైతోచే।
సుందరవదన యోగిబృందవందిత పదార-।విందయుగ త్యాగరాజ వందనీయ సంతతము॥

658) నిన్నే భజనసేయువాడను - నాట - ఆది - తాళమ్

ప॥ నిన్నే భజనసేయువాడను॥

అప॥ పన్నగశాయీ పరులవేడలేను॥

చ॥ నిసగగా మగమ గమప మాపమప మపనిసానిపని।
మపామ గమాగ సరీస పగాగమామపా పనీని।
సాని పామ గమపమ గమరిస॥

చ॥ స్నానాదిజపతపయోగ ధ్యానసమాధి సుఖప్రద సీ-।
తానాథ సకలలోకపాలక త్యాగరాజసన్నుత॥

659) నిన్నే నెరనమ్మినానురా ఓ రామా - పంతువరాళి - రూపక - తాళమ్

****************************************************************************************************

ప॥ నిన్నే నెరనమ్మినానురా ఓ రామా రామయ్య ॥
అప॥ అన్నికల్లలనుచు ఆడిపాడి వేడి। పన్నగశయన నే చిన్నతనమునాడే ॥
చ॥ వేదాశాస్త్ర పురాణవిద్యలచే। భేదవాదముల తీరక భ్రమసేవారలజూచి ॥
చ॥ భోగములకొరకు భువిలోరాజసమున। యాగాదులొనరించి యలయువారలజూచి ॥
చ॥ ఈ జన్మమున నిన్ను రాజిచేసికోలేక। రాజిల్లరని త్యాగరాజవంద్య రాఘవ ॥

660) నిరవధిసుఖద నిర్మలరూప నిజితమునిశాప - రవిచంద్రిక - ఆది - తాళమ్

ప॥ నిరవధిసుఖద నిర్మలరూప నిజితమునిశాప ॥
అప॥ శరధిబంధన నతసంక్రందన। శంకరాది గీయమాన సాధుమానస సుసదన ॥
చ॥ మామవ మరకతమణినిభదేహ। శ్రీరమణీలోలా శ్రితజనపాల।
భీమపరాక్రమ భీమకరార్చిత। తామసరాజస మానవదూర త్యాగరాజవినుత చరణ ॥

661) నిత్యరూప ఎవెరిపాండిత్యమేమి - కాపీ - రూపక - తాళమ్

ప॥ నిత్యరూప ఎవెరిపాండిత్యమేమి నిలుచునురా ॥
అప॥ సత్యమైన ఆజ్ఞమీర సామర్థ్యముగలదా ॥
చ॥ భానుపగలు రేయి రత్నసాను జుట్టడా। పూనిశేషుడమిత భార భూమిమోయడా।
వీనులందు కాశిపతి నీ నామము బల్కడా।
మాని త్యాగరాజవినుత మహిమాస్పదమగు నీముందు ॥

662) నీకెవరి బోధన - శుద్ధసావేరి - ఆది - తాళమ్

ప॥ నీకెవరి బోధన ॥
అప॥ సాకేతరామ సన్మునిస్తోమ ॥
చ॥ కలకలమని నాతో బలుకకున్నావు। తలపు వేరైనది త్యాగరాజనుత ॥

663) నీకే దయరాక నే జేయు పనులెల్ల - నీలాంబరి - చాపు - తాళమ్

ప॥ నీకే దయరాక నే జేయు పనులెల్ల నెరవేరునా రామ ॥
అప॥ ఏకోపించక నేను నీవను జ్ఞాని-।కేలాగు సుఖమిచ్చునే ఓ రాఘవ ॥
చ॥ మనసి నిల్వనివారు మాయాజాలముజేసి। మరిముక్తిగొననౌనే।
కనుసంజ్ఞకు రానికాంతని బలిమిని। కరమిడ వశమౌనె ఓ రాఘవా ॥
చ॥ వాడికలేని విద్యలచేత సభలోన వాదించబోనౌనె।
సాడివిన్నమాట నిల్పవేని సరసుని వితమౌనె ఓ రాఘవ ॥
చ॥ మెప్పులకై బహుధర్మము చేసితే మిగుల బ్రోవదగునే।
తప్పుమాటలుగాదు తారకనామ శ్రీ-। త్యాగరాజునిపైని ఓ రాఘవ ॥

664) కనులు తాకని పరకాంత - కల్యాణవసంతం - రూపక - తాళమ్

ప॥ కనులు తాకని పరకాంతల మనసెటులో రామ ॥
అప॥ ననబోణులపై నేరమన నోరేమి రామ ॥
చ॥ ఘోరభూతపతినిజూచి-దారుకారణ్యసతులు।
మేరమీఱి భువిని యప-దూరు గల్గజేసితే ॥
చ॥ మన మోహనానంద-మదచకోరనయన కుందర-।
దన చంద్రవదన సుం-దరాంగ త్యాగరాజవినుత ॥

665) కళల నేర్చిన ముని జేసినది - దీపక - ఆది - తాళమ్

ప॥ కళల నేర్చిన మును జేసినది। గాక నేమి యరవైనాలుగు॥
అప॥ కలిమిలేములకు గారణంబు నీవే। కరుణజూడవే కడుపుకోసమై॥
చ॥ కోరి నూవులకొండ దీసి శింగరిముని। కూర్మి భుజించెనా వైరితమ్ముడు।
సారమైన రంగని ఇల్లు జేర్చెనా। సరస త్యాగరాజవినుత బ్రోవవే॥

666) నీదాసానుదాసుడనని పేరే - అమీర్ కల్యాణి - దేశాది - తాళమ్

ప॥ నీదాసానుదాసుడనని పేరే యేమి ఫలము॥
అప॥ పేదసాధులందు నీకు బ్రేమలేకబోయె॥
చ॥ సరివారిలో నన్ను చౌకచేసితివిగాని। కరుణింపలేక నీదు కర్మమనెదవుగాని॥
చ॥ రోసము లేదాయె రుచిరవాక్కులు పోయె। దాసుల బ్రోచితివట త్యాగరాజిలలో॥

667) పరాజ్ముఖమేలరా రామయ్య - సురటి - ఆది - తాళమ్

ప॥ పరాజ్ముఖమేలరా రామయ్య॥
అప॥ నిరాదరణ గలదా నీ యెడల। నిత్యానంద కల్యాణగుణ॥
చ॥ ఇభరాజు నీకు ఏమైన। నిచ్చెనా తెలుపు।
శుభప్రదుడు నీవె యనుచు। సుందర శ్రీ త్యాగరాజనుత॥

668) పేరిడి నిను బెంచినవా రెవరే - ఖరహరప్రియ - ఆది - తాళమ్

ప॥ పేరిడి నిను బెంచినవా రెవరే॥
అప॥ వారిని జూపవే శ్రీరామయ్య॥
చ॥ సారసారతర తారకనామమును॥
చ॥ సర్వమతములకు సమ్మతమైన॥
చ॥ ఘోరపాతకముల గొప్పున యణచు॥
చ॥ త్యాగరాజు సదా బాగుగా భజియించు॥

669) మృదుభాషణ నతవిభీషణా - మారువధన్యాసి - దేశాది - తాళమ్

ప॥ మృదుభాషణ నతవిభీషణా॥
అప॥ నుదురాస మార్పగలేని నను। సుఖచిత్తుగా నెవరు సేతురే॥
చ॥ వరదా నవాంబుద సమీరణ। వరదానఘామర పాలక।
దరహాస సద్గుణభూష పరాత్-। పర త్యాగరాజ కరార్చిత॥

670) సమయము దెలిసి పుణ్యము లార్జించని అసావేరి - చాపు - తాళమ్

ప॥ సమయము దెలిసి పుణ్యము లార్జించని। కుమతియుండి యేమి పొయ్యేమి॥
అప॥ శమతతోడ ధర్మము జయమేగాని। క్రమముతో మనవిని వినవే ఓ మనసా॥
చ॥ సారమౌ కవితలవిని వెఱ్ఱివాడు। సంతోషపడి యేమి పడకేమి।
చేరెడేసి గుడ్డికన్నులు బాగు। తెఱచి యేమి తెఱవకున్న నేమి॥
చ॥ తురకవీథిలో విప్రునికి పానకపూజ। నెరయజేసి యేమి సేయకుంటె నేమి।
ధరనీని ధనకోట్లకు యజమానుడు। దయ్యమైతే నేమి లోభైతే నేమి॥
చ॥ పదము త్యాగరానుతునిపై గానిది। పాడియేమి పాడకుంటె నేమి।
ఎదను శ్రీరామభక్తియులేని నరజన్మ। మెత్తియేమి ఎత్తకుంటే నేమి॥

671) అపరాధముల మాన్పి ఆదుకోవయ్య - దర్బార్ - ఝంపె - తాళమ్

ప॥ అపరాధముల మాన్పి ఆదుకోవయ్య॥

అప|| కృపజూచి బ్రోచితే కీర్తి కలదిక నీకు ||
చ|| అత్యంత మత్సరమదాంధుడై సజ్జనుల | నిత్యకర్మములవలె నిందించుకొన్న నా- ||
చ|| చూచువారల కెదుట సొక్కి జపితుడనైతి | యోచించ నీపాదయుగళ ధ్యానములేని నా- ||
చ|| స్త్రైణజనులగూడి వీణాడితినిగాని | ప్రాణహితగుణకథల బల్కలేనైతి నా- ||
చ|| శరణుజొచ్చిన నన్ను కరుణించవే రామ | వర త్యాగరాజనుత వశముగాదిక నాకు ||

672) ఎట్లా దొరికితివో రామ తన - వసంత - ఆది - తాళమ్
ప|| ఎట్లా దొరికితివో రామ తన- ||కెట్లా||
అప|| చుట్లారగడియ దోవకు నాదు | పట్లాభిమానము లేకుండగ ||ఎట్లా||
చ|| పాద మహిమో పెద్దలాశీర్వాద బలమో సుస్వరపు- |
నాదఫలమో త్యాగరాజఖేదహర శ్రీనాథ తన ||కెట్లా||

673) విడము సేయవే నన్ను - ఖరహరప్రియ - ఆది - తాళమ్
ప|| విడము సేయవే నన్ను విడనాడకవే ||
అప|| పుడమితనయ చేరి మంచి | మడుపులనుచు దలచి తలచి ||
చ|| రాజమాన్యుడౌ సౌమిత్రి | రతనతమ్మపడిగ బట్టి |
తేజరిల్ల నిలచినాడు దేవ దేవ | జాజికాయలు ఏలకుల |
జాపత్రి వక్కలాకులు | రాజరాజవర త్యాగ- | రాజప్రేమతో నొసంగే ||

674) నాదుపై బలికేరు నరులు - మధ్యమావతి - ఝంపె - తాళమ్
ప|| నాదుపై బలికేరు నరులు ||
అప|| వేదసన్నుత భవము వేఱు జేసితి ననుచు ||
చ|| పంచశరజనక ప్రపంచమున గల సుఖము | మంచువలె ననుచు మది నెంచితినిగాని |
పంచుకొని ధనము లార్జించుకొని సరియెవ్వ- | రంచు మఱి గతియు లేదంచు బల్కితినా ||
చ|| దినము నిత్యోత్సవమ్మున కాస జెందితినా | మనసున నిల్లు యొకటని యుంటిగాని |
అనుదినము యొరుల మేలును జూచి తాళలే- | కను రెండు సేయవలె ననుచు బల్కితినా ||
చ|| ప్రాణమేపాటి యని మౌనమే మేలంటి | గాని శ్రీరామ పరమానంద జలధే |
శ్రీనాథ కులములో లేనిదారిని బట్టి | జానె డుదరము నింప నొరుల బొగడితినా ||
చ|| ఆజానుబాహుయుగ శ్రీజానకీపతి ప- | యోజాక్ష శ్రీత్యాగరాజనుత చరణ |
ఈ జగతిలో నిన్ను బూజించువారి న- | వ్యాజమున బ్రోచే సురాజ నీవాడైన ||

675) లాలి గుణశాలి వనమాలి సుహృదయాన - కేదారగౌళ - ఝంపె - తాళమ్
ప|| లాలి గుణశాలి వనమాలి సుహృదయాన ||
అప|| లాలి మృదుతర హంసతూలికాశయన | లాలి లాలయ్య లాలి ||
చ|| ఇనవంశమందు జనియించిన ఘనాభ | కనకమయచేల దినకరకోటిశోభ |
వనజనయనాక్బూరవరదాబ్జనాభ | సనకాదినుత సకల సద్భక్త సులభ ||
చ|| కరకలిత శరచాప ఖరశిరోహరణ | అరుణాబ్జనిభచరణ అసురమదహరణ |
పురవైరివినుత సంపూర్ణశశివదన | కరుణారసాక్ష గతకామమునిశరణ ||
చ|| పుడమివరద నాదుపూజ గైకొనుమా | కడు నమ్మువారింట కలుగు శ్రీకరమా |
కడకంటిచూపు నీ కది చాల ఘనమా | ఎడ బాయజాల నన్నేలు కులధనమా ||
చ|| కోటిసూర్యప్రభల గేరు మంటపము | చాటుగా నలంకరించినది నెలకొనుము |

సాటి దొరకని సాధుజనవంద్య విడెము । మాటిమాటికి నొసగి మఱవక గొలుతుము ॥

చ॥ అందు మధ్యంబునను అపరంజితోను । సుందరంబైన మంచము వేసినాను ।
అందుపై జాజులను అమర పరిచాను । అందమౌ నీ పాదయుగముల బట్టేను ॥

చ॥ అసమానశూర ముక్తావళులు మెఱయు । అసమానగిరిమధ్య కుసుమములు గురియ ।
బిసరుహభవాది సురబృందకోట్లరయ । అసలైన బిరుదులిడి యూచెదరు సదయ ॥

చ॥ భాగవతసేవలో బడలియున్నావు । రాగవిరహిత నన్ను మఱవగ బొయ్యేవు ।
బాగైన జనకజాభాగ్యమా నీవు । త్యాగరాజనుత నిండు దయచేసి బ్రోవు ॥

676) అభిమానమెన్నడు గల్గురా - వివర్ధని - ఆది - తాళమ్

ప॥ అభిమానమెన్నడు గల్గురా అనాథుడైన నాదుపై నీకు ॥

అప॥ అపరాధములన్ని మన్నింపుమయ్య । అభిరామ పట్టాభిరామ నాయందు ॥

చ॥ కన్న తల్లియు కన్న తండ్రియు అన్నియు నీవేయని నమ్మ లేదా ।
నిను వినా గతి నాకెవరు లేరే నన్ను బ్రోవు త్యాగరాజ వినుత ॥

677) ఆపద్బాంధవుడు - సావేరి చాపు - తాళమ్

ప॥ ఆపద్బాంధవుడు హరి బ్రహ్మ వినుతుడు । అనుదినము భజియించి అనుసరింపవే మనసా ॥

అప॥ తాపత్రయమున ధరను చిక్కు పడక దయా పరుని అన్యథా యెంచక ॥

చ॥ అందముగ జని ఆపూట సుచరితునతి సులభముగ పూజించిన ।
తనంతఃకారణమున ఆసినుడై శ్రీ త్యాగరాజునికిహ పరములొసంగిన ॥

678) అవతారమెందుకు - హరికాంభోజి - ఝంపె - తాళమ్

ప॥ అవతారమెందుకు ఆయశమెందుకు । శివకామసుందరి జీవాత్ముడవు నీకు ॥

అప॥ శివ యోగ దాసులకు ఈషణ త్రయము లేక । భువి ధర్మ పురుషార్థ రవికోటి తేజోమయ ॥

చ॥ ధరణిలో సుఖ కర్మము స్థాపించి సుఖ మొసగ । శర కోదండముతో శాస్త్ర సముదాయముతో ।
కరతలమున ఉద్భవించు శివ గణ పరిపాలకుడై । వర పంచనదమున త్యాగరాజ వినుత ॥

679) దండము పెట్టెదనురా - బలహంస - ఆది - తాళమ్

ప॥ దండము పెట్టెదనురా కోదండ పాణి జూడరా ॥

అప॥ అండజ సువాహన మార్తాండ చంద్ర లోచన ।
కుండలి శయన బ్రహ్మాండ నాయక నీకు ॥

చ॥ పేరుకా ప్రతిష్ఠకా ఊరకా నిన్ను నమ్మితి । ఊరువారు వీధివారు ఒక జాతివారు కారు ॥
దారిని చేయి పట్టి బ్రోవుము త్యాగరాజార్చిత నీకు ॥

680) దినమే సుదినము - లతాంగి - మిశ్ర చాపు - తాళమ్

ప॥ దినమే సుదినము ఈశ్వరి నన్ను కృప జూడ ॥

అప॥ దీన దయాపరి యని జగమందు మొరలిడ ।
మరియొక దైవము న్యాయము దీర్చు ॥

చ॥ భవ సాగరము దాటించి బ్రోచుటకిది । మంచి సమయము కావవే తల్లి ।
శ్రీలతాంగి యని సతతము నిన్ను కోరి । పూజ జేసిన త్యాగరాజుని బ్రోచు ॥

681) ఏ పాపము జేసితిరా - అఠాణ - మిశ్ర చాపు - తాళమ్

ప॥ ఏ పాపము జేసితిరా రామ నీ- । కేపాటైన దయ రాదు నే ॥నే॥

అప॥ నీ పాదములను గన మొరలిడితే । నీ పాటున విని విననట్టుండుటకు నే ॥నే॥

****************************************************************************************************

చ॥ నాద రూపుడవని విని నే।శ్రీనాథ నిను నమ్మితిని।
నాదురమువనుండియు న-।న్నాదరించకయూరకుండటకు నే॥నే॥
చ॥ గారవింప దయ రాదా పాలు।గారు మోము జూప రాదా॥
యూరకుండుట మరియాదా నా।దురద దెల్పు వారెవ్వరు లేరా॥
చ॥ ఎందుకనుచు సైరింతునురా రామ।ముందు వెనుక తోచదురా।
ముందర నిలిచి పలుకరా నా-।యందు నీకు ఈవరకు మరపురా॥
చ॥ కన్న వారిని వేడినానా నా-।యన్న నిన్నాడుకొన్నానా।
నిన్ను నమ్మిన వాడను గానా।ముని సన్నుత కపటములన్ని నాతోనా॥
చ॥ వినవయ్య యిన కుల ధనమా రామ।నిన్ను నమ్మియింక దురితమా।
భువనమున నీకిది ఘనమా నీ మనసి-।టువంటిదనుచును దెలుపుమా॥
చ॥ సదయుడై ఇంక పరాకా నా।హృదయ వాసుడు నీవే గాక।
ఇది బుద్ధియనుచు దెల్ప లేక నాడు।మొదలు గాను ఊరకున్నావు గాక॥
చ॥ రాజ శేఖర సన్నుతాంగ త్యాగ-।రాజ హృదబ్జ సుభృంగ।
రాజిత కరుణాపాంగ రతి రాజ జనక పాప ధ్వాన్త పతంగ నే॥నే॥

682) కృపాలవాల - నాదవరాంగిణి - ఆది - తాళమ్
ప॥ కృపాలవాల కలా ధర శేఖర కృతాభివందన శ్రీరామ॥
అప॥ నృపోత్తమ శరణాగత జనాఘ నివారణాబ్జ హితాన్వయ శశాంక॥
చ॥ అపవర్గ ఫల కామములను జూచి అడ్డమై అణిమాది సిద్ధుల మోస బుచ్చెదరయ్య
సుపవిత్ర రూప సదా కరుణ జూడు సుర పాలక త్యాగరాజ నుత॥

683) మామవ రఘురామ - సారంగ - రూపక - తాళమ్
ప॥ మామవ రఘురామ మరకతమణి శ్యామ॥
చ॥ పామర జన భీమ పాలిత సుత్రామ॥
చ॥ దురితంబులు పోదు దునుమ మనసు రాదు॥
చ॥ కలశాంబుధిలోన కరుణ కరగి పోయెనా॥
చ॥ విను మరి సమరమునా-విధి శరము విరిగెనా॥
చ॥ కల సత్యము సుగుణ కాననమున నిల్చెనా॥
చ॥ దివ్య నరాపఘన దైవత్వము పోయెనా॥
చ॥ రాజాధిప త్యాగరాజ వినుత బాగ॥

684) మార వైరి రమణి - నాసికా భూషణి - రూపక - తాళమ్
ప॥ మార వైరి రమణి మంజు భాషిణీ॥
అప॥ క్రూర దానవేభ వారణారి గౌరీ॥
చ॥ కామ బంధ వారణ నిష్కామ చిత్త వరదే।
ధర్మ సంవర్ధిని సదా వదన హాసే।
త్యాగరాజ శుభ ఫలదే॥

685) మీవల్ల గుణ దోష - కాపీ - ఖండ చాపు - తాళమ్
ప॥ మీవల్ల గుణ దోషమేమి శ్రీరామ॥
అప॥ నావల్లనే గాని నళిన దళ నయన॥

*******************************************************************************************

చ॥ బంగారు బాగుగ పదివన్నె గాకుంటే। అంగలార్చుచు బచ్చునాడుకోనేల॥
చ॥ తన తనయ ప్రసవ వేదనకోర్వ లేకుంటే। అనయ యల్లునిపై అహంకార పడనేల॥
చ॥ ఏ జన్మమున పాత్రమెరిగి దానంబీక। పూజించ మరచి వేలుపులనాడుకోనేల ॥
చ॥ నా మనసు నా ప్రేమ నన్నలయ। జేసిన రాజిల్లు శ్రీ త్యాగరాజ నుత చరణ॥
686) సౌమిత్రి భాగ్యమే - ఖరహరప్రియ - ఆది - తాళమ్
ప॥ సౌమిత్రి భాగ్యమే భాగ్యము సౌమిత్రి భాగ్యమే భాగ్యము॥
అప॥ చిత్ర రత్నమయ శేష తల్పమందు। సీతా పతిని యుంచి యూచు॥
చ॥ బాగుగ వింత రాగముల నాలాపము సేయగ మేను పులకరించగ॥
చ॥ త్యాగరాజ నుతుడగు శ్రీరాముని తత్త్వార్థమును పొగడి జూచు॥
687) నీదు చరణములే - సింహేంద్ర మధ్యమమ్ - ఆది - తాళమ్
ప॥ నీదు చరణములే గతియని। నెరత నమ్మిన వాడనురా రామ॥
అప॥ వేద వేదాంత విదితుడని। వెలయు శ్రీ సర్వేశ రామ॥
చ॥ పాప కర్మము నిండురా యిందు। బాధ పడ నే జాలరా।
ఏ వగనైనను నన్నేలుకో। త్యాగరాజ నుత॥
688) నీకు తనకు - బేగడ - మిశ్ర చాపు - తాళమ్
ప॥ నీకు తనకు ఋణ ఋణి భావము లేదనెదరు॥
అప॥ లేక నీకే దయ లేదో శ్రీ రామ (నీకు)॥
చ॥ చిన్న నాడాదిగ చిత్తమందు నెల-। కొన్న వాడపై నా కోర్కె సాగకుంటే॥
చ॥ కరగి కరగి పాద కమలమందు వ్రాల। కరుణింతువని నాపై కన్నడ జేసితే॥
చ॥ ఈ జన్మమున నాదు పూజల గైకొని। రాజిల్లు శ్రీ త్యాగరాజుని మరచితే॥
689) నీ సరి సాటి - హేమవతి - ఆది - తాళమ్
ప॥ నీ సరి సాటి యెవరు లేదనుచు। నిరతము నే నీ పదముల దలచితి॥
అప॥ దాసుని బ్రోచుటకరుదాయె। గదా భాషలు వేరాయె భళి భళి॥
చ॥ అజ కుంభజ ముని నగజ పతీంద్రులు। గజ పతి ఖగ ఫణి రాజ వరేణ్యులు॥
భజన పరులుగా వెలసిరి త్యాగ-। రాజ వినుత నా మనవి వినుటకు॥
690) నీవంటి దైవము షడానన - తోడి ఆది - తాళమ్
ప॥ నీవంటి దైవము షడానన నేనెందు గానరా॥
అప॥ భావించి చూడ తరము గాని బ్రహ్మపురి నిలయ గిరిజా తనయ॥
చ॥ సరి బాలురతో కైలాస గిరిని శుభాకృతితో నాడగను।
వెరపు లేక ప్రణవార్థము తానను విధిని కోపగించి।
సరగున నవ వీరులందొక కింకరుని గని ముమ్మారు సెలవిచ్చి।
సురులు మురపురారులు విని మెచ్చగ వరుసగాను సృష్టి శక్తినొసగిన॥
చ॥ హరి హరులకు దిక్-పాలులకుల శశి సూర్యులకు।
మరి విద్యాధరులకు బ్రహ్మాండమున వెలయు వర వీరాదులకు।
తరము గాక నిన్ను జత గూడి శరణనగా విని సైరించక।
పరమ ద్రోహియైన శూర పద్మాసురుని కీర్తిగాను గర్వమణచిన॥
చ॥ మార కోటులందు గల్గిన శృంగారమెల్ల యిందు ముఖ నీ కొన।

*******************************************************************************************

గోరును బోలునే యటువంటి శుభాకారము సంతతము।
సారెకు నా మదిని నిలిపిన కుమార దయా-పర నీరజ లోచన।
తారకాధిప కళా ధరుడగు శ్రీత్యాగరాజ సన్నుతాశ్రిత హిత॥

691) పాలింతువో పాలింతువో బాగైన - కాంతామణి - ఆది - తాళమ్

ప॥ పాలింతువో పాలింతువో। బాగైన బల్కు బల్కినను॥

అప॥ ఏలాగు నిన్నాడుకొన్న। నేరమెంచ పని లేదు నాపైని॥

చ॥ పరమార్థమగు నిజ మార్గమును। వర దేశికుండానతీయగ।
పరిపూర్ణమౌ భక్తిమార్గమే యని। భావించిన త్యాగరాజుని॥

692) పరిపూర్ణ కామ సరి లేని - హంస భ్రమరి - ఆది - తాళమ్

ప॥ పరిపూర్ణ కామ సరి లేని వాడా। దరి జూపవే గిరి రాజ ధర॥

అప॥ హరి రాజ మిత్ర హరి రాజ నేత్ర। పరిపాలయ మాం భక్త పారిజాత॥

చ॥ వర యోగి బృందాశ్రిత పాద యుగ। శరణాగత జన సంరక్షక।
శరదిందు నిభ వదనారవింద। వర దాయక త్యాగరాజ నుత॥

693) పరులను వేడను - బలహంస - ఆది - తాళమ్

ప॥ పరులను వేడను పతిత పావనుడా॥

అప॥ కరి వరదా నీవే కాంక్షతో బ్రోవుమిక॥

చ॥ అమర వర నీదు నామాతిశయంబే జీవనము।
సేయుచున్నాను శ్రీత్యాగరాజ వినుత॥

694) రమా రమణ భారమా - వసంత భైరవి - ఆది - తాళమ్

ప॥ రమా రమణ భారమా నన్ను బ్రోవ శ్రీకర॥

అప॥ ప్రమానుడని గాదని నాతో తె-।
ల్పుమా నరోత్తమ సమాన రహిత॥

చ॥ సరి నీకెవరు దొరకరని గర్వము అదియు గాక ధరలో జనులు మర్మ-।
మెరిగి నమ్ముకొన లేరంటి ధర్మాది మోక్ష వరములొసంగి భక్త-।
వరుల గాచిన కీర్తి వింటి మరి మరి నన్నిందరిలో చెయి బట్టి బ్రోవ।
శరణు జొచ్చితినయ్య దరి నీవనుకొన్నాను చరణమే గతియంటి॥

చ॥ స్మరణ దెలిసి యేలే పరమాత్ముడు నీవే యన్నాను పామరులతో।
సరి పోయినటులే నీ గోచరములనే పల్కుకొన్నాను నా మాటలెల్ల।
కరుణతో నిజము సేయ వరదా దండములిడినాను శ్రీరామ రామ।
పరమ పావన నామ శరజ లోచన నన్నాదరణ సేయుటకింత।
కరువైన విధమేమి॥

చ॥ వ్యాజములకు నేను రా జాలనంటేను గోపాల గతి లేక నీతో।
నా జాలి దెలుప బోతే లాజములు వేగగనేల శ్రీరామ రామ।
ఆజాను బాహు రాజ రాజ సకల లోక పాల విను భక్త త్యాగ-।
రాజునియింట నీవు రాజిల్లినావు గనుక నీ జపమును నీదు పూజల విడువ జాల॥

695) రంగ నాయక - శంకరాభరణం - ఆది

ప॥ రంగ నాయక రక్షింపుమయ్య। రచ్చ సేయనేల రఘు వంశ నాథ॥

అప॥ పంకజ రమణ భవ తారక। శ్రీ రంగ పురాధీశ శృంగార నిలయ ॥
చ॥ కాల హరణమేల కరుణాలవాల। చాల నమ్మితిని శరణంబు నీవే।
నీల నీరదాభ నిరుపమ గాత్ర। శీల త్యాగరాజ నుత భోగి శాయీ ॥

696) వల్ల గాదనక - శంకరాభరణం - ఆది - తాళమ్
ప॥ వల్ల గాదనక సీతా వల్లభ బ్రోవు నా ॥
అప॥ నీ వల్ల నాటి భక్త చరితమెల్ల వ్రాయనేలరా ॥
చ॥ స్తంభమునను తరు మరుగునను డింభుడై యశోదయొడిని।
దంభుడైన ముచుకుందుని డాసి మరుగుచు।
సంభవించి యుగ యుగమున సరస త్యాగరాజ వినుత।
కుంభక రేచక విదులను కోరి బ్రోచినావు నా ॥

697) వనజ నయనుడని - కేదార గౌళ - ఆది - తాళమ్
ప॥ వనజ నయనుడని వలచితివో వాని మనసున దయ లేదే ॥
అప॥ మునుపటి చరితములను వినియున్న వనిత స్వభావము వలన శ్రీ రాముని ॥
చ॥ ఒరుల బాధలకు ఓర్వకయుండుట పరమ ధర్మమనుచు బాగుగ పల్కను।
వరదుడు ఆశ్రిత వత్సలుడని పేరే ధర జయమొసంగు శ్రీ త్యాగరాజ వినుతుని ॥

698) విష్ణు వాహను - శంకరాభరణం - రూపక - తాళమ్
ప॥ విష్ణు వాహనుండిదిగో వెడలె జూడరే ॥
అప॥ కృష్ణ చరణ భక్తులలో కీర్తి గల్గు భాగ్యశాలి ॥
చ॥ రంగ పతిని పొంగుచు హృద్రంగమునను దలచి।
బంగరు సరి రంగు గల పతంగ రాజు తాననుచును ॥
చ॥ వరుణాలయు మొరలిడ విని కరుణా పూరితుడై।
హరి భక్తుల పరితాపము హరియింతుననుచు వేడ్కగ ॥
చ॥ రాజిల్లు విరాజాధిపుడీ జగమునకేగి యహి।
రాజ రాజ భోజి త్యాగరాజ నుతుని తా పొగడుచు ॥

699) శ్రీత్యాగరాజ సద్గురు మంగళం - సురటి - ఆది - తాళమ్
1 శ్రీమత్కాకర్ల వంశాబ్ధి చంద్రాయా ఽమలతేజసే।
పూర్ణాయ పుణ్యశీలాయ త్యాగరాజాయ మంగళం ॥
2 రామబ్రహ్మ సుపుత్రాయ రామనామ సుఖాత్మనే।
రామచంద్ర స్వరూపాయ త్యాగరాజాయ మంగళం ॥
3 నారదాచార్య కరుణా పాత్రాయా ఽద్భుతకీర్తాయే।
ధీరాయ నిర్వికారాయ త్యాగరాజాయ మంగళం ॥
4 శ్రీ కారుణ్య సముద్రాయ లోకానుగ్రహకారిణే।
సాకేతాధిపభక్తాయ త్యాగరాజాయ మంగళం ॥
5 యోగిపుంగవ మిత్రాయ యోగానందస్వరూపిణే।
రాగ లోభ విముక్తాయ త్యాగరాజాయ మంగళం ॥
6 గానశాస్త్రప్రవీణాయ కలి కల్మష నాశినే।
శరణాగత పోషాయ త్యాగరాజాయ మంగళం ॥

7 కావేరీతీర వాసాయ కారుణ్యామృత వర్షిణే।
అవనీసుర రాజాయ త్యాగరాజాయ మంగళం॥

8 నాదవేద సుధాపాన మత్తాయా ఽమలమూర్తయే।
విజితేంద్రియ లోభాయ త్యాగరాజాయ మంగళం॥